హేమాధ్యదరీఝరీ నిరీక్షాపేక్షన్.

౮౦

వ అనిన విని యమ్మహీసురవరుఁ డట్లరిగి యెట్లు
ప్రవర్తించె నతని పుణ్యావర్తన శ్రవణంబు మనంబునకు
హర్షోత్కర్షంబు గల్పించెఁ దర్వాతి వృత్తాంతంబు
గృపాయత్త చిత్తంబున నానతీయ వలయు నని
యడుగుటయును.

78

The siddha opened his basket of cane where he kept
his mercury *liṅga*[28] and took out
an ivory casket. He smeared a certain juice
on Pravara's feet without saying
a word.

79

The siddha left, and the Brahman
instantly took off, burning
with the wish to see the snow-capped peaks
of the Himalayas, the dark beckoning forests,
caves glittering with gold, and rushing rivers.

80

Hearing the birds say this, Jaimini asked: "What happened next? This story of great piety is very exciting. Please have the goodness to go on."

౮౧

శా గంగా స్వచ్ఛతరంగ భంగిక యశో
గాఢచ్ఛవిచ్ఛన్న సా
రంగాంకాంక నిరంకుశప్రతికళా
ప్రౌఢిప్రియంభావుకా
గాంగేయాచలచాప నూపుర వచో
గాంభీర్యలీలాస్పదా
బంగాళాంగకళింగ భూప సుభటా
భ్రశ్రేణి ఝంఝూనిలా.

౮౨

క మండలికతపన శోభిత
కుండలిపతిశయన కర్ణకుండలిత రసా
ఖండకవికావ్య దిగ్వే
దండశ్రుతిదళన కలహ తాడిత పటహా.

81

My king! Your fame, white as the spotless waves
of the Ganges, has washed away the blot on the moon.
You have unchallenged authority in every art.
You speak with the depth of the thousand-tongued first snake
that adorns Shiva's foot. You are the whirlwind
that swept away the powerful armies of Bengal and Orissa.

82

You scorch rival kings like the sun.
The exquisite poems made by your poets
hang like earrings on the ears of God.
Your battle drums split the eardrums
of the elephants who hold up the earth
on every side.

౮3

ఉత్సాహ.

కుకురు కాశ కురు కరూశ
కోసలాంధ్ర సింధు బా
హ్లిక శకాంగ వంగ సింహ
ళేశ కన్యకామణి
ప్రకర పాణిఘటిత రత్న
పాదుకా కలాచికా
ముకుర వీటికాకరండ
ముఖ్య రాజలాంఛనా.

గద్యము.

ఇది శ్రీమదాంధ్ర కవితాపితామహ సర్వతోముఖాంక
పంకజాక్ష పాదాంబుజాధీన మానసేందిందిర
నందవరపుర వంశోత్తంస శఠకోపతాపస ప్రసాదాసాదిత
చతుర్విధ కవితామతల్లి కాల్లసాని చొక్కయామాత్యపుత్ర
పెద్దనార్య ప్రణీతంబైన స్వారోచిషమనుసంభవం బను
మహాప్రబంధంబునందుఁ బ్రథమాశ్వాసము.

83

Princesses from the lands of Kukuru, Kasha, Kuru, Karusha,
Kosala,
Andhra, Sindhu, Bahlika, Shaka, Anga, Vanga, and
Simhala
bring to you your jeweled sandals, spittoon,
mirror, and your box of betel nuts and leaves—
all signs of your royalty.

The great poem called "The Birth of Svarochisha Manu" was written by Allasani Cokkayamatya's son Peddanarya, known to all as the "Creator God of Telugu Poetry," who comes from a family of Nandavara Brahmans, whose mind hovers like a bee around the lotuslike feet of lotus-eyed Vishnu, and who was blessed by his guru Shathakopa with the ability to compose all four kinds of fine poetry.[29] *Chapter 1 ends here.*

ద్వితీయాశ్వాసము

౧

క శ్రీఖండ శీతనగ మ
ధ్యాఖండక్షోణిమండలాఖండల వి
ద్యాఖేలనభోజ సుధీ
లేఖద్రుమ కృష్ణరాయ లీలామదనా.

౨

వ అవధరింపుము. జైమినిమునీంద్రునకుం
బ్రజ్ఞాసాంద్రంబులగు పక్షీంద్రంబు లవ్వలికథ యిట్లని
చెప్పం దొడంగె.

3

చ అటఁ జని కాంచె భూమిసురఁ
డంబరచుంబి శిరస్సరజ్ఝరీ
పటల ముహుర్ముహుర్లుఠద
భంగ తరంగ మృదంగ నిస్వన
స్ఫుట నటనానురూప పరి
ఫుల్ల కలాప కలాపిజాలముం
గటక చరత్కరేణు కర
కంపిత సాలము శీతశైలమున్.

Chapter 2

1

Listen, Krishnaraya, love god in human form,
ruling like Indra over the entire earth between
Sandal Mountain and Snow Mountain.
You're like Bhoja[1] *when you play with your poets,*
like a tree that grants all wishes
to the wise.

2

Those eminently intelligent birds went on telling the story to Jaimini, as follows.

3

The Brahman went and saw Snow Mountain, its tall peaks
kissing the expanse of sky, with many rivers rushing
downward, rumbling like the beating of a drum,
on and on, while peacocks danced in time,
spreading their splendid tails,
and elephants roaming the slopes
shook the *sal* trees with their trunks.

౪

వ కాంచి యంతరంగంబునఁ దరంగితం బగు
హర్షోత్కర్షంబున.

౫

క నరనారాయణ చరణాం
బురుహద్వయ భద్రచిహ్న ముద్రిత బదరీ
తరుషండ మండలాంతర
సరణిన్ ధరణీసురుండు సనఁ జన నెదుటన్.

౬

క ఉల్లల దలకాజలకణ
పల్లవిత కదంబముకుళ పరిమళ లహరీ
హల్లోహల మద బంభర
మల్లధ్వను లెసఁగ విసరె మరుదంకురముల్.

4

He saw it, and waves of joy rushed through his mind.

5

The Brahman walked along a path
lined by jujube trees,
where Nara and Narayana[2] had left their footprints,
and as he walked, in front of him

6

bees were buzzing, drunk on waves of fragrance
from *kadamba* buds blossoming through the spray
of the Alaka River in spate,
and a gentle breeze carried
that sweet sound.

ఙ

సీ తొండము ల్సాఁచి యందుగుఁ జిగుళ్ళకు నిక్కు
కరుల దంతచ్ఛాయ గడలుకొనఁగ
సెలవుల వనదంశములు మూఁగి నెఱివెట్టఁ
గ్రోల్పులుల్పొదరిండ్ల గుఱకలిడఁగ
సెలయేటి యిసుకలంకల వరాహంబులు
మొత్తంబులై త్రవ్వి ముస్తెలెత్త
నడ్డంబు నిడుపు నాపడ్డలగతి మనుఁ
బిళ్ళు డొంకలనుండి క్రేళ్లుదాఁటఁ

తే బ్రబల భల్లుక నఖభల్ల భయదమథన
శిథిల మధుకోశ విసర విశీర్ణ మక్షి
కాంతరాంతర దంతురితాతపమునఁ
బుడమి తిలతండులన్యాయమున వెలుంగ.

ఱ

క పరికించుచు డెందంబునఁ
బురికొను కౌతుకముతోడ భూమీసురుఁ డ
గ్గిరికటక తట నిరంతర
తరుగహన గుహావిహార తత్పరమతియై.

7

Elephants stretched their trunks to catch hold of tender
leaf buds
on the *andugu* trees, and their tusks gleamed in the sun.
Tigers were snoring in the bushes while forest flies
pricked the edges of their lips.
Wild boars were digging up roots on the sand islands
in the mountain rivers.
Gayal, like big cattle, came jumping out of the wild shrubs.
Bears tore open honeycombs with their fearsome claws
and bees pouring out, flying through the air,
cast spots of shadow on the earth,
bathed in sunlight, here and there,
like white rice mingled with black sesame seeds.

8

The Brahman was looking,
his excitement rising. He was eager
to see it all—every cave hidden
in the forests that covered the slopes
of that mountain, leaving no gap.

౯

సీ నిడుదపెన్నెఱిగుంపు జడగట్ట సగరు ము
మ్మనుమండు తపము గైకొనినచోటు
జరఠ కచ్ఛప కులేశ్వరు వెన్ను గానరా
జగతికి మిన్నేఱు దిగినచోటు
పుచ్చడీకతనంబు పోఁబెట్టి గిరికన్య
పతిఁ గొల్వ నాయాస పడినచోటు
వలరాచరాచవాఁ డలికాక్షు కనువెచ్చఁ
గరఁగిన యల కనికరపుఁజోటు

తే తపసి యిల్లాండ్ర చెలువంబుఁ దలఁచి తలఁచి
మున్ను ముచ్చిచ్చును విరాళిఁ గొన్నచోటు
కనుపపులు వేల్పుఁబడవాలుఁ గన్నచోటు
హర్షమునఁ జూచి ప్రవరాఖ్యుఁ డాత్మలోన.

9

The place where Sagara's great-grandson,
Bhagiratha, sat in penance until his thick long hair
turned to dreadlocks—
and where the river from the sky
came crashing down to earth, exposing the spine
of the ancient tortoise—
and where Parvati, the mountain's daughter,
setting aside her shyness, served her future husband
and suffered hardship—
the sad place where the prince of passion
was burnt to cinders by the fire
from Shiva's third eye—
and where even blameless fire
was consumed by desire for the beauty
of the Brahmans' wives,
where the reeds and grasses
gave birth to Kumara, general of the gods[3]—

the Brahman was overjoyed
to see it all.

౧౦

చ విలయకృశానుకీలముల
వేఁడిమిఁ బోఁడిమి మాలి వెల్మిడిం
గలసిన భూతధాత్రి మఱి
క్రమ్మఱ రూపయి నిల్చి యోషధుల్
మొలవఁగఁ జేయునట్టి నయ
ముం బ్రతికల్పము నెట్లు గాంచు నీ
చలిమలవల్ల నుల్లసిలు
చల్లఁదనంబును నూనకుండినన్.

౧౧

సీ పసుపునిగ్గులు దేఱు పాఁపజన్నిద మొప్పఁ
బ్రమథాధిపతి యింటిపట్టిఱేఁగె
శచి కీఁత గఱపుచుఁ జదలేట సురరాజు
జలకేళి సవరించు చెలు వెఱిఁగె
నదనుతోఁ జేఁపి చన్నవిసి యోషధుల మ
న్మోదవు కొండల కెల్లఁ బిదుక నెఱిఁగె
వేల్పుటింతులలోన విజ్ఞవీఁగుచు మేన
నవరత్న రచనల రవణ మెఱిఁగెఁ

తే బరిపరివిధంపు జన్నంపుఁ బరికరంపు
సొంపుసంపద నిఖిల నిలింపసభయు
నప్పటప్పటికిని జిహ్వా త్రుప్పు డుల్ల
నామెత లెఱిఁగె నీతుషారాద్రికతన.

10

"In every cycle, at the end of the world,
this earth is burnt to ash
and then again takes shape,
as beautiful as ever,
and everything grows back.
None of this would ever happen
without this mountain
to cool things down.

11

Here Shiva, lord of ghosts,
a snake stained yellow across his chest,
found a wife.[4] Here, in Sky River,
Indra discovered the joy of water games
while teaching his wife how to swim.
Here earth took the form of a cow, heavy with milk,
and nursed the hills, which burst into green.
Here Mena, swelling with pride among all the women
of the gods, learned how to wear the nine precious jewels.
Here all the gods found delicious taste and did away
with the boring blandness on their tongues
because this mountain provided whatever was needed
for their rites.

౧౨

మ తలమే బ్రహ్మకు నైన నీనగ మహ
త్వం బెన్ననే నియ్యెడం
గల చోద్యంబులు జేపు గన్గొనియెదం
గాకేమి నేఁ డేఁగెదన్
నలినీబాంధవభానుతప్త రవికాం
తస్యంది నీహారకం
దళ చూత్కారపరంపరల్పయిపయిన్
మధ్యాహ్నముం దెల్పెడిన్.

౧౩

తే అనుచుఁ గ్రమ్మఱువేళ నీహారవారి
బెరసి తత్పాదలేపంబు గరఁగిపోయెఁ
గరఁగిపోవుట యెఱుఁగఁ డద్ధరణిసురుఁడు
దైవకృతమున కిల నసాధ్యంబు కలదె.

౧౪

మ అతఁడట్లౌషధహీనుఁడై నిజపురీ
యాత్రామిళత్కౌతుకో
ద్ధతిఁ బోవన్ సపదిస్ఫుటార్తిఁ జరణ
ద్వంద్వంబు రా కుండినన్
మతిఁ జింతించుచు నవ్విధం బెఱిఁగి హా
నన్నిట్లు దైవంబ తె
చ్చితె యీ ఘోరవనప్రదేశమునకున్
సిద్ధాపదేశంబునన్.

12

Not even God the creator
could do justice to the greatness
of this mountain! I'll come back tomorrow
to see more. Today
I have to go home. I can hear the sound
of snow melting on the sun-baked rocks, and that means
it's high noon."

13

He tried to turn back, but the water from melting snow
had washed the juice off his feet. The poor Brahman didn't
notice. Who can outdo fate?

14

Without that magical juice, his feet
couldn't move. He wanted to go home
in the worst way. A sudden grief
took hold. He thought to himself:
"God, you used that siddha
to bring me to this godforsaken place!

౧౫

క ఎక్కడి యరుణాస్పదపుర
మెక్కడి తుహినాద్రి క్రొవ్వి యే రాఁ దగునే
యక్కట మును సనుదెంచిన
దిక్కిది యని యెఱుఁగ వెడలు తెరు వెయ్యదియో.

౧౬

మ అకలంకౌషధసత్త్వముం దెలియ మా
యా ద్వార కావంతి కా
శి కురుక్షేత్ర గయా ప్రయాగములు నే
సేవింప కుద్దండగం
డక వేదండ వరాహ వాహరిపు ఖ
డ్గవ్యాఘ్ర మిమ్మంచుఁగొం
డకు రాఁ జెల్లునె బుద్ధిజాడ్య జనితో
న్మాదుల్గదా శ్రోత్రియుల్.

15

Where is my Arunaspada
and where is this Snow Mountain?
Why did I come here? Was I out of my mind?
I don't even know the way I took
to get here. How will I get back?

16

If I wanted to test the power
of that damned juice, I could have gone
to holy places like Maya,* Dvaraka,
Avanti, Kashi, Kurukshetra, Gaya,
or Prayaga. Why did I have to choose
a place infested by rhinoceroses, elephants,
wild boars, wild buffaloes, and tigers?
But then we're crazy. That's how Brahmans
who chant the Veda are made.

---

* Haridwar.

౧౭

సీ ననునిముసంబుగానకయున్ననూరెల్ల
నరయుమజ్జనకుఁడెంతడలునొక్కొ
యెపుడుసంధ్యలయందునిలువెళ్ళనీకన
న్నోమెడుతల్లియెంతొఱలునొక్కొ
యనుకూలవతినాదుమనసులోవర్తించు
కులకాంతమదినెంతకుందునొక్కొ
కెడఁదోడునీడలైక్రీడించుసచ్ఛాత్ర
లింతకునెంతచింతింతురొక్కొ

తే యతిథిసంతర్పణంబులేమయ్యెనొక్కొ
యగ్నులేమయ్యెనొక్కొనిత్యంబులైన
కృత్యములఁబాపిదైవంబుకినుకనిట్లు
పాఱవైచితెమిన్నులుపడ్డచోట.

౧౮

క ననునిలుసేరునుపాయం
బొనరింపఁగఁజాలుసుకృతియొకఁడొదవఁడొకో
యనుచుంజింతాసాగర
మునమునిఁగిభయంబుగదురఁబోవుచునెదురన్.

17

If my father doesn't see me
for even a minute, he hunts all over the village.
My mother won't even let me leave the house
after dark.
My loving wife, who is always in my heart—
she must be in agony.
And what about my students, always as close to me
as my shadow?
All of them must be worried.
Who's there to look after guests
or tend the fires?
Cruel fate—you've taken me away
from my daily rites and duties and cast me off
in this place at the end of the world where the sky
falls to earth.

18

Is there no kind soul somewhere nearby
who could take me home?"
He was drowning in a sea of sorrow
and terrified. He kept on walking
and saw before him

౧౯

సీ కులిశధారాహతి పొలుపునఁ బైనుండి
యడుగు మోవఁగ జేగుఱైన తటులఁ
గనుపట్టు లోయ గంగానిర్ఝరము వాఱఁ
జలువయౌ నయ్యేటి కెలఁకులందు
నిసుకవెట్టిన నేల నేచి యర్కాంశులఁ
జొరనీక దట్టమై యిరులు గవియు
క్రముక పున్నాగ నారంగ రంభా నాళి
కేరాది విటపి కాంతారవీథిఁ

తే గెరలు పిక శారికా కీర కేకి భృంగ
సారసధ్వనిఁ దనలోని చంద్రకాంత
దరులు ప్రతిశబ్ద మీన గంధర్వ యక్ష
గానఘూర్ణిత మగు నొక్క కోనఁ గనియె.

౨౦

క కనుఁగొని యిది మునియాశ్రమ
మను తహతహ వొడమి యిచటి కరిగిన నాకుం
గననగు నొక తెఱకువ యని
మనమునఁ గల దిగులు కొంత మటువడఁగన్.

19

a wooded corner of a valley lined with red rock
as if the mountain had been cut straight from the top
all the way down by Indra's diamond weapon.
The Ganges was flowing there, and on the cool, sandy
banks
of the river the forest was so thick that the rays of the sun
couldn't enter, and in that darkness areca and *ponna,*
orange, banana, and coconut trees were growing.
The calls of cuckoos, mynahs, parrots, peacocks,
bees, and herons were echoing off the moonstones,
and the whole valley was ringing with the music
of singers from heaven.[5]

20

Seeing all this, he thought, eager,
"Sages must be living here.
If I go there, they'll show me a way."
He calmed down just a little.

౨౧

చ నికట మహీధరాగ్రతట
నిర్గత నిర్ఝరధారఁ బాసి లో
యకుఁ దల క్రిందుగా మలఁక
లై దిగు కాలువ వెంటఁ బూచు మ
ల్లిక లవలంబనంబుగ న
లిప్రకరధ్వని చిమ్మి రేఁగ లో
నికి మణిపట్టభంగసర
ణిన్ ధరణీసురుఁ డేఁగి చెంగటన్.

౨౨

శా తావుల్‌క్రేవలఁ జల్లు చెంగలువ కే
దారంబు తీరంబునన్
మావుల్‌క్రోవులు నల్లిబిల్లిగొను కాం
తారంబునం దైందవ
గ్రావాకల్పిత కాయమాన జటిల
ద్రాక్షా గుళుచ్ఛంబులం
బూవుందీవెల నొప్పు నొక్క భవనం
బున్ గారుడోత్కీర్ణమున్.

౨౩

క కాంచి తదీయ విచిత్రో
దంచిత సౌభాగ్యగరిమ కచ్చెరువడి య
క్కాంచనగర్భాన్వయమణి
యించుక దఱియంగ నచటి కేఁగెడు వేళన్.

21

From the waterfall at the peak,
a stream was trickling down into a valley, twisting
and turning, with jasmine flowering on either side
and bees buzzing intensely. Holding on
to the jasmine bushes, the Brahman walked down a
staircase
made of precious stones.

22

He saw a building studded green with emeralds,
near a paddy field filled with fragrant
red lilies. *Goraṇṭa* vines were winding around
mango trees, and grapes were hanging in thick bunches
from latticework made of moonstones, richly covered
with more vines and flowers.

23

Amazed at the extravagant beauty
of the place, the young Brahman
went closer.

౨౪

క మృగమదసారభవిభవ
ద్విగుణిత ఘనసార సాంద్ర వీటీగంధ
స్థగితేతర పరిమళమై
మగువ పొలుపుఁ దెలుపు నొక్క మారుత మొలసెన్.

౨౫

మ అతఁ డా వాతపరంపరా పరిమళ
వ్యాపారలీలన్ జనా
న్విత మిచ్చోటని చేరఁ బోయి కనియెన్
విద్యుల్లతావిగ్రహన్
శతపత్రేక్షణఁ జంచరీకచికురం
జంద్రాస్యఁ జక్రస్తనిన్
నతనాభిన్ నవలా నొకానొక మరు
న్నారీశిరోరత్నమున్.

౨౬

తే అమల మణిమయ నిజమందిరాంగణస్థ
తరుణ సహకారమూల వితర్దిమీఁద
శీతలానిల మొలయ నాసీన యైన
యన్నిలింపాబ్జముఖియు నయ్యవసరమున.

24

One part musk enhanced by two parts camphor:
densely packed betel sent its fragrance,
masking all others, announcing
the presence of a woman.

25

He followed the fragrance
carried by the breeze, wave after wave,
thinking, "There are people here."
Then he saw her—

a body gleaming like lightning,
eyes unfolding like flowers,
hair black as bees,
a face lit up with beauty,
proudly curved breasts,
a deep navel—
a woman, but from another world.

26

She was sitting on a raised platform
at the foot of a young mango tree
in the courtyard of her house, which was built
of precious gems. And, as a cool wind
gently blew against her face,

౨౭

సీ తత నితంబాభోగ ధవళాంశుకములోని
యంగదట్టపుఁ గావిరంగువలన
శశికాంతమణిపీఠి జాజువాఱఁగఁ గాయ
లుత్తుంగకుచపాళి నత్తమిల్లఁ
దరుణాంగుళీధూతతంత్రీస్వనంబుతో
జిలిబిలిపాట ముద్దులు నటింప
నాలాపగతిఁ జొక్కి యరమోడ్పుఁ గనుదోయి
రతిపారవశ్య విభ్రమము దెలుపఁ

తే బ్రౌఢిఁ బలికించు గీత ప్రబంధములకుఁ
గమ్రకరపంకరుహ రత్నకటక ఝణఝ
ణధ్వనిస్ఫూర్తి తాళమానములు గొలుప
నింపు దళుకొత్త వీణ వాయింపుచుండి.

27

the red skirt inside the white half-sari
that veiled her thighs turned
the glowing moonstone beneath her
red, and the gourds of the vina rubbed against
her firm breasts as her delicate fingers seemed
to caress sweet music from the strings,
and she was languid with longing,
her eyes half-closed as if,
flowing with the song, she was lost
in making love, beyond herself
with pleasure, while the bracelets
on her hands chimed the rhythm of the song
she was singing with expert skill,
and there was joy, brilliant joy,
as she played on.

౨౮

ఉ అబ్బురపాటుతోడ నయ
నాంబుజముల్‌వికసింపఁ గాంతి పె
ల్లుబ్బి కనీనికల్‌వికసి
తోత్పలపంక్తులఁ గ్రుమ్మరింపఁగా
గుబ్బ మెఱుంగుఁ జన్గవ గ
గుర్పొడువన్ మదిలోనఁ గోరికల్
గుబ్బటిలంగఁ జూచె నల
కూబరసన్నిభు నద్ధరామరున్.

౨౯

ఉ చూచి ఝళంఝళత్కటక
సూచిత వేగ పదారవిందయై
లేచి కుచంబులుం దుఱుము
లేనడు మల్లల నాడ నయ్యెడం
బూచిన యొక్క పోఁకనును
బోదియఁ జేరి విలోకనప్రభా
వీచికలం దదీయ పద
వీకలశాంబుధి వెల్లిగొల్పుచున్.

28

Amazed, she opened her eyes wide
and light poured out,
the pupils blossomed
like flowers, and her breasts
came alive as she thrilled to the sight
of that Brahman, a god on earth,
handsome as a young god,*
while thoughts went wild
in her mind.

29

She saw him. Stood up
and walked toward him, the music
of her anklets marking the rhythm,
her breasts, her hair, her delicate waist
trembling. Stood by a smooth areca tree
as waves of light from her eyes
flooded the path that he was walking.

---

* Specifically, Nalakubara, Kubera's son.

30

మ ముమునున్ పుట్టెడుకొంకు లొల్యాము నిడన్
మోదంబు విస్తీర్ణతం
జొనుపం గోర్కులు గ్రేళ్లు ద్రిప్ప మదిమె
చ్చుల్‌జెప్ప లల్లార్ప న
త్యానుషంగస్థితి జీచ్చపా టొసఁగ నొ
య్యారంబునం జంద్రికల్
దనుకం జూచె లతాంగి భూసురుఁ బ్రపు
ల్లన్నేత్ర పద్మంబులన్.

30

క పంకజముఖి కప్పుడు మై
నంకురితము లయ్యెఁ బులక లావిష్కృత మీ
నాంకానలసూచక ధూ
మాంకురములుఁ బోలె మఱియు నతనిం జూడన్.

30

First there was doubt,
a certain hesitation,
then a widening joy as
desires raced within her:
her mind was crying "Yes!"
her eyelids blinking,
for she was close to him now,
unable to move,
as her eyes, wide as the open lotus,
enfolded him in brilliant moonbeams.

31

She stared at him.
Like tiny bursts of smoke
that proved she was burning
with love, the hairs on her body
stood on end.

32

ఉ తొంగలిఱెప్పలం దొలఁగఁ
ద్రోయుచుఁ బైపయి విస్తరిల్లు క
న్నుంగవ యాక్రమించుకొను
నో ముఖచంద్రు నటించుఁ బోవనీ
కంగజుఁ డానవెట్టి కది
యన్ గుఱి వ్రాసె ననంగ జాఱి సా
రంగమదంబు లేఁజెమటఁ
గ్రమ్మె లలాటము డిగ్గి చెక్కులన్.

33

మ అనిమేషస్థితి మాన్పె బిత్తరపుఁజూ
పస్వేదతావృత్తి మా
న్పె నవస్వేదసమృద్ధి బోధకళ మా
న్పెన్ మోహవిభ్రాంతి తో
డనె గీర్వాణవధూటికిన్ భ్రమరకీ
టన్యాయ మొప్పన్ మను
ష్యుని భావించుట మానుషత్వము మెయిం
జూపట్టె నానత్తఱిన్.

34

వ ఇట్లతని రూపరేఖావిలాసంబులకుం జొక్కి
యక్కమలపత్రేక్షణ యాత్మగతంబున.

32

Musk trickled in thin lines of sweat
from her forehead to her cheeks,
as if the god of desire were marking a limit
for her still-widening eyes,
lest they shake off their lids entirely
and take over
her face.

33

Fluttering glances healed
her inability to blink, and for the first time
she was sweating.[6] Even her surpassing
understanding was healed by the new
confusion of desire. Like the beetle that,
from concentrating on the bee, *becomes*
a bee,[7] by taking in that human being
she achieved humanity
with her own body.

34

Drunk on his beauty and movements, she was thinking:

౩౫

ఉ ఎక్కడివాఁడొ యక్షుతన
యేందు జయంత వసంత కంతులన్
జక్కఁదనంబునం గెలువఁ
జాలెడువాఁడు మహీసురాన్వయం
బెక్కడ యీతనూవిభవ
మెక్కడ యేలని బంటుగా మరుం
డక్కఁగొనంగరాదె యక
టా నను వీఁడు పరిగ్రహించినన్.

౩౬

సీ వదనప్రభూతలావణ్యాంబుసంభూత
కమలంబు లన వీని కన్నులమరు
నిక్కి వీనులతోడ నెక్కసక్కెములాడు
కరణి నున్నవి వీని ఘనభుజములు
సంకల్పసంభవాస్థానపీఠిక వోలె
వెడఁదయై కనుపట్టు వీని యురము
ప్రతిఘటించు చిగుళ్ళపై నెఱ్ఱివాఱిన
రీతి నున్నవి వీని మృదుపదములు

తే నేరెఱేటియసల్‌తెచ్చి నీరజాప్తు
సానఁ బట్టిన రాపొడి చల్లి మెదిపి
పదను సుధ నిడి చేసినో పద్మభవుఁడు
వీనిఁ గాకున్నఁ గలదె యీ మేని కాంతి.

35

"Where did he come from, this man
more lovely than Kubera's son or Spring
or the moon or Love himself?[8] There's no one
to compare to him.
Can a Brahman be so handsome? If only
he would take me, Love
would be my slave.

36

His face is an ocean of beauty, and his eyes
the lotus blossoms moving on the waves.
His shoulders are high enough
to rub against his ears.
His wide chest is the throne
where the love god holds court.
His tender feet are red with anger
at the leaf buds that dare to rival them.
Brahma the creator must have brought mud
from the Jambu River, mixed it with motes
of sunlight, and kneaded in the elixir of life
to produce a perfect texture
when he made him.

32

క సుర గరు డోరగ నర ఖే
చర కిన్నర సిద్ధ సాధ్య చారణ విద్యా
ధర గంధర్వ కుమారుల
నిరతము గనుఁగొనమె పోల నేర్తురె వీనిన్.

33

మ అని చింతించుచు మీనకేతనధను
ర్జ్యాముక్త నారాచ దు
ర్దిన సమ్మోర్ఛిత మానసాంబురుహయై
దీపించు పెందత్తఱం
బునఁ బేఱెత్తిన లజ్జ నంఘ్రికటకం
బుల్మ్రోయ నడ్డంబు ని
ల్చిన నయ్యచ్చరఁ జూచి చేరఁ జని ప
ల్కెన్ వాఁడు విభ్రాంతుఁడై.

37

We've seen them all.
Gods, *garuḍas, nāgas,*
those who move through the sky like *kinnaras,* siddhas,
sādhyas,
cāraṇas, vidyādharas, and gandharvas, and then humans—
we've seen young males from all these classes.
None of them can compare with him."

38

Her heart was shaken by
overpowering passion, like a lotus
caught in a storm. In haste,
breaking out of her shyness, her anklets ringing,
she stood directly in his path. He saw her,
very close, and said, in some confusion:

౩౯

ఉ ఎవ్వాతె వీవు భీతహరి
ణేక్షణ యొంటిఁ జరించె దోట లే
కివ్వనభూమి భూసురుఁడ
నేఁ బ్రవరాఖ్యుఁడఁ ద్రోవ తప్పితిం
గ్రొవ్వున నిన్నగాగ్రమున
కుం జనుదెంచి పురంబుఁ జేర నిం
కెవ్విధిఁ గాంతుఁ దెల్పుఁగద
వే తెరు వెద్ది శుభంబు నీ కగున్.

౪౦

క అని తనకథ నెఱిఁగించినఁ
దన కనుఁగవ మెఱుఁగు లుబ్బఁ దాటంకములుం
జనుఁగవయు నడుము వడఁకఁగ
వనిత సెలవివాఅ నవ్వి వానికి ననియెన్.

౪౧

ఉ ఇంతలు కన్నులుండఁ దెరు
వెవ్వరి వేఁడెదు భూసురేంద్ర యే
కాంతమునందు నున్న జవ
రాంద్ర నెపంబిడి పల్కరించులా
గింతియ కాక నీ వెఱుఁగ
వే మును వచ్చిన త్రోవచొప్పు నీ
కింత భయంబు లే కడుగ
నెల్లిద మైతిమి మాట లేటికిన్.

39

"Who are you, young woman
with darting eyes like a frightened doe, moving alone
in this wild land? I'm a Brahman.
My name is Pravara.
I've lost my way. Like a fool,
I chose to come to this mountain peak.
I want to go home. What's the way
out? Show me, and god will bless you."

40

As he told her his story, her eyes
grew bright. Her earrings, breasts, and waist
were quivering now, as she parted her lips
and smiled:

41

"You have such beautiful eyes yourself—can't you see
your way? You just want to strike up
a conversation with a woman you found
alone. Surely you know
the way you came. You ask so boldly.
Maybe you just want to play."

౪౨

వ అని నర్మగర్భంబుగాఁ బలికి క్రమ్మఱ నమ్మగువ
యమ్మహీసురున కిట్లనియె.

౪౩

సీ చిన్ని వెన్నెలకందు వెన్నుదన్ని సుధాబ్ధిఁ
బొడమిన చెలువ తోఁబుట్టు మాకు
రహి వుట్ట జంత్రగాత్రముల ఱాల్గరఁగించు
విమలగాంధర్వంబు విద్య మాకు
ననవిల్తు శాస్త్రంపు మినుకు లావర్తించు
పని వెన్నతోడఁ బెట్టినది మాకు
హయమేధ రాజసూయము లనఁ బేర్పడ్డ
సవనతంత్రంబు లుంకువలు మాకుఁ

తే గనకనగసీమఁ గల్పవృక్షముల నీడఁ
బచ్చరాచట్టుగమి రచ్చపట్టు మాకుఁ
పద్మసంభవ వైకుంఠ భర్గ సభలు
సాముగరిడీలు మాకు గోత్రామరేంద్ర.

42

So she said, teasing him, playfully hiding her meaning,
and went on:

43

"The goddess born from the ocean of milk*
in the wake of the crescent moon
is our sister. Our gift is in making
music to fan desire, with voice and lute,
so pure it can melt a stone.
The arts and sciences of making love
come naturally to us, with our mother's milk.
Men go through huge sacrifices—offering up
horses, crowning kings[9]—just
to win our hand. We perform
on stages set with emeralds, in the shade
of wishing trees on Golden Mountain,
and the courts of the great gods
are where we hone our skills.

---

* Lakshmi.

౪౪

క పేరు వరూథిని విప్రకు
మార ఘృతాచీ తిలోత్తమా హరిణీ హే
మా రంభా శశిరేఖ లు
దారగుణాఢ్యలు మదీయలగు ప్రాణసఖుల్.

౪౫

మ బహురత్నద్యుతి మేదురోదర దరీ
భాగంబులం బొల్చు ని
మ్మిహికాహార్యమునం జరింతు మెపుడుం
బ్రేమన్ నభోవాహినీ
లహరీ శీతలగంధవాహపరిఖే
లన్మంజరీసౌరభ
గ్రహణేందిందిర తుందిలంబు లివి మ
త్కాంతార సంతానముల్.

౪౬

క భూసుర కైతవకుసుమశ
రాసన మాయింటి విందవైతివి గైకొ
మ్మా సముదంచన్మణిభవ
నాసీనత సేద దేఱి యాతిథ్యంబున్.

44

My name, young man,
is Varuthini. You must have heard
of Ghritaci, Tilottama, Harini,
Hema, Rambha, and Sasirekha.[10]
They're my friends.

45

We spend our days in love,
wandering through caves lit by jewels
on Snow Mountain. Cool winds
rinsed by the spray of the heavenly Ganges
play upon blossoms alive with bees
on the wishing trees in my private gardens.

46

You say you're a Brahman, but really
you're the king of love. You have come to me
as a guest; allow me to welcome you
to my jeweled home, where you can rest.

౪౭

తే కుందనమువంటి మేను మధ్యందినాత
పోష్మహతిఁ గంది వడ దాఁకె నొప్పులొలుకు
వదన మస్మద్గృహంబు పావనము సేసి
బడలికలు వాసి చను మన్న బ్రాహ్మణుండు.

౪౮

ఉ అండజయాన నీ వొసఁగు
నట్టి సపర్యలు మాకు వచ్చె నిం
దుండఁగ రాదు పోవలయు
నూరికి నింటికి నిప్పు డేను రా
కుండ నొకండు వచ్చి మఱి
యొండునె భక్తియ చాలు సత్క్రియా
కాండముఁ దీర్ప వేగ చనఁ
గా వలయుం గరుణింపు నాపయిన్.

౪౯

ఉ ఏ నిఁక నిల్లు సేరుటకు
నెద్ది యుపాయము మీ మహత్త్వముల్
మానిని దివ్యముల్మదిఁ ద
లంచిన నెందును మీ కసాధ్యముల్
గానము గానఁ దల్లి ప్రజ
లన్ ననుఁ గూర్పు మటన్న లేఁత న
వ్వాననసీమఁ దోఁప ధవ
ళాయతలోచన వాని కిట్లనున్.

47

The noon sun has burned your body, tender as gold;
the wind has wilted your handsome face.
Honor my house by your presence,
refresh yourself here for a while."

48

The Brahman answered:
"Your offer, young lady, is very kind,
but I have to go.
Home. To my village. Now.
Consider I have come.
What counts is your affection.
I have rituals to perform.
I have to go. Fast.
Forgive me, please.

49

There must be some way
I can reach my home. You have
the power. You're a woman of the gods.
There is nothing you cannot do.
Mother, bring me to my people."

A little smile played on her lips, reflected in her eyes.

౫౦

ఉ ఎక్కడియూరు కాల్ నిలువ
కింటికిఁ బోయెద నంచుఁ బల్కెదీ
వక్కట మీకుటీరనిల
యంబులకున్ సరిరాక పోయెనే
యిక్కడి రత్నకందరము
లిక్కడి నందనచందనోత్కరం
బిక్కడి గాంగసైకతము
లిక్కడి యీ లవలీనికుంజముల్.

౫౧

ఉ నిక్కము దాఁప నేల ధర
ణీసురనందన యింక నీపయిం
జిక్కె మనంబు నాకు ననుఁ
జిత్తజుబారికి నప్పగించెదో
చొక్కి మరందమద్యముల
చూఅలఁ బాటలువాడు తేంట్ల సొం
పెక్కినయట్టి పూవుఁబొద
రిండ్లను గౌఁగిట గారవించెదో.

౫౨

క అనుటయుఁ బ్రవరుం డిట్లను
వనజేక్షణ యిట్లు వలుక వరుసయై వ్రతులై
దినములు గడపెడు విప్రులఁ
జనునే కామింప మది విచారము వలదే.

50

"Where is that village of yours?
You won't even rest your feet, you only want
to go home. What a loss!
Are your village huts better than
what is here, our jewel-lit caves,
sandalwood gardens, sandbanks on the river,
these beds of moonlight vines?

51

"To tell you the truth,
my mind is stuck on you. Do you want to leave me
to the torments of love, or hold me
on ravishing beds of flowers where the bees sing,
drunk on honey?"

52

So she had said it—and Pravara replied,
"Young woman, how can you say that
to me, a Brahman committed
to the rites day after day? This love
is not proper. Don't you know that?

೫3

ఉ వేలిమియున్ సురార్చనయు
విప్రసపర్యయుఁ జిక్కె భుక్తికిన్
వేళ యతిక్రమించె జన
నీజనకుల్కడు వృద్ధు లాఁకటన్
సోలుచుఁ జింతతో నెదురు
సూచుచునుండుదు రాహితాగ్నినేఁ
దూలు సమస్తధర్మములుఁ
దొయ్యలి నేఁ డిలు సేరకుండినన్.

೫೪

ఉ నావుడు విన్నఁబాటు వద
నంబున నించుక దోఁపఁ బల్కె నో
భావజరూప యిట్టి యెల
ప్రాయము వైదికకర్మనిష్ఠలం
బోవఁగ నింక భోగములఁ
బొందుట యెన్నఁడు యజ్ఞకోటులం
బావను లౌటకున్ ఫలము
మా కవుఁగిళ్ళ సుఖించుటే కదా.

53

I have to feed the fires, worship the gods,
and serve the Brahmans.
It's long past meal time.
My mother and father are very old; they must be waiting
for me, no doubt uneasy, and faint with hunger.
As for me, I am responsible
for all the fires: if I don't reach home
today, my whole world
will crumble."

54

Now her face fell, as she said,
"Handsome man,
if you let your youth go by
in these dreadful rites,
when will you enjoy your life?
Isn't the point of all these rituals
to go to heaven
to make love to us?

౫౫

సీ సద్యోవినిర్భిన్న సారంగనాభికా
హృతమై పిసాళించు మృగమదంబు
కసటువో బీఱొండఁ గరఁగి కఱ్ఱల నంటి
గమగమ వలచు చొక్కపు జవాజి
పొరలెత్తి ఘనసార తరువులఁ దనుఁదాన
తొరఁగిన పచ్చకప్పురపు సిరము
గొజ్జంగి పూఁ బొదల్ గురియంగఁ బటికంపు
దొనల నిండినయట్టి తుహినజలము

తే వివిధకుసుమ కదంబంబు దివిజతరుజ
మృదులవసన ఫలాసవామేయ రత్న
భూషణంబులు గల విందు భోగపరుఁడ
వయి రమింపుము ననుఁగూడి యనుదినంబు.

౫౬

క అంధునకుఁ గొఱయె వెన్నెల
గంధర్వాంగనల పొందు గా దని సంసా
రాంధువునఁ బడియె దకట ది
వాంధము వెలుఁగు గని గొంది నడఁగిన భంగిన్.

55

Musk freshly taken from the navel of the musk deer—
fragrant civet stuck on branches and melted in the sun
to burn away its caustic taste—
powdered camphor that flaked and fell of itself
from camphor trees—
cool water dripping from *gojjangi* bushes
into crystal cups—to say nothing
of the endless supply of flowers, of many sorts,
soft silken clothes, fruit liqueurs, as many jewels
as you want—they're all here
for you. Enjoy yourself, and make love to me
every day.

56

Would a blind man miss the moonlight?
You're rejecting the company of a godly woman.
You prefer to fall back into the dark well
of family life. You're like an owl who sees daylight
and rushes to hide in its dark corner.

౫౭

ఉ ఎన్నిభవంబులం గలుగు
నిక్షుశరాసన సాయకవ్యథా
ఖిన్నత వాడి వత్తలయి
కేలఁ గపోలము లూఁది చూపులన్
విన్నఁదనంబు దోఁపఁ గను
వేఁదుఱునం బయిగాలి సోఁకినన్
వెన్నవలెం గరంగు నలి
వేణులఁ గౌఁగిటఁ జేర్చుభాగ్యముల్.

౫౮

క కుశలతయే వ్రతముల నగు
నశనాయాసమున నింద్రియ నిరోధమునం
గృశుఁడ వయి యాత్మ నలఁచుట
సశరీరస్వర్గ సుఖము సమకొని యుండన్.

౫౯

తే అనినఁ బ్రవరుండు నీ వన్న యర్థ మెల్ల
నిజము కాముకుఁడైనవానికి నకాముఁ
డిది గణించునె జలజాక్షి యెఱిఁగితేని
నగరమార్గంబుఁ జూపి పుణ్యమునఁ బొమ్ము.

57

How many lives must you live
to embrace a woman who melts like butter
the moment a breeze that has touched your body
touches her—and who grows thin and sad, dying to see
you,
her cheeks resting on her palms? How many lives
must you live for that lucky moment?

58

Does it make sense to torture your body
by fasting and killing your senses, wearing yourself down,
while the heaven of happiness
is right in front of you?"

59

"Whatever you say makes good sense," replied Pravara,
"to a man who wants a woman. One who doesn't feel
desire—
why should he care? If you know the way to my town,
lady with lovely eyes, show it to me now, and god
will bless you.

౬౦

క బ్రాహ్మణుఁ డింద్రియవశగతి
జిహ్మాచరణైక నిపుణ చిత్తజనిశితా
జిహ్మగముల పాలై చెడు
బ్రహ్మానందాధిరాజ్య పదవీచ్యుతుఁడై.

౬౧

వ అనిన నత్తెఱవ యక్కఱకరి పలుకుల కులికి గజిగజిం
గఱవఁ గరకరిం జెఱకువిలుకాఁడు పరఁగించు విరిదమ్మి
గొరకలు నెఱఁకులఁ జుఱుకుచుఱుక్కునం గాఁడినఁ
గడుం గెరలి పరిణత వివిధ విబుధతరుజనిత
మధురమధురసం బానుమదంబు నదటునం
జిదిమిన నెఱుంగక మదనహరునైనఁ జదురునం
గదియ గమకించు తిమురునం గొమిరెప్రాయంపు
మదంబునను నన్యకన్యాసామాన్య
లావణ్యరేఖామదంబునను నొంటిపాటునం గంటికిం
బ్రియుండై తంగేటిజుంటిచందంబునం గొంటుఁదనం
బెఱుంగకకుఱంగటనున్న యమ్మహీసురవరకుమారు
తారుణ్యామౌగ్ధ్యంబులం జేసి తన వైదగ్ధ్యంబు
మెఱయఁ గలిగె నని పల్లవించు నుల్లంబు
నుల్లాసంబునం గదురు మదంబున నోసరించక
చంచలదృగంచలప్రభ లతని ముఖాంబుజంబునం
బొలయ వలయమణిగణచ్ఛాయాకలాపంబు లుప్పరం
బెగయఁ గొప్పు చక్కంజెక్కుచు జక్కవగిబ్బలుం
బోని గబ్బిగుబ్బలం జొబ్బిల్లు కుంకుమరసంబునం
బంకిలంబులగు హారముక్తాతారకంబుల నఖ
కోరకంబులం గీఱి తీరువడం జేయుచుఁ బతిత
వనతరుకుసుమకేసరంబులు రాల్చు నెపంబునం

60

A Brahman lost in his senses is prey to the sharp arrows
of the love god, who is skilled at leading one astray.
Such a man will be ruined, falling from the path
that leads to the kingdom of pure joy."

61

When he said that, the woman was shaken by his cruel words. The love god was shooting an unbroken stream of arrows that cut into her tendermost places. She was enraged. She was so drunk on the honey of those heavenly trees that even if you pinched her, she wouldn't notice. She was proud enough to face even the killer of desire himself in hand-to-hand combat, and she had the full pride of youth and incomparable beauty, unknown among women. She'd found an innocent, handsome young man, as easy to take in as the honey of the *taṅgeḍu* flower, and because of him she could show off all her graces. Her mind was dancing with joy. She was completely confident, unhesitating. She cast flashes from the corners of her tremulous eyes straight on to his face. She raised her hands high, so that the light from her bangles lit up the sky as she straightened her hair. With her fingernails she scraped off spots of saffron that dotted the necklace of pearls on her breasts, big and round as *cakravāka* birds. As if to shake off filaments of flowers fallen from the trees in the forest, she slipped the end of her sari off her breasts. She was looking sternly in every direction in order to

బయ్యెద విదల్చి చక్క సవరించుచు నంతంతం బొలయు
చెలులం దలచూపక యుండఁ దత్తఱంబునంజేసి
బొమముడిపాటుతో మగిడిమగిడి చూచుచుఁ
జిడిముడిపాటు చూపుల నంకురించు జంకెనల
వారించుచుం జేరి యిట్లనియె.

౬౨

శా ఎందే డెందము గందళించు రహిచే
నేకాగ్రతన్ నిర్వృతిం
జెందుం గుంభగతప్రదీపకళికా
శ్రీదోఁప నెందెందుఁ బో
కెందే నింద్రియముల్‌సుఖంబుఁ గను నా
యింపే పరబ్రహ్మ 'మా
నందో బ్రహ్మ' యటన్నప్రాఁజదువు నం
తర్బుద్ధి నూహింపుమా.

౬౩

తే అనుచుఁ దన్నొడఁబఱుచు నయ్యమరకాంత
తత్తఱముఁ జూచి యాత్మ నతండు దనకు
సిగ్గు వెగటును బొడమ నిస్పృహతఁ దెలుపు
నొక్కచిఱునవ్వు నవ్వి యయ్యువిద కనియె.

scare off her girlfriends, who might show up at any moment.
Now she approached him and said:

62

"When the heart unfolds in love, when it finds release
from within in undivided oneness, like a steady flame
glowing in a pot, when the senses attain
unwavering delight—that joy
is really real. Think about the ancient words:
ānando brahma, joy
is ultimate."

63

He saw her eagerness to get him,
and in his heart he felt embarrassed
and disgusted. He smiled a dry smile
to show his lack of interest
and said to her:

౬౪

శా ఈ పాండిత్యము నీకుఁదక్క మఱి యెం
దేఁ గంటిమే కామశా
స్త్రోపాధ్యాయివి నా వచించెదవు మే
లోహో త్రయీధర్మముల్
పాపంబుల్‌రతి పుణ్య మంచు నిఁక నే
లా తర్కముల్‌మోక్షల
క్ష్మీపథ్యాగమసూత్ర పంక్తికివె పో
మీ సంప్రదాయార్థముల్.

౬౫

మ తరుణీ రేపును మాపు హవ్యములచే
తం దృప్తుఁడౌ వహ్ని స
త్కరుణాదృష్టి నొసంగు సౌఖ్యము లెఱుం
గన్ శక్యమే నీకు నా
కరణుల్‌దర్భలు నగ్నులుం బ్రియములై
నట్లన్యముల్‌గా వొడల్
తిరమే చెప్పకు మిట్టి తుచ్ఛసుఖముల్
మీసాలపైఁ దేనియల్.

64

"You talk like a scholar. We've never seen one
like you before. You seem to be an expert in the science
of love. You say the path of the Vedas
is wrong, and making love is right. Why argue
with you? This is how your tradition interprets
the texts about the path to final freedom.

65

Young lady, how could you possibly know
that happiness that comes from the god of fire
when he is satisfied by offerings made to him day
after day, morning and evening? Nothing is dearer to me
than the firesticks, *darbha* grass, and the three fires
themselves. Will the body last? Don't speak to me
about these fleeting pleasures, like honey
on a mustache."

౬౬

చ అనుటయు మాట లేక హృద
యాబ్జము జల్లన మోము వెల్లనై
కనలుచు నీరుదేఱు తెలి
గన్నుల నాతనిఁ బుల్కు పుల్కునం
గనుఁగొని మాటలం బొదువు
గద్గదికం దలయూఁచి యక్కటా
వనిత తనంతఁ దా వలచి
వచ్చినఁ జుల్కన కాదె యేరికిన్.

౬౭

మ వెతలం బెట్టకు మింక నన్ననుచు నీ
వీబంధ మూడన్ రయో
ద్ధతి నూర్పుల్‌నిగుడన్ వడిన్ విరులు చిం
దం గొప్పు వీడం దనూ
లత తోడ్తోఁ బులకింపఁగా ననునయా
లాపాతిదీనాస్యయై
రతిసంరంభము మీఱ నిర్జరవధూ
రత్నంబు పైపాటునన్.

66

So he said. She had no words. Her heart
sank, and her face went pale. Inside
she was on fire. With tears in her eyes
she looked at him, showing him
she was displeased. She shook her head
and said, her voice quivering:
"That's how it is. When a woman comes
asking for love on her own, men think
she's cheap.

67

Don't torture me anymore." She rushed at him,
the knot of her sari coming undone, her breath
coming faster, hair falling loose and scattering flowers,
her body tingling. Her face was begging him.
She—immortal beauty that she was—was desperate
to make love.

౬౮

శా ప్రాంచద్భూషణ బాహుమూల రుచితోఁ
బాలిండ్లు పొంగారఁ బై
యంచుల్మోవఁగఁ గౌఁగిలించి యధరం
బాసింప 'హా శ్రీహరీ'
యంచున్ బ్రాహ్మణుఁ డోర మోమిడి తదీ
యాంసద్వయం బంటి పొ
మ్మంచుం ద్రోచెఁ గలంచునే సతుల మా
యల్ధీరచిత్తంబులన్.

౬౯

క త్రోపువడి నిలిచి ఘనల
జ్జా పరవశ యగుచుఁ గొప్పు సవరించి యొడల్
దీపింప నతనిఁ జూచుచుఁ
గోపమునం జూచి క్రేఁటుకొనుచుం బలికెన్.

౭౦

ఉ పాటున కింతు లోర్తురె కృ
పారహితాత్మక నీవు త్రోవ ని
చ్చోట భవన్నఖాంకురము
సోఁకెఁ గనుంగొనుమంచుఁ జూపి య
ప్పాటలగంధి వేదననె
పం బిడి యేడ్చెఁ గలస్వనంబుతో
మీటిన విచ్చు గుబ్బచను
మిట్టల నశ్రులు చిందువందఁగన్.

68

She fell on him, pressed against him with her swelling
breasts, lit up by the jewels on her upper arms.
She pursed her lips, expecting him to kiss her.
"God help me!" cried the Brahman,
turning his face away. Then he put his hands
on her shoulders and pushed her hard.
Strong minds aren't disturbed by the games
women play.

69

She almost fell, but stood her ground.
She was deeply ashamed.
She fixed her hair. Her body was radiant.
With burning anger she looked at him,
cleared her throat, and said:

70

"You stone-hearted man! Can you push a woman
just like that? Look what you did. You've hurt me here
with your nails." She showed him. Then she started
to cry, sweetly sobbing as if she were in pain, her tears
rolling down her round, full breasts.

౭౧

క ఈ విధమున నతికరుణము
గా వనరుహనేత్ర కన్నుఁగవ ధవళరుచుల్
గావిగొన నేడ్చి వెండియు
నా విప్రకుమారుఁ జూచి యలమటఁ బల్కెన్.

౭౨

ఉ చేసితి జన్నముల్దపము
చేసితి నంటి దయావిహీనతం
జేసిన పుణ్యముల్ఫలము
సెందునె పుణ్యము లెన్నియేనియుం
జేసినవాని సద్గతియె
చేకుఱు భూతదయార్ద్రబుద్ధి కో
భూసురవర్య యింత దల
పోయవు నీ చదు వేల చెప్పుమా.

71

She wept plaintively, her white eyes, lovely as the lotus,
turning red. Looking sadly at the Brahman, she said:

72

"You said you've made offerings to the fire
and prayed. Did any good come from all those things
you've done with no kindness in your heart?
All you need is kindness—and the rest
will follow. What use is your learning if you don't know
this simple truth?

೭೩

సీ వెలివెట్టిరే బాడబులు పరాశరుఁ బట్టి
దాశకన్యాకేళిఁ దప్పుఁజేసి
కులములో వన్నె తక్కువయయ్యెనే గాధి
పట్టికి మేనక చుట్టఱికము
ననుపుకాఁడై వేల్పు నాగవాసముఁ గూడి
మహిమ గోల్పడియెనే మాందకర్ణి
స్వారాజ్య మేలంగ నీరైరె సుర లహ
ల్యాజారుఁ డైన జంభాసురారి

తే వారికంటెను నీ మహత్త్వంబు ఘనమె
పవనపర్ణాంబుభక్షులై నవసి యినుప
కచ్చడాల్గట్టుకొను మునిమ్రుచ్చు లెల్లఁ
దామరసనేత్ర లిండ్ల బందాలు గారె.

೭೪

తే అనిన నేమియు ననక యవ్వనజగంధి
మేని జవ్వాదిపస గదంబించు నొడలు
గడిగికొని వార్చి ప్రవరుండు గార్హపత్య
వహ్ని ని ట్లని పొగడె భావమునఁ దలఁచి.

73

Did Brahmans expel Parashara from his caste because of
what he did with that fisher girl?
Did Vishvamitra lose status in his clan
because he took Menaka?
Did the sage Mandakarni lose his powers
when he lived with godly women?
Did the gods dismiss Indra from his throne
just because he was Ahalya's lover?[11]
Are you greater than all of them?
All those pseudo-sages who pretend to live
on wind, water, and leaves, who wear chastity belts made
of iron—
aren't they prisoners in the arms of ravishing women?"

74

Pravara didn't say anything. He washed off the fragrance
of her body, still lingering on his skin. He took a cleansing
sip of water. He praised
the household fire, forming it in his mind.

౭౫

మ దివిషద్వర్గము నీ ముఖంబునన తృ
ప్తిం గాంచు నిన్నీశుఁగా
స్తవముల్‌సేయు శ్రుతుల్‌సమస్త జగదం
తర్యామివిన్ నీవ యా
హవనీయంబును దక్షిణాగ్నియును నీ
యం దుద్భవించుం గ్రతూ
త్సవసంధాయక నన్నుఁ గావఁగదవే
స్వాహావధూవల్లభా.

౭౬

ఉ దానజపాగ్నిహోత్రపర
తంత్రుఁడనేని భవత్పజాంబుజ
ధ్యానరతుండనేనిఁ బర
దారధనాదులఁ గోరనేని స
న్మానముతోడ నన్ను సద
నంబున నిల్పు మినుండు పశ్చిమాం
భోనిధిలోనఁ గ్రుంకకయ
మున్న రయంబున హవ్యవాహనా.

75

"God of fire, all the gods are fed
through your mouth. The texts praise you
as the Lord. You live inside all worlds.
The offering fire and the southern fire
are born from you. You make all rites
a celebration. Loving husband of Svaha:
Help me now!

76

If I've truly been devoted to giving, praying,
and keeping the fires alive—if my mind is always
focused on your feet—if I have never wanted
another man's wife or money—
put me in my house, this minute, in dignity,
before the sun sinks into the western sea."

೭೭

వ అని సంస్తుతించిన నగ్నిదేవుం డమ్మహీదేవు దేహంబున
సన్నిహితుం డగుటయు నమ్మహా భాగుండు గండు మీఱి
పొడుపుఁగొండ
నఖండసంధ్యారాగప్రభామండలాంతర్గతుండగు
పుండరీకవనబంధుండునుంబోలె
నుత్తప్తకనకద్రవధారాగౌరంబగు తనుచ్ఛాయాపూరంబున
నక్కాన వెలింగించుచు నిజగమననిరోధిని యగు
నవ్వారూథిని హృదయకంజమున రంజిల్లు
నమందానురాగరసమకరందంబు
నందంద పొంగంజేయుచుఁ బావకప్రసాదలబ్ధంబగు
పవనజవంబున నిజమందిరంబున కరిగి
నిత్యకృత్యసత్కర్మకలాపంబులు నిర్వర్తించె నని
మార్కండేయుండు క్రోష్టికిం జెప్పెనని చెప్పిన.

೭೮

క జైమిని యా దివ్యఖగ
గ్రామణులంజూచి వేడ్క గడలుకొనంగా
నామీఁద వరూథిని విధ
మే మయ్యె నెఱుంగఁ జెప్పరే నా కనుడున్.

77

As he praised him like this, Fire came into his body. Pravara became stronger. Like the sun in the midst of the red morning sky, his body was shining like a flood of molten gold, turning the forest yellow and intensifying the passion for him in the heart of that woman who was holding him back from going. With the speed of wind, a gift of the god of fire, he reached his home and performed his daily rituals. That's what Markandeya told Kroshti.

78

Jaimini looked at the birds, his curiosity aflame, and said: "What happened after that to Varuthini? Tell me."

౭౯

శా నిస్తంద్రప్రతిభా సుధీనుత దిశో
న్మీలద్యశశ్శ్రీవధూ
హస్తాగ్రామలకాయమాన మహనీ
యాంభోజగర్భాండ సై
న్యస్తోమోత్థరజోవ్రజస్థగిత కృ
ష్ణాగౌతమీమధ్యభూ
మ్యస్తోకోత్కలరాట్పురీహరణలీ
లావార్య శౌర్యోదయా.

౮౦

క బిసరుహనయనా నవవిధ
కుసుమాయుధ యవధికుధరకూటాంచల భూ
విస్మృమర తేజశ్చంపక
భసల దసత్కీర్తిమలిన పరిపంథిన్నృపా.

79

King, your mind is always awake.
Intelligent people praise you.
Your fame, spreading in all directions,
holds the world in its hand, like a life-giving fruit.
The dust raised by your marching army
cloaks the country between the Krishna and Godavari rivers.
Your unstoppable courage casually conquered
the capital of the Utkala kings!*

80

In the eyes of women in this world, you're a new god of love.
Your power, reaching to the mountain at the end of all space,
is like the champak flower, untouched by black bees, which are
the bad names of your foes.[12]

---

* Modern Orissa.

౮౧

కవిరాజవిరాజితము.

నల నృగ రంతి భగీరథ భారత
నందన కల్ప యనల్పయశ
శ్చులుకితలోక విలోకివధూజన
సూనశరాసన మానఖనీ
ప్రళయఘనాఘన ఘోష జయానక
భాంకృతి భీమచపేట లుఠ
త్కలబరిగీకటకక్షితిరక్షక
కన్నడరాజ్య రమారమణా.

గద్యము.

ఇది శ్రీమదాంధ్ర కవితాపితామహ సర్వతోముఖాంక
పంకజాక్ష పాదాంబుజాధీన మానసేందిందిర
నందవరపుర వంశోత్తంస శఠకోపతాపస ప్రసాదాసాదిత
చతుర్విధ కవితామతల్లి కాల్లసాని చొక్కయామాత్యపుత్ర
పెద్దనార్య ప్రణీతంబైన స్వారోచిషమనుసంభవం బను
మహాప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము.

81

You're like the legendary emperors of the past,
Nala, Nriga, Ranti, Bhagiratha, and Yudhishthira.
Your endless fame swallows up the world.
You drive any woman who sees you
mad with love. You're deep
in dignity. The heartbreaking pounding
of your battle drums broke the king of Kataka
in his capital Kalabarigi, so he fell to the earth.
Great king of the Kannada land!

The great poem called "The Birth of Svarochisha Manu" was written by Allasani Cokkayamatya's son Peddanarya, known to all as the "Creator God of Telugu Poetry," who comes from a family of Nandavara Brahmans, whose mind hovers like a bee around the lotuslike feet of lotus-eyed Vishnu, and who was blessed by his guru Shathakopa with the ability to compose all four kinds of fine poetry. Chapter 2 ends here.

తృతీయాశ్వాసము

౧

క శ్రీవేంకటేశ పదప
ద్మావేశిత సదయహృదయ హరనిటల నట
త్పావక పరిభావి మహాః
ప్రావృతనిఖిలాశ కృష్ణరాయమహీశా.

౨

వ అవధరింపు మమ్మహాత్మునకుం బక్షు లిట్లనియె.

3

శా ఆ భూదేవకుమారుఁ డేఁగినఁ దదీ
యానూన రమ్యాకృతిం
దా భావంబున నిల్పి యంగభవకో
దండోగ్రమౌర్వీరవ
క్షోభాకంపిత ధైర్యయై యలఁత న
చ్చో నిల్వ కచ్చెల్వ త
ద్భూభృన్మేఖల వెంటఁ గానలబడిన్
దుఃఖాబ్ధినిర్మగ్నయై.

Chapter 3

1

Your heart is always reaching out to
the feet of the Lord of the Venkata Hills.
Your splendor, brighter than the fire
in Shiva's third eye, fills all space.
Listen, King Krishnaraya!

2

This is what the birds said to that great man:

3

When the young Brahman left her,
his captivating image still fixed in her mind,
Varuthini was badly shaken by the incessant twanging
of the love god's bow. She couldn't stay there
anymore. She started walking, lost
in sorrow, on the forest paths curving round the mountain.

౪

క తిరుగుచు ధరణీసురవరుఁ
డరిగిన చొప్పరసి యరసి యటఁగానక యా
హరిణాంకముఖి సఖీజన
పరివృతయై మగిడిఁ వచ్చి భావములోనన్.

౫

ఉ అక్కట వాఁడు నాతగుల
మాఱుడిసేసి దయావిహీనుఁడై
చిక్కక త్రోచి పోయె దరిఁ
జేరఁగరాని వియోగసాగరం
బెక్కడ నీఁదుదాన నిఁక
నీకొఱనోములు నోఁచినట్టి నే
నెక్కడ వాని కౌఁగి లది
యెక్కడ హా విధి యేమి సేయుదున్.

౬

ఉ కమ్మనికుందనంబు కసు
గందనిమే నెలదేఁటి దాఁటులన్
బమ్మెరవోవఁ దోలుఁ దెగ
బారెఁడు వెండ్రుక లిందుబింబముం
గిమ్మననీదు మోము గిరి
క్రేపులు మూఁపులు కౌను గానరా
దమ్మకచెల్ల వాని విక
చాంబకముల్శతపత్త్రజైత్రముల్.

4

She walked and walked, looking at all the paths
he might have taken, and couldn't find him.
She came back, followed by her girlfriends,
and she was thinking:

5

"Damn it, that heartless man
walked away from my love.
He pushed me into an endless ocean
of longing. How can I keep myself
from drowning? My prayers
were too few, and his embrace
is too far. God, what can I do?

6

His body is fragrant gold.
His long hair defies the darkest of dark bees.
His face outshines any moon.
His shoulders are tall as mountains.
His waist is so thin you can't see it.
And as for his gleaming eyes—they're far beyond
the beauty of a lotus in full bloom.

౭

ఉ చొక్కపుఁ బ్రాయమున్ మిగుల
సోయగముం గల ప్రాణనాయకుం
డెక్కుడు వశ్యతన్ రతుల
నేఁకటఁ దీర్చి సమేళ మొప్పఁగా
నక్కున గారవించి ప్రియ
మందఁగ నోఁచని యింతిదైన యా
చక్కఁదనం బదేమిటికి
జవ్వన మేటికిఁ బ్రాణ మేటికిన్.

౮

ఉ ఎంత తపంబు సేసి జని
యించిన వారొకొ మర్త్యభామినుల్
కొంతుఁడవజ్ఞ చేసినను
గాయము వాయుదు రే నమర్త్యనై
చింతల వంతలం జివికి
సిగ్గజితిన్మృతి లేని నాదుచె
ల్వింతయు శూన్యగేహమున
కెత్తిన దీపిక యయ్యె నక్కటా.

౯

వ అని వితర్కించుచుఁ గ్రించుఁదనంబునం
బునఃపునః పరిభవకారియై కాఱియంబెట్టు సిరిపట్టి
బెట్టేయం గాఁడి చను నలరంపకట్టియల గుట్టుచెడి
వెచ్చవెచ్చనై హెచ్చి విచ్చలవిడిం గాయు నుద్దామ
విరహ దవదహనదాహంబున దేహంబు తల్లడిల్ల

7

If a woman doesn't have the good luck
of having a lover who is young and handsome
and who makes love to her whenever she wants,
who really loves her, what good is her beauty
and her youth? Why be alive?

8

Human women are lucky.
If their lover rejects them, they die.
But me—I'm immortal! I have to suffer
this shameless sorrow. My beauty
that cannot die is a lamp lit
in an empty house."

9

All this was in her mind, and meanwhile the mean-spirited love god was shooting arrows of flowers at her, humiliating her over and over. Because of them, her defenses were breached, and her body started to shake, scorched by the wildfire of longing. She sighed long and hard, so that a

మల్లడిగొని పెల్లడరు నిట్టూర్పుగాడ్పు విసరులం గస
రెత్తి యంతకంత కంతరంగంబున నింతంతనరాక
పొంగి చింతాసాగరంబు వేగిరంబ వెల్లివొడిచె ననం
దుడిచిన నడంగక సారెకుం దారకల నీరిక లెత్తు
పొగరన నిగనిగ లినుమడిగ నిగుడ మిగులు వగల
బుగులుబుగులున నెగసి యెగసి యొప్పులకుప్ప
లగు ఱెప్పలం జిప్పిలు కాటుక లప్పళించి కరంచి
దరదళదరుణకమలదళ శోణంబులగు దృక్కోణంబులం
దిగువాఱు కన్నీరు చెన్నారు కర్ణద్వయాగోళంబులు నిండి
తనుతాపతపంబగు హాటకతాటంకయుగళంబునం
బడి క్రొంబొగ లెగయింప బిసకిసలయ సగంధంబగు
మణిబంధంబునఁ జికురబంధంబుఁ జేర్చుకొని పొరలం
దుఱిమిన విరు లురుల నరవిరిసి కవిసి యిరులుకొను
గరగరని నెఱికురులు గుఱిగడవఁ బెరిఁగినవగుటం
జేసి రాశివడి మెయిమూసికొని గ్రహగణంబులం జెన్నగు
మిన్ను విఱిగి పయింబడిన వడువున బెడంగువడఁ
గలయం దలకొను పులక మొలకపయిరునకుం
బాఱు దుర్వారవారిపూరంబనం గ్రమక్రమంబున
నంగంబులం గ్రమ్మ చెమ్మటల మిన్నేటి పెన్నీటివఱ్ఱున
మునుంగకుండ సవరించిన మించు కుంభప్లవంబనం
బరిభ్రష్టోత్తరీయంబై బయలువడి యబ్బురంపు
గుబ్బచనుదోయి నిబ్బరంపు మెఱుంగులీనం గుపిత
హరనయనశిఖిశిఖాభస్మీకృత స్మరవిరహశోకంబునం
బడి చందురునిం బట్టుకొని యడలు రతిరమణి
చందంబునం గుసుమితలతాంతనిశాంత
శశికాంతవేదికాంతరంబున మేను సేర్చి వివిధ
దశాంతరంబుల వేఁగుచుండె నంత.

burning wind stirred the ocean of grief to high tide. The brilliant pupils of her eyes, now red as lotus petals, seemed to be emitting dark smoke, for tears, which kept on coming even when she tried to wipe them away, melted her mascara and flowed down her cheeks onto her earrings—and they, hot from the touch of her body, steamed and sizzled. She rested her thick hair on her wrists, fragrant as lotus stems, and flowers were scattered everywhere as the hair came loose and, since it had grown so long, darkened her whole body as if the sky with its planets had fallen over her and made her still more beautiful. Like a flood rushing through a field of growing sprouts, sweat swept over her skin, bristling with goose-bumps; her lovely breasts, uncovered, looked like a raft made of two large pots to keep her from drowning in that overflow. She lay down on a moonstone covered with flowering vines, like Rati, the love god's wife, holding on to his friend the moon as she grieved for her husband, burnt to ash by Shiva's eye. She was going through the various agonies of love.

౧౦

చ తరుణి ననన్యకాంత
నతిదారుణ పుష్పశిలీముఖవ్యథా
భర వివశాంగి నంగభవు
బారికి నగ్గముసేసి క్రూరుఁడై
యరిగె మహీసురాధముఁ డ
హంకృతితో నని రోషభీషణ
స్ఫురణ వహించెనో యన న
భోమణి దాల్చెఁ గషాయదీధితిన్.

౧౧

సీ ఉరుదరీకుహర సుప్తోత్థ శార్దూలముల్
ఝరవారి శోణిత శంకఁ ద్రావ
వనకుంజమధ్య శాద్వలచరన్మృగపంక్తి
దావపావక భీతిఁ దల్లడిల్ల
నాశ్రమాంతర భూరుహాగ్రముల్మునికోటి
బద్ధకాషాయ విభ్రాంతిఁ జూడ
ఘనసానుశృంగ శృంగాటకంబులఁ గాంచి
యమరులు హేమాద్రి యనుచు వ్రాలఁ

తే గాసెఁ బేశలరుచిఁ గింశుకప్రవాళ
ఘుస్మృణ కిసలయ కంకేళి కుసుమగుచ్ఛ
బంధుజీవ జపారాగ బాంధవంబు
లన్నగంబున జరఠారుణాతపములు.

10

"That idiot of a Brahman, full of himself,
has cruelly left this young woman, who was totally
in love with him, to be tortured, helplessly,
by the fierce arrows of desire." As if on fire with anger
at this thought, the sun turned red.

11

Tigers, waking from sleep in mountain caves,
came to drink from the stream, thinking it was blood.
Deer roaming on the grassy slopes, among the trees,
were frightened, thinking the forest was on fire.
Sages in their hermitages looked up at the treetops to see
if their ochre robes were hung there to dry.
Gods descended on the peaks, mistaking them
for Meru, the Golden Mountain.
Scarlet as saffron, coral, or heaps of crimson flowers,
the soft, dense light of the setting sun
painted the forest red.

౧౨

శా శ్రేణుల్‌గట్టి నభోంతరాళమునఁ బా
ఱెం బక్షు లుష్ణాంశుపా
షాణవ్రాతము కోష్ణ మయ్యె మృగతృ
ష్ణావార్ధు లింకెన్ జపా
శోణం బయ్యెఁ బతంగబింబము దిశా
స్తోమంబు శోభాదరి
ద్రాణం బయ్యె సరోజషండములు ని
ద్రాణంబు లయ్యెం గడున్.

౧౩

క తరణి యిదె గ్రుంకుచున్నాఁ
డరుదెమ్మని చంద్రుఁ బిల్వ నరిగెడు రజనీ
తరుణీమణిదూతిక లన
నరిగెం దూర్పునకు నీడ లతిదీర్ఘములై.

౧౪

క క్రుంకె నపరాంబురాశిం
బంకజబంధుఁడు దదీయ బడబాముఖ వీ
క్షాంకురితకుతుకరథ్య ని
రంకుశవేగాపహృత శతాంగుఁడుఁ బోలెన్.

12

Birds flew in formation through the sky.
The hot sun stones cooled down.
Mirages of water dried up.
The orb of the sun turned red as the hibiscus rose.
Space was drained of color,
and the lotus went to sleep.

13

Shadows stretched toward the east, as if they were
messengers of love sent by night[1]
to tell the moon: "The sun is setting.
Come now."

14

The sun sank rapidly into the western ocean
as if the horses that pull the sun's chariot,
aroused by a glimpse of the mare's face[2]
under the water, had broken
into a gallop.

౧౫

వ ఆ సమయంబున.

౧౬

సీ ఏ విహంగముఁ గన్న నెలుఁగించుచును సారె
కును సైకతంబులఁ గూడఁ దారుఁ
దారి కన్గొని యది తనజోడు గాకున్న
మెడ యెత్తి కలయంగ మింట నరయు
నరసి కన్నీటితో మరలి తామర యొక్కి
వదన మెండఁగ సరోవారి నద్దు
నద్ది త్రావఁగ సైఁప కట్టిట్టు గన్గొని
ప్రతిబింబ మీక్షించి బ్రమసి యుఱుకు

తే నుఱికి యెఱకలు దడియ వేఱొక్కతమ్మి
కరుగు నరిగి రవంబుతోఁ దిరుగుతేంట్లఁ
బొడుచు ముక్కున మఱియును బోవు వెదక
సంజఁ బ్రియుఁ బాసి వగ నొక్క చక్రవాకి.

15

At that moment,

16

the *cakravāki* honks
whenever she sees a male and follows him
to the sandy shore. Following him, she sees
that he is not her mate, and now she stretches her neck
and scans the sky. Scanning, with tears in her eyes,
she returns to rest on a lotus leaf. Her mouth dry,
she sips a drop of water. Sipping it, not wanting more,
she looks this way and that, sees her own reflection
in the water, and jumps on it, thinking it might be
her beloved. Jumping in, her wings wet, she moves on
to another lotus. Moving on, forlorn, she pecks at the bees
humming there, then continues her search
as evening falls, to her grief.[3]

౧౭

సీ రవిబింబపతనదీర్ణ పయోధిగర్భని
ర్గత శేషఫణిఫణారత్న రుచియొ
దివసావసాన సందీప్తాస్తగిరి శిఖా
జ్యోతిర్లతా ప్రతానాతపంబొ
తపనధూర్దండ నిర్ధళితదిక్తటదృశ్య
కమలజాండ కటాహ కనకఘృణియొ
చండీశ తాండవోత్సవ సంభృతక్షపా
హస్తాగ్రదీపగభస్తి చయమొ

తే ద్రాగ్విదాహచ్ఛిదావినిద్రాణ మదవ
దంజనాలాన మూలశయ్యా విధాన
వారుణాధోరణాకల్పితోరు శోణ
మృత్తికా రాశియో యన మెఱసె సంధ్య.

౧౮

క బహుళజలప్లవమాన
ద్రుహిణాండము చెమ్మ యుఱికి రూక్షార్కవిభా
రహితతఁ గాటుకపట్టెను
రహి చెడి యన నంధతమస రాసులు బెరసెన్.

17

The sky burned red.
Was it the ruby from the hood of the first snake
showing through the depths of the ocean that broke open
when the setting sun fell into it?
Was it the glow on Western Mountain
from phosphorescent vines that light up
at the end of every day?
Was it a golden light pouring from the vast pot
that is the universe, cracked open
when the sun's chariot smashed against it
with its front pole?
Was it light from the lamp held high by Night
when Shiva dances in fury?
Or was it the expanse of red earth spread by
the elephant driver of the western sky so that Anjana,
the huge elephant of the west, can lie down
at the base of his post and thus quench
his thirst?[4]

18

In the absence of sunlight to keep it dry,
the egg-shaped universe, which floats on water,
turned black with mold and lost its beauty—or so it
seemed
as darkness spread through the sky.

౧౯

సీ మృగనాభిపంకంబు మెయినిండ నలఁదిన
మాయాకిరాతి మైచాయఁ దెగడి
నవపించమయభూష లవధరించి నటించు
పంకజాక్షునిచెల్వు సుంక మడిగి
కాదంబ నికురంబ కలితయై ప్రవహించు
కాళిందిగర్వంబుఁ గాకుసేసి
తాపించవిటపి కాంతార సంవృతమైన
యంజనాచలరేఖ నవఘళించి

తే కవిసె మఱియును గాకోల కాలకంఠ
కంఠ కలకంఠ కరిఘటా ఖంజరీట
ఘనఘనాఘనసంఘాత గాఢకాంతిఁ
గటికిచీఁకటి రోదసీ గహ్వారమున.

౨౦

క అంతటఁ బ్రాచి నిశాపతి
యంతికగతుఁ డౌట విని ముఖాలంబి తమఃకుంతలములు దీర్ఘఁగఁ గొను
దంతపుదువ్వెన యనంగ ధవళిమ దోఁచెన్.

19

It was darker than the skin of Parvati, who smeared musk
all over her body in order to turn herself
into a huntress.[5]
Darker than the dancing Krishna, adorned
with peacock feathers.
Darker than the Black River, Yamuna, with its flocks
of black-footed, black-beaked geese.
Darker than dark Anjana Mountain, covered with forests
of dark trees.
Dark like crows, the peacock's neck, the cuckoo,
herds of elephants, blackbirds, a mass of monsoon clouds.
That's how dark the darkness was that filled the earth.

20

Then a streak of white appeared in the eastern sky,
like an ivory comb that the lady of the east
picked up to comb her long, black hair
when she heard that the moon,
her lover, was on his way.

౨౧

చ మరున కొసంగఁ గాలము త
మశ్చట గాటుకగా నవోదయ
స్ఫురదరుణప్రభాపథిక
శోణితసిక్త సితోడుభక్తమున్
హరిహయదిఙ్ముభస్స్థలము
నం బలి చల్లి వటాంకమున్ వసూ
త్కరభరితంబు నై వెలుఁగఁ
గాంచి సుధానిధి నెత్తె నత్తఱిన్.

౨౨

మ జలజాగారపరంపరల్మఘువదా
శాభిత్తిఁ దీండ్రించుచున్
దళమై వెన్నెలచిచ్చు లంటిన మిళ
ద్బాహ్యాచ్ఛదశ్యామికా
చ్ఛలనం గంది ముడుంగుచో సిమసిమ
చ్ఛబ్దంబుతోఁ బుట్టు న
గ్గలపుం గ్రొంబొగలో యనంగ వెడలెన్
గర్భస్వనద్భృంగముల్.

21

Making the darkness a magical ointment for his eye, Time mixed the redness of the rising moon, like a wayfarer's blood, with white stars to make a dish of blood rice, which he then offered in sacrifice in the eastern sky so he could see the buried treasure of moonlight, marked by the banyan in the moon. He saw it and lifted it high, a gift to the god of love.[6]

22

As if the moonlight streaming from the east had singed
its outer petals black and thick smoke were pouring out
from inside with a sizzling sound,
the lotus closed as buzzing bees
fled in panic.

23

సీ శిథిలా కైరవదళశ్రేణి నొక్కులు దీరె
శశికాంతపంక్తుల జలము లూరెఁ
గోరి కాంతులతోఁ జకోరికల్‌రతిఁ గేరె
వారాశిగర్వంబు మేర మీఱెఁ
ద్రోపడి యిరులు పటాపంచలై పాఱె
దిఙ్ముఖంబుల వింతతెలివి సేరెఁ
జక్రవాకంబు లబ్జకుడుంగములు దూఱెఁ
గామినీకాంతుల కలఁక దేఱె

తే మదనుఁ డమ్ములఁ నూఱె హిమంబు పేరె
జడిసి విరహిణి వగఁ గూరె జారచోర
దర్పములు జాఱె రవికరతాప మాఱెఁ
జూడఁ జూడంగఁ దారక స్ఫురణ దాఱె.

24

మ స్ఫుట సౌగంధిక రాగ రక్తరుచి మ్రైఁ
బూనెం జపాసన్నిధి
స్ఫటికంబట్లుదయాద్రి గైరిక శిర
స్స్థానస్థితిం జంద్రుఁ డ
చ్చోటు వాయన్ శుచియయ్యె నౌఁబ్రకృతి న
చ్చుండైన సన్మార్గియె
న్నటికిం గూటమివంక వచ్చువికృతి
న్మగ్నుండు గానేర్చునే.

23

Night lilies that had wilted by day were now sharp
and fresh.
Moonstones everywhere were dripping wet.
Moonbirds, feasting on moonlight, made love
with delight.
The pride of the ocean was at its peak.
Darkness, defeated, fled in fear.
Space smiled with a newfound clarity.
Ruddy geese hid inside the lotus patches.
Lovers stopped quarreling.
The love god honed his arrows.
Dew gathered.
A woman separated from her lover became still more sad.[7]
Adulterers and thieves took cover.
The sun's heat faded away.
Before your eyes even the stars
lost their light.

24

Rising over the peak of Eastern Mountain,
the moon took on redness from streaks of red rock,
like a crystal placed next to a red flower. As soon as he
passed
that place, he became his natural, clean white.
That's how it is. Keeping bad
company can't turn a good man
bad forever.

౨౫

శా ఆరూఢస్థితిఁ జంద్రికాధవళితా
జాండంబులోఁ జంద్రుఁ డొ
ప్పారెం గాలభిషగ్వరుం డవిరతం
బై కాముకశ్రేణికిన్
మారోత్సాహము నిల్వఁ బాదరసమున్
బంధించి గ్రాసార్థమై
క్షీరస్థాలికఁ బెట్టినట్టి గుటికా
సిద్ధౌషధంబో యనన్.

౨౬

తే రాజు తేజస్వియై గ్రహరాజుమీఁద
నలిగి దాడిగ వెంటాడ నిలువ కతఁడు
బెగడువడి పాఱుచోఁ జెఱఁ దగిలినట్టి
ఛాయ యిది యన నీలలాంఛనము మెఱసె.

౨౭

తే కలయ జగమునఁ గలయట్టి నలుపు లెల్లఁ
దెలుపులుగఁ జేసి నీడలు దెలుపు సేయఁ
గా వశము గామిఁ బొడము దుఃఖమునఁ బోలె
సాంద్రచంద్రిక తుహినబాష్పములు గురిసె.

25

In a sky filled with moonlight, the moon itself
was a white pill that the great pharmacist who is Time
had concocted from mercury and served in a pot of milk
to men in love, to prolong their passion.

26

The moon, rife with energy, furious
at the sun, attacked him, and the sun
was frightened and ran away. His wife,
Shadow,[8] was taken prisoner. You can see
her still—the dark spot on the moon.

27

Moonlight turned everything that was dark in the world
white. Everything but shadows.
Grieving at this failure, she[9] shed
tears of dew.

౨౮

వ మఱియు వికసితకైరవంబు లగు సరోవరంబుల
నిజధవళధాళధళ్యంబున నాక్రమించి యందు
నానందించు నరవిందమందిరకుం బుట్టినింటి
సొబగు చూపి, చూపఱకు నిందుబింబం బిది గ్రహంబు
లివి యను నంతరంబు లేకుండ నేకవర్ణంబు
గావించి, సేవించు చకోరకదంబంబుల పుక్కిళ్ళకుం
వెక్కసంబై ముక్కులకు నెక్కి చిక్కంబడి యొండొండ
బొండుమల్లియల దండడిం దొరఁగు పుప్పొళ్ళ నుప్పతిల్లు
నెత్తావులకు వెకలులై యాడు మొకరి తుమ్మెదలు
రొదలు గల మెఱుఁగుడుంబురువులట్లు మిసమిసని
మెఱవ ససిమెఱుంగు మొత్తంబుల నుమిసి యుమిసి,
యందంద ప్రవహించు నిందూపల స్యందంబులకు
విందులగు నిందీవరమరందంబుల బెందడిం
బడి బందనగొను వలిమించుక్రొమ్మించుటొదులీఁది
యీఁది వడిసడలి సుడివడుచు నొడలోము సోమరిగాలి
యలవోక సోఁకులం గదలెం గదల వనం గదలు
నుపవన కదళీ కేతకీ తాల హింతాల నారికేళ పూగావళీ
కోమల పలాశద్రోణికల ననుపుగల పొరల యోరల
శరధితరఁగల మీఁదనుం బోలె గిఱికొని, యెల్లవల్లికలుం
బూవక పూచిన ట్టుల్లసిల్ల తెల్లుల్లసిల్లిన చందంబునం
దెల్ల తెల్లనై, మొల్లమిగ నంతకంతకు దిగంతంబులు
దంతంబులు దీరిచిన యిడుపులుంబోలెఁ దీండ్రింప
రేయెండ దానగుటం జేసి యెండమావులం బుట్టించె
ననం బట్టుగల పటికంపురాచట్టునేలల నెట్టుకొని,
వెండియుం జిట్టకంబులకుం బెడమొగంబు వెట్టుకొని
పట్టఁబట్టం బోవు ప్రాణభర్తల వెంటంబడి నూపురంబులు
మొరయ వేనలులు విరియఁ గ్రమంబునం బుట్టు
నిట్టూర్పుపవనంబు జవంబునం బైఁటకొం గెడలింప
నందని కౌఁగిటం బొదివి ప్రియంబు చిలుకం బలికి

28

Thick moonlight overpowered all the ponds of water lilies, blooming at night, with its shimmering whiteness, revealing to the goddess of wealth the true beauty of her place of birth—the milky ocean. It made everything into one vast whiteness, so no one could see difference anymore between the moon and the other planets. It choked the moonbirds, drinking it up with their beaks. It became thicker and thicker, settling on the wings of bees that were dancing amid jasmine pollen, so that they looked now like flickering white fireflies. It swam through rivulets of cold dew that had thickened with the flow of honey from white lotuses, like melting moonstones. As if flickering over the waves of the ocean, the moonlight filtered through thin layers of tender foliage from the trees in that pleasure grove—plantain, pandanus, palmyra, date, coconut, and betel—where a somnolent wind was losing speed, winding its way back and forth, so you couldn't tell if the leaves were moving or not moving. It made vines, still unblossomed, seem to bloom, like tassels of *rĕllu* reeds, white all over. In that thick, brilliant light, the very edges of space were glowing white, like doorways marked by elephant tusks. Settling on sparkling crystals, as if intent on creating mirages of its own, the moon acted the part of a nocturnal sun.

When men grew tired of being mocked by their women, they turned their faces and walked away, and the women, anklets chiming, their hair coming undone, rushed after them, trying to catch hold of them, and their breath, coming fast with the effort, blew the top part of their saris off their breasts, and still the lovers were out of reach, so the women,

ముద్దాడు జవరాండ్ర దంతచంద్రికల సాంద్రతం
బంతంబు మెఱసి, మంతనంపువేళల మాటతబ్బిబ్బునం
బుట్టు పొలయలుకలం దలలు వంచి రొద లేని
నాలియేడ్పు లేడ్చు ప్రియుల ననునయింప నింపునం
జనవుమెఱసి చెక్కుటద్దంబులు నొక్కి మొగం బెగయ
నెత్తి ముత్తియంపుముంగఱ రంగునఁ గడలుకొను
బుడిబుడికన్నీటం బ్రతిఫలించి తుఱంగలించు
తనదు నిగనిగలు గనుంగొని నగెనగె ననుచుం
జుంబనం బిడం బోయి కెంగేల నదరంట వాటువడు
కాముకుల వెలవెలపాటుకూటువం గోటికిం బడగలెత్తి
పిండిచల్లినగతిం గాయ డాయ లజ్జించి బుజ్జవంబునం
బొదరిండ్లకుం దార్చి కాంతులం గవయు నంగనాచులగు
నంగనల యంగంబుల పస ముంగిటం బడఁ జలిత
కిసలయాంతరాళంబులం దూఱితూఱి యిరులు
విరియించి పతుల ప్రార్థనంబులం బుంభావ
సురతాడంబరంబునకుఁ దోడుసూపి దూపటిలి
యంగరాగంబులు గరంగం జెమర్చిన చంచలాక్షుల
నిద్దంపుఁ దనూలతలం బుట్టి దట్టంబులగు చిఱుచెమట
బొట్టులం బొడకట్టి తెలుపారు మలయజంపుఁ జిటులు
గందంబుల యందంబు లొసంగి, సంజకడం
దారు నొడివిన సంకేతంబుల నుండక తెరువు గట్టి
పొరువుఁ దరువుల నీడల నడంగి నవ్యాటాలకు
వెనుకపాటునఁ గదిసి ముసుంగు లెడలింప బెగడి
కళవళంపుఁ జూపుల వల్లభులం జూచి యల్లన
నగు నభిసారికల వెడందకన్నుల చెన్ను నన్నుకొని,
పొదలు మదనోన్మాదంబునకుం బ్రోదిగా మోదంబునం
గాదంబరి గండూషించి విటకదంబంబునకుం నొసంగు
నంబురుహముఖుల యెొప్పులకుప్పలగు నిప్పూ
మొగ్గలం బోని బుగ్గలం దగ్గలిక సూపు కమ్మపంజుల
వజ్రపుం జకచకల నకనకలు వీడుకొని కలికితనంబులం

striving for the embrace, speaking tender words, tried to kiss them, and the moonlight became still more dense as it was reflected from their white teeth.

Women became angry when their lovers, in the midst of making love, called them by wrong names (always a fatal mistake); bowing their heads, they appeared to be crying silently as their lovers tried to console them, caressing their cheeks, but in the tears falling rapidly and settling on noses like a nose-ring made of white pearl the men caught sight of their own reflections, full of light, which they mistook for their partners' smile and therefore tried to kiss them—and now the women, still angry, slapped them on their cheeks with their delicate hands, so the men, taken aback, turned pale, enriching the moonlight beyond measure. Like white flour sprinkled everywhere, the moonlight was burning white, and women, pretending to be too shy to make love in that brightness, coaxed their lovers into the shadow of the bushes, but the moonlight, penetrating through the quivering leaves, dispelled the darkness and disclosed on their bodies all the telltale signs of loving. Women, willingly acceding to their lovers' wish, made love to them on top, like a man; sweat pouring from their exhausted bodies melted the colors that were painted on them and settled as beads on their skin, and as the moonlight was reflected off these drops they took on the white beauty of dried, cracked sandal paste.

Men slipped away from the point of rendezvous that had been fixed in advance, at dusk, and, hiding in the shadow of the trees, came from behind to play a trick on the women who were making their way along that path, their heads covered, toward the secret meeting when the lovers tore away their

గలసి మెలసి రతాంతంబునం బరిశ్రాంతి యడంగ
నంగణంబుల నిలిచి యొండొరులకురులు
దువ్వుచు విహరించు సమయంబునం బల్లవులు
కేళి కల్లప్పుడన్నతమ మాటలు దలఁపించిన
నుదరిపడి మందస్మితంబు లంకురించు హుంకృతుల
జంకించి కంకణంబుల రత్నంపుఁ దళుకులు సెదర
నుంకించి వైచు చేమంతిపూబంతులం బుటపుటనై,
మిటమిటం గాయు దట్టంపుఁ బండువెన్నెల మెండున
బెండువడి డెందంబు గంది తాలిమి చిందువండై
కెందలిరుపాన్పునం దను వొందక లేచి కూర్చుండి కన్నీరు
గోట మీటుచు బోఁటితో వరూథిని యిట్లనియె.

hoods and scared them, and the women opened their eyes in alarm and then recognized the men for who they were and smiled, and the moonlight was drunk on those wide eyes.

The moonlight regained its waning strength as it bounced off the brilliant earrings, studded with diamonds, that were dancing on women's cheeks, which were puffed up and shiny like the buds of the *ippa* flower since they were filled with mouthfuls of wine to be given to their lovers, already more than drunk on desire.

After making love with all their skill, now ready for rest, men and women were standing in the open spaces and happily combing each other's hair when the men reminded their lovers of things they'd said at the height of passion. Startled, the women threatened them with a smile and threw at them the white chrysanthemums they were holding in their hands, thus enhancing the moonlight still further, while light scattered from their jeweled bracelets.

Seared by that fierce moonlight, her heart blistered, her patience in splinters, unable to bear her bed of flowers, Varuthini sat up, flicking away her tears with her fingernails, and said to her girlfriend:

29

ఉ నోములు నోఁచినమ్మలు మ
నోరథముల్ దయివాఱ నిత్తఱిం
దామరతంపరై ప్రియులుఁ
దారు విహారము సల్ప వీరిలో
నీమెయి దుఃఖశీల నగు
నే వసియింపఁ దరంబె పోద మా
రామముఁ జూడ నందు సుక
రం బగు సర్వము నంబుజాననా.

30

క అని పలికి పాన్పు డిగి కా
మిని చంద్రాతపము వేఁడిమికిఁ బైఁట చెఱం
గున ముసుఁ గిడి నిజకేళీ
వనిఁ జొచ్చి వియోగవహ్ని వడఁబడి తెగువన్.

29

"This is a place where lucky women
play with their lovers and fulfill all their fantasies.
What I am doing here among them? Misery
dogs my mind. Let's go visit
our garden. Things will be easier there,
my friend."

30

She came down from her bed
with the end of her sari wrapped around her head
to protect her from the fierce heat
of the moon. Moving into the garden,
she was still burning in the flame of separation.
In desperation

30

సీ చనుఁగప్పు దొలఁగ వాసన గాలి కెదురేఁగుఁ
బరువొప్ప నలుఁగులఁ బాఱు కరణి
నిడుదవేనలి నూనెముడి వీడఁ జిగురాకుఁ
బొదఁ దూఱుఁ గార్చిచ్చుఁ గదియు కరణిఁ
బసిఁడిగాజులు పైకి వెసఁ ద్రోచి నునుఁదీఁగఁ
దెమలించు నురి త్రాడు నెమకు కరణి
మొలనూలు బిగియించి వెలఁది వెన్నెలఁ జొచ్చుఁ
బిఱుదీయ కేటిలో నుఱుకు కరణి

తే జడియ దళులకుఁ గురియు పుష్పాడుల మునుఁగు
మావి కడ నిల్చు విరుల నెత్తావిఁ గ్రోలు
విషమసాయకు నేఁపుల విసివి విసివి
తనువుఁ దొఱఁగంగఁ దలఁచి యవ్వనరుహాక్షి.

31

క అట్టియెడ నమ్మృగేక్షణఁ
బట్టి సఖీజనము వెడఁగుఁ బట్టీ తగవే
యిట్టి తెగు వనుచుఁ జెక్కులఁ
దొట్టిన కన్నీరు వోవఁ దుడుచుచుఁ బలికెన్.

31

she tore her sari from her breasts and rushed into the
fragrant breeze
as if she were running into a battery of spears.
The knot of her long hair coming loose, she plunged into
a thicket
of tender leaves, as if leaping into fire.
Pushing her golden bangles high up on her arms, she
disentangled
a twisted vine, as if she were searching for a noose.
Tightening her belt, she sank into thick moonlight,
as if diving into a river without a thought.
Heedless of the bees, she walked straight into a heap of
pollen.
She stood under a mango tree.
She breathed in the sweetness of flowers.
She was sick and tired of being hit by the arrows of Desire
and ready to give up her body.

32

Her friends grabbed her and scolded her:
"You crazy girl! What are you doing to yourself?"
They wiped the tears
from her cheeks and said,

33

ఉ పూఁతపసిండివంటి వల
పుం బచరించు కులంబు నీతికిన్
లేఁత గదమ్మ యిత్తెఱఁగు
లేమ సురాంగన లెల్ల నిట్టి నీ
చేఁతకు మెత్తురమ్మ దయ
సేయక తిన్నని మేను వెన్నెలన్
వేఁతురఁటమ్మ యింత కను
వేఁదుఱు సెల్లునఁటమ్మ యింతికిన్.

34

చ ఉడుపతిబారికిన్ వెఱచి
యూఱట యౌ నని పేరుటామనిన్
ముడివడు కంతుసేనలకు
ముయ్యెల గుట్టయినట్టి యిందు రా
నడఁగునె తాపవహ్ని మన
మై హరిణేక్షణ ముల్లు వుచ్చి కొ
ఱ్ఱిడిచిన చంద మయ్యెఁ బద
మా యెలదోఁటఁ జరింప కింటికిన్.

35

క అని యొడఁబడఁ బల్కుచుఁ దో
డ్కొని వచ్చినఁ బాన్పుఁ జేరి గురుకుచ దనపైఁ
గనకనఁ గనలెడు వెలుఁగులఁ
గనికర మఱి మండు చంద్రుఁ గని కర మలుకన్.

33

"We're different. We put on love
like painted gold. What you're doing
is against our code. No woman from heaven
would approve. Such a beautiful body—
would you fry it in moonlight? One look,
and you're already mad with love!

34

Scared by the moon, we came here, where all the armies
of the love god camp together at the height of spring.
But why would it be any cooler in this garden?
It's like driving in a bolt after pulling out
a thorn. Let's get out of here
and go home."

35

They convinced her and took her home.
Lying on her bed, the young woman looked at the moon
that was burning her without pity with its piercing rays
and said, very angry:

3౬

క ఓచెల్ల విరహిణీవధ
మే చతురత నీకు దురితమే చేయు పనుల్
రాచఱికపు ఫలమే య
య్యో చంద్ర వివేక మెఱుఁగవొకొ గురుసేవన్.

3౭

సీ తొలుదొల్తఁ గమలమిత్రుని వంక రూపాట
దక్షాధ్వరధ్వంసి తన్ను గనుటఁ
బరివేషమిషమునఁ బాశంబు దాల్చుటఁ
గప్పు దేహమునందుఁ గానఁబడుటఁ
గాలవశంబునఁ గాని తోఁపక యుంట
సతతనిష్ఠురగదాన్వితతఁ గనుటఁ
బూని పాండుక్షేత్రమునఁ బ్రవర్తించుటఁ
బ్రకటానురాగతారకుఁ డగుటను

తే నంతరం బెద్ది యాత్మలో నరసి చూడ
రాజ నీకును నల ధర్మరాజునకును
బ్రాణిలోకంబు బాధలఁ బఱుచునపుడు
ధర్మపద మొక్కఁ డెక్కు డా ధన్యునందు.

36

"You bastard, your true talent lies in torturing
women left by their lovers. Is it because you're a king*
that you do such awful things?
Is this what you learned from serving your teacher?[10]

37

What difference is there between you and the killer god?[11]
You both took shape from the sun.
You were both kicked by the god who smashed Daksha's
rite.
You have a halo around you. He has a noose.
You have a black blemish. He's all black.
Both of you show up when the time is ripe.
He carries a heavy club, you carry a heavy sickness.
He slept with the wife of Pandu, the pale hero.
You yourself are pale, moving through a white world.
Your eyes light up when you see the stars.
His eyes are alight with red fire.
So what's the difference? Both of you
torture others, though they say he does it
out of fairness.

---

* Raja—another name for the moon.

౩౮

చ ఒక పెనుఁబాఁపఱేడు చల
మొప్ప రసాతలసీమకుం జకో
రకములు భూతధాత్రికి సు
రల్‌దివికిం బగ దీఱునట్లుగా
మెకమెకపాటుతోడ నిను
మ్రింగక పో రెపుడుం ద్రిలోకకం
టకుఁడవు గాన నీయెడలు
నజ్జుగఁ జేసి కురంగలాంఛనా.

౩౯

క వాతాపివలన నెఱిఁగితొ
శీతకిరణ కడుపుఁ జొచ్చి జీర్ణింపని యీ
రీతి నినుఁ దినియు నాయువు
చేత సురల్‌చెడరుగాక చెఱుపవె వారిన్.

౪౦

తే త్రిపురసంహార మొనరించునపుడు హరుఁడు
బండికల్లుగ నీమేను గండి చేసె
నదియు సెలవాఱి తెగటాఱువైతి చంద్ర
యకట రోహిణియెడ నపథ్యమునఁ జేసి.

38

You may be marked, moon, by an innocent deer,[12]
but you're the scourge of all three worlds.
The big snake Rahu in the nether world,
the moonbirds on earth, and the gods
in heaven—all of them devour you with a vengeance
without pause, reducing you
to a pulp.

39

Did you learn from Vatapi[13]
how to be eaten without being digested?
It's a good thing gods are immortal, otherwise you'd have
killed them in this way.

40

Shiva, at the time of the Triple City War,
made you into a wheel for his chariot.
He made a hole in your body.
You had a fever, but still you slept
with your wife.* It would have killed
anybody else, but, sadly,
you didn't die.[14]

---

* Rohini.

౪౧

తే పాలఁ బుట్టిన మాత్రాన మేలిగుణము
నేఁడు నీకేల గల్గునో నీరజారి
నీటఁ బుట్టిన వాఁడు గాఁడోటు వహ్ని
గాల్చుచున్నాఁడు జగమెల్లఁ గరుణలేక.

౪౨

క గోవధము సేయు తురకల
దైవంబవు నీవు మొదలఁ దక్కక పాంథ
స్త్రీవధము సేయ రోయుదె
నీవర్తన మేమిచెప్ప నీరజవైరీ.

౪3

క విడువక తలపయిఁ గొన్నా
ళ్ళిడి చూచి కళంకి వగుట యెఱిఁగి మహేశుం
డుడుకుచు దక్షాధ్వరమున
నడుగునఁ బడవైచె దాన నడఁగవు చంద్రా.

41

You were born from milk,*
but that doesn't mean you're good.
Fire is born from water, but it still
burns the whole world
without pity.

42

You're the god of those Turks
who kill cows. It's no wonder
you kill women whose men
are away. That, enemy of the lotus,[15]
says it all.

43

For many days Shiva carried you
on his head, until he noticed
that you have a flaw. Then, furious, he trampled you
under his feet when he ruined Daksha's rite—
and still you didn't die![16]

---

* The Ocean of Milk.

౪౪

క గాండీవము నీ చేతిది
పాండవునిం జేరఁబట్టి బ్రతికితి మా వి
ల్లుండిన నేఁడు నిశాచర
చెండవె యల్లునికిఁ దోడు శితభల్లములన్.

౪౫

వ అని పలికి యక్కలికి తేనియ లొలుకు పూములుకుల
జళుకుఁ బుట్టించు నించువిలుతు నుద్దేశించి.

౪౬

చ తొడిఁబడఁ బాఱి పైకుఱికి
ధూర్జటి కంటి కడిందిమంటలో
నడపొడ గానరాక తెగ
టాఱియుఁ గాలినయట్టి మ్రోడు కై
వడి రతిలోచనాంబువుల
వాన నిగిర్చితె పాంథబాధకై
మడియ కనంగ యవ్వెలఁది
మంగళసూత్రమహత్త్వ మెట్టిదో.

44

At first the great Gandiva bow was in your hand. It got
transferred
to Arjuna, and that saved us.[17] Otherwise, you'd have
killed us
with sharp arrows, you and your cousin Desire,
you who prowl through the night."

45

So she said, and then turned her attention to Desire, who was wreaking havoc with his flowers made of arrows, flowing with honey.

46

"Unsure and shaky, you rushed at Shiva
and jumped on him, and he burnt you
without a trace with the fire from his third eye.[18]
But you must have sprouted again, like a burnt tree,
when your wife Rati showered you with her tears.
And for what? So you could torment women like me?
Still, I should praise that woman
for her wifely virtues.

౪౭

శా సాహంకారత శంకరుం డలిగి నే
త్రాగ్నిం బయిం బంపినన్
స్వాహాకాముకుఁడౌట నిన్నతఁడు గా
వం బోలు మోమోడి సం
దేహంబేని రతీశ నీవు మగుడన్
దేహంబుతో నుండు టె
ట్లాహా దైవము దోసకారులకె తో
డై వచ్చు నెప్పట్టునన్.

౪౮

చ జడ నొక యింత లేని నెఱి
చక్కఁదనంబుల నెల్లఁ గూర్చఁగాఁ
బొడ వయినట్టి ధన్యుఁడవు
భోగివి పూవిలుకాఁడ విట్టి నీ
వెడపక నిష్ఠురత్వమున
కెట్లలవాటుగఁ జేసి తక్కటా
పడఁతులమీఁద నేయ రతి
పయ్యెదకున్ ననుపైన చేతులన్.

47

Angered by your pride, Shiva shot fire from his eye
against you, but Fire was himself totally in love
with Svaha, his wife—and therefore,
god of love,
he didn't kill you. There's no doubt about it. Otherwise,
how could you still have a body? Bad guys
have all the luck.

48

All forms of beauty have come together
in you. There's nothing dull about you.
You're lucky. You live in luxury.
You wield flowers as your weapons.
How could a person like you do such cruel things
to women? Your hands should be playing
with Rati's breasts!"[19]

౪౯

తే అనుచు నిందించి వలవంత యినుమడింప
నవ్వారారోహ విదళిత హల్లకముల
కమ్మపుప్పొడి పై దుమారమ్ము రేఁచు
మలయ మంథర పవనుపై నలుక వొడమి.

౫౦

ఉ అక్కట గంధవాహ తగ
వా హరిణాంకునిఁ గూడి పాంథులం
బొక్కఁగఁ జేయఁ బావకుని
పొం దొనరించి జగమ్ము లేర్చు నీ
యక్కొఱగామి మాన వది
యట్టిద చుల్కనివృత్తి దుర్జనుం
డొక్కనిఁ జొచ్చి క్రిందుపడు
నొండ్లకుఁ గీ డొనరింపఁ గల్గినన్.

49

She went on blaming him, but she felt
twice as bad as before. So, young woman
that she was, she turned her anger
against the wind from the south,
which was dusting her with pollen
from the red lotus in full bloom.

50

"Wind, is it fair to team up with the moon
to torture helpless women like me?
You haven't given up your useless
old habit of fanning flames
so that together with Fire
you burn up the whole world.
But that's how it is. A man who is bad
to begin with doesn't mind stooping lower
by assisting some other villain—
as long as he can still harm others.

౫౧

క నాలుకలు రెండు నిమ్నుం
గ్రోలనె కల్పించె నలువ ఘోరాహికి న
న్నాలి గ్రహ మిపుడుఁ దెగఁ దినఁ
జాలద మృదుపవన విరహిజన దురితమునన్.

౫౨

వ అని పలికి యక్కలకంఠకంఠి దీపించు తాపంబు
పెల్లున మూర్ఛిల్లినం దోడిపల్లవోష్ము లల్లనల్లన
హల్లకంబుల హిమాంబుపూరంబులం గర్పూరపటీర
కర్దమాసారంబులం జెంగావుల మృణాళభంగంబుల
నంగంబులకుం జలువ పుట్టింప నెట్టకేలకుం దెలిసె
నంతఁ బ్రభాతసమయం బగుటయు నొక్క పువ్వుబోఁడి
వరూథినితో నిట్లనియె.

౫౩

ఉ పాటన సేయమిం గురులు
పైఁబడి శీర్ణపటీరపంక లా
లాటికమై దరస్మిత వి
లాసపుఁజంద్రిక డొంకి వాడుటం
దేటఁ దొఱంగి విన్న నగు
నీ మొగమో యన మాసి చంద్రుఁడో
పాటలగంధి వ్రాలె నదె
భానురుచిం దన కందు మీఱఁగన్.

51

God thoughtfully gave two tongues to snakes
so they could eat you up.[20] But even the fiercest
of snakes weren't able to finish you off,
gentle wind—
because of our
bad luck."

52

Unable to bear the blazing heat of her loneliness, the young woman, her voice melodious as the cuckoo, fell into a faint. Her girlfriends applied cooling devices such as red lotus flowers, ice water, showers of sandal paste and camphor, red cloth, and bits of lotus stems. In the end, she came to. By then night was ending. One of the girls said to her:

53

"Look at the moon, my dear.
He's just like you.
Your black hair is all over your face, uncombed.
The dot on your forehead is smudged and smeared.
Your sweet smile has lost its light, your face
its luster. As for the moon, he's sinking,
turned pale, so all you can see
is his dark stain.

౫౪

సీ సకుటుంబముగ వీఁగి చరమశైలముఁ జేరు
తుహినాంశు దుముదారుదొర యనంగ
నాసీరమై వచ్చు నలినబాంధవు దెక్కి
యంబుపై దీపించు నద్ద మనఁగ
నరుణాగ్రనిబిడ వాద్యములలోఁ గనుపట్టు
సమయశాంఖికుచేతి శంఖ మనఁగ
నినుఁ డప్పు డజుఁ డొట ముమున్న పడివాగె
గొనివచ్చు రాయంచ కొదమ యనఁగ

తే నుదయగిరిమీఁదఁ గోవురంబుండి నిగుడు
నహిత రవిరశ్మిచే బద్ధుఁ డగుచుఁ దోడి
బలఁగ మైనట్టి చుక్కల వలస త్రోవఁ
జూప నేతెంచె నన వేగుఁ జుక్క వొడిచె.

౫౫

మ సకలాశాగతి నర్మకోపవిరతి
శ్రౌతక్రియారంభణా
త్మక వర్ణత్రయికిన్ మదుచ్చరిత శ
బ్దానమే మూల మిం
తకుఁ బోలన్ వినుఁడంచుఁ దెల్పుగతిఁ జెం
తం గొండపై పల్లెలం
గృకవాకుల్మొరసెన్ గృహోపరిఁ ద్రిభం
గిన్ భుగ్నకంఠధ్వనిన్.

54

And here's the morning star,
like a rearguard for the moon, who is
fleeing with his family to the Western Mountain.
Or like a mirror set on the flag that heralds the arrival
of the vanguard in the army of the sun.
Or like a conch in the hands of Time the trumpeter
in the orchestra that goes before the morning sun.
Or a royal white goose ready to be mounted
by the rising sun, who is Brahma at that moment.[21]
Or like a scout attacked by the enemy army
that is sunlight, but who stays at his post
to show his soldiers the road to retreat.

55

Cocks are crowing from the rooftops
in villages beyond the hills
as if to say, 'Listen to us!
When we cry out in our three distinct tones,
some of you set off for work, to make money.
Couples quit quarreling and make love.
Others turn to their morning prayers,
    as the texts command.
We know the time for life's three goals.'*

---

* Profit (*artha*), desire (*kāma*), and piety (*dharma*).

౫౬

మ ఇనుఁ డస్తాద్రికిఁ బోవఁ గొల్లకొని నేఁ
డేతేరఁ దద్దీప్తి నం
జనసంబంధజ బాంధవంబున రతి
శ్రాంతాంగనానేత్రకో
ణనికాయంబుల డాఁచి తద్ధవళిమం
దాఁ బూనెనో చొప్పు మా
ర్ప ననన్ వెల్వోలఁ బాఱె దీపకళికా
వ్రాతంబు శాతోదరీ.

౫౭

శా వాలారుం గొనగోళ్ల నీ వలసతన్
వాయించుచో నాటకున్
మేళంబైన విపంచి నిన్న మొదలున్
నీ వంటమించేసి యా
యాలాపంబె యవేళఁ బల్కెడుఁ బ్రభా
తాయాత వాతాహతా
లోలత్తంత్రుల మేళవింపఁగదవే
లోలాక్షి దేశాక్షికిన్.

56

Look at this row of pale lamps:

Yesterday, at sunset,
they stole the sun's red glow.
Now he's coming back,
so they've hidden it in the corners
of the eyes of women worn out
by a night of love and taken their pallor
in exchange. These eyes were happy to do
this friendly favor—they get eyeliner
from the lamps.[22]

57

Last evening you were idly playing your vina,
which you tuned to an evening raga.
Since then you haven't touched it.
Now it's playing the same raga
when the dawn breeze strikes the strings.
It's the wrong time. Dear friend
with dancing eyes, won't you tune it
to a morning mode?[23]

౫౮

చ పలుకులు నేర్పు వేళఁ గల
భాషిణి నీ విటు లుండఁ బంజరం
బుల నరగన్ను వెట్టి ముఖ
ముల్‌చరణాగ్ర నఖాళిఁ గ్రోఁకుచున్
నిలుగుచు నావులించుచు వ
నీవిహగోత్కర మెట్లు వల్క న
ప్పులుకులె యబ్జు లెత్తి విని
పల్కెడు వింటివె కీరశారికల్.

౫౯

మ ఉరుసంధ్యాతపశోణమృత్కలితమై
యొప్పారు బ్రహ్మాండ మ
న్నరడిం గాలపుహోంతకాఁడు చరమా
గస్కంధముం జేర్చు ని
బ్బరపున్ సంగడమో యనన్ శశి డిగెం
బ్రాగ్భూమిభృత్కేతవే
తరబాహాగ్రపు సంగడం బనఁగ మా
ర్తాండుండు దోఁచెన్ దివిన్.

58

These parrots and myna birds, half asleep
in their cages, scratching their beaks
with their claws, stretching and yawning,
hear the harsh sounds of the wild birds
in the forest—and repeat them. Can't you hear them?
This is the hour you should be teaching them to talk.

59

The moon is setting,
as if the wrestler who is Time, exercising
with weights in the gymnasium that is
the universe, had thrown a huge white ball
from his left shoulder, Sunset Mountain, onto the red soil
of sunrise. Now he's raising the ball of the sun
to his right shoulder, Mountain of Dawn.

౬౦

చ కరకరి గూఁటఁ గఱ్ఱి యిడఁ
గా మొఱవెట్టెడులీల బాలభా
స్కర కరకాండకందళవి
ఘట్టన నించుక వాయివడ్డ తా
మర మొఱ వెట్టి వెట్టి పలు
మాఱును వాకిలి దాఁటి యూఁగుచున్
మొరయ విపంచి మీటుగతి
మ్రోసి యళుల్‌వెడలెం గొలంకులన్.

౬౧

చ అడరు నవీన భానుకిర
ణానల మంటినఁ గూడుకొన్నపు
ప్పొడికొలు చెల్ల మోచికొని
పోయెడి సంభ్రమమొప్పఁ గంటివే
పడఁతి భవద్విహారవన
పద్మసరఃకుముదాలయంబులన్
వెడలు మిళిందబృందములు
వీఁపు పిశంగిమ కైతవంబునన్.

60

Like baby birds crying
when some cruel person pokes a stick into their nest,
bees are moaning as the rays of the sun
strike through half-opened lotus flowers.
Again and again they emerge
from the entrance, hesitant to move on,
and finally fly away, humming
like the strings of a vina.

61

Can you see those bees rushing
out of their homes in the lotus flowers
in the ponds where you play, as if these houses
had caught fire when the sun's rays hit them
and the bees were carrying away the golden pollen
that is their stored wealth? Notice
their yellow backs.

౬౨

చ కొలకొలఁ గూయుఁ బై నొఱగుఁ
గుత్తుకఁ గుత్తుకఁ జుట్టుఁ బాఱు చి
ల్వాల క్రియఁ గానరానిగతు
లన్ మయి మైఁ బెనఁచున్ జనించు న
శ్రు లఱుత నొత్తు సోలు నిలు
చున్ విధిచాతురిఁ గూడియున్ రతిం
దలఁపవు కంటె పాసిన వె
తల్దలఁపించుచుఁ గోకదంపతుల్.

౬౩

ఉ ఇందునిభాస్య వాఁడనఁగ
నింద్రుఁడొ చంద్రుఁడొ యా యుపేంద్రుఁడో
యిందులకై వగం బొగుల
నేటికి నేఁటికి నందుఁ బోదమా
నందనభూమి భూమిసుర
నందనుఁ డుండకపోఁడు రమ్మో నీ
చందము నందముం గనిన
జవ్వని యెవ్వని వెఱ్ఱిఁ జేయదే.

62

Look:
They call out joyfully.
One falls onto the other.
Like snakes, they twine their necks.
They weave their bodies together in ways
you can't predict. They wipe away
each other's tears of joy with their necks.
They lose themselves in ecstasy.
For a second they stand still.
Though they've found each other again
by sheer luck, thinking only about how much
they missed each other, these *cakravāka* birds
are in no rush to make love.[24]

63

My beautiful friend—
come to think of it, who is he? Is he an Indra
or a Chandra or the lord supreme?
Why grieve over him?
Let's go now to that garden.
We're certain that Brahman
will still be there. Can any man see you
even once
without going crazy
for you?

౬౪

ఉ ఏల దురంతవేదన మె
యిం బొరలాడెదు తాల్మి దక్కి మే
లే లలితాంగి యెంత పని
లెమ్మిది విప్రవరుండు గోలయున్
బాలుఁడు గాన నప్పటికిఁ
బైఁ బడఁ గొంకెను గాని వానికిన్
గా లొకచోట నిల్చునె వ
గన్ మగుడన్ నినుఁ జూచునంతకున్.

౬౫

క రా రమ్మనుటయు దివిష
న్నారీరత్నంబు నికట నాకధునీ క
ల్హారాంభోరుహమధురస
ధారా చంద్రకిత సలిల ధౌతాననయై.

64

Why toss and turn in pain?
Does it do you any good?
Get up.
It's not such a big deal.
That Brahman is young
and inexperienced. That's why
he hesitated instead of falling
in your lap. He's probably pacing
up and down in that garden, hoping
to see you once more.

65

Come now." She finished speaking,
and the woman of the gods washed her face
in the fresh waters of the heavenly river, which were
dancing with many colors, like a peacock's tail,
and sweetened by the nectar of red lotus flowers.

౬౬

సీ ఘనసార పంక మొక్క లతాంగి దెచ్చిన
ముట్టి వ్రేలనె చుక్కబొట్టు పెట్టి
యింతి యొక్కతె పూవుఱెత్తు లెత్తినఁ జూచి
విసువుతో నొకకొన్ని విరులు దుఱిమి
పడఁతి యొక్కతె రత్నపాదుక లిడ నిల్చి
తొడుగ కవ్వలికిఁ బో నడుగు వెట్టి
బాగాలు వెస నొక్క పద్మాక్షి యొసఁగిన
వెగ్గలం బని కొన్ని వెడల నుమిసి

తే సగము గొఱికిన యాకును సఖులు పిలువ
సగ మొసఁగు నుత్తరముఁ దెల్వి సగము మఱపు
సగము నయి చింతచే సగ మగుచు నరిగె
నవ్వరూథిని యంతికోద్యానమునకు.

౬౭

వ ఆ సమయంబున దేవజాతిత్వజనిత
విమలజ్ఞానపాటవంబునం దద్వృత్తాంతంబు సమస్తంబు
నెఱుంగుటంజేసి.

66

One of her girlfriends brought her fresh camphor.
She dipped her finger in it and quickly
    dotted her forehead.
Another girl brought her bunches of flowers.
    With some impatience,
she picked a few and tucked them in her hair.
Someone brought her jeweled sandals.
She didn't even put them on.
She wanted to go barefoot.
They brought her betel leaves to chew, but she complained
they were too many and spit some out.
She bit off half a leaf. She half-answered her friend.
She was half awake and half
lost in thought. She went to the garden nearby.
She wasn't quite herself.

67–68

Now there was a certain gandharva who had once been
    taken
by her beauty and had fallen in love with her,
but whom she had rejected. He suffered agonies
of unrequited passion. Skilled in the science
of making love, he still wanted her. At this time,
because he was endowed with the lucid powers
of a god, he had seen everything that had happened.
He said to himself:

౬౮

శా ఏ గంధర్వుఁడు తద్విలాసములు ము
న్నీక్షించి తా నెంతయున్
రాగాంధుం డయి కోరి హత్తక గడున్
రారాపులం గంతుఁ డు
ద్వేగం బందఁగఁ జేయ నెవ్వగల ను
ద్వేళ్లూరుచున్ వేఁగువాఁ
డా గంధర్వకుమారుఁ డంగభవవి
ద్యాపారగుం డాత్మలోన్.

౬౯

ఉ ఒక్కొకవేళఁ బద్మముఖి
లొల్లమి సేయుదు రొక్కవేళఁ బె
న్మక్కువ నాదరింతురు క్ష
ణక్షణముల్‌జవరాండ్రచిత్తముల్
పక్కున వేసఱుం జన దు
పాయములం దగు నిచ్చకంబులం
జిక్కఁగఁజేసి డాసి సతి
చిత్తముఁ బట్టి సుఖింపఁగాఁ దగున్.

౭౦

క అని తలఁచి యవ్విలాసిని
యనిశముఁ గ్రీడించు పుష్పితారామంబున్
మును కలుగఁ జొచ్చి యొక చం
దనభూజము నీడ నిల్చి దంభం బమరన్.

69

"Women are fickle. Sometimes they turn their face away,
sometimes they fall all over you. They change their minds
every other minute. One shouldn't lose patience.
One needs to think up some strategy, and a little flattery,
to make them come to you. If you follow their moods,
you'll have a good time."

70

With this thought, he went
to the flower garden where Varuthini always played.
He got there ahead of her and, standing
in the shade of a sandalwood tree, he set to work
with his magic.

౭౧

సీ అర్ధచంద్రునితేట నవఘళించు లలాట
పట్టిఁ దీర్చిన గంగమట్టితోడఁ
జెక్కుటద్దములందు జిగి వెల్లువలు చిందు
రమణీయ మణికుండలములతోడఁ
బసిఁడి వ్రాఁత చెఱంగు మిసిమి దోఁప జెలంగు
నరుణాంశుకోత్తరీయంబుతోడ
సరిలేని రాకట్టు జాళువా మొలకట్టు
బెడఁగారు నీర్కావి పించెతోడ

తే ధవళధవళము లగు జన్నిదములతోడఁ
గాశికాముద్ర యిడిన యుంగరముతోడ
శాంతరస మొల్కు బ్రహ్మతేజంబుతోడఁ
బ్రవరుఁ డయ్యె వియచ్చర ప్రవరుఁ డపుడు.

౭౨

క ఇట నవ్వరూథినియు నొ
క్కొటఁ గతిపయసఖులు దన్నుఁ గొలిచి నడువఁగాఁ
జటుల ఝళంఝళరవ పద
కటక సమాకృష్ట కేళి కలహంసిక యై.

71

On his forehead, brighter than a half-moon:
a dot made from mud of the Ganga.
Earrings of crystal, reflecting off his cheeks,
smooth as mirrors.
A shawl red as the rising sun,
with a brilliant gold border.
A belt of matchless gold, and neatly tucked into it,
pleats of a rose-colored dhoti.
Brahman threads, clean and white.
A ring marked with the seal of Kashi.
A gentle, godly glow on his face—
the gandharva that he was became a perfect Pravara.

72

Meanwhile, Varuthini walked into the garden
with a few of her girlfriends, the tinkling of her anklets
calling to the geese, her other playmates,
to gather round.

23

సీ ఉరగఫూత్కార ధూమోగ్ర గంధముఁ బాసి
పొలయుఁబో యీతావి మలయపవనుఁ
డనలాక్షు పెడబొబ్బ నలమిన తలదిమ్ముఁ
బాయుఁబో యీ తేంట్ల పాట మరుఁడు
ఘర్మ సామీప్య సంకలిత దాహస్ఫూర్తి
నాఁగుఁబో యీ నీడనల్ల మధుఁడు
గరళసోదర్యాత్తకర సుధాకటుకత్వ
ముడుపుఁ బో యీ తేనె నోషధీశుఁ
డనఁగఁ జంపక కురవక పనస తినిశ
నిచుల వంజుల దాడిమీ విచికి లామ్ర
పాటలీ పూగ కేసర ప్రముఖతరుల
సొబగు మీఱు నుద్యానంబుఁ జొచ్చి యచట.

24

మ పవమానప్లవమాన పంకజ రజఃపాళీ పిశంగచ్ఛవీ
భవదభ్యర్ణ వికీర్ణకృత్రిమ సరి
త్పాథస్తరంగాహతైం
దవపాషాణవితర్దికాతలమునన్
నాళీకపత్త్రాక్షు లు
త్సవ మొప్పన్ విహరించుచున్ సరసవా
చాప్రౌఢిమల్‌మీఱఁగన్.

73

There, in that garden,
a sweet breeze from Malaya Mountain was blowing,
free from the caustic odor
from the hissing breath of snakes,[25]
and the music of the bees cured the love god
of the headache he got when fire-eyed Shiva
roared at him, and Spring, fearing the thirst
he would soon feel when summer arrived,
found comfort in the shade of trees, and the moon
sweetened his immortal rays with honey from flowers
to wash away the sharp taste of the poison born, with him,
from the sea. Everywhere there were flowers:
champak, *kuravaka, tiniśa, nicula, vañjula,*
jack-fruit, pomegranate, jasmine, mangos, areca,
and many others.

74

The girls moved onto a platform made of moonstones,
washed by waves from little man-made streams, the water
golden-green and glowing with the pollen of lotus flowers
borne by the wind. They were vying with one another, as
    on a holiday,
seeing love everywhere.

౭౫

చ బటువయి విజ్ఞువీఁగి పరి
పాటిగఁ బూచి పరాగపుంజ మొ
క్కోటఁ గలయంగఁ బర్వఁ గొన
కొమ్మను గోయిల మించనొప్పెఁ జెం
గటి యెలమావి హారరుచి
గందవొడిం గనుపట్టి నీలతా
స్ఫుటతర చూచుకం బగుచుఁ
బొల్చు వనేందిరగుబ్బ చన్ననన్.

౭౬

తే వెలఁది యిచ్చటి సంపెంగ విరులు గహన
దేవతల యిండ్ల నెత్తిన దీపశిఖలు
గాక యుండినఁ బంచబంగాళ మగుచుఁ
బాఱునే మత్తమధుకర పటల తమము.

౭౭

చ అపరిమితానురాగసుమ
నోలస యై చిగురాకుఁ జేతులం
దపసిని గౌఁగిలించె వని
తా యిదె రంభ దలంప రంభ దా
నపరిమితానురాగసుమ
నోలస యై చిగురాకుఁ జేతులం
దపసిని గౌఁగిలించు టుచి
తంబె కదా యన నవ్వె రంభయున్.

75

"Look at this mango tree. It's round and full
and proud, with flowers springing up all over
and a thick layer of pollen, and there's a cuckoo
sitting on a high branch. It's like the breast
of the forest goddess covered in pearls
and sandal powder, with a dark, sharp nipple
on top."

76

"Look, my friend. These champak flowers
are lamps lit in the house of the forest gods.
If they weren't, why should the heavy darkness of bees
flee in panic?"[26]

77

"Here is Rambha, the banana plant.
It's flowering red, as if in love, and with its delicate leaves
that could be hands it's embracing the tree
we call 'sage.' There's nothing strange about that.
That's what our Rambha always does. She hugs
a sage with her hands, heavy with love."
Rambha heard them and laughed.[27]

౭౮

అ కొమ్మ కన్నుఁగవకుఁ గోరగింపఁగఁ బూచి
తఱుచు జొత్తు గ్రక్కు దాసనంబు
గవియు నీతమాల గహనాంధకార వి
తానమునకు నుదయభానుఁడయ్యె.

౭౯

తే శ్యామలోపరినిబిడపత్త్రాభ్రములకుఁ
గాండషండంబు దిగు వానకాళ్ళు గాఁగఁ
బంకరుహనేత్ర వర్షర్తుశంక నొసఁగు
పోఁకబోదియ నవకంబు మోకఁ గంటె.

౮౦

ఉ చూతమె డాసి పక్వతర
శుక్తిపుటాంతర దృశ్య మౌక్తిక
వ్రాతములై వెలుంగు గరు
వంపుఁ గొటారుల నొప్పు తామ్రప
ర్ణీతటమట్లు జీర్ణదళ
బృంద సమావృత పాండురప్రసూ
నాతిమనోజ్ఞ మూలముల
నర్థి నెసంగు మధూకసాలముల్.

78

"The *dāsana* tree, flowering red,
dazzling to the eye, is like sunrise in
the vast darkness of the black
tamāla trees."

79

"See the areca trees, their leaves dark as rainclouds,
and their smooth, white trunks flowing downward
like streaks of rain.
From here it seems
the monsoon has begun."

80

"Like heaps of pearls showing through oyster shells
that litter the banks of the Tamraparni River,
white flowers enclosed in dry leaves
blanket the roots of *madhūka* trees.
Come see them."

౮౧

క పంకజముఖి విరహులపయిఁ
గింకన్ నిజసైన్యకోటికిని సెలవిడు మీ
నాంకుని కరతల మన నల
కంకేళిం జిగురు గాలిఁ గదలెడుఁ గంటే.

౮౨

చ నునుఁజిగురాకు మేయుతఱి
నోరికెలంకులఁ దేఁటి గుట్టినన్
వనతరు శాఖలం గువకు
వధ్వనిఁ బాఱు పికాంగనం బికం
బనునయ మొప్పమాన్పు గతి
నాత్మముఖంబు ముఖంబుఁ జేర్చి చుం
బన మొనరించె సందుసుడి
మాయలుగా మగవారికృత్యముల్.

౮౩

క అని పొగడుచు నొయ్యారపు
టనువున జడ లల్లి జిలుఁగు లగు పయ్యెదలం
జనుకట్లు గట్టి గట్టిగ
ననిమిషకాంతలు లతాంత హరణోత్సుకలై.

81

"Look at the red leaf of *kaṅkeḷi*
waving in the wind
like the hand of the love god
commanding his army to attack
lonely lovers."

82

"The cuckoo was happily
chewing on a tender leaf
when a bee stung her on her beak.
She cried out in pain, trying
to fly away. The male pretended
to console her, pressing his beak
to hers, and stole a kiss.
That's how men are—always looking
for some sly way to get
what they want."

83

They were enjoying the garden.
Gracefully, they braided one another's hair,
tightened their saris over their breasts,
and went off to pick flowers.[28]

౮౪

రగడ.

నేర్పువై నల్లయది నెఱుల౯ దొలుపూ౯ దుఱిమె
దర్పకున కర్పింప౯ దల౯ప దెంతటి పెరిమె
యింతి పావురపురొద యేల వినె దారజము
వింతయే విరహిణుల వెత౯ బెట్టు బేరజము
సురపొన్నక్రొన్ననల్ సొచ్చి నలుగడ వెదకు
తఱు౯గ దందుల తావితండంబు క్రొవ్వేదకు
నఱిమి నను౯ జివురునకు నగునె కంటక మాడ౯
జుఱుకు మనె వేఱొక్కచోట౯ గంటక మాడ౯
గుందములు నీ కొస౯గ౯ గూర్చితిని గైశికము
నిందులకు వెల యడుగ నేల విడు వైశికము
చిఱు౯దేంట్ల కొస౯గె గుజ్జెన౯గూళ్ళు గొజ్జంగ
నెఱు౯గ కది పూ వంద నేల యిటు రజ్జంగ
నెదిరింప౯ బోలు నీ వింతి రతిపతి౯ దెగడ౯
బొదల౯ జిగురుల తుదల౯ బూచి యున్నది పొగడ
పుడుకు మల్లన గందవొడికి నీ ప్రేంకణము
దడయ కిటు నీకిత్తు౯ దగ రత్నకంకణము
నెరసి పో౯ జూచెదవు నిలునిలువుమా కనము

84

"Look at how deftly she's picked the first flower
to stick in her hair."
"She didn't offer it to the love god.
It's not fair."

"Why listen to the cooing of the dove?"
"It tortures anyone in love."

"Look for fresh *surapŏnna* flowers."
"Put them in your hair, the fragrance lasts for hours."

"You've pushed me to the edge, made me step on a thorn,
now you yell at me with scorn."

"I made a garland of jasmine to give you for free.
Don't ask how much it costs. It's from me."

"The *gojjanga* bush makes soft honey for baby bees.
This girl didn't know that when she picked the flower.
Don't be displeased."

"You insulted the love god, and he's going to get you.
He's ready with red *pogaḍa* flowers, and he'll never
forget you."

"Pick the *preṅkaṇa* flower and make perfumed dust.
I'll give you in return a bracelet from my wrist."

గురియు తేనెల జీబుకొన్న దంతట వనము
కా దల్లయది ఫుల్లకంకేళి పన్నిదము
మోదు గోడిన నీదు ముత్యాలజన్నిదము
ఏటవా లైనయది యీ యర౮టిబాలెంత
చేటునకె యగు చూలుచే౮ గలుగు మే లెంత
నెల౮త యీ గేదంగి నీకబ్బె బుక్కాము
చిలుకు నీ పుప్పొళ్ళు చెంచెతల బుక్కాము
మితిలేని తేనె నామెత చేసె విరవాది
యితర లతికల మరిగి యే౮గు నది పరవాది
కలిగొట్లు ప్రా౮కువేడ్కలె నీకు౮ దఱచెదను
నలినాక్షి కడిమిగండమున కే వెఱచెదను
గురువెంద నదె గిలుబుకొనియె౮ బయ్యెరదొంగ
విరుల౮ గరికుంభకుచ వెర౮జు మై యర గ్రుంగ
మెరమెరని కొలనిదరి మీలంచు లకుముకులు
మరగె నీకనుదోయి మాయింపు చకచకలు
ఏకాంతమని తొల౮గె దిందు నీవటె వేఱు
చేకొనవె మున్నాడి చెలువ యీ వటివేరు

"Where are you running away to? We can't see you.
Darkness dripping with honey, the forest will swallow
you."

"That's no *kaṅkeḷi* tree, I said.
It's a *moduga*, just as red."

"Look at the banana plant. It's all bent.
That's what happens when you're pregnant."

"This *gedaṅgi* powder will give you a thrill.
You'll look like a Cencu girl from the hill."

"The *viravādi* flower offered the bee a feast of fresh honey,
and still he runs to other flowers—and there are many."

"You're eager to climb the tall *kaligoṭṭu* trees over there.
I'm too scared to climb even this stubby *kaḍimi* right
here."

"The southern wind has stolen a stack
of *gurivĕnda* blossoms. Bend low
and steal them back."

"Kingfishers think your eyes are fish.
Turn away. Don't let them flash."

"Why are you going away? Aren't you one of us?
Take this cooling root, don't make a fuss."

అరిది యీ యేడాకులరఁటి నగుకప్పురము
సరిరాదు దాని కల శశియొడలు కప్పురము
పాళ కల్లది పోఁకఁ బ్రాఁక బందము దెగియె
నాళి యది దిగజాఱునట్టి చందము నగియె
మలయపవనునిఁ బిలిచె మావి బళి యీ వేళ
మలయు కోవెల పంచమస్వరం బను నీల
సులభమై దొరకె మంజులవాణి చంపకము
చిలుకవన్నెపుఁ బొదలు చేరి యిఁక వంపకుము
చనకుఁ డిఁక దవ్వులకు సఖులార పువ్వులకు
ననుచు నలరులు గోసి రతివ లల్లన డాసి.

లగ

క నాళీక మధూన్మత్త మ
రాళీ ముఖరాళి సుఖకరం బగు కొలనం
గేళీలాలసగతి డిగి
యాళీనివహంబు లోల లాడెడు వేళన్.

"The seven-leafed banana gives cool camphor that is rare.
The moon, with its black stain, can't compare."

One girl was crawling up an areca tree
with her feet held together by a string—
which broke as she struggled.
Down she slid, and her girlfriend giggled.

The mango tree is summoning the south wind
with the cuckoo's call.
Let's finish this *ragaḍa* once and for all.

"You found champak flowers at the garden's end.
They're green as parrots. Don't make them bend."

"Enough flowers! Don't go farther,"
the girls cried to one another.

Then all of them entered a pond murmuring
with bees and geese drunk on lotus honey—
and, shouting with joy, gave themselves to play.

౮౬

ఉ వాడిన మోముఁదమ్మి తెలి
వాలిక కన్నులు విన్నఁబోవఁ దో
నాడక నెన్నొసల్‌కరము
నం దిడి తీరనిషణ్ణ యై జలం
బాడఁగఁ బిల్చువారి నొక
హస్తపు మ్రొక్కున నాడుఁ డంచుఁ దాఁ
జూడక చూచు చూడ్కి నల
జోటి దిశల్‌పరికింప నొక్కచోన్.

౮౭

మాలిని.

రవిరుచిఁ ద్రసరేణు
వ్రాతముల్‌మించు వాత్యా
నివహనిహతిలో నిం
దిందిరశ్రేణు లాడం
గువలయ ఘనకుల్యా
కూల వల్లీవనీ సం
భవము లగుచు మింటం
బర్వు పుప్పొళ్ళలోనన్.

86

But Varuthini, her face a fading lotus,
her long white eyes weary, without luster,
didn't feel like playing with them. She covered
her forehead with her palms as she sat on the bank.
They called to her: "Come join us!" "You play,"
she said, folding her hands, begging off,
as she stared into space.

87

Bees were flying in the brilliant sunlight
through motes of dust stirred by the wind,
and the air was thick with pollen from vines
on canal banks, dark with blue lilies.

౮౮

సీ పసిఁడితోరముతోడి బాహు వల్లన యెత్తి
సారెకుఁ బొదలపైఁ జాఁచి చాఁచి
బింబాధరంబు గంపింప నొయ్యన విపం
చీ స్వరంబున జటి సెప్పి చెప్పి
దిశల మార్గాన్వేషి దీర్ఘలోచన దీప్తి
గణముచేఁ దోరణగట్టి కట్టి
కమనీయ తనుకాంతి కనకద్రవంబున
నారామరంగంబు నలికి యలికి

తే యానితంబవిలంబి కాలాహికల్ప
ఘనకచగ్రంథి నచటిభృంగముల కసిత
దీధితులు వడ్డికొసఁగుచు దేవపూజ
విరులు చిదిమెడి కపటభూసురునిఁ గనియె.

౮౯

ఉ కాంచి కలక్వణత్కనక
కాంచికయై యెదు రేఁగి యప్పు డ
క్కాంచన కేతకీకుసుమ
గాత్రి వయస్యల డించి తన్నికుం
జాంచలవీథిఁ దాఱుచు ఘ
నాంతచలచ్చపలాకృతిం గలం
గాంచిన వస్తువుం దెలిసి
కాంచిన యట్లనురక్తిఁ గాంచుచున్.

88

And there he was—lifting his arms high
over and over, above the bushes, exposing
golden bracelets, chanting Veda in the braided style[29]
in a voice sweet as the vina, his red lips quivering,
while his eyes, looking this way and that,
wove fiery garlands in the sky,
and his glistening body, like molten gold,
lit up the whole garden, and his long hair,
which could have reached his thighs,
tied into a knot, was dark
as a snake, so dark the bees could borrow its hue
on interest. He was picking flowers for the god,
false Brahman that he was,
and she saw him.

89

She saw him. Went toward him, her golden belt
ringing sweetly, her skin glowing like a golden
ketaki flower. Alone, without her girlfriends.
Tiptoed along the path at the edge
of the garden, like a streak of lightning
at the edge of a dark cloud. Looked at him
with longing, like finding for real
something seen in a dream.

౯౦

ఉ ఆ కమలాక్షి యింపున దృ
గంచల మించుక మూసి హర్షబా
ష్పాకులకోణ శోణరుచు
లగ్రమునం జనఁ జూచు చూపు తీ
రై కనుపట్టెఁ దమ్మరస
మంటుకొనన్ వెడవింటివాఁడు క్రో
ధైకధురీణతం గఱచి
యేసిన సింగిణి కోలయో యనన్.

౯౧

సీ తొలుదొల్త వానిఁ గన్నులఁ గాంచినప్పుడ
పల్లవాధరగుండె జల్లు మనియె
నట రెండు మూఁడంజ లరుగునప్పుడ కాళ్ళఁ
బంకజాక్షికిఁ దొట్రుపాటు గదిరె
డాయంగఁ జనునప్పుడ ముఖాంబుజంబునఁ
గంబుకంధరకు దైన్యంబు దోఁచెఁ
గదిసి నిల్చిన యప్డ కనుదోయి తెప్పల
లలనకు మిగులఁ జంచలత బెరసెఁ

తే గటకటా యనునపుడ గద్గదిక వొడమెఁ
జెఱఁగు వట్టినయపుడ లేఁజెమట గ్రమ్మె
సొలసి మాటాడ నుంకింపఁ దలఁచి మోమఁ
దేఱికొనఁ జూచునపుడ కన్నీరు వొడమె.

90

Her eyes slightly closed, and red in the corners
from tears of joy, she was shooting looks
like arrows shot by the love god in fury
after he bit them on their tip with his teeth
red with betel.[30]

91

At the very first sight of him, the heart of that young
beauty
missed a beat.
She took two or three steps toward him,
lost her balance.
As she drew near, a little self-doubt showed
on her face.
As she stood beside him, her eyelids
started quivering.
She cleared her throat, her voice shaking, and
when she touched the edge of his clothes, her hand
was wet with sweat. Lost in him, she lifted her face
to speak, and her eyes, wide open,
filled with tears.

೯೨

క పాటిత కరిదంతద్యుతి
పాటచ్చర గండఫలక భాగంబులపైఁ
గాటుక కన్నీ రొలుకఁగ
మాట వెడలఁ గ్రేటుకొనుచు మానిని పలికెన్.

೯೩

ఉ ఏలర యీ చలం బుడిగి
యేలర బాలరసాల మాలతీ
జాలములో శశాంకకర
జాలములో వలవంత నశ్రువుల్
జాలుగ నాల్గుజాలు నిఁకఁ
జాలు భవం బనునంత కాఁకకుం
బా లయి రాత్రి పంచశరు
బారికిఁ జిక్కితి నీకు దక్కితిన్.

92

Tears black with mascara came rolling
down her cheeks that had stolen the color
of an elephant's tusk freshly
split open. She cleared her throat
and spoke.

93

"Why keep saying no?
Take me now
among these jasmines and the young mango
trees. I was crying, caught in the moonlight,
missing you all four watches
of the night. Burning
with longing so bad I didn't want
to go on living. I was tortured
by desire, but I lived,
and I'm yours.

౯౪

శా రా వైరాగ్యముఁ బూని నీవు కడు ని
ర్దాక్షిణ్య చిత్తంబునన్
రావై తేఁ జవి గాని యిందులకు హో
రాహోరిగాఁ బోరి యే
లా వాలాయము సేయఁగా బ్రదుకు నీ
వాచారవంతుండవై
చావో యెక్కుడొ నీ యెడం బొడము వాం
ఛన్ భూసురగ్రామణీ.

౯౫

క కట్టిఁడితనమున కిట్లొడి
గట్టి మనసు జాయి సేసి కరఁగవు మఱి నీ
పట్టినది విడువ వీఁక ని
న్నిట్టట్టన నేల మా యదృష్టం బుండన్.

౯౬

వ అనిన నక్కుహనాభూసురకుమారుండు.

94

Come.
If you don't,
if your pitiless mind chooses
to give up on joy, why should I
keep on bothering you, fighting
for you against your will?
Live a long life, young Brahman, you
and your rituals. As for me,
love for you will kill me,
or worse.

95

You're determined to be cruel.
You've made your heart
hard as rock. Nothing
will move you. You are
stubborn, aren't you?
But why blame you?
It's my bad luck."

96

At this, the pseudo-Brahman

౯౭

సీ కొనసాఁగి కామినీ గోష్ఠిఁ బ్రౌఢములైన
యుదుటుఁజూపుల జెప్ప తుదల నాఁచి
సంతసంబున ముఖాబ్జమునందుఁ జిఱునవ్వు
కందళింపక యుండ డిందుపఱిచి
పొంగారు మైఁ దోఁచు శృంగారచేష్టల
తమిఁ దెచ్చికోలు మౌగ్ధ్యమున డాఁచి
పొడము రసావేశమున వచ్చు నర్మోక్తు
లొదవి నాలుకకు రాకుండఁ గ్రుక్కి

తే మస్తకము వాంచి యుసు రని మౌనముద్ర
నేల బొట వ్రేల వ్రాయుచు నిలిచి కొంత
సేపు వెడవెడ చింతించి శిర సొకింత
యెత్తి సన్నంపు జెలుఁగుతో నిట్టు లనియె.

౯౮

శా తల్లిం దండ్రియు నన్నుఁ గానని మన
స్తాపంబునం బొక్కఁగా
నిల్లా లార్తిఁ గృశింపఁగా సవనవ
హ్నిశ్రేణి చల్లారఁగా
నిల్లున్ శూన్యత నొంది సొంపు చెడఁగా
నిచ్చోట నేఁ జిక్కి యో
పుల్లాంభోరుహనేత్ర యే సుఖమతిన్
భోగించెదం జెప్పవే.

97

held back at the edge of his eyelids
the telling looks that he'd perfected
by flirting with women.
Smothered the smile that was almost dancing
on his face.
Covered up the passionate movements
that were visible on his body
with a pretended innocence.
Stifled the intimate hints
that were on the tip of his tongue.
Bent his head with a sigh and scratched the ground
with his toe in total silence.
Appeared for some time to be deep
in thought. Finally, lifted his head
a little and said in a faint voice:

98

"Just imagine. Father and Mother are grieving for me
back home. My wife is worn thin
with waiting. All the fires have gone cold.
The house looks empty, and I'm
stuck here. Do you think, lady with eyes
wide as the open lotus, that I can
give myself to you
with ease?

౯౯

ఉ ఓ సరసీరుహాక్షి విన
వో రతిఁ గొఁగిట నీవు చేర్చు నిం
పా సురభర్తకైనఁ గల
దా వలదంచుఁ బెనంగ నేను స
న్న్యాసినె యొక్కటే త హత
హన్ మన సొగ్గదు కేళిపై 'నసా
శ్వాసిత దుఃఖితే మనసి
సర్వ మసహ్య' మనా నెఱుంగవే.

౧౦౦

క ఐనం గానిమ్ము భవ
ద్దీనతకై వ్రతము విడిచితిం బరులకు మే
లైనం జాలు శరీరం
బైన నుపేక్షింపవలయు నది యట్లుండెన్.

౧౦౧

క తివురక యిం కొక్కటి విను
కవయునెడన్ వలయుఁ గన్నుఁగవయును మాయన్
భువి నిది యస్మద్దేశ
వ్యవహారము కన్నుఁ దెఱవ నఘ మగుఁ దెఱవా.

99

Listen, my beauty. To be held in your arms,
to make love with you—not even the king of the gods
has that joy. I've not given up the world.
I wouldn't say no. Only one worry
makes it hard for me to turn my heart
to you. You know
that everything looks gloomy
to a mind sunk in grief.

100

But let that be. For your happiness
I'll give up my principles. One should sacrifice one's body
for the good of others. But there's something more.

101

Listen carefully, young lady. When we're really close,
making love, you must close your eyes. This is how we
do it in our country. Opening your eyes
would offend the gods.

౧౦౨

శా ఈ మర్యాదకు నీ వొడంబడిన మే
లీ భంగి గాదేని మా
భూమిం జేరఁగ నెట్లు నీ యొడలితోఁ
బోవంగ లేనే కదా
యీ మందాకిని పొంత నీ మునులతో
నీ వృక్షవాటంబులో
భామా యేఁ దపమాచరింతు విధి క
బ్రహ్మణ్యముం బెట్టుచున్.

౧౦3

తే ఇంక నొక్కటి వినుము పూర్ణేందువదన
వ్రతము చెడ సౌఖ్యమైనను వలయుఁ గలుగ
వాంఛితము దీర ననుఁ నీవు వదలఁ జెల్ల
దేను నిను సమ్మతిలఁ జేసి యేఁగు దనుక.

౧౦౪

వ ఇంత యేమిటి కంటేనిం జెప్పెద నేను వైదేశికుండ
బంధుమిత్రకళత్రంబులం బాసి దైవయోగంబున
నింత దూరం బేఁగుదెంచిన వాఁడ మీఁద భవదర్థంబు
ప్రార్థితుండనై వ్రతహోమాద్యనుష్ఠానంబులు
విడువంగలవాఁడ నగుటం జేసి యంతరంగంబునం గల
తెఱంగు తేటపడం బలుకవలసె నాకర్ణింపుము.

102

It will be good if you accept
this condition. If you don't, I anyway
can't get back to my country in this body,
as you know. So I'll stay here, in prayer,
on the banks of this river, among these sages,
under these trees, cursing fate.

103

And one more thing.
If I lose my principles, I should at least
gain in pleasure. Once you've got your wish,
you can't leave me—until *I* leave you,
with your consent.

104

You might wonder why I'm telling you all this. I'm from another country. Fate took me away from my family and friends and wife and brought me here, to this far place. On top of that, for your sake, at your request, I'm going to give up my rituals, fire offerings, and meditation. I simply had to speak my mind. Listen.

౧౦౫

ఉ నీ చనుదోయి సంకుమద
నిర్భరవాసన మేన నూన న
య్యో చిరసౌఖ్యముల్గనుట
యొండెఁ దపంబొనరించి పాపముల్
రాచుట యొండెఁగా కిహప
రంబుల కూరక దూరమై వయఃశ్రీచన రెంటికిం జెడిన
రేవఁడ నౌదునె నీరజేక్షణా.

౧౦౬

క అని యాస గలుగఁ బలికిన
విని వేలుపువెలఁది మోము వికసిల్లంగాఁ
దనచేతిచెఱఁగు బిగియం
బెనఁచుచుఁ దల వాంచి నగవు బెరయఁగఁ బలికెన్.

౧౦౭

శా హా నీ నిష్ఠురవృత్తి మాని కరుణై
కాయత్తచిత్తంబునన్
మానం జాల నటించు నేఁడు శ్రవణా
నందంబుగాఁ బల్కుటన్
సూనాస్త్రున్ వెలవెట్ట కేలితి సుఖా
ర్ణోరాశిలోఁ గ్రుంకితిన్
నా నోముల్ఫలియించె నా వయసు ధ
న్యంబయ్యె విప్రోత్తమా.

105

There are only two ways. Either I find
lasting joy by embracing your fragrant breasts,
or I'll wear away my bad deeds in prayers
and meditation. I don't want to waste my youth
and lose out on both
like the washerman in the proverb."[31]

106

When he finished speaking, raising Varuthini's hopes,
her face opened up. Tightly twisting the end
of the sari she held in her hand,[32]
she bent her head, smiled, and said:

107

"It's so good that you've given up your harsh tone
and speak now with a mind full of kindness. You've said
you can't leave me: those words
are a feast to my ears. From now on
the love god is my slave. I'm floating on
waves of joy. My prayers
have borne fruit. My youth is fulfilled,
my lovely Brahman.

౧౦౮

వ నీ వెట్లు చెప్పి తట్లు సేయంగలదాననని యతని
నొడంబఱుచు సమయంబునం దోడి నెచ్చెలు
లచ్చకోరాక్షిం గూడుకొని.

౧౦౯

సీ అకట నిర్దయబుద్ధి వని దూఱఁ గడు రంభ
యూహా వివేకి వౌ దనియె హరిణీ
చేఁదు మ్రింగెద వంచుఁ జిలికి నవ్వె ఘృతాచి
మాయలాఁడని తిట్టె మంజుఘోష
న్యాయనిష్ఠురములఁ బ్రార్థించె నూర్వశి
జంకించె రమ్మంచుఁ జంద్రరేఖ
చెలి నేఁచి తని దిసంతులు గొట్టె మేనక
విడువు మాయ లటంచు నొడివె హేమ

తే గొంట వనియెఁ దిలోత్తమ గూర్మిఁ గొసరె
ధాన్యమాలిని పుంజికస్థల యదల్చె
దివిజకామిను లీరీతిఁ దిరుగువాఱి
గువ్వకోల్గొంచుఁ దమలోన నవ్వుకొంచు.

108

Whatever you say—I'll do your bidding." Her friends turned up, just as she finished convincing him.

109

"You're a cruel man," Rambha reproached him.
"And very wise too," added Harini.
"You're going to swallow a bitter pill," said Ghritaci
with a laugh.
Manjughosa accused him: "You're a trickster."
Urvashi welcomed him, in tones harsh but just.
"Come here!" said Candrarekha, in a threatening voice.
Menaka blamed him with a telling gesture:
"You put my friend through a lot of grief!"
Hema said: "Enough playing games."
"You're wicked," said Tilottama.
Dhanyamalini was a bit kinder.
Punjikasthala yelled at him.
These women of the gods crowded round him, laughing and teasing.

౧౧౦

క ఆ కుహనాభూసురుఁ డపు
డా కాంతల సరససమ్మదాలాపములం
గైకొనుచు ముదితహృదయుం
డై కేళీవనము వెడలి యరిగి కుఱఁగటన్.

౧౧౧

సీ మృగనాభినికరంపు బుగబుగల్‌గలచోటఁ
జదలేటి తుంపురుల్ చెదరుచోట
వకుళవాటీగంధవహుఁడు పైకొనుచోటఁ
గర్పూరతరుధూళి గప్పుచోటఁ
బసమీఱు సెలయేఱు లిసుక వెట్టినచోటఁ
జిగురుమావుల సంజ నిగుడుచోట
నవమాలికల తీవెనంట్లుట్టిపడుచోట[3]
మాణిక్యదీపముల్ మలయుచోటఁ

తే బ్రమదమునఁ దేఁటు లెలుఁగెత్తి పాడుచోట
శారిక లనంగశాస్త్రముల్ చదువుచోటఁ
గీర కలకంఠములు క్రొవ్వి కేరుచోటఁ
బావురము లారజంబులు పలుకుచోట.

౧౧౨

తే ఆ వరూథిని మణిమండితాలయంబుఁ
గాంచి యనురాగమునఁ బ్రవేశించినంత
వారి నిరువురఁ గూర్చి యవ్వనజగంధు
లాత్మగృహముల కేఁగి రనంతరంబ.

110

The pseudo-Brahman enjoyed these delightful
reproaches.
Happy at heart, he led the way out of that garden to a place

111

where the sweet fragrance of musk flowed in waves,
and fine spray was scattered from the river,
and the wind carried the scent of *vakula* trees,
and camphor trees shed their pollen,
and mountain streams fashioned sandbanks,
and budding mango trees cast long shadows at sunset,
and jasmine was growing in profusion,
and jewels shone like lamps,
and bees were singing in joy,
and the myna birds were reciting the laws of love,
and peacocks and cuckoos were going wild,
and doves were murmuring sweet nothings.

112

He came to Varuthini's gem-studded house
and entered it eagerly. Her girlfriends made sure
the two lovers were together, and left
for their homes.

౧౧౩

క ఫుల్లలవలీ నవైలా
వల్లిమతల్లికలతోడ వాసంతిక లు
ద్యల్లీల నల్లిబిల్లిగ
నల్లికొనిన యొక లతాగృహాంతరసీమన్.

౧౧౪

క ఆ గంధర్వకుమారుఁడు
నా గజగమనయుఁ బ్రఫుల్ల హల్లకతల్పా
భోగంబున రహి మిగులఁగ
భోగింపఁదొడంగి రాత్మఁ బొంగెడు కాంక్షన్.

113

There, in a pavilion enveloped by vines—
moonlight creepers, cardamom, and wild licorice
intertwined—

114

on a wide bed covered with open red lotuses,
the handsome gandharva and the woman
elegant in movement began to make love,
wanting each other inside.

౧౧౫

వ ఆ సమయంబున.

౧౧౬

సీ సహసా నఖంపచ స్తనదత్త పరిరంభ
మామూల పరిచుంబితాధరోష్ఠ
మతిశయప్రేమ కల్పిత దంతసంబాధ
మగణితగ్లాని శయ్యానిపాత
మతివేల మణిత యాచ్ఞార్థ గల్లచపేట
మతిదీన వాక్సూచితాత్మవిరహ
మంకుర త్పులక జాలావిద్ధ సర్వాంగ
మానంద కృతహారవాననాబ్జ

తే మాక్రమక్షీణ నుతివర్ణ మానిమీలి
తాక్ష మాస్విన్నగండ మాయత్త చేష్ట
మాస్తిమితభూషణారవ మావధూటి
ప్రథమసురతంబు గంధర్వపతిఁ గరంచె.

౧౧౭

క అన్ననఁ గనుమూయుట రొద
సన్నగిలుట కొఁగిలింత సడలుట నేర్పుల్
సున్నగుట వరూథిని రతి
కన్నెఱికపు రతియుఁ బోలెఁ గడు నింపొసఁగెన్.

115–116

They embraced. Her warm breasts pressed against him.
They kissed, deeply taking in each other's lips,
biting each other in the vehemence of wanting,
falling onto the bed, giving in to each other,
and he was slapping her cheeks, begging for her moans.
Helplessly they sought more and more of each other,
bodies coming alive as cries of ecstasy
burst from their throats, their words of praise becoming
    fainter
and fainter, eyes closing, cheeks wet with sweat, their
    movements
quieter, the ringing of their jewels now silenced.
That was their first time, and each melted
into the other.

117

Because she closed her eyes, entirely absorbed,
and her voice was faint, and she was holding him
lightly, not showing all her skill, making love to Varuthini
was like making love to a virgin—a total delight.

౧౧౮

క ఈ విధమున నయ్యిరువురు
భావజతంత్రైకపరత బహుకాలము సౌ
ఖ్యావహలీలల నుండం
గా వేలుపుముద్దరాలు గర్భముఁ దాల్చెన్.

౧౧౯

క నడ జడనువడియె నా రే
ర్పడియెం జనుమొనలు నల్లవడియెన్ వడియం
బడియెఁ గడు నొడలు పడఁతికి
బడలికయును నిదుర యరుచి బహుళం బయ్యెన్.

౧౨౦

మ పలుచంబాఱుటఁ గోమలస్మితరుచుల్
పైఁదోఁచె నా గౌరకాం
తుల గండద్వితయంబు పొల్చెఁ బ్రమదా
ర్ణోరాశి ఖేలన్నవో
త్కలికాభంగపరంపరోపరి సము
ద్యత్ఫాండుడిండీర పం
క్తులు నాఁ జిట్టుము లుల్లసిల్లెఁ దఱుచై
తోడ్తోఁ గురంగాక్షికిన్.

118

They made love for a long time, giving themselves
to joy, thinking of nothing else, and in the course of time
the woman of the gods became pregnant.

119

Her movements became slow.
The hair on her loins grew darker.
Her nipples turned black.
She was easily tired.
She slept a lot, and lost her taste for food.

120

Her face grew thin and her cheeks became pale,
as if a gentle, white smile were shining through.
There were constant bubbles on her lips, like a thin foam
playing on waves of happiness and unknown cravings,
welling up from inside.

౧౨౧

తే నాకజలజాక్షి నిఱుపేద నడుము బలిసి
యల్ల నల్లన వళిసీమ నాక్రమించెఁ
బేర్చి దివసక్రమంబున బీద బలిసి
బందికాఁ డైనఁ బొరువులు బ్రదుకుఁ గనునె.

౧౨౨

క పాటల సుగంధి పాటలు
నాటలు లే కప్పు డొప్పె నలసతఁ బథికో
త్పాటన జయ పరిశాంత
జ్యాటంకృతి చలన మదన చాపముఁ బోలెన్.

121

Her waist, no longer small, grew fat
and occupied the folds of skin on her belly.
When a poor man gradually grows rich
and turns into a bandit, how can his neighbors survive?

122

Fragrant as a flower, she was too tired
to sing or dance. She was like the bow of the love god,
its string now silent and still after shooting down
lonely travelers.[33]

౧౨౩

సీ మనసు కక్కుజీతి మెల్లన లేచి చేతులఁ
గాంతుని జబ్బుగాఁ గౌఁగిలించు
నలసత మృద్గంధియైన కమ్మని నోర
నధరంబు నెడనెడ నాని కూర్కు
మణితాది పవనధారణశక్తి చాలమి
నొయ్యన నర్మోక్తి నుబ్బొనర్చుఁ
గాంక్షితక్రీడ కంగము పంపు సేయమి
నొడ్డుగా నిట్టూర్పు లొలయఁ బొగులు

తే నిచ్చ యెజఁగిన రతికేళి మెచ్చి పొగడు
నప్పు డక్కాంత రతిపరిహాసవేళ
జీవితేశు సమేళంపుఁ జేఁత లుడుపుఁ
బ్రార్థనాపూర్వ దీనసంభాషణముల.

౧౨౪

క అంత వియచ్చరుఁ డభిమత
మంతయు సమకూఱుటయును నచ్చర గర్భ
శ్రాంత యగుటయును గనుఁగొని
యింతట నిచ్చోటు వాయ కేనిఁకనున్నన్.

123

Somehow she would get up and gently
embrace her lover, wanting him in her mind
even though her body wasn't able,
and she would kiss him lightly, her mouth fragrant
from fresh earth,[34] and fall asleep.
She didn't have enough breath to moan in loving,
but still she would play with him, teasing him with words.
She would sigh deeply, lying crosswise on the bed,
unable to act on his desire. And whenever she saw
her lover wanting her, she would flatter him
for his skill in bed, but if he started,
she would beg him not to and tenderly
hold him back.[35]

124

The gandharva had got what he wanted.
Seeing that this woman was too pregnant,
he thought, "I should leave her now.
If I stay any longer,

౧౨౫

క వంచన యెఱిఁగిన మఱి శపి
యించునొ సురకాంత చెప్ప కేఁగినఁ బ్రేమం
బంచశర శరపరంపరఁ
బంచత ప్రాపించి మీఁదఁ బాపం బిడునో.

౧౨౬

వ అని వితర్కించి యక్కపటవిప్రుం డెఱింగించి
యనిపించుకొనియ పోవువాఁడై యప్పు డప్పువ్వుఁబోఁడి
డాయం బోయి బుజ్జవంబొప్ప నిట్లనియె.

౧౨౭

తే ఎవ్వఁడేఁ బాదలేప మొక్కింత నాదు
పాదములఁ బూయ నింతేసి పనులు పుట్టె
నమ్మహాయోగి బహుయోజనాధ్వగామి
యీ గిరికి నేఁగుదెంచె నేఁ డేఁగి కంటి.

125

she'll figure out the trick I played on her
and might curse me. If, on the other hand,
I leave without telling her, she might die
from the pangs of love, and the blame
will be on me."

126

The pseudo-Brahman wanted her to agree to his leaving, so he approached her and spoke to her in cajoling tones.

127

"You know that great siddha who applied a little ointment to my feet, setting in motion all these big things? He travels thousands of miles, and today he turned up on this mountain. I saw him.

౧౨౮

క అతఁడు మఱి తీర్థయాత్రా
వ్రతవశమున వచ్చి మాపురంబు తెరువుగాఁ
గతలుగ మా సంసార
స్థితు లెల్లను జెప్పి నేమి సెప్పుదు నబలా.

౧౨౯

సీ పై పరామరిక చొప్పడమిఁ బక్వము దప్పి
పండఁబాఱిన పాల మెండఁబాఱెఁ
గట్టఁ గాపింప దక్షత లేమి నూరూర
బందెలఁ బడిపోయెఁ బశుగణంబు
వంచనామతిఁ బ్రాడ్వివాకులై వటువు లొ
జ్జల కొప్పగించిరి చదువు లెల్లఁ
గికురించి రిచ్చి పుచ్చుకొను చోటులవార
లాఁకకు లోనుగా కప్పు లీక

తే గ్రహణ సంక్రమణాదుల రాచనగరఁ
గాసు వీసంబు వెడలమి గ్రాసమునకు
నాధి వెట్టిరి క్షేత్రంబులందుఁ గొన్ని
లెస్స యుండునె గృహకర్త లేని బ్రతుకు.

128

He happened to visit my hometown
on his way to the holy places.
He told me at length what's been going on
with my family. What can I say?

129

Because there's no one to oversee the harvest,
our farmland has gone dry.
All our cows have been captured and penned
in the villages around—because no one could take them
to graze and bring them back.
All my students have given up learning
and are running gambling joints.[36]
Those who owe us money are defaulting, since no one
makes them pay.
Whatever little we used to get from the palace
on days of eclipses and planetary transits
has stopped coming in. We've had to mortgage
some of our lands just to survive.
Without a master, can a family thrive?

೧೩೦

క అది గా కేనిట వచ్చిన
యది మొదలుగఁ జింతచే నహర్నిశమును నా
కెదురెదురె చూచు చిద్దఱు
ముదుసళ్ళును బుత్త్ర మోహమున నగునార్తిన్.

೧೩೧

క తడిగంట నెపుడుఁ దఱుఁగక
కడి దఱుఁగఁగ వడియుఁ దఱీఁగి గాసిం బుడమిం
బడినఁ గనరాక మంచపుఁ
దొడుగఱ లైరట్టి రుజలతో నేమందున్.

೧೩೨

క కావున వారలఁ జూడం
గా వేగమ చనఁగవలయుఁ గమలదళాక్షీ
నీ వెఱుఁగని ధర్మాధ
ర్మావస్థితి గలదె దీనికై యడలకుమీ.

130

Worse still, from the day I came here
my old parents, sick with worry
for their son, have been waiting to see me,
day and night.

131

Their eyes are never dry. They hardly eat.
They've grown so weak that if they fall
to the ground, no one can tell them apart
from the grass. They're stuck to their beds
like dry wood.

132

I have to go see them, as fast as I can.
You know what's right for a son to do.
Don't take it to heart, my dear.

೧೩೩

క వఁడి గాఁచి కాఁచి యుండం
గడవలనీ రినుము ద్రావు కైవడిఁ బైపైఁ
బొడమెడు కోర్కులచేఁ బె
ల్లుడికిన మది భోగముక్తి కూఱట గనునే.

೧೩೪

ఉ కావున నెన్నఁడుం దెగని
కాంక్ష నెపం బొకఁ డెన్ని రోసి నేఁ
బోవఁ దలంతు నేని వల
పున్ ననుపుం దగవుం బ్రియంబునున్
నీవలనన్ సమగ్రములు
నిల్చిన సంపఁగెపువ్వుఁదేనె క్రొ
త్తావికిఁ దేఁటి చిక్కిన వి
ధంబునఁ జిక్కనె లోలలోచనా.

೧೩೫

ఉ ఎవ్వఁడు మీఁ దెఱుంగక య
ధేచ్ఛసుఖైకరతిం జరింపఁగా
నవ్వల వంశహాని వ్రత
హాని యశోధనహాని పుట్టుఁ దా
నవ్వెడఁ గమ్మనుష్యపశు
వయ్యవివేకి చెడున్ జగంబునన్
నవ్వఁగఁ బాలు రౌరవము
నం బడఁ బాలును నిందపాలునై.

133

Like a red-hot iron that sucks up
pots and pots of water,
a mind aflame with desire is never sated
with pleasure.

134

If I really wanted to leave you,
on the pretext that I was sick of my desire
that never ends, I'd look for some fault—
but the love you give me is perfect,
as are your friendship and respect.
If I stay, I'll be stuck like a bee that is lost
in the fragrance of a champak flower.[37]

135

Whoever gives himself totally to pleasure,
lost in his senses, not thinking of what is to come,
will lose everything—family, principles, fame,
and money. Such an idiot, such a human animal,
such a moron will be ruined. He'll become a laughingstock
and will end up in the lowest of all hells."

౧౩౬

మ అనినం జిత్తము జల్లనన్ సొరుగు న
య్యంభోజపత్రాక్షిలో
చనగోళంబులఁ జిమ్మలై చిలుపలై
జాలై తరంగంబులై
చనుదోయిం గొన బౌకురంగమద చ
ర్చల్‌జాఱిపో నొక్క మెం
డున బాష్పాంబురుధురంబు లుప్పతిలెఁ బో
టుంబాటుగా నెంతయున్.

౧౩౭

శా ధీరస్వాంతవు వంత నీకుఁ దగునే
దివ్యాంగనల్‌కోవిదల్
గారే యోగవియోగముల్‌సతములే
కర్తవ్యముల్‌సేయరే
పోరే రారె ప్రియంబు గల్గినజనుల్
పోరామి పోఁ బోవునే
పో రాకుండఁగ నేమి కాళ్ళు దెగెనే
ఫుల్లాంబుజాతేక్షణా.

136

She felt a shock. She nearly fainted.
Tears spilled from her eyes, wide as lotus petals—first a
few drops,
then a trickle, then a stream washing the dark musk
off her breasts, then wave after flooding wave.

137

The gandharva man caressed her cheeks,
kindly pressed her to his heart and, lifting her face,
softly flicked away her tears with his fingernails as he said:

138

"You're a strong woman. You shouldn't cry.
Women of the gods know everything, don't they?
Do people stay together or stay apart forever?
Don't they have other things to do?
Lovers come and go. If I leave for a while,
will our friendship disappear? I still have my legs—
I can always come back to you, my young
and lovely woman.

౧౩౯

తే మూలముట్టుగఁ దెల్పె నమ్మునివరుండు
ప్రార్థితుం డయి నాకు నప్పరమవిద్య
వచ్చుచును బోవుచుండెద వదల నిన్ను
శుకకలాలాప ననుఁ ద్రిశుద్ధికిని నమ్ము.

౧౪౦

తే అని వరూథిని నూరార్చి యచటు వాసి
పోయెఁ దనయిచ్చ గంధర్వపుంగవుండు
తప్పరాదు ఋణానుబంధంబు దెగినఁ
బ్రాణపదమైన వలపును బాసి చనదె.

౧౪౧

వ అనుటయుం దరువాతి వృత్తాంతంబు గృపాయత్తం
బగుచిత్తంబున నానతీవలయు నని యడుగుటయును.

139

That siddha taught me this skill
from beginning to end when I asked him.
Now I can come and go anytime I want.
I won't leave you. Believe me
in thought, word, and deed.
Goodbye."

140

He left her with these words of comfort
and went his way. That's how it goes.
Even a love strong as life
comes to an end
when the debt is paid.

141

That's what the birds said, and Jaimini asked: "Could you kindly tell me what happened next?"

౧౪౨

శా హిందూరాజ్యరమాధురంధర భుజా
హిగ్రామణీ కంచుక
త్కుందస్వచ్ఛయశోగుళుచ్ఛ యవన
క్షోణీధవస్థాపనా
మందీభూతకృపాకటాక్ష యసకృ
న్మాద్యత్కళింగాంగనా
బందీగ్రాహవిగాహితోత్తరకకు
బ్ధాటీ సమాటీకనా.

౧౪౩

క తిరుమలదేవీ చరణో
దరలాక్షాకల్ప కల్పితస్థల కమల
స్ఫురదిందీవరబంధుర
హరిహయమణివలయకూట హర్మ్యవిహారీ.

142

So it was, great king.
Your shoulders, firm as the first snake,
bear the burden of the land called Hind,[38]
and your fame, white as jasmine,
clothes those shoulders like the serpent's skin.
Your immense kindness has reestablished
the Yavanas' king in his kingdom.[39]
You went north to invade Kalinga
and punctured that king's pride
by capturing his wives—time and again.

143

In your high circular palace,
on floors inlaid with sapphires
shaped like the blue lotus, land lotuses bloom
wherever your wife, Tirumala Devi, walks,
her soles painted red.

౧౪౪

ఉత్సాహ.

వర్ణనీయకీర్తివైభవా ప్రభూతభూతిదృ
క్కర్ణకుండలా వితీర్ణి కర్ణదీర్ణహృద్భ్రమ
ద్దుర్ణయారిమానహారి దుర్భరానకార్భటీ
ఘూర్ణమాన కొండపల్లి కొండవీడుమండలా.

గద్యము.

ఇది శ్రీమదాంధ్ర కవితాపితామహ సర్వతోముఖాంక
పంకజాక్ష పాదాంబుజాధీన మానసేందిందిర
నందవరపుర వంశోత్తంస శరకోపతాపస ప్రసాదాసాదిత
చతుర్విధ కవితామతల్లి కాల్లసాని చొక్కయామాత్యపుత్త
పెద్దనార్య ప్రణీతంబైన స్వారోచిషమనుసంభవం బను
మహాప్రబంధంబునందుఁ దృతీయాశ్వాసము.

144

You are worthy of all praise.
Your fame is everywhere, like God's.
You are a Karna[40] *when it comes to giving.*
Your battle drums break the hearts of the bad kings
of Kondapalli and Kondavidu and leave them reeling
and confused.

The great poem called "The Birth of Svarochisha Manu" was written by Allasani Cokkayamatya's son Peddanarya, known to all as the "Creator God of Telugu Poetry," who comes from a family of Nandavara Brahmans, whose mind hovers like a bee around the lotuslike feet of lotus-eyed Vishnu, and who was blessed by his guru Shathakopa with the ability to compose all four kinds of fine poetry. Chapter 3 ends here.

చతుర్థాశ్వాసము

౧

క శ్రీకృష్ణరాయ గుణ ర
త్నాకల్పా కల్పకద్రుమాధిక దాన
శ్రీకుతుకాగత లోకా
లోకాంతర సకల సుకవి లోకస్తుత్యా.

౨

వ అవధరింపుము. జైమిని మునీంద్రునకుఁ
బతంగపుంగవంబు లిట్లనియె.

Chapter 4

1

Krishnaraya:
Your virtues are the jewels
that adorn you. Good poets from all over the world
sing to you. They know you fulfill
all wishes, better even than the gods' tree.
Listen, now.

2

Here's what the birds said to Jaimini.

3

సీ మున్ను విప్రాకారమున గూడుచో శంక
గనుమూయ బనిచె నా ఖచరభర్త
యవ్వారోహయు నాసక్త గావున
నిచ్చలో నటు సేయ నియ్యకొనియె
నా ప్రతిజ్ఞాపూర్తి యయ్యె దనంత న
వ్వనితకు రతిపారవశ్యపటిమ
నపుడు తత్ప్రవర దేహసమిద్ధశిఖిదీప్తి
శాంబరీ మహిమచే సంగ్రహించి

తే నట్టి గంధర్వమూర్తి సౌఖ్యానుభూతి
జలన మేదిన మానసాబ్జమున నిలువ
వెలసె దేజోమయం బైన వృద్ధి నట్టి
మేటిగర్భంబు నెలలు తొమ్మిదియు నిండె.

4

వ అనంతరంబ యొకానొక పుణ్యదివసంబున.

3

You know that the gandharva, making love to Varuthini
in the body of a Brahman, asked,
out of fear, that she keep her eyes closed.
And that young woman, being in love,
readily agreed. Then, in the depth of her desire,
that promise fulfilled itself. In that moment
of intense happiness, the image of the gandharva who,
by his magic, had captured the flame
from Pravara's body, was fixed
in her mind. She became pregnant with it.
Nine months passed.

4

Then, on an auspicious day,

౫

శా తేజం బబ్జభవాండగేహమునకున్
దీపాంకురచ్ఛాయమై
రాజిల్లన్ గ్రహపంచకంబు రవిఁ జే
రం బోని లగ్నంబునన్
రాజీవాక్షి కుమారుఁ గాంచె సుమనో
రాజన్యమాన్యున్ జనుల్
జేజేవెట్టఁ బ్రసూనవర్ష మమర
శ్రేణుల్ప్రవర్షింపఁగన్.

౬

క స్వారుచిస్ఫురణను శశిభా
స్కర పావక తారకాప్రకాశము లెల్లన్
విరళములు సేయ నతనికి
స్వారోచి యనునామ మిడి రచటి మును లెల్లన్.

౭

చ మఱియు నతండు సంయమిస
మాజ వినిర్మిత జాతకర్ముఁడై
నెఱిఁ బరివర్ధితుండు నుప
నీతుఁడునై వివిధాయుధంబులం
గఱకరియై రణస్థలుల
గద్దఱియై నిగమార్థవేదియై
నెఱితనకాఁడునై మెఱసె
నిర్మలకాంతివిలాస రేఖలన్.

5

when the five planets* were nowhere near the sun,
she gave birth to a boy who deserved the praises of Indra
and who lit up the world like a lamp.
People sang blessings, and the gods
rained down flowers.

6

He was so bright that he dimmed
the moon, the sun, fire, and all the stars,
so the sages there called him Svarochi,†
"Brilliant in himself."

7

The Brahmans performed his rituals of birth.
When he reached the proper age, he was initiated
into adulthood and became skilled in all kinds
of weapons. Expert on the battlefield,
he also learned the meaning of the Vedas.
He became a striking young man.

---

* Moon, Mars, Jupiter, Venus, and Saturn.
† Skt. Svarochis.

౮

స్రగ్ధర.

గ్రుద్దున్ గోత్రాచలంబుల్ గులగుల లయి పో
గోతముల్‌గ్రుద్దులీలన్
ఖద్దిం జెండాడు మ్రాఁకుల్ కవుఁగిటికొలఁదుల్
కత్తి నొక్కొక్క ఘాతం
బ్రోద్దామప్రౌఢి వాతాద్భుతగతిఁ బఱచున్
భూమి జవ్వాడఁగా ని
ట్లద్దేవీనందనుం డత్యనుపమ బలుఁడై
యౌవనారంభవేళన్.

౯

క వేదండము తొండము సరి
కోదండముఁ దివియు నెడముఁ గుడి నిబిడజ్యా
నాదము రోదసి నిండఁగ
భేదించున్ గండశిలలఁ బృథుబాణములన్.

క అతఁడు మఱి తనకు మంథ
క్షితిభృత్తటి విశ్వకర్మ చేసిన నగరిన్
వితతాటవికచమూ సే
వితుఁడై సామ్రాజ్య మనుభవింప నొకతఱిన్.

8

He would smash huge mountains with his fists
as if they were punching bags.
He would cut through the trunks of immense trees
with a single slash of his sword.
He would run with the speed of wind, the earth
shaking under his feet.
No one could rival the strength of Varuthini's son
when he came of age.

9

He would draw his bow, thick as an elephant's trunk,
with either of his hands, and the twanging of the
bowstring
filled the sky as his long arrows split open big boulders.

10

One day, as Svarochi was ruling in his palace
built by the architect of the gods, Vishvakarma,
on the slopes of Mandara Mountain, and an army
of wilderness warriors was serving him,

౧౧

క కరకా చిటపటరవ భీ
కరమై పెళపెళనినాద ఘనమై ఝంఝూ
మరుదుజ్ఝితబిల మంద్ర
స్వరమై యక్కొండ నొక్క వర్షము గురిసెన్.

౧౨

క తెలతెల వేగిన నగ్గిరి
జలజలఁ బ్రవహించు సెలల చప్పుళ్ళు శిఖా
వలకుల కలకేకా కల
కలములు గల తలపాలంబుఁ గనుఁగొనువేడ్కన్.

౧3

ఆ అన్నగాగ్ర మెక్కి యం దొక్క శశికాంత
వేదిఁ గతిపయాప్త వేష్టితుండుఁ
గుటజ విపిన పవన నట దలకభరుండు
నగుచుఁ బ్రొద్దు జరపు నవసరమున.

౧౪

ఆ ఒక్క యెఱుకుఁజేఁడు నక్కకొమ్మును నిఱ్ఱి
గోఱజంబు జున్నుఁ జాఱపప్పు
బీలిగఱుల యంపకోలలు సెలవిండ్లుఁ
గానుకిచ్చి కరయుగంబు మొగిచి.

11

there was a storm over the mountain:
hail came crashing down like rocks, and clouds
were thundering like hell, and the wind
came whistling through the caves.

12

When the sky cleared in the morning, the young man
wanted to see the water rushing down the mountain
and hear the haunting cries of peacocks
swarming in the valley.

13

He climbed the mountain and took his seat
on a flat moonstone, his friends surrounding him,
the curls on his forehead dancing in the wind
that blew from hill-jasmine groves. At that time

14

the king of the hunters bowed and brought him gifts:
fox horn,[1] fresh musk, honey, forest lentils,
arrows with feathers from *pikili* birds,
bows made from *sela* wood.[2]

౧౫

వ యుగ విగమసమయ సముద్భూత
జీమూతపటలంబునుం బోలెఁ గైలాసగిరినితంబప్రాంత
కాంతారపర్యంతంబు నిరంతరంబై కాఱుకొన్న యొక్క
గహనరేఖం గరాంగుళిం జూపి భూపతి కి ట్లనియె.

౧౬

క అల్లదె కంటె పొనపొనన్
దెల్లని గట్టఱుత మబ్బుదేఱెడు పొలమం
దెల్లెడఁ జూచిన ధరణీ
వల్లభ సీరాముసేన వాలుమెకంబుల్.

15

The hunter pointed with his finger at a dark forest spreading
unbroken all the way to the slopes of Mount Kailasa, like the
massing clouds that arise at the end of time, and said:

16

"Look! In the dark forest stretching
all the way to the White Mountain, wild boars
are roaming wherever the eye can see,
outnumbering Shri Rama's[3] army.

౧౭

సీ కండూతికై రాయుఁ గర్కశం బగుతుంటిఁ
బీఁటవెట్టిన మ్రాను పెల్లగిల్లఁ
జెవి దార్చి విని చీమ చిటుకన్న నొకపారి
సెలవి వెంపరలాడుఁ జిట్టలెల్లఁ
జప్పరించు వెదుళ్ళు సట లుబ్బ దంష్ట్రాగ్ని
చొంగపైఁ బడి చుంయి చుంయి మనఁగఁ
జండ్రనిప్పులువోలెఁ దీండ్రించు కనుమించు
లెసఁగ నొండొంటిపై నెక్కఁబాఱు

తే వెట్టదినముల మడుఁగుల మట్టి గలఁప
బుడబుడధ్వనివెడలు బుద్బుదములందుఁ
జిలుపచిలుపని నేతుల జిడ్డు దేఱు
నేమి చెప్పుదుఁ గ్రొవ్విన యేకలములు.

౧౮

చ బల మిఁక నేమి చెప్ప విను
పండువెదుళ్ళవలీల మోర త్రో
పులఁ బడఁ జొప్ప వంచికొను
పోలిక వంచి తదగ్రధాన్యముల్
సెలవుల ఫేన ముట్టిపడ
జిట్టలతోడనె చప్పరించు న
ప్పాలము వరాహపోతములు
భూవర తొండము లేని యేనుఁగుల్.

17

They're rough and fat.
They rub their flanks on the hard bark of tree trunks,
and the trees are torn up by the roots.
They hold their ears close to the ground to detect even
the slight peep of an ant and then rush to dig up the
bamboo clumps
with their snout, chewing them up, ants and all,
and their hair bristles on their back,
and their tusks hit against one another,
and sparks fly as their spit hisses in the flame.
Their eyes burn like firebrands as they try to mount
one another. On hot days they enter ponds
and stir up the mud, and foam bubbles up,
greasy from boar fat.

18

You want to know how strong they are?
They bend back thick stalks of bamboo
with their snouts, as if they were flimsy as maize,
and chew up the ears of wild rice growing on top,
their mouths foaming. They're like elephants
without trunks.

౧౯

క పొడిచిన కైదువునకుఁ జము
రిడఁగా వల దగ్గికాఁక యించుక యిడినం
జెడుగజ్జల గ్రుచ్చిన నం
జుడు మంటలఁ దగిలి నెయ్యి జొటజొట వడియున్.

౨౦

తే వలదు కుక్కల విడువంగ వలవ దేయ
నడచి మొలపిడియమ్మునఁ బొడువవచ్చుఁ
బంకము గొరిజ దిగఁబడఁ బఱవలేవు
మన్ను లివ్వేళ రేగటి మన్నులందు.

౨౧

క పొడ చెదరి బోద చఱచిన
యొడళ్ళతో నాల్గు రెండు నొకటియుఁ బ్రంగల్
వెడలిన కొమ్ముల బరువున
నడుగిడఁగా లేవు బలిసి యందలి దుప్పుల్.

19

You don't have to oil the sharp edge of the spear
you use to kill them. If you skewer their meat
and let it touch fire, it sizzles and the fat
comes dripping down.

20

As for gayals, you don't have to set the dogs on them.
You don't need to shoot them with an arrow.
You can sneak up on them and slash them
with a dagger. Their hooves stick in thick mud,
so they can't run here, in this black soil.

21

The antelopes, spots all over, their bodies
fat and heavy, stagger under the weight of their horns
branching first into two, then into four,
to the point that they can barely walk.

22

ఆ చలము లొదవ ముండ్లు గల మ్రాఁకుదీములఁ
గెరలి తాఁకి కొమ్ము లురులఁ దగిలి
వాని లేవ నీడ్చి కానకే కొనిపోవుఁ
బోతరించి యిట్టిపోతు లచట.

23

ఆ కప్పువెట్టి వెన్ను కందమ్ము సమముగాఁ
బొదలి జోళ్ళుగట్టి పోరుచుండి
మలయుఁ గాని పోవు మానిసిఁ బొడగన్న
నేమి చెప్ప వాని యీసు లధిప.

24

క కట్టియఁ జేకొని డేగం
బట్టి యుబుసుపోకఁ బొలము మట్టినఁ జాలుం
దొట్టిన క్రొవ్వులు గలయవి
చెట్టడిచినఁ జేటుఁ డేమి చెప్పం బులుఁగుల్.

22

Stubborn stags foolishly attack the hunters'
wooden decoys. Their horns stuck in the snare,
they still escape into the forest, dragging the decoys
along with them. That's how strong they are.

23

They're dark, and so fat that their backs and humps
form a straight line. They pair off and fight with each
other,
so intent on this struggle that they pay no attention
when they catch sight of a man. Need I say more
about their fury?

24

And there are so many juicy birds.
You can take a stroll with a stick and your hawk:
if you hit a tree, a whole bunch of them will fall down.

౨౫

తే ఉడుము గరిమిడికొక్కు దందడియు వెల్ల
యెలుక కల్లెల్క తఱుచును నేమి చెప్ప
నడవి నెల్లెడఁ జూచిన నవనినాథ
జల్లెడయుఁ బోలె లాఁగల నుల్లసిల్లు.

౨౬

క అనుటయు మృగయాకౌతుక
మునఁ జిత్తము చెంగలింప భూధర శృంగం
బుననుండి డిగ్గి నగరికి
ననిమిషకాంతాకుమారుఁ డరిగి రయమునన్.

౨౭

వ నగరు సొచ్చి యచ్చటం గక్ష్యాంతరశాలాంతరాళంబుల
నందంద తండతండంబులై వ్రేలునత్తెంబులం
జము రంటు పలలఖండంబుల మండితంబు లగు
నిడుద వెదురు దండెంబుల బర్హి బర్హ నిబద్ధాగ్రంబులై
కొమరారు దోరెపుఁద్రాళ్ళతోడం దిరుగుడుల
వెడంగువడి వడిదప్పునట్లు త్రాళ్ళం గట్టువడి పొట్ట
లదురంగ నిక్కి పరిసెనంబుల వేయునవియును,
నపహసితశార్దూలకుటిలనఖకోటిపాటవంబులగు
త్రోటిపుటంబులం జటకసరటాది జంతుకళేబరంబులం
జరణనఖరాంకురంబుల నిఱికి చీరుచుం
గేరునవియును, నాఁడునాఁటికిం బాటించి వేఁటకాం
ద్రదనెఱింగి మేపు మేపుల చమత్కారంబుల నిరాకరించి

25

Iguanas, bandicoots, white rats, mountain rats—
there are too many of them to count.
You'll find them wherever you look
in the forest, which is riddled with their holes
like a sieve."

26

The hunter finished speaking, and Varuthini's son
felt, in his mind, an eager wish
to go hunting. He came down
from the mountain and quickly went to his palace.

27

Entering the palace, he saw in the pavilions inside each sector large numbers of hawks of many kinds tied by ropes to bamboo rods, which had chunks of fatty meat and hand guards hanging from them, and the rope ends were decorated with peacock feathers, and the hawks were circling round the rods, making the ropes smaller and smaller, until they could hardly breathe.

They caught sparrows and lizards and held them tightly in their claws and tore their flesh with their beaks, which were sharper than tigers' claws. This was their fun.

When the hunters brought them food at the proper time and coaxed them to eat, the hawks turned their backs and

వీఁకునం దిరిగి తిరిగి యీఁక దీర్చుకొనునవియును,
బద నగ్గలించి కూయుచుం గడుపు నకనకంబడం
గనుకట్టుతోడ మోములు మలంచుచుం బంజరస్థిత
కీర శారికా పారావతాదుల పలుకు లాకర్ణించి యెగసి
యెగసి నిజావస్థితతాదృగ్విధాధార వేణుయష్టులకుఁ
జట్టుపలు చెదరం బ్రదక్షిణభ్రమణంబులం బరిభ్రమించి
మగుడ నెట్టకేలకు మట్టుకొనునవియును, మేర మీఱం
దిన్నయెరల నన్నుకొని యరగన్ను వెట్టి బోరకడం
బొటమరింపం గూరుకుచుం గుతికిలంబడునవియును
నై పఱఁగు పలుదెఱంగుల డేగమొత్తంబులను,
గుత్తంబు లగు మిగులమెత్తని జలపోఁత తోలుపట్టెడలు
మెడల నమరం బసుపార్చి కట్టుఁగంబంబులకుం
దార్చి బంధించిన కుందనంపు గొలుసులు గల్లుగల్లు
మనంగ నొడళ్లు జాడించికొనుచుం గొనసాగి సోగలై
ముంగిసమోరలుంబోని మోరలు సారెసారెకు నెత్తి
బయలు పసివట్టుచుఁ గట్టెదుటి వాజిశాలలం గట్టిన
పొట్టేళ్ళకై యాదిగొని నీల్గి కాలుద్రవ్వి ఘనఘనాఘన
ఘర్ఘరధ్వానసమధ్వనులు చెలంగ మ్రోఁగుచు నింగిఁ
బ్రాఁకుచు నింగలంబు లుమియు నయనగోళంబుల
నాభీలంబులై వివృతవదన గహ్వారవిలంబి
జిహ్వాపల్లవంబులకుం గ్రూరతరదంతకోణ
కాంతికలాపంబులం గోరక స్తబక యోగంబు గల్పించుచు
నల్వేతరగ్రస్త కీలాలపలలజాలగ్రాసంబులు నెన్నడుము
సన్నఁదనంబున నట మిగుల డిగ్గి చన కునికిం
గటితటంబులకంటెం దారె పుటపుటనయ్యె ననం
దోరంబు లగు బోరలఁ గందంబుల నందంబులు గని
బిరుదు లంకించి తమ్ము నుపలాలించు పరిపాలకుల
సంస్తవంబులకుం జెవిదార్చె ననం గర్ణకిసలయంబులు
వ్రాలంబడి వెండిగుండులుంబోలెఁ గన్నులపండువులై
గండభైరవ పూజవారువంబు లన మెండుకొనియుండు

preened their feathers, indifferent. But when their mealtime was long past and their stomachs were growling with hunger, they twisted their heads along with the hoods covering their eyes and, stirred by the calls of parrots and mynas in their cages, they jumped up, trying to catch these birds, and their wings fluttered against the bamboo rods to which they were tied, and they kept revolving around the rods, again and again, until, at last, they settled down. After they had eaten more than their fill, they took a nap, their eyes half closed, their bellies protruding.

And he saw hunting dogs, huge as the horses that Ganda Bhairava, the lord of hunters, rides.[4] The dogs' necks were snugly fitted with soft, gilded leather collars. After bathing them in turmeric and water, their keepers tied them with golden chains to posts, and the dogs shook their bodies so that the chains clanked and clattered, and they stretched their graceful muzzles, tapering like the snout of a mongoose, over and over to sniff the air. Eyeing the rams that were tied in the horse stables opposite them, they stretched out and pawed the earth, growling like heavy rain clouds, and tried to jump into the sky. Their eyes red like burning coals, their cruel fangs gleaming, white as soft buds covering tongues hanging like new leaves from their wide-open mouths, they were heavy in front and thin behind, as if the red meat they consumed in huge quantities never went past their waist. Their ears bent like tender leaves, as if they were listening as their trainers called them by their titles, cajoling them, marveling at the beauty of their bodies. They were like heavy silver balls, a feast for the eye.

Svarochi pointed at his servants and ordered them

జాగిలంబులనుం గాంచి యందునందును వేఁటకు
నుఱవైనవాని నేర్పఱించి తెచ్చుటకు ననుచరుల నీవు
నీ వని నియమించి తానును నాఖేటకోచిత పరిపాటి
సన్నద్ధుం డయ్యె నయ్యవసరంబున.

౨౮

సీ పచ్చని హురుముంజి పనివాగె పక్కెర
పారసిపల్లంబు పట్టమయము
రాణ నొప్పారు పైఠాణంబు సింగిణి
తళుకు లకోరుల తరకసంబు
మిహి పసిండి పరుంజు మొహదా కెలంకుల
రావు గుజ్జరి సేఁత కేవడంబు
డాకెలంకున సిరాజీ కరాచురకత్తి
కుఱఁగటఁ గ్రొవ్వాఁడి గొరకల పొది

తే పీలికుంచె తలాటంబుఁ బేరజంబు
మణుల మొగముట్టు వన్నె సాహిణి యొకండు
కర్త యెదుటికిఁ గొనివచ్చె గంధవాహ
బాంధవంబగు నొక మహా సైంధవంబు.

personally to select the best hawks and the best dogs, while
he dressed himself for the hunt.

28

A horse trainer brought in his great horse, faster than
wind,
ready for the hunt:
reins studded with emeralds from Hormuz,
a blanket of silk under a Persian saddle,
a bow made of elegant Paithan horn,
arrows so sharp they shone in their quiver,
a long sword with a hilt of fine gold,
a hand knife in the best Gujarati style,
on the left a sharp Siraji* dagger,
another quiver on the other side, filled with short iron
arrows,
a bunch of red feathers from the *pikili* bird to crown this
steed,
and a string of emeralds across its face.

---

* Perhaps from Shiraz.

29

క తెచ్చుటయు నిచ్చ మెచ్చి మ
రుచ్చటులకురంగ రయనిరోధిస్యద గ
ర్వోచ్చం బగు నత్తేజి సు
హ్మచ్చక్రం బలర వేగ యొక్కి వెడలినన్.

30

చ జడలు మలంచి చొళ్ళొముగ
సన్నపుఁ బాగ లడంగఁ జుట్టి చ
ల్లడములు పూని మీఁదఁ బది
లంబుగఁ గట్టిన మట్టికాసెలం
బిడియము లంటఁ దోఁపి పృథు
భీషణబాహుల సాళువంబుల
న్దడవి కెరల్చుచుం జనిరి
నాథుని మ్రోల నృపాలనందనుల్.

29

Pleased, he mounted the horse, proud
that it was swifter than the deer
that the wind god rides—
and his companions cheered.

30

With their hair woven into braids and twisted
into a circle, held in place by fine cloth,
and with their daggers tucked to the hilt into a tight
reddish cloth
tied round their waist over the short pants they wore,
young men of royal families walked before him,
crying out in excitement and caressing with their hands
hawks perched on their fearsome shoulders.

30

సీ ఇవి కంఠపాశంబు లింత డుస్సిన మీఁదఁ
బడి దిశాకరినైన గెడపఁ జాలు
నివి మింటఁ బఱచు పక్షీంద్రుఁ జూపిన నీడ
బడి వాలునందాఁకఁ బఱవఁ జాలు
నివి గాలి గనిన మూకవరాహదనుజేంద్రు
నైన జుట్టింటిలో నాఁగఁ జాలు
నివి కాటు కొల్పిన వృద్ధకూర్మము వీఁపుఁ
జిప్పైన నెఱచికై చింపఁ జాలు

తే ననఁగ ఘుర్ఘర గళగర్త జనిత భూరి
భూభృదురుబిల భరిత భౌభౌ భయంక
రార్భటీదీర్ణ దిగ్భిత్తు లగుచుఁ జెలఁగె
సరిపెణలఁ బట్టి తెచ్చిన జాగిలములు.

31

చ పులియఁడు బూచిగాఁ డసుర
పోతులరా జనుమంతిగాఁడు చెం
గలువ సివంగి భైరవుఁడు
గత్తెర సంపఁగి వెండిగుండు మ
ల్లెలగుది వాయువేగి చిటి
లింగఁడు సాళ్వఁడు వత్సనాభి యే
కలములమిత్తి గబ్బి యనఁ
గాఁ గలవాని గ్రహించి యుద్ధతిన్.

31

As for the dogs, if you let their leashes loose even a little,
they would jump on the elephants that hold up the world
and kill them.
If you were to show them only the shadow of the great
eagle in the sky,
they would chase it until the bird finally came to rest.
If they were to get no more than a whiff of the fierce
wild boar, the demon Muka,[5]
they wouldn't let him move an inch.
If you would sic them on even the tough back
of the First Tortoise,
they would tear it to pieces to get to the meat.
The growling and snarling and howling from deep
in their throats
roared through the mountain caves and cracked the outer
edge of space.

32

And they had names like Tiger, Goblin,
Buffalo King, Big Monkey, Red Lioness, Blacky, Scissors,
Champak,
Silver Ball, Jasmine, Faster than Wind, Little Lingam,
Hawk, Lethal Herb, Boar Killer, and Stinker.

33

ఉ కట్టిన నీలిదిండ్లు సెల
కట్టియవిండ్లును విండ్లగౌసెనల్
చుట్టి నొసళ్ళపై నిడిన
జుంజుఱుబల్లసిగల్కటీతటిం
బెట్టిన మోటకత్తులును
మేనులఁ గార్కొనుకప్పు లేర్చి చేఁ
బట్టిన వేఁటయమ్ములును
బాగగు వాగురికుల్మహాధ్వనిన్.

34

సీ సట లెత్తుకొని యొత్తు కిటినైన మోటాస
పడి యేయఁ బొడుతు నీ పాద మాన
కలగుండు వడఁ జెండు కరినైనఁ జెవిపట్టి
బలిమిమైఁ దెత్తు నీ పాద మాన
సెల నెప్పుకొని రొప్పు పులినైనఁ బీడించి
పడవైతుఁ జొచ్చి నీ పాద మాన
తెరఁదూఁటి వెఱబాఱు గురుపోతుపై నైనఁ
బడియెక్కి పొడుతు నీ పాద మాన

తే యితర దుర్బల మృగపంక్తు లేమి లెక్క
కండగరువంపు మాటలు గావు సుమ్ము
చూడు మమ్మని పంతంబు లాడుకొనుచు
నవ్వరూథినిసుతుఁ గొల్చి యరిగి రపుడు.

33

Padded black waistbands, bows of *sĕlakaṭṭi* wood
wrapped in cloth, bushy red hair twisted and tied
over their forehead, rough daggers tucked into their waist,
darkness seeping from their skin, choice arrows
in their hands, strong hunters skilled with nets
were making a lot of noise:

34

"Believe me. I'll spear any boar that comes rushing at me,
bristling with rage. I won't take cover and shoot an arrow."
"Just watch. I can drag a stampeding elephant by its ear
and hand it over to you."
"I can steal up on a tiger roaring by the riverbank,
torment it, and knock it down. I promise."
"I can mount any wild ox that invades our enclosure
and impale it as it tries to escape, I swear.
"Why mention other, weaker animals?
We're not boasting just because we're so tough.
Put us to the test!"
They bowed to Varuthini's son
as they made their vows.

3౫

ఆ ముప్పు గదల నత్తెములనుండి యెగురుచుఁ
బదను మీఱ నెరల వెదకు డేగ
పదువు వట్టి దండపాణులై నడచిరి
విభుని గెడల డేగ వేఁటకాండ్రు.

3౬

ఆ గూనివీఁపు లదుర గొణఁగి తిట్టుచు నేకుఁ
గఱచినట్టి కుక్క గండ్లనంగ
మూతి నరపమీసముల బోయ ముదుసళ్లు
పంది వలలు మోచి పఱచి రపుడు.

35

Falconers walked on both sides of the king
with poles in their hands, wearing wrist guards where
the hawks perched, hungry, for their mealtime had passed
and they were searching for food, trying to fly,
bells jingling.

36

Their backs bent and shaking, cursing their bosses,
old Boya* men with white mustaches ran with heavy nets,
like fierce dogs with a cotton roll[6] between their teeth.

---

* Wilderness warriors.

32

వ ఇట్లరిగి యమ్మహారణ్యంబు సొచ్చి విచ్చలవిడి నచ్చటం
బచ్చిక బయళ్ళ మచ్చిక లచ్చుపడం దటిచ్చటులం
బగు లోచన ప్రభాపటలంబు దిక్తటంబులం
బర్వఁ దాఱుమాఱు పడ నిడికొనిన మొగంబులతో
నేణీజిహ్వాపల్లవోల్లిహ్యమానాంగంబు లగు సారంగంబుల
ఖురళికారంగంబులనం గనుపట్టు చెలికపట్టులును,
బిట్టెసంగు నాఁకటం దట్టువడి పొట్టకై పుట్టకూటికిం
జీమలకుం జెదలునకు నెలుంగులు గులగులం బుట్టలు
నిశితనిజనఖర కులిశకోటులం గోరాడ నాదండఁ గాచుకొని
యుండి వెడలి చను విషవిస్ఫురద్భుజంగంబుల
నల్గడం గబళించి గెంటకుండ దంటు చప్పరించు
గతిం జప్పరించుచు నొండొంటికిం బేరెంబులు వాఱీ
కుప్పించి తప్పించుకొను దుప్పుల ఖురజ రజశ్చటల
నెసక మెసంగు మసకమసకల మఱుంగుపడియుండు
గండోపలంబులును, బరిహసిత సితేతర
పాషాణపాటవంబు లగు విషాణపరిఘంబు లొండొంటిం
దాఁకి కఠిల్లు పెఠిల్లుమనం బోరుకారుపోతుల
కోలాహలంబులం బ్రతిశబ్దంబు లీను కోనలును,
మదమొదవ నెదపదనునం బొదలు పెట్టలకుం
జుట్టంబులై చిల్లర సలుగులం బిల్లలం జుల్లరంబుల
సాగనిచ్చి గమికి వెనుకయై మలయుచుం బిఱుందం
దిరుగు చిఱుగున్నలకు వెన్నాడు తోఁడేళ్ళ సివంగులం
దిరిగి తిరిగి మొత్తి పొనొత్తి చరియించు నేకచరంబుల
ఘుర్ఘురధ్వానంబుల ఘూర్ణమానంబు లగు పరిగె పక్కె
పలుమేరు రేఁగు వేము పులుగుడు గురివెంద యీఁదు
గేదంగి మోదు గౌరు కోరింద కనుము కానుగు మొదలగు
పొదలం బొడువగు నానావిపిన పాదపకలాపంబులును,
మాటిమాటికి మానిసికాటు మరగి తెరువులు గాచికాచి
డగ్గుత్తిక పడం దిను పెద్ద పొలవలనం బుటపుటనై

37

Entering that deep wilderness, he saw great grassy expanses, like playgrounds for deer, male and female, carefree, full of affection for each other, their faces turned in opposite directions, the doe licking the body of the stag with her long, leaflike tongue, their eyes so bright they illumined all space, like flashes of lightning.

Bears, crazy with hunger, hunting for honeycomb, ants, and termites, were clawing at the teeming anthills with their sharp claws, while the stags were lurking close by on all sides, waiting for snakes to emerge. They would catch them in their mouths, not letting them slip away, and chew them as if they were stalks of maize; then, their bellies full, they would frolic, jumping over one another, stirring up clouds of dust that screened huge boulders.

There were glades in the forest echoing with the harsh clashes of a herd of wild buffaloes, warring with one another, their horns colliding, hard as heavy black rocks.

Wild male boars, while lusting for the females in heat, lingered at the back of the herd to make sure the piglets and baby boars and the newly weaned passed safely. Ferociously, they drove off the wolves and lionesses waiting to grab easy prey. Their deafening grunts and gurgles resounded through the trees of the forest, *parigĕ, pakkĕ, palumeru, regu, vemu, pulugudu, gurivĕnda, īdu, gedaṅgi, modu, gauru, korinda, kanumu, kānugu,* and many others.

Accustomed to human flesh, tigers lay in ambush on the paths, so full they could hardly roar, so fattened on meat their hair had grown thin, but still aggressive, still capable of pouncing. The forest farmers, tired of the destruction, put

త్రుప్పుళ్లు డుల్లి త్రుళ్లి గంతులిడు గబ్బి బెబ్బులుల
నలఁగుడుల దొడ్లజనంబులు మంత్రించి పొరక
దిగిచిన నీరు మేపుదిగి గిరులు గ్రక్కదల వాపోవుచుం
దిరిగి తిరిగి వాకట్టు విడిచినప్పుడు దప్పికై పాఱి
సెలయేటిపెంకులం బాఱమ్ములు బొమ్మ కెలంకులం
గాఁడ గాండ్రుగాండ్రుమని రొప్పి నొప్పి కుప్పరంబుగా
వియత్తలంబునకు విల్లెత్తుపొడు వెగసి నెత్తురులు
గ్రక్కుచుఁ గూలు క్రోల్పులుల ఘర్ఘరధ్వనుల
గుండియ లవిసి కలగుండు వడు కారండవంబుల
పక్షపుటపటాత్కారంబుల బోరుకలంగు సెలయేటి
పెంకులును, మేఁతవెంబడిం బొలము పల్లంబులం
దిరిగి తిరిగి పెంట్రికలు వెట్టు పెంటపట్టునకు
వచ్చి యచటం గ్రుచ్చి కానరాకుండ మునుమున్న
మృగయుండు బిసయొడ్డి సంఘటించిన కాలిబోనులం
బడి బెగడక యద్దారు వీడ్చుకొని యీరములఁ
దఱియంబడి యవ్వలికై వెడలి చనలేక గెడసి తన్నుకొను
మన్నుమెకంబుల యాక్రందనంబులం గ్రందుకొను
విషమప్రదేశంబులును, జిఱుతగండ్లగమిచేత
దైవికంబున డాప్రక్క మీఁదు వడ దాఁటువడి యవి
గొంతుక్రొన్నెత్తురులె క్రోలి విడిచి చన మార్మెడలు
వడి మశకవనదంశమ్ములు మూఁగ మూఁగంబాఱిన
కొండగొఱియ ముఱుగుడు బొందులకు సందడించు
కంకగృధ్రా వళుల మొల్లంబుల ముసుంగువడు
పల్లంబులును, మేయుతఱి వీఁ పెక్కి జేఁ చొకటి
మూఁపురంబు గఱచి కఱచి యెఱచి పడ వైవం దోడి
యొక రెండుమూఁడు వెనుకముందఱ నందంద కాళ్ళం
బెనంగుచు నత్తునుక లేఱి యేఱి తినఁ గాలెడలిన
యెడ మండుతద్వేదనకుం గాక మట్ట లెత్తుకొని
యొత్తుగల పొదరుటడవులు చొరం బాఱు పిడికడితి
కదుపు నురవడికి విఱిగి పడిన విటపి విటపంబులం

a charm on a handful of straw and threw it outside the yard, so the tigers that chewed on it could no longer eat or drink and cried out in frustration, making the hills echo. And when the charm finally wore off, the tigers, thirsty now, ran to the streams nearby only to be impaled on wide, sharp arrows planted there and, roaring in pain, they would jump straight, a bow's length, into the sky, vomiting blood until they fell, and ducks in the stream, their hearts broken by the growl of these dying tigers, and frightened too, flapped their wings, the rustle mingling with the rush of water. Gayal, wandering through the low-lying fields, returning to their grazing grounds where they had left their dung, were caught by their feet in the traps that hunters had hidden there; unafraid, they dragged the wooden contraption with them into the bushes where, unable to jump across, they stumbled and fell, wailing, filling the uneven forest terrain with their pain.

Hill sheep were attacked by herds of cheetahs that bit into the left side of their throats and drank their blood, leaving the decomposing carcasses, necks twisted, for swarms of forest flies and mosquitoes, and hawks and vultures haunted those low grounds.

Female elk were grazing, and hunting dogs jumped on their backs and bit into them, tearing off meat and dropping it for other dogs in the pack, which were moving among the animals' legs to pick up these choice pieces. In unbearable pain at every step, the elk lifted their tails and tried to run into the tall bushes and trees, and the trees fell under their weight as if to form a fence in that wild space.

Tens, hundreds, thousands of elephants were moving through the thickets, bending back the bamboo stalks and

దడుకు వొడిచినగతి నొందు నెడలును, బదులుపదులు
నూఱులునూఱులు వేలువేలు గుములు గట్టి దట్టం బగు
నెయ్యంబున వెదురుబియ్యంబు లొండొంటికొసంగఁ
గరివర కరేణువులు వంప ముంపుచెడి యిట్టట్టుపడి
తిట్టలగు జిట్టల సంకటంబు లగు డొంకలు నీక్షించి
హర్షించి యొక్కుడుఁ దమి నొక్కయెడ నడుగు
వెడలని పెంకిఁ గని వాఱుగవులునకు మెకము
దిగ దని యెన్ని మన్ను దూర్పెత్తించి గాలి పరికించి
దిగువ దెస దొడ్డివల పన్ని యెగువ పొలిమేర బారాది
యగు దూరం బేఁగఁ బోఁగువాఱించి యత్త్రాట వల
మోవం దెర లెత్తి యెత్తి నత్తెరఁ దుత్తుమురుగాఁ
జించుకొని పాఱినం బోనీక బారిసమరుటకు
వలచుట్టునుం జెట్టు దండగొని నిలువ నలువుగల
పుళిందులఁ గొందఱ నిలిపి యమ్మంది పిఱుంద
జాగిలంబుల తోడ వాగురికుల నిలువ నియమించి
తెరకు లోనగువాని నందుఁ బడంగొట్టించియు
గట్టువెంట దట్టంబుగాఁ బ్రజ నెక్కించి మఱి కలయ
గహనతలంబున నెల్లం బెల్లుగా విల్లువేఁటకు నేటుదప్పని
మేటివిలుకాండ్ర మృగములు వెలు వడుటకు
హరిచ్ఛదచ్ఛటావృతశిరఃకటిధనుష్కోటులై కొట్టికానిం
జూపెట్టుకొని యెదురు మాటులు గాకుండ నుండి చెదరి
పారదెరువులం బఱవకుండ నీరముల సందుసందులం
దమతమ కట్టిన మోటకత్తుల నొండొండ ఖండితంబు
లగు మండగల కంపమండలు ద్రోచి మునుములం
గనుమ లొనరించుకొనం బంచి తాను నొక్కొక్కయెడం
బాదచారియు నొక్కొక్కయెడఁ దురగాధిరూఢుండును నై
యెల్లెడల మెలంగుచుం గూఁత లెగయఁ బణవ మృదంగ
దుందుభి ప్రముఖ తూర్యంబులు గొట్టించియు గాహళులు
వట్టించియు నగ్నియంత్రంబులు ముట్టించియు రొద
మిన్నుముట్టం జోపు వెట్టించిన.

offering each other, out of affection, the grains inside; so the dense growth thinned out, and the broken stalks, thrown in heaps here and there, littered the pathways and made them impassable.

He saw all this and marveled at it. He spotted an area difficult to cross, and since animals wouldn't come there if they smelled a human presence,[7] he had dust poured from winnowing baskets to see the direction of the wind and then had a large net spread on three sides, open away from the wind. He had screens hung on ropes over the net, and in case any animal tried to tear its way out, he had forest men stationed near the trees to hunt it down, and behind these men were others skilled with the noose, and hunting dogs. On a hillock he put many other hunters, and all over the forest were archers who never missed, camouflaged with green leaves covering their heads, waists, and bows, who had cut their way with thick swords through the undergrowth to tunnel the animals into the trap and had closed off any possible escape route for their prey; they kept their eyes on the spotters,[8] making sure their view was unobstructed.[9] He himself was everywhere, sometimes on foot, sometimes on his horse, and he ordered many kinds of drums to be beaten and trumpets to blare and muskets to be fired so that a vast noise shook the heavens.

౩౮

మ చకితైణాహుతిదావ మావళితపు
చ్ఛస్వల్ప గచ్ఛత్తర
క్షుక మద్రిగ్రహయాళుభల్లుకము వ
క్షోభాగ నిక్షిప్త డిం
భక వల్గత్ప్లవగీకదంబము హ్రదాం
భః ప్రోత్థితక్రోడనా
యక మాభీలముఖద్వీపిస్థపుటితం
బయ్యెన్ వనం బత్తజిన్.

౩౯

క నెల వెడలియు నెఱి సడలియుఁ
జల ముడిగియు నిదుర సెడియు జంట లెడసియుం
గలహము లడఁగియుఁ బఱచెం
బులి కిరి కరి మన్ను దున్న మొదలగు మెకముల్.

38

Deer were so frightened that they ran into the fire,
like offerings. Lionesses slowly walked away,
folding their tails behind them. Bears crawled
into the mountains. Monkey mothers held their babies
to their breasts as they jumped. Wild boars emerged
from the ponds, and terrifying tigers
ran helter-skelter through that wilderness.

39

They left their homes, lost their power,
lost their courage. Shaken from sleep, separated
from their mates, they stopped fighting
one another as they fled, all of them,
tigers, boars, elephants, gayals, wild buffalo,
and the rest.

౪౦

ఉ అత్తఱి వేఁపికాండ్రు యము
నాంబుతరంగ పరంపరాకృతిన్
ముత్తర మైన సూకరస
ముత్కరముం గని మోటుకాండ్రు వి
ల్లెత్తకమున్న రాజుమది
కెక్కెడునట్లుగ దీని మిత్తికిం
బుత్త మటంచుఁ బట్టెడలు
బోరన డుయ్యి భయంకరార్భటిన్.

౪౧

క జాగిలములు మొఱసడములుఁ
జాగెఁ గలసి చాపముక్త శరగతి నం దా
జాగిలము లెదిరెఁ బందుల
కై గోధాదికము గాలి కడరె నితరముల్.

40–41

Suddenly the hunters with dogs caught sight of a herd of
wild boars
moving in waves like the dark waters of the Yamuna River.
Eager to kill them and gain the king's attention
even before the bowmen could shoot,[10] they unleashed the
dogs,
and in one great, frightening surge the huge hunting dogs
and the little ones rushed off like arrows shot from a bow—
the big dogs going for the boars, the little ones sniffing out
iguanas and other prey.

౪౨

సీ ఎగుచుకూఁతలు ముట్టె యెత్తి బిట్టాలించి
గమికిఁ గన్నాకయి గాలి యరయు
వడిఁ గుక్క లంటంగ వచ్చిన మెడ ద్రిప్పి
ఘుర్ఘురించుచు బయల్ కొమ్మోఁ జిమ్మోఁ
దారసించిన చోట దారునఁ జొరఁ బాఱి
యొకటి రెంటిని దొబ్బ లురల నడుచుఁ
బాలచేరులు వట్టి తూలింప బలిమి నీ
డ్చుకొని డొంకలఁ దూఱి చుట్లఁ బెట్టు

తే నీఁటి పోటులఁ బడి ప్రేవు లీఁదులాడఁ
బోయి పోలేక దగ దొట్టి పొదలు సొచ్చి
బెండువడియును జొరనీదు పీఁటవెట్టి
చూపులనె యేర్చుఁ బ్రజ నొక్క సూకరంబు.

౪౩

క అట్టియెడ నొక వరాహము
బిట్టడిచిన మెఱసెఁ గుక్క ప్రేవులు దంష్ట్రం
జుట్టుకొని రొంపిఁ గలఁపఁగ
నిట్టలముగఁ దగిలినట్టి యెఱ్ఱలు వోలెన్.

42

One wild boar, hearing the hunters' voices, raised his snout and, taking charge of the herd, sniffed the wind. As the dogs came near to attack, he turned his neck aside and, grunting, warded them off with his tusks, but they came at him again, and now he bit off chunks of flesh from one or two of them. The dogs caught his testicles and shook him, but fiercely he dragged them into the thicket, worrying them, turning them round until he was pierced by spears and, with his intestines hanging out, trying to run away but unable to, tortured by thirst, exhausted, settled on his haunches, still burning the hunters with his eyes.

43

Another boar pierced a dog with his tusk
and stuck its snout into the mud, stirring it up,
the dog's guts still wound tightly around the tusk
like a string of earthworms.

౪౪

మ హరిణం బొక్కటి కుక్కతండముఁ బుళిం
దానీకముం ద్రోచి యు
ర్వరఁ గా లూఁదక దాఁట నేటలవికిన్
వాహంబు నడ్డంబు నూఁ
కి రసావల్లభుఁ డేసె భల్లమున నిం
గిం గాళ్ళు జోడించుచో
గొరిజల్‌నాలుగుఁ ద్రెవ్వ సేన వొగడెం
గోదండ పాండిత్యమున్.

౪౫

క పఱచు నొక కడితిఁ బతి ముకుఁ
జెఱమలకై యేయఁ జిప్ప చినుఁగఁగ నది యు
క్కఱఁ గాఁడి డుస్సి పాఱిన
నఱిముఱిఁ జాపరువు వాఱి యల్లటు వడియెన్.

44

Its feet high in the air, a deer jumped over the hunting
dogs
and the whole army of Pulinda hunters,
while the king moved his horse into position
for a good shot—and, as the deer
brought its feet together just before landing,
he cut off all four hooves with a single arrow,
to the soldiers' applause.

45

The king shot an arrow aimed at the nose
of a Sambur deer; the arrow broke through the skull
and came out on the other side. The Sambur ran for its life
with one last burst of strength
and fell dead.

౪౬

మ గవిలో బెబ్బులి డాఁగి గ్రుడ్లు మెఱయం
గాఁ గాంచి రా జేసె నే
య వడిన్ బాణము వెంటనే నిగిడి పై
కక్లేచి రా నేసె రెం
డవకాండంబుఁ దదస్త్రముం గొనక డా
యన్ వచ్చి కౌక్షేయక
ప్రవిభిన్నం బయి నేలఁ గూలెఁ బవిధా
రాభిన్నశైలాకృతిన్.

౪౭

తే క్రొవ్వి నడగొండ కయివడి గునుకు నొక్క
యెంటిగాని మహీనాథుఁ డొదిఁగి యేయ
గొరక మే నుచ్చి ధరఁ గాఁడ శిరము విసరె
లే దస్కృక్సాన మనుచుఁ దెల్పెడు ననంగ.

౪౮

తే ఒక్కఁ డడుగెత్తి గొఱకా వేయుచును డాఁచి
నట్టరిగి పెంకిఁ గని వీఁకఁ బట్టుటయును
మృగయు లందఱు సని వెల్వరించి నిశిత
కాండములఁ జెండి రొక పెద్ద కారుపోతు.

46

A tiger was hiding in its dark lair, but the king
detected its glowing eyes. He shot an arrow, and the tiger
jumped at him, straight into the line of fire.
He shot a second arrow; the tiger
was still not stopped. As it closed in,
the king cut into it with his sword,
and it fell like a mountain split
by Indra's diamond bolt.

47

A boar was moving slowly, like a walking mountain,
when the king, stepping aside, shot an arrow through its
body
so that it hit the ground on the other side. The boar fell,
shaking its head, as if to say, "No, you haven't hurt me."

48

One hunter, making buffalo sounds, crept forward
and found a big buffalo in its resting place, as if he'd hid
it there himself. All the hunters
swarmed around, forced it out,
and killed it.

౪౯

ఉ ఆ సమయంబునం జకిత
మై మెక మెవ్వని మీఁదఁ బాఱె వాఁ
డేసినయమ్ము వమ్మయి మ
హిం బడ కొక్కటి కొండ చాలి వీ
తాసులఁ జేయ మెచ్చి వసు
ధాధిపముఖ్యుఁడు మోట్ల నున్న బా
ణాసనభృత్పళిందులకు
నర్థి నొసంగె నభీప్సితార్థముల్.

౫౦

క వలఁ బాఱినవానిని భటు
లలుఁగుల పాలాడి రధిపుకై పట్టిరి బె
బ్బులి మహిష మెలుఁగు కిటి దోఁ
డెలు మొదలగువానిఁ గొన్నిటిని వేఁటకరుల్.

౫౧

తే మున్ను జాగిలములఁ గూడి చన్నయట్టి
యుడుపకుక్కలు కుందేళ్ళ నుందురువుల
నుడుముల గ్రహింపఁ బుట్టల కడలఁ బొదల
గిరుల సఱియలఁ బసివట్టి తిరుగుచోట.

49

At that moment, every hunter killed,
with a single shot, the animal he was luring
with a decoy shaped like a man. Not even one arrow
was wasted. The king acclaimed the Pulinda bowmen
and happily gave them whatever they asked for.

50

Soldiers put to death all the animals that escaped
their nets. The ones caught in the nets
they took alive as gifts to the king—tigers, buffaloes,
bears, pigs, wolves, and all.

51

In one spot where the little dogs were following the
hounds,
sniffing out iguanas, rabbits, and rodents from anthills,
bushes, and holes hidden in the hills,

౫౨

చ బరవస మొప్పఁ గాలితడఁ
బాటు మెయిం గవిఁదూఱి యొక్కకు
ర్కురము దమంబులో వెరఁజి
కోఱలచేఁ గబళించి పొట్టపెం
జెర నుడు మంచుఁ దెచ్చి కని
చేవ దొఱంగక ద్రుంచివైచెఁ ద
ద్గురుబిరుదప్రమాదముల
కుం బతి మోదవిషాదశాలి గాన్.

౫౩

క ఒడ లుబ్బ నిక్కి ముందటి
యడుగులు ధర నూఁది చిందు నలబలమునకున్
జడియ కొక గబ్బిగం డె
క్కుడుఁగడిమిం దివిచెఁ గ్రుంగి కొమ్ములయుడుమున్.

౫౪

తే కంపతొడు గీడ్చినట్లేఁదు గానఁ జన్న
తెరు వెఱుంగుచు నొకఁ డేఁగి పరువుతోన
పడి యడఁగి యుండఁగాఁ బటపటన ముండ్లు
గాలిఁ గదలుట గని పంట్రకోలఁ బొడిచె.

52

one small dog entered a cave and, in the darkness, led
astray
by a smell, mistook a poisonous snake
for an iguana. With its teeth it bit into it and brought it out
into the open, where it saw the mistake. Still, it
wouldn't give up and tore its prey to pieces. The king
watched it all,
both the courage and the error, happy and sad
at the same time.

53

A big dog stretched its body,
dug its front legs firmly into the ground,
and, paying no heed to the hubbub all around,
bent down a little, jumped on a horned iguana,
and killed it.

54

A porcupine was moving through the forest, like a thorny
bush
in motion. A hunter ran after it and—though the
porcupine now lay hidden
and still—the hunter heard its quills quivering in the wind
and pierced it with a three-pronged spear.

౫౫

వ అత్తఱిం దత్తఱంబున మొత్తంబయి చోపుడుఁగోలలు
గొని కెలంకుల పొలంబులం బులుఁగులం జోపుచు
డేగవేఁటకాండ్రు వేఱుపడి వేఁటాడం దొడంగి రందు.

౫౬

ఉ లీలఁ బుళిందుఁ డొక్కఁడు గ
ళిందసుతోర్మి సరోజినీదళాం
దోళిత కోకరేఖఁ దన
తోరపు నల్లని దీర్ఘ బాహుపై
హాలహలంబపోలె విడి
యత్తెమునం దల యెత్తి చూచు బల్
సాళువమున్ వడిం జను శ
శంబుపయిన్ విడిచెన్ మహోద్ధతిన్.

౫౭

క మొలదట్టిచెఱఁగు జెక్కుచు
బలుదిట్ట కిరాతుఁ డొకఁడు పటు వగుముష్టిన్
సెలకట్టఁ బట్టి వేఱొక
సెలకట్టిం గొట్టి వైచెఁ జెమరుంగాకిన్.

55

Now the falconers got excited and went into action, each one
poking a tree with long sticks so as to set the birds in flight.

56

Like a ruddy goose on a lotus leaf carried on the waves
of the dark Yamuna River, a hawk was looking upward
from its perch
on the leather strip that covered the thick, black arm
of a Pulinda hunter, who let it loose, cruel
as the first poison, against a rabbit running away.

57

Tightening his waistcloth and tucking it in securely,
a strong hunter held on to his hawk with his clenched fist
while with his other hand he struck at a black crow[11]
with his stick, and killed it.

౫౮

సీ పెనుదవ్వు దగ దొట్టఁ జని రెట్ట వడఁ గొట్టె
నుడువీథి బెళగువ్వ నొక్క యణుజు
ఱెక్కతాఁకున స్రుక్క నిక్కి ప్రక్కలు నొక్కె
నుఱక కల్లేటి నొక్కోరణంబు
పొదఁ దూఱు నొకమేటి పూరేటి వెలికిఁ బోఁ
దోలి కైకొనె నొక్క తోఁచిగాఁడు
తను నేలుదొర చిత్తమున మెచ్చఁ దీతువుఁ
జని పట్టె బిట్టొక్క జాలెడేగ

తే విజ్జువిజ్జునఁ దన్నంగ విడువ కెలమిఁ
గఱకుటంఘ్రుల నిఱికించి గజ్జె గదలఁ
గఱికి నెఱినెఱి కోలెమ్ముకయును వియుగ
విఱిచె వడిఁ గైజు నొక పెద్ద వేసడంబు.

౫౯

క నింగికయి కుంచెయొత్తి వె
సం గో యని యార్వఁ బక్ష సంహతిగాడ్పుల్
ఱింగని మ్రోయఁ గుజాగ్రపుఁ
గొంగల నొక లగుడు డిగ్గికొట్టె నిలఁబడన్.

58

An *aṇuju* hawk, thirsty from flight, pursued a ringdove, shitting in terror, far through the skies until it struck it dead. An *oraṇa* hawk pounded a *kalleḍu* bird with its wings, weakening it before it crushed it. A *tocigāḍu* hawk dragged a quail from its hiding place in the bushes. A *jālĕ* hawk targeted a yellow lapwing and caught it, to the falconer's delight. A big *vesaḍa* hawk caught a *kaiju* quail that struggled to get free from the sharp claws as the bells on the hawk's feet went on chiming until the quail's wingbone snapped.

59

Lifting its tail feathers, flapping its wings,
and whipping up a breeze, a *laguḍu* hawk
descended on the cranes sitting on the upper branches
of a tree and—as its owner egged it on—
hit them hard, so they fell to the ground.

౬౦

వ ఇ ట్లాఖేటఖేలనంబున వివిధమృగవిహగవధం
బాచరించి చాలించి యంచెలంచెలం బంచతాపతిత
చమర స్మమర కిరి హరిణ రురు మహిష పృషదంశక
గోధికా శశ పిశిత ఖండంబు లొండొండ యువ్వెత్తుగా
నాకుఁబొత్తరలం గట్టియు గుదులు గుట్టియుఁ
జిక్కంబుల నించియుఁ గావడుల నుంచియు సవరించి
దిగదిగన విసరి బగబగన మండు చిదుఁగు సొదమంటల
కడంబు వటి మీసంబులు సూఁడిచూఁడి వాఁడులగు
కత్తులం దిత్తులొలిచి కుత్తుకలు గోసి శితముఖంబులగు
నఖంబులం బెకలించి విపుల వపు రపహసిత
మహాశైలంబు లగు శార్దూలంబుల బొందుల నందంద
పడవైచి యంతంతఁ గాంతారంబున దంతురంబుగాఁ
బడిన దంతావళంబుల దంతంబులు గైకొనియుఁ
దక్కుంభ నిర్గత మౌక్తికంబు లేఱికొనియు గోఱజంబుం
జమరవాలంబుల బర్హిబర్హంబులం బరిగ్రహించియు
మరలి యత్తఱి గడింది నెత్తురుం బ్రొద్దగుట వెఱచఱవం
జఱవ నేఁదు పెనుముండ్లఁ బండ్ల సరియలు నెఱియలు
వాఱి బోరనం గాఱు ధారాళ రుధిరాసారపూరంబు నాకి
నాకి నాలుకలు దిగవైచి యేచిన మహా తపోష్ణంబునం
దృష్ణ వొడమి దగ నిగుడ వగ రడరి యొడలం
దొడలను మెడలను బెడిదంపు నిడుద కోఱల సలుగు
లడిచినయెడలం బొడబొడను వెడలెడు నుడుకునెత్తుటం
బడలి తూలు కౌలేయకమ్ముల యంగమ్ము
లార్ద్రకర్పటంబులం గప్పి దప్పి నిగుడ నప్పాలంబు
పశ్చిమపు దండ నుండు వెండికొండ బండలఁ జండకర
కరహిండనంబునం బాండుప్రభలు నిండి పఱచు తఱచు
సెలయేఱుల సూరెలం గాఱుకొను భూరుహనికాయంబుల
డాయం జని తద్ఘనచ్ఛాయల నిలిచి యచ్చటంగ్రొచ్చి
గరువు నేలల గుంట లొనరించి లోన నుమ్మగిలి

60

In this hunter's game, they killed many kinds of animals and birds before they stopped—yaks, big and small, boars, stags, antelopes, buffaloes, wildcats, iguanas, rabbits. They collected the meat from the dead game and packed it in leaves, stacking it in a tall heap. Then they arranged them in smaller piles so they could be carried in bags made of rope on either end of a long pole. They lit wood fires with small kindling sticks and fanned the flames to burn the whiskers off dead tigers' faces.[12] Then they skinned the carcasses with sharp knives and cut their necks, taking out the sharp claws before they threw away the bodies that were bigger than mountains. They took the tusks from dead elephants that were strewn throughout that wilderness and gathered the pearls that had popped out of their temples; they took yellow bile, bushy yak tails, and peacock feathers. Returning at high noon, they found dogs profusely bleeding at the mouth from porcupine quills they had bit on, and they were licking at this blood, their tongues hanging down as they panted, thirsty in the fierce heat, while from wounds caused by the sharp fangs of wild boars to their bodies, thighs, and necks warm blood was flowing, and they could barely walk. The hunters covered them with wet blankets to ease their pain.

Feeling thirsty, they moved westward among the boulders on Silver Mountain. Streams white with sunlight were flowing there with thick forest on either side; they stood a while in the shadow of the trees. Where the land was dry they dug holes and laced them with *āvura* leaves, which, when heated, emit a good smell; they selected the choicest pieces of meat and placed them over a dense, even layer of soft liver, heart,

గబ్బు వలవక కమ్మ తావులు గల నావురాకులు పఱచి
యెఱచిలో మేలేఱి కారిజముం గందనకాయ క్రొవ్వు
మొదలగు మిగుల మెత్తని పలలభిత్తంబు లందుఁ
గ్రందుకొనం గ్రుక్కి యెక్కువ తక్కువలు గాకుండఁ
గండ గలతింత్రిణీ శలాటు సంఘాతంబు లామీఁద
నెఱయం బచరించి యెసరుగాఁ దేట లగు లేటినల్లలు[3]
గుమ్మరించి లవణకణ సంచయంబు నించి లావుగాఁ
గావు గప్పి యుపరిప్రదేశంబులఁ గారెనుపపెంటపట్ల
నీరాఱు నేఱుఁ బిడుకల దాళ్ళిడి నెల్లికొయ్యలు
ద్రచ్చి నుచ్చు లంటించినం బెచ్చుపెరుఁగు చిచ్చు
లాత్రంపులం దవిలించి చిముడ నుడికిన వెలువరించి
యుప్పు వెప్పునుం గల యప్పిశితఖండంబులు
గనగనని నిప్పులం జమురు చిప్పిలం గాల్చిన
కమ్మకఱకుట్లం జట్రాతిపయిఁ గాల్రేనికిం గుడుపువెట్టి
పిదపఁ బాళ్ళవెంబడిం బంచుకొని తారు నుపయోగించి
తద్దేవతాప్రీతికై తలలుఁ దోఁకలు డొక్కలు నచటి విటపి
విటపంబుల వ్రేలం గట్టి శిశిరమధురసలిలమ్ములు ద్రావి
వాగురికులు విశ్రమింప నిలింపాంగనాసుతుండును
సహసమాగత చతుర వలల కృత పలలఫలమూలాది
శుచిమధుర మృగయోచితా హారంబులం దృప్తి వహించి
పరిజనారచిత పల్లవాసనాసీనుండై గండూషితపుండరీక
మధురసాసారంబు లగు నిర్ఝరానిలకిశోరంబు లొలయ
నలయికలు దేఱియున్న సమయంబున.

and fat, adding unripe tamarind fruit in just the right amount and then the clear blood of the deer and crystals of salt. On top they laid dry droppings of the gayal to build an oven and, after gathering sticks of *nelli* wood, they rubbed them together to make fire that, bursting into a flame, was applied to the cakes of dung. When the meat was well cooked, they took it from the fire; other meat was barbecued on skewers, the fat sizzling and dripping. Some they placed on a flat stone as offerings to the forest god; only afterward did they parcel out the rest among themselves according to their rank. After they ate, they hung the heads, tails, and ribs on branches of the trees to please the gods of that place. Refreshing themselves with cool, sweet water, the hunters took their rest.

The son of the gods' woman* ate his fill of meat, fruits, and roots and other dishes appropriate to a hunting expedition, all prepared by skilled cooks he had brought along with him. Relaxing on a seat his attendants had made for him from tender leaves, he enjoyed the light breeze carrying the fragrance of lotuses from nearby streams. At that time,

---

* Svarochi.

౬౧

మత్తకోకిల.

నిండెఁ గావిరి దిక్తటంబుల
నింగిఁ గుండలి చండరు
జ్మండలిం గనుఁగొంచు మ్రోసెను
మాలకాకులమూఁక ల
య్యండ నిల్చి యదల్చె నప్డు శి
వాళి యూళలఁ బద్మగ
ర్భాండభాండము ధూళిధూసర
మయ్యె నుద్ధతవాత్యలన్.

౬౨

క ఆ కొఱగాములఁ గనుఁగొని
శాకునికుం డొకఁడు లేచి సంభ్రమ మొదవన్
జ్యాకలిత శరాసనుఁడై
వీఁకను సైనికులఁ దిట్టి విభుతో ననియెన్.

౬౩

క తఱచుగ మెకములఁ బొరిగొను
మఱపున వచ్చితిమి దవ్వు మనపాల మిట కి
త్తఱి నగునిమిత్తములు నృప
కొఱగా విదె మనకుఁ బెద్ద గొడవగు ననినన్.

61

A smoky darkness engulfed all space.
Flocks of pitch-black crows cawed as they saw the sun
encircled by clouds. Jackals howled, rousing fear,
and Brahma's Egg—the whole world—turned dark
in the dust raised by fierce winds.

62

Seeing those signs, an expert in reading omens
got up and, alarmed, placed an arrow on his bowstring,
yelled at the soldiers, and said to the king:

63

"We were so lost in killing animals
that we forget ourselves and ended up
here, far from home. The omens, O King,
do not bode well. We're in for big trouble."

౬౪

మ అతఁ డాస్ఫాలితసజ్యకార్ముకుఁడు వా
హారూఢుఁడుం బార్శ్వసం
భృతతూణాహృతచండకాండుఁడు దిశా
ప్రేంఖత్కటాక్షాంచల
ద్యుతిజాలుండును నై పుళిందభటసం
దోహంబుతోడన్ మహో
ద్ధతి నుండం జయలాభసూచక నిమి
త్తంబుల్మెయిందోఁచినన్.

౬౫

వ ప్రాణరక్షాసంశయంబగు మహారణక్షోభం బొక్కటి గలుగు
మీఁద నెట్టకేలకు మితి వెట్టరాని జయమంగళంబు
లగునని యంతరంగంబున నిశ్చయించి యూఅడిలు
సమయంబున.

౬౬

క ఆ విపినాంతరమున హా
హా వనిత ననాథ నబల నార్త విపన్నం
గావరె యీ పుణ్యమునం
బోవరె యని పలుకు నాఁడుమొఱ వినఁబడియెన్.

64

The king was ready in a moment. Mounting his horse,
he twanged his bow, then picked up a killer arrow
from the full quiver behind his shoulder.
He looked in all directions from the corners
of his glowing eyes, with the hunters all around him.
Now he felt omens of future victory on his body.

65

In his heart he knew that a fierce battle that would put life itself in danger was about to happen and that it would end auspiciously in an endless happiness. He comforted himself with this thought.

66

Then he heard a woman's cry:
"Save me! I'm a helpless woman,
in deep distress. God will bless you."

౬౭

క ఆమొఱ వేమఱుఁ జెవి నిడి
భూమండలభర్త కరుణ పొడమఁగ నయ్యో
యేమానిని కెవ్వనిచే
నే మాయెనొ యనుచు నచటు నీక్షించుతఱిన్.

౬౮

శా మట్టెల్మ్రోయఁగ గబ్బిచన్నుఁగవ గం
పం బంద వేణీభరం
బట్టిట్టె కటిఁ జిమ్మచీఁకటులు గా
నశ్రువ్రజం బోడిక
ల్గట్టం జూపులు చిమ్మిరేఁగి దివి రో
లంబాళిఁ గల్పింపఁగా
మిట్టాడంగ నరుండు లేనియడవిన్
మీనాక్షి దీనాకృతిన్.

౬౯

క ఒక్కతె భయశోకంబుల
వెక్కుచు మెయిఁగల విలాస విభ్రమలక్ష్మల్
దక్కుటయును నొక యొఱపై
నెక్కొన ధరణీశునెదుట నిలిచి వినీతిన్.

67

The prince heard that wail again and again
and was moved. "Someone has done something
terrible to some woman," he thought, looking
in that direction.

68

Toe-rings jingling, breasts shaking,
hair coming undone and enveloping her waist
in darkness, tears flowing from her eyes
that were looking in all directions, like bees
swarming in space, a fish-eyed woman was moving
helplessly
in that desolate wilderness.

69

She stood humbly before the prince; she was sobbing
in fear and grief. Her naturally elegant movements
were lost, and that itself gave her
a different kind of beauty.

౭౦

క పలుచని వాతెఱ మెఱుఁగునఁ
బలు మెఱుఁగులు సందడింపఁ బాపటపై నం
జలిఁ జేర్చి జళుకుఁజూపులఁ
బలుకులఁ బులకండ మొలుకఁ బలికెం గలఁకన్.

౭౧

శా ఓ రాజన్యమహేంద్ర యో మణిగణ
ప్రోతాసివాతాశన
ప్రారజ్యత్కటిచక్ర యో ముఖరశా
ర్ఙక్రూరబాహార్గళా
యో రుక్మాచలకల్ప యో కవచిత
వ్యూఢాంగ కావంగదే
యో రాహుత్తశిరోమణీ నిరవధి
ప్రోద్యత్ప్రతాపారణీ.

౭౨

క అనినఁ దలంపున నింపిన
యనుకంప నిలింప చంపకామోదసుతుం
డనునయ మొప్పఁగ నోడకు
మని నిజవృత్తాంత మడుగ నది యిట్లనియెన్.

70

Her teeth dazzling white between thin and brilliant lips,
she folded her hands on the parting of her hair and,
with frightened eyes, shaken, she spoke words
sweet as candied sugar.

71

"Oh king of kings,
steady as Golden Mountain,
your hips adorned by a jeweled sword
swaying like a deadly snake,
a bow made from horn rustling
on your massive arms,
your body shielded by armor,
best of all horsemen!
You're like the firesticks
that produce endless flames.
Please save me, king of kings."

72

Svarochi, son of a godly woman fragrant as a flower,
felt compassion fill his mind.
"Don't be afraid," he said
kindly. "Tell me your story."
She said:

23

సీ విసుమానములు గాఁగ వసతోడఁ బెనవెట్టి
నెట్టెంబుగాఁ బ్రేవుఁ జుట్టినాఁడు
బండికందెన చాయ బైసిమాలిన మేన
మెదడు గందపు రొంపి మెత్తినాఁడు
కునఖంపు డాచేతి పునుకకప్పెర నిండఁ
బ్రాణికోటుల నల్లఁ బట్టినాఁడు
కొకిబికి వేసంపు గూని మూఁపులమీఁద
మూఁడు పంగల యూఁతె మోపినాఁడు

తే నిట్టతాడనఁ బొడువుచే నిక్కినాఁడు
నిడుదకోఱల మిడి గ్రుడ్ల నెగడినాఁడు
నరవరోత్తమ నేఁడు మూనాళ్ళనుండి
యుసుఱు గొన వెంటఁ దిరిగెడు నసుర యొకఁడు.

24

క ఏయెడ ననదలమొఱ వా
లాయము వినవలయు 'దుర్బలస్య బలం రా
జా' యన వినవే ధరణీ
నాయకులకు నార్తరక్షణంబులె క్రతువుల్.

25

క మరుదశ్వపుత్త్రి కిందీ
వరాక్ష గంధర్వరాజువలనఁ బొడమితిన్
నరవర వెలసితిఁ గళలం
దు రమించుటఁ జేసి భువి మనోరమ యనఁగన్.

73

"There's this demon chasing me.
He's tall as a palm tree.
He has fangs and bulging eyes.
Intestines wrapped around his head and packed with
marrow.
An ugly body, black as axle grease, smeared with filth of
brains.
A skull teeming with the blood of endless victims held in
his left hand with its dirty nails.
On his humped back, draped with a hodgepodge of
clothes, a three-pronged spear.
He's been trying to kill me for the past three days.

74

You should always save the helpless.
You know that the king is the strength
of the weak. Taking care of those in trouble
is how kings worship gods.

75

My mother is the daughter of King Marudashva,
and the gandharva king Indivaraksha is my father.
My name is Manorama, 'Pleasing to the Heart,'
because all the arts please my heart.

౭౬

శా రారాపిళ్ళ భుజాంగదంబుల మణుల్
రాలంగ విద్యాధరుల్
గారా మొప్పఁగ నెత్తికొండ్రు ననుఁ నం
క స్థాయినిం జేయఁగా
వారిన్ వీడ్కొని సింహపీఠికఁజల
త్వం బొందు మాతండ్రి మం
జీరం బించుక ఘల్లు మన్నవి దాఁ
జెప్పంగ నిం కేటికిన్.

౭౭

తే దేవ పారర్షిపట్టి కళావతియును
నల్ల మందారవిద్యాధరాత్మజన్మ
యగు విభావసియును నాకుఁ బ్రాణసఖులు
వారు నేనును నొకనాఁడు గారవమున.

76

All the vidyadharas used to try to pick me up, brushing
against each other so that their jewels fell from their arms,
and my father would rise from his throne and dismiss
    them
so he could take me in his lap whenever he heard
my anklets ringing. Why talk of that now?

77

My lord, I have two close friends: Kalavati, daughter of
    Para the sage,
and Vibhavari, daughter of Mandara, a vidyadhara.
One day, the three of us

౭౮

సీ నెత్తమ్ము లేకొండ నెత్తమ్ములం దాడు
విద్యాధరీకోటి విటులతోడ
నెచటిగాడ్పులఁ బుట్టు విచికిలామోదంబు
శబర కాంతల గుట్టు సళ్ళఁబెట్టు
నెన్నగేంద్రపుఁ జఱుల్ మిన్నంది పెన్నంది
కోరాడుఁ దనగుబ్బకొమ్ములొడ్డి
యెం దుండు గురివెంద పందిళ్ళ పూఁదేనె
జడి యిందుశిలలందు జాలువాఱు

తే నట్టి కలధౌతశిఖరిఁ బుష్పాపచయము
సేయువేడుకఁ బొదరిండ్ల చాయలందుఁ
దిరుగుచుండి యొకానొక దెసఁ దృణంబు
దళముగా వాత మొలచిన బిలమునందు.

౭౯

ఉ ఊసరవెల్లి చందమున
నొక్కట బీఱనరాలు దేఱఁగా
మీసలు గడ్డముం జడలు
మే నుదరంబును వీనులున్ జరా
ధూసరమైన రోమతతి
తోఁ బెనఁగంబడి దూది రాశిగాఁ
జేసినరీతి నున్న యొక
జీర్ణమునిం గని కౌతుకంబునన్.

78

went to pick flowers on a mountain
where *vidyādharis*[13] play dice with their lovers,
where the smell of jasmine carried by the wind
lets loose desire in forest women
and Shiva's great bull rams his horns
into the slopes and shakes them,
and honey from *gurivĕnda* vines wound around trellises
drips onto the moonstones.

That's where we went, to Silver Mountain.
Roaming through bowers and bushes,
we came upon a cave with an opening
thickly covered with grass

79

and saw a decrepit sage looking something like a
    chameleon,
the veins visible on his body, and the grey hair on his skin
    grown so thick
it was twined with his mustache, beard, dreadlocks, and
    the hair
in his ears, as if he were a big ball of cotton. Out of childish
    curiosity,

౮౦

ఆ ఇతని వదన కుహర మెద్ది నేత్రద్వయం
బెద్ది కర్ణయుగళ మెద్ది యనుచు
బూచివోలె నున్న వాచంయముని మోము
బాల్య చాపలమున�itబట్టుటయును.

౮౧

క ధ్యానస్తిమితుం డగు న
మ్మౌని మదీయాంగుళీవిమర్శనములచే
మే నెఱిగి తొంటి యనుసం
ధానము చెడి కన్ను దెఱచి దారుణఫణితిన్.

౮౨

ఉ ఓసి దురాత్మురాల గృహ
మొల్లక సర్వసుఖంబులున్ నిరా
యాసమునం దొఱంగి మిహి
రాంశు మరుచ్ఛదనీర నీరస
గ్రాసము దేహధారకము
గా గుహలం దప మాచరించు ము
మ్మీసరణిన్ స్పృశించి నగ
నేమి ఫలం బొనitగూడెit జెప్పుమా.

80

I poked his face. I thought he was a ghost.
'Where,' I said, 'is his mouth? Where are his eyes
and his ears?'

81

He was deep in meditation, but he woke up
at my touch. He'd lost his concentration.
Opening his eyes, he said harshly:

82

'You bad girl. I left home and all the comforts
that come with it to discipline myself in these caves,
with only water, leaves, wind, and sunlight
to keep my body together. Now you touch me
and laugh at me. What do you gain by this?

౮౩

క తిమిరంపు వయసు గుబ్బల
కొమరాలవు నీకుఁ దగిన గోవాళ్ళ మహిన్
నెమకి నగరాదె ముదిసిన
ముఁ జెనకిన నేమి కలదు మద మేమిటికిన్.

౮౪

క ముసురుకొను జరభరంబున
నసురుసు రై యున్న మమ్ము నడకించితి వి
ట్లుసురు మనఁ బట్టువడు మొక
యసురకు నీ వనుచుఁ బలికె నాగ్రహ మెసఁగన్.

౮౫

క జననాథ యేమి చెప్పుదుఁ
గనలుచు నవ్వగ్గు తపసి కటము లదరఁగాఁ
దనచేతి నాగబెత్తముఁ
గొని పసరముఁ గొట్టినట్టు గొట్టె నదయుఁడై.

౮౬

క కొట్టువడి యటకు మునుపే
తిట్టుం బడి యేడ్చు నాదు దెసఁ గని మదిలోఁ
గట్టలుక వొడమి నాసఖు
లిట్టనిరి మునీంద్రుతోడ నెత్తిన పెలుచన్.

83

You're a girl blinded by youth,
with proud breasts. Why don't you find a young man
to laugh at? Why tease an old man like me?
You're too wild.

84

My body is worn by age.
You're making fun of me.
You'll pay for it. You'll be caught
by a demon.' So he said, very angry.

85

What can I say, my lord? That old man,
his temples throbbing with rage, picked up
his yoga stick and beat me without mercy,
as if I were an animal.

86

First he cursed me, then he beat me.
I was crying, and my friends, seeing this,
were enraged and screamed at that sage.

౮౭

ఉ ఓయి దయావిహీనమతి
యూరక యీ పసిబిడ్డఁ గొట్టఁగాఁ
జేయెటు లాడె నీకు నిది
చేసిన దేమి వృథా శపింతురే
బోయవె యీఁడుఁదోడునను
బుట్టవె శాపనిమిత్తమే తపం
బీయెడ నున్న శాంతిపరు
లేమనువా రిఁక నీ చరిత్రకున్.

౮౮

క పాము కడు ముదిసి కడపట
గా మగుచందమున వార్ధకంబునఁ గ్రోధం
బేమియు మానక మండెడు
నా ముని మునియే తలంప నదియుం దపమే.

౮౯

క పరుల యపరాధగతులకుఁ
గెరలక తనుఁ బొగడుచోటఁ గీ డాడెడుచోఁ
బరితోషము రోషము నెదఁ
జొరనీని తపస్వి సుమ్ము సుకృతి ధరిత్రిన్.

87

'You heartless man! How are you able to beat
this innocent girl for no reason? What has she done
to you? You've cursed her for nothing.
Are you some kind of jungle creature?
Don't you have any sisters? Are you performing
this penance just to utter curses?
What would people of peace in these parts
say about you?

88

They say a snake, when it gets old,
becomes an evil planet in the sky.
You, in your old age, are still full
of anger. What kind of sage are you?
Is this what you call self-control?

89

Only a person who doesn't get angry
when someone wrongs him, and who
is neither pleased nor upset in his heart
when he is either praised or blamed
can be truly called a sage.

౯౦

తే ఒండొకఁడవైన నిపుడు నీ పిండి యిడమె
బ్రాహ్మణుఁడ వౌట మాచేత బ్రదుకు గంటి
తడవఁ బనిలేదు నిన్ను గౌతముని గోవ
వనుచు వాదించి విడిచిన నాగ్రహించి.

౯౧

క ముసలి శపియించె నపు డ
య్యసితాబ్జేక్షణల రాజయక్ష్మక్షోభం
బెసఁగ నశియింప నగు న
ద్దెసఁ బాఱుఁడు సుగుడి గామి తెల్లమియ కదా.

౯౨

క ఆ రుజ యప్పుడ యయ్యం
భోరుహలోచనలఁ బొందె భూవర నన్నున్
వారత్రయముననుండియు
దారుణగతి నొక్కయసుర తఱిమెడు వెంటన్.

90

If you were anybody else, we'd have beaten you to a pulp.
Because you're a Brahman, we let you live. You're as
fragile
as Gautama's cow,'[14] they said, and moved away.
He was furious

91

and cursed those black-eyed beauties
to suffer from consumption and die.
It's clear, isn't it, that that Brahman
was no good man.

92

The disease afflicted them right away.
As for me, oh king, for the last three days
that demon has been cruelly chasing me.

౯౩

సీ ఇచ్చెద నీ కస్త్ర హృదయంబు నివ్వెద్య
నరనాథ మున్ను పినాకపాణి
యగు రుద్రుఁ డిచ్చె స్వాయంభువ మనువున
కతఁ డిచ్చె మఱి వసిష్ఠాఖ్యమునికి
నతఁడిచ్చెఁ గరుణఁ జిత్రాయుధుం డను పేరఁ
దనరు మదీయ మాతామహునకు
నతఁ డిచ్చెఁ బెండ్లి యౌనపు డరణంబుగా
మా తండ్రి కతఁ డిచ్చె మమత నాకు

తే సకలరిపునాశకము యశస్కరము నైన
దీని వేవేగ నాచేఁ బ్రతిగ్రహించి
యడఁపుమా దైత్యు వీరు వా రనఁగ వలవ
దనఘ సద్విద్య యెందున్నఁ గొనఁగవలయు.

౯౪

క అనుటయు శుచియై నిలిచిన
జననాథునకుం బ్రయోగ సంహారంబుల్
వనిత రహస్యంబుగఁ జె
ప్పిన నాతఁడు నెఱిఁగె నంత భీషణభంగిన్.

93

Prince: I'll teach you a mantra called 'Heart of Weapons,'
which Rudra the trident bearer gave to the self-born
Manu,
who gave it to Vasishtha, who in turn gave it to my
mother's father,
named Chitrayudha, 'Equipped with Marvelous
Weapons.'
He gave it to my father as a wedding gift, and my father
gave it to me out of love. It kills all enemies
and also makes you famous. Take it, please, from me.
Hurry. Kill that monster. Knowledge should be received
from anyone who offers it, without asking
where it comes from."

94

The prince accepted the offer, purified himself,
and stood before her. She taught him secretly
how to cast, and to withdraw, that weapon.
He learned it all. Now, a terrifying laugh

౯౫

మహాస్రగ్ధర.

గళగర్జక్రోడ నిర్యత్కహకహ నినదో
ద్ధాఢహాసంబు భూభృ
ద్బిలముల్‌మ్రోయింపఁ గాదంబినిగతిని బొగల్
పెంప మిన్నెల్లమైగాఁ
జలితాస్యక్రూరదంతక్షత రదవసన
క్షారకీలాలవేల్ల
జ్జ్వలనజ్వాలాభ జిహ్వాంచలుఁ డగుచు గదన్
జాళెముల్‌ద్రిప్పుకొంచున్.

౯౬

ఉ దానవుఁ డద్ధరారమణుఁ
డాఁకె నుదగ్రపదాగ్రఘట్టన
గ్లాని సపాటమై యచటి
కాన ఘరట్టవిఘట్టితాకృతిం
బూని చెడన్ గిరీశగళ
మూల హలాహలకాలకాంతితో
మేనఱికంబు లాడు తన
మేటి త్రిశూలముఁ బూని యుద్ధతిన్.

౯౭

తే నింగి నొరయు రాకాసిమన్నీని మేని
నీడఁ జీఁకటిగొనె నవనీతలంబు
చంద్రికలు గాంచె నట్టహాసముల వెడలు
నిశితదంష్ట్రలచేన వనీతలంబు.

95

seemed to come from the depths of a throat, like a hollow
in the earth, echoing in the mountain caves, and the body
of the demon filled the whole sky, like a black cloud,
and like a flame of fire his tongue shot out, bright with
blood
flowing from his lips, which he'd bitten with his cruel
teeth.
He was brandishing a mace, twirling it round.

96

He attacked the king. Crushed by the demon's feet,
the wilderness was leveled and turned to dust, as if ground
by a grinding stone. He picked up his trident,
a close cousin of the black poison that Shiva
holds in his throat.

97

The shadow of his huge body rubbing against the sky
darkened the earth, while the forest gleamed white
as moonlight from his sharp, bright teeth
when he laughed.

౯౮

పంచచామరము.

పలాశి డాసి రాజుఁ జూచి
పల్కె నోరి నోరి కీ
పొలానఁ బెన్‌బొలాన లేక
పోవ నీవు దోఁచి తౌ
బలా బలాలితోడఁ బాలఁ
బట్టి బిట్టు చుట్టి నిన్
హళాహళిన్ హలాహలాభ
యౌ బుభుక్షఁ దీర్చెదన్.

౯౯

మహాస్రగ్ధర.

అని బాహాస్ఫోట రావాహత పతగకులం
బవ్వనీశాఖి శాఖా
జనితవ్యాకీర్ణజీర్ణచ్ఛదముల కరణిం
జల్లనన్ రాల భూషా
ర్చి నుదీర్ణాలాత చక్రాకృతిగఁ జిఱజిఱుం
ద్రిప్పి వైచెం గదన్ వై
చినఁ దేజిన్ రాజు గెంటించెఁ దొలఁగ నది యు
చ్చెంత కాంతార మేర్చెన్.

98

"Hey you!" he cried. "I've been scouring this land
for meat, and now, luckily, you've turned up.
I'll capture you, your army, and this girl
and eat you right now. Hunger is burning me
like a poisonous fire."

99

He slapped his shoulders, and at that thunderous sound
birds perched on the branches of trees fell dead
to the ground like dry leaves. He whirled his mace,
the jewels embedded in it weaving a circle of light
like a torch, and threw it at the king, who spurred his horse
aside, but the forest was utterly destroyed.

౧౦౦

పృథ్వి.

గదాహతికి నాత్మఁ గొం
కక యెదిర్చి రాఁగా ని దౌఁ
గదా యనుచుఁ ద్రిప్పి రా
క్షసుఁడు వైచె గాఢభ్రమీ
నదత్కనక కింకిణీ
నటన జాగ్రదుగ్రార్భటీ
వదావద మహాగుహా
వలభియైన శూలంబునున్.

౧౦౧

శా ఆ శూలం బవనీశమౌళి కులిశా
హంకార హుంకారకృ
న్నైశిత్యం బభినుత్య మై నెగడు బా
ణశ్రేణిఁ జెండాడి వే
కాశ్వేతగరుత్పరంపరల నా
కాశంబు దుగ్ధాబ్ధిసం
కాశం బై వెలుఁగన్ శరావళులచేఁ
గప్పెం గకుప్పంక్తులన్.

౧౦౨

క అవి యాతని పై తోలును
నవియింపఁగ లేక మిడిసి యల్లటు వడఁ జూ
చి వనేచరు లేచిన వెఱ
దవిలిన మతి నద్ధిరయ్యె దయ్యం బనుచున్.

100

When the mace came at him, Svarochi showed no fear.
He fought back. The monster then said to himself,
"This should work,"[15] and picked up his spear,
turning it round and round so that its golden bells
rang out, and their echoes went on ringing
in the deep mountain caves.

101

The king demolished that spear with a shower of arrows
so sharp they could mock Indra's diamond sword,
so white with feathers, like *rĕllu* grass, that they turned
the sky into a ocean of milk to the ends of space.

102

But they couldn't even scratch the monster's skin.
They fell at a distance, and the forest people,
seeing this, were terrified and took to their heels,
crying, "Hey, he's a ghost!"

౧౦౩

సీ పక్కుపక్కున నంఘ్రిపాశములఁ వెసఁ ద్రెంచి
డేగ తండముల మింటికిని విడిచి
గళగళ ధ్వనులతోఁ గంఠశృంఖల లూడ్చి
సుడివడఁ గుక్కల నడవిఁ గలిపి
గుప్పుగుప్పున మోచికొనియున్న వలలతోఁ
బలలంపుఁ బొత్తరల్ పాఱవైచి
కంగుకంగున నేలఁ గై దప్పుగాఁ బడు
వేఁటమ్ము లేఱక దాఁటిదాఁటి

తే తిరిగి చూచుచు దట్టెగఁదీసికొనుచు
దగలు దొట్టి యథాయథ లగుచు విఱిగి
యొకఁడు వోయినత్రోవ వే ఱొకఁడు పోక
చెట్టొకఁడు గాఁగఁ బఱచిరి చెంచు లపుడు.

౧౦౪

క ప్రోపుఁ దలపోసి నిలువక
పాపాత్మకమై కిరాత బల మటు పాఱన్
భూపతి యయ్యింతి హయ
స్థాపితఁగాఁ జేసి పలికెఁ దన్ముఖ్యులకున్.

103

They let loose the hawks, cutting the ropes that bound
their feet,
and sent them flying.
They unhooked the chains tied to the dogs' collars
and let them run off into the forest.
They threw off the nets they were carrying on their backs
along with parcels of meat.
Arrows fell from their hands, and they didn't even stop to
pick them up
as they ran, panic-stricken, looking back in fear,
pulling up their clothes, scattering in all directions,
each on his own, one per tree.

104

Ungrateful, unmindful of the service they owed him,
the men of the forest kept on running, their minds dark,
and now the king raised the woman onto his horse
and called out to the leaders:

౧౦౫

ఉ కైదువు సున్న పూజ్యములు
కంకటఖేటశిరస్స్థలత్రముల్
లే దరదంబు తత్తడి హు
ళిక్కి సహాయము సర్వమంగళం
బీ దనుజుండు చిక్కె భయ
మేటికి లుబ్ధకులార యాత్మకుం
బీదతనంబు మేలె మఱి
మృత్యువు డాఁగెడిచోట లేదొకో.

౧౦౬

ఆ నీడఁ గడవఁ బాఱ నేలకు వెలి గాఁగ
నడుగు వెట్టి తిరుగ నాత్మ మొఱఁగి
యొకటిఁ దలఁప నరుల కొదవిన నొదవ దే
కరణి మృత్యుదేవిఁ గన్నఁబ్రామ.

౧౦౭

క చావుఁ దలపోసి మానవుఁ
డేవగ దుష్కీర్తి వొరయకే దినములు పొం
దై వెడలునట్లు నడవఁగఁ
దైవం బటమీఁద మేలు తాన ఘటించున్.

105

"He has no sword.
No armor, no shield, no helmet.
No chariot. No horse.
No allies.
This monster is a sitting duck.
Why, great hunters, are you afraid?
Does it feel good inside?
Won't Death find you wherever you're hiding?

106

Running away from your own shadow,
walking without touching the ground,
thinking of something without your mind—
even if all of these were possible,
you can't hide from Death.

107

Knowing death to be certain, if a man lives his life
without getting a bad name, spending his days well,
the future will take care of itself.

౧౦౮

సీ బుద్ధింద్రియక్షోభములకు బెట్టని కోట
విపదంబురాశి దుర్వికృతి కోడ
ఖల దురాలాప మార్గణ వజ్రకవచంబు
రణ మహీస్థలికి శ్రీరామ రక్ష
శాత్రవ దుర్గర్వ సంస్తంభనౌషధి
మొనయు చింతాశ్రేణి మూఁకవిప్పు
యోగాదిసంసిద్ధు లొనఁగూర్చు పెన్నిధి
తూలు నేకాకుల తోడునీడ

తే సకల సుగుణప్రధానంబు సకలకార్య
జాల సాఫల్యకరణైక సాధనంబు
ధైర్యగుణ మట్టి ధైర్యంబు దక్కి పోరఁ
దత్తఱింతురె యకట మీ తరమువారు.

౧౦౯

క అని తెలిపి తిరుగుఁ డనుటయు
మనమున లజ్జించి యెఱుకు మన్నీలిఁక నీ
జనపతితోడిద లోకం
బని తమతమ మొనలు ద్రిప్పి రవియును దిరిగెన్.

108

Courage is the only thing that works.
It's the best of all virtues,
a natural fortress against any attack
on the mind or the senses, a boat
to carry you across a sea of sorrows,
armor against the arrows of harsh words,
a god-given defense on the field of battle,
a charm that paralyzes an enemy's pride
and dispels an army of cares,
a buried treasure that gives you all yogic powers,
the one true friend when you're lonely.
That's what courage is. Can people like you
live without it?

109

Come back to fight!"
When they heard this, the hunters' leaders
were ashamed. "Our lives," they said,
"are with this king." They turned their men back.

౧౧౦

వ ఇట్లు తిరిగి యుక్కెక్కి రక్కసుండెక్క డెక్కడ నని
యక్కొటబలంబు లగుడంబులుఁ గటారు లీఁటెలుఁ
బందీఁటెలు విండ్లు గండ్రగొడ్డండ్లుఁ జిల్లకోలలుఁ
బంట్రకోలలు మెఱయ రయసముద్ధూత ధూళిధూసరిత
ధారాధరపథంబగుచు నొక్కపరియ చీమపరి యనం
గవిసె నందు.

౧౧౧

మ శరసంధానముతోనె కొన్ని యడుగుల్
జొజవ్వనం బాఱి య
ద్ధరణిం గాల్కొని ద్రోణముల్దివియు దో
ర్దండంబులం జేఁది యే
సిరి బోయల్దిను మంచు నార్చి పరఁగం
జిట్టాసలం డాయుచుం
గొరవంకల్మొఱవెట్టినట్లు గుణముల్
ఘోషింప రోషింపుచున్.

౧౧౨

తే ఆ శరావళి నమ్మనుజాశనుండు
లీల మృగదంశకము మశకాళి నొడిసి
చప్పరించు విధంబున శాతదీర్ఘ
దంష్ట్రికలఁ జప్పరించి రౌద్రమునఁ గెరలి.

110

Regaining their strength, saying "Where is that demon?"
the hunters brandished their weapons—long clubs, swords,
spears, boar spikes, bows, axes with curved blades, hooked
lances, and forked javelins—and kicked up so much dust that
it turned the sky grey. They circled the demon like a swarm
of ants.

111

They came running, shaking the earth,
and took their stand before him, bows drawn,
raging. With arms strong from twirling heavy clubs,
they twanged the bowstrings, which shrieked
like myna birds, and closed in on the monster,
ready to give up their lives. Yelling "Take that!"
they shot.

112

The man-eating ogre chewed up those arrows
with his sharp, long teeth, as a dog would casually
eat mosquitoes.

౧౧౩

సీ గళితశృంఖల మైన గంధనాగమువోలెఁ
బ్రజలపైఁ బేరెముల్ వాఱి పాఱి
కలశాబ్ధి మథియించు కైటభాంతకులీల
జవ మొప్పఁ జేతులు సాఁచి చాఁచి
కన లూను కీనాశ కాసరమ్మునుబోలెఁ
గమిచి తట్టువగుంపుఁ జమరి చమరి
యమృతాపహరణార్థ మరుగు పక్షిస్వామి
గతిఁ బుళిందశ్రేణిఁ గమిచి కమిచి

తే సెలవులు బిగించి నేత్రదంష్ట్రికలు మెఱయ
నిడుదమొగ మెత్తి మీసల నెత్తు రొలుకఁ
బటబటఁ గపాలపంక్తులఁ బగులఁ గొఱికి
బలమునెల్లను గడియలోపలన మ్రింగె.

౧౧౪

క ఆ సమయంబున గీర్వా
ణీసుతుఁ డయ్యింతినొక్క నికట నికుంజా
వాసమ్మున నిడి క్రమ్మఱి
వే సురరిపుఁ దాఁకెఁ దురగ వేగము మెఱయన్.

113

Like an elephant in rut breaking out of its fetters,
he stampeded over them, again and again.
Like God Vishnu churning the ocean,[16] he stretched out
his hands
and, like the buffalo that Death rides, smashed their
ponies,
and like the eagle Garuda flying down to steal the elixir,
he chewed up the mass of hunters. Tightening his lips,
his eyes and teeth glowing, he cracked open their skulls
and, blood soaking his mustache, gulped them down.

114

Then Varuthini's son set the girl down
in the comfortable shade of some nearby trees
and raced back to attack the demon, as fast as his horse
could take him.

౧౧౫

వ ఇట్లు తలపడి యమ్మనుజ దనుజులు బీరంబులు
దోరంబులుగాఁ బోరుతఱి భూరమణుండు గ్రుద్ధుండై
సమిద్ధరణి బద్ధపరంపర యగు నంపఱం బెంపఱం
జంపరాదు నిలింపారాతినని వితర్కించి కించిత్తును
గొంచక కాంచనద్రవకంచుకితంబును దరణిఖరకిరణ
కాండచండంబును నయి యాఖండలదోర్దండ
సముజ్జృంభితవజ్రాయుధ చకచకం బకపక
నవ్వు వజ్రభేదియలుంగు వెలుంగ మత్తారులకు
నుత్తలంబిడు నత్తలంబును బద్మరాగమణిచూడంబగు
కేడెంబునుంగొని వేడెంబునం దురంగంబుఁ
బఱపితెఱపి గని తఱటుచేసి యొరసి చన నుఱికించి
కఱకుటరిబరిఁ బఱియ వడం బొడిచి కడచి నిలిచినం
బెలుచనం బరిగోలపోటున నాటోపించు మత్త కరివృత్తి
నెత్తు రొలుక నక్తంచరుం డుదంచితగతి సవ్యదిశకొత్తి
తఱుమ నపసవ్యగతిన్‌జాళెంబున హయంబుఁ
బోనిచ్చుచు నచ్చరకొడుకు దిరిగితిరిగి సింగిణి
నేయుచుం జుట్టుకొని రా మనుజాశియు నిట్లట్ల వెనుక
వెనుక కడుగిడుచు నడ్డంబుగా నడవి కడ కొత్తికొని
నడచి యొడుదొడు కగుడు బెడిదంపు నడక నడరి
కడకాళ్ళ కొడియం జిక్కె రక్కసునకుం దుక్కారంబను
నాలోన నడిదంబునం బుడమిపతి పెడవిసరు విసరి
యసురవరు కరాంగుళంబులు దెగనడిచె నడిచిన
సుడివడక మడమలం దాటించిన ఘోటకంబు
వెగ్గలంబుగ మ్రొగ్గియు నగ్గలిక చెడక మోఁకరించుకొని
కొన్ని యడుగులు చని సేకరించుకొని కంచుమించుగం
బఱచుట గగనచరుల వెఱఁగువఱిచె నట్లు పఱచినం
గందంబుఁ జఱచి మొగంబు దుడిచి ప్రస్తుతులఁ
గుస్తరించి యతిరభస ఫూత్కార ఘోరారావంబుతో
ఘోణారంధ్రనిశ్వాస గంధవాహ ప్రవాహంబు వెడలు

115

The two of them—human and demon—fought furiously. The prince was enraged but, realizing he was unable to kill his enemy even with a rain of arrows, and totally without fear, he picked up a lance sharp enough to cut through diamonds, which mocked the diamond weapon that Indra wields and was bright with liquid gold and sharper than the sun's rays; also holding a spear that burns up even the toughest of enemies and a shield inlaid with ruby, he drove his horse around the monster. Coming close, finding an opening, he made the horse rub against the enemy and, driving the spear deep into his thick skin, went past him and stopped. Like an elephant in rut hit by a spear and bleeding, the demon deftly moved to the left and pressed against the prince, who side-stepped to the right, circling round and round, striking him with his spear. The ogre stepped back, letting Svarochi reach the edge of the forest. Then with a violent movement as the horse slowed down over uneven ground, the demon tried to catch the horse's hind legs and almost did, but the prince quickly swung his sword to the left and cut off his fingers. The demon was not disturbed. He kicked the horse with his heels, and the horse bent forward, almost but not quite losing its balance, and moved ahead a few feet, collecting itself.[17] Then it galloped faster than the eye could see, so that even the gods in the sky were amazed.

After this wild gallop, Svarochi patted the horse on its back, wiped its face, coaxed it on with words of praise, and walked it back and forth to cool its thirst. A heavy breath came rushing from its nostrils along with a frightening, puffing noise. Wanting to see what the demon was up to, the

వాహంబు దగ మట్టువడ నిట్టట్టు మట్టించుచు
నాస్వారోచి నిశాచరు నుద్యోగంబు చూచికొనవలసి
నిలిచి యంతన యతం డొక్క తరువు గరయుగళి
నిఱియంబట్టి పెల్లగింప మల్లాడు నాలోనన గల్లునం
గింకిణులు మొరయ మెఱుంగు మెఱసినగతి మరల
హరిం బఱపియొకటి రెండు మూడు గొరకల నెఱకులు
గాడ గుబ్బికొలందికిం దిగవైచి మ్రాను విడిపించి
యెలయించుకొని బయలువెడలించి దోషాచరుండు
పాషాణమ్ముల కెపుడెపుడు వంగె నపుడపు డెల్లం
దురంగంబు నటం దోలి గంటి యిడి వెంటంబడుటయు
గెంటించి లేదు బంతి యన్నయ ట్లల్లంత నుండి వాగె
సడలించి పగతుపై నిగిడి వాగె గుదియింప ముంగాళ్లు
గగనంబున రా మగిడించి యందెచప్పుడుం గింకిణీ
రవంబును నురుమ గీసినగతిం దేటి మ్రోసినక్రియ
నాదాఱక యే దిక్కు జూచిన నాదిక్కుననే వినంబడ
నెక్కడ జూచినం దానయై నీడ యేర్పడక పార్శ్వంబులం
గట్టుకెంబట్టు లాలసరి సమకట్టు ఱొక్కలుగా
యాతుధానుం డను కొండచిలువ నొడియ నేలపఱపుగా
నాడు గరుడుం డనం బాయుచు డాయుచు దవ్వులం
బొలసి కుఱంగట దోచి కుఱంగట నని చూడ దవ్వులం
బొలసి దవ్వు చేరువ లనిర్ధార్యంబులుగా మెలంగం
దేజికాశ్వంబు మెలంపుచు వింటనుం బంట్రకోలల
నడిదంబున నత్తలంబున నేసియు వ్రేసియు నడిచియుం
బొడిచియుం గడపలం గానక మిడిసి మ్రుతుండునుం
గాని దానవునిం జూచి వేసరి రోసంబున.

prince stopped still and watched him struggling to uproot a tree that he had grasped in both hands. Before he could finish this, Svarochi turned the horse back toward him and shot one, two, three iron arrows, glistening like lightning and ringing like bells, which penetrated deep, right up to their feathers, into his flesh. These forced the demon to drop the trees, turn toward him, and come out into the open. Each time his opponent bent down to pick up a rock, the prince drove the horse close to him and wounded him again, chasing him and pushing him while loosening the reins on the horse, as if challenging the demon: "You can't catch me!" Then he pulled the horse up short so it reared up with its front feet in the sky before he turned it around, bells ringing together with his anklets as if someone were scraping a drum and bees were buzzing on and on, the sound filling all space, and wherever the ogre looked, Svarochi was there, and not even his shadow could be grasped.

The scarlet tassels tied on either side of the saddle were flying like wings, so he looked like an eagle swooping down on the earth to catch a boa constrictor. He appeared both close and far, or more precisely, when the ogre thought he was far he turned up right beside him, and when he thought he was close, he was far away. "Close" and "far" were indeterminable as he rode the gallant horse. With his bow, iron-spiked bamboo stick, sword, and spear he shot, hit, slashed, and poked at the demon but still saw no end to him; and seeing that he was not yet dead, he grew sick and tired of it all, and very angry.

౧౧౬

క భూపతి పావకబాణం
బేపున సంధించి తివిచి యేసిన మెయిఁ గీ
లాపటలి పొదువ నతఁడా
రూపం బెడఁబాసి ఖేచరులు వెఱఁగందన్.

౧౧౭

లయవిభాతి.
ధగధగని దేహరుచి నిగనిగని కుందనపుఁ
దగడుఁ దెగడం జిగురు జిగి నెగుచుమోవిన్
నగవు నిగుడం గురుల పొగరు మగుడన్ నయన
యుగళి వెలిదామరల మగలమగలై డా
లెగయ మృగనాభి భుగభుగ లెసఁగఁ జామరలు
మగువ లిడ మౌళిమణి మిగులఁగ వెలుంగం
దెగలు గలహారముల జిగి చెలఁగఁగాఁ గొదమ
మొగులఁ దగు యానమున గగనచరుఁ డయ్యెన్.

౧౧౮

క నవనవ సౌరభముల నె
క్కువ కువలయవర్ష మపుడు గురిసెన్ మొరసెన్
రవరవ మురజ రవంబులు
దివి దివిషజ్జలజముఖులు తెలిసి నటింపన్.

116

So he picked up the mantric weapon, an arrow of fire,
placed it on the bowstring, drew it back,
and let go. Fire engulfed the demon, who took leave
of his body, and to the amazement of the gods

117

he turned into a god of the skies: his body gleaming like
gold,
lips redder than tender buds breaking into a smile,
eyes whiter than the lotus, so white they pushed back
the black mass of his hair, women fragrant with musk
fanning him on either side, a brilliant jewel on his head,
his chest gleaming with long necklaces. A vehicle carried
him
through light clouds into heaven.

118

There was a rain of blue water lilies, thick with fragrance,
and drums were beating while women of the gods
who knew what had happened began to dance.

౧౧౯

వ అనిన విని తరువాతి వృత్తాంతంబు వినుటకుం
దివుటమై మదీయమానసంబు కౌతుకాధీనంబయ్యెడు
వినిపింపుఁడని యడుగుటయును.

౧౨౦

శా శ్లాఘాలంఘన జాంఘికోజ్జ్వల గుణా
లంకార ఘీంకార హే
షాఘోషోద్భట ధాటికా గజఘటా
శ్వక్షుణ్ణ విశ్వంభరా
మోఘీభూత భుజంగ భోగభర సం
ఫుల్లాబ్జపత్రేక్షణా
ద్రాఘీయఃప్రతిభావిచక్షణ త్రయీ
ధర్మైకసంరక్షణా.

౧౨౧

క బహువీర హనన మిళ దఘు
వహనభ్రమకృత్కళంక వర్ణోగ్రాసి
గ్రహిళ భుజయుగళ గజప
త్యహిపహరణ తార్క్ష్య సజ్జనావనదక్షా.

119

At this point Jaimini asked, "What happened next? I'm dying to know. Please tell me more."

120

Listen, great king: your many merits outstrip our ability
to praise.
Your army of trumpeting elephants and neighing horses
running
all over the earth have raised such a huge cloud of dust that
the burden
carried by the Great Snake on his heads is much lighter.
Your eyes are wide as the open lotus, and your inner eye
can distinguish truth from falsehood. You are the only one
who can save the Vedic order.

121

You've killed so many enemy warriors that the swords
you hold in either hand, stained dark with blood,
almost look like they're carrying the sin of so much slaughter.
You're the eagle who killed that snake, the Gajapati king.
You take care of everyone who's good.

౧౨౨

పృథ్వి.

సుధీ మధురవాక్సుధా
సుముఖ నాగమాంబా సుతా
మధుప్రసవసాయక
స్మయవిరామరమ్యాకృతీ
దధీచ విధు కామధు
గ్ధనద దుగ్ధసింధుప్రథా
వధీరణ పరాయణో
జ్జ్వల వదాన్యతాలంకృతా.

గద్యము.

ఇది శ్రీమదాంధ్ర కవితాపితామహ సర్వతోముఖాంక
పంకజాక్ష పాదాంబుజాధీన మానసేందిందిర
నందవరపుర వంశోత్తంస శఠకోపతాపస ప్రసాదాసాదిత
చతుర్విధ కవితామతల్లి కాల్లసాని చొక్కయామాత్యపుత్ర
పెద్దనార్య ప్రణీతంబైన స్వారోచిషమనుసంభవం బను
మహాప్రబంధంబునందుఁ జతుర్థాశ్వాసము.

122

You're attentive to the sweet words of scholars,
son of Nagamamba! You're so handsome
you've wiped the smile off the love god's face.
You're so generous that you've dimmed the fame
of Dadhīca,[18] the moon,[19] the wish-granting cow, Kubera,
and the ocean of milk.

The great poem called "The Birth of Svarochisha Manu" was written by Allasani Cokkayamatya's son Peddanarya, known to all as the "Creator God of Telugu Poetry," who comes from a family of Nandavara Brahmans, whose mind hovers like a bee around the lotuslike feet of lotus-eyed Vishnu, and who was blessed by his guru Shathakopa with the ability to compose all four kinds of fine poetry. Chapter 4 ends here.

పంచమాశ్వాసము

౧

క శ్రీనందన సౌందర్య సు
ధీనందన వితరణావధీరిత బలిరా
డ్భానుజ పరరాజస్వ
ర్భానుభుజాహీంద్ర కృష్ణరాయనరేంద్రా.

౨

వ అవధరింపుము. జైమిని మునీంద్రచూడారత్నంబునకు
నీడోద్భవంబు లి ట్లనియె.

౩

తే అపుడు గంధర్వపతి మహి కవతరించి
రాజు విస్మయమున హయరాజు డిగ్గ
నక్కు సేర్చి ముదంబుతో ననియె దంత
కిరణములు హారకాంతులు సరసమాడ.

Chapter 5

1

Listen, Krishnaraya,
handsome as the love god,
a blessing to the learned,
more generous than King Bali and Karna,[1]
with arms that eclipse rival kings
like the snake that swallows the moon.

2

Here's what the birds answered Jaimini, that wonder
of a sage.

3

The gandharva from heaven came down to earth.
The king, utterly amazed, climbed off his horse.
The gandharva hugged him to his chest and said
with a smile that mingled with the whiteness of his pearls:

౪

సీ భద్రమా నీకు నీ బాహాభృతక్షితిఁ
బ్రజలకు లెస్సలా రాచవారు
ధన్యుండ నైతి నీ దర్శనంబునఁ జేసి
నా దుష్కృతము లెల్ల నాశమొందె
గారాపు మీ తల్లికడవాఁడఁ గాని నే
గణుతింపఁ గడవాఁడఁ గాఁ జుమయ్యా

తే పెండ్లి కొడుకవు మాకు నీ బిసరుహాక్షి
కూర్మినందన యొక మౌని ఘోర శాప
వికృతి మానిసిదిండి నై యకట దీని
ప్రాణముల కల్గఁ దలఁచితిఁ బాపబుద్ధి.

౫

క అనునెడ వచ్చి మనోరమ
జనకుని పాదముల కెరఁగ సస్నేహమతిం
గనుఁగవ నీ రొలుకఁగ నం
దనమూర్ధఘ్రాణ మతఁడు దయఁ గావించెన్.

౬

ఆ అపుడు విస్మితాత్ముఁడై వరూథినిసుతుఁ
డేమి కారణమున నేతపస్వి
యిట్టి శాప మిచ్చె నెఱిఁగింపు విన వేడు
కయ్యె ననఘ యనిన నాతఁడనియె.

4

"How are you faring, you and the people you rule
in this land? Is the royal family well? I'm so glad
I got to see you. All my bad deeds
have perished. I'm known in all three worlds.
The dancing women in heaven sing my name,
Indivaraksha.
I'm your dear mother's younger brother—no stranger
to you. You're my future son-in-law. This woman
with bright eyes is my loving daughter. A horrible curse
by a sage turned me into a man-eater,
and I almost ate her up."

5

Manorama heard him and fell at her father's feet.
With tears in his eyes he embraced her and lovingly
kissed her forehead.

6

Varuthini's son said: "Tell me, why were you cursed,
and who was the sage who did it? I'm more than curious.
You're a good man."

౭

మ కలఁడుల్లోకయశఃపురంధ్రి జగతిన్
గంధర్వ వంశంబునన్
నలనాభాహ్వయుఁడే ఁదదీయతనయుం
డన్ బ్రహ్మామిత్రుండు శి
ష్యులకుం గంటను వత్తిఁ బెట్టుకొని
యాయుర్వేద మోరంత ప్రా
ద్దులఁ జెప్పన్ వినుచుండి మానసమునం
దుం దజ్జిఘ్నుక్షారతిన్.

౮

తే మౌనివరుఁ జేరి భక్తి నమస్కరించి
చెప్పవే నాకు నీ విద్య శిష్యకోటి
తోడఁ గూడంగ నేఁ గృతార్థుండ నగుదు
ననుచుఁ బ్రార్థింప ననుఁ జూచి యపహసించి.

౯

క నటవిట గాయక గణికా
కుటిలవచశ్శ్రీధురసముఁ గ్రోలెడు చెవికిం
గటు వీ శాస్త్రము వల ది
చ్చట నినుఁ జదివింపకున్న జరగదె మాకున్.

7

He explained: "In the gandharva clan
there's a man known throughout the worlds.
His name is Nalanabha. I'm his son. A certain
Brahmamitra
was teaching his students Ayurveda at all hours
of the day or night. I was listening, and I too
was dying to be his student.

8

So I went and bowed to him in reverence
and asked him: 'Please teach me this science
with all your other students. I'll be eternally grateful.'
He looked at me and laughed.

9

'You spend your time getting drunk on the crooked words
of dancers and playboys and singers and whores.
This subject is not for you. It will sound harsh to your ears.
You cannot enter here. We can manage just fine
without you.'

౧౦

తే అనఁగ నే నట్టివాఁడఁ గాననఘ చరిత
యించుకించుక మీవంటి యెఱుక గలుగు
పెద్దవారల శిక్షలఁ బెరిఁగినాఁడ
నవధరింపుము శిష్యుఁగా ననిన నతఁడు.

౧౧

క ధనరాజ్యరమా మదమునఁ
గనుగానని నిన్ను శిష్యుఁగాఁ గై కొనుకం
జెను నేరమి గలదే ననుఁ
గనలించుచుఁ బ్రేల కిఁకఁ బొకాలు మటన్నన్.

౧౨

క అచటన్ 'ద్వేష్టి గతాయు
శ్చ చికిత్సక' మను నయోక్తి చర్చను నుచ్చా
వచ వచనంబులఁ గోపము
ప్రచురము గానీక మౌనిపతి కిట్లంటిన్.

10

I said, 'No, sir. I'm not a man like that.
I grew up under the guidance of learned people
like you. I've learned a little. Please take me
as your student.' He said,

11

'I know you. You're blinded by wealth and power.
There can be nothing worse than accepting you
as my disciple. Don't irritate me
with your empty chatter. Get out of here.'

12

I thought of the wise saying, *dveṣṭi gatāyuś ca cikitsakam,*
'You hate the doctor when your death is near.'
So I held in my anger at his rough words. Quietly I said:

౧౩

తే నీవు చదివింతు వనుచు నిన్నియును విడిచి
బిచ్చ మెత్తంగ రాదుగా బేల తపసి
కడవ నాడకు చాలు నీ గొడవ యేల
వెజ్జు(దన మేల యని మది లజ్జవొడమి.

౧౪

శా కంటే బ్రాహ్మణు(డెన్ని కాఱు లఱచెన్
గర్వించి వీరెల్ల నా
కంటెం బాత్రులె విద్య కెట్లు నిది నే(
గై కొందునంచున్ మదిన్
గెంటెంపుంజల ముప్పతిల్ల(గపటాం
తేవాసి నై శాంబరిన్
గొంటుంజందము మీఱ శిష్యులగెడం
గూర్చుండి చర్చారతిన్.

౧౫

తే కాయ బాల గ్రహోర్ధ్వాంగకములు నాల్గు
శల్య దంష్ట్రా జరా వృష సంజ్ఞ నాల్గు
నైన యష్టాంగకము రావు లార(గల్గు
వైద్య మెనిమిది నెలల సర్వమును నేర్చి.

13

'I can't become a beggar just to be the student
of a simple-minded Brahman like you.[2]
Enough said. No more harsh words.
I don't want to have anything to do
with you or your medicine.' Still, I felt
a bit insulted.

14

'Just look at how this stupid Brahman had the temerity
to speak to me. Are these students of his better than me?
Somehow or other, I'm going to learn.' That's what I
thought,
more determined than ever. I tricked him, disguised
myself
as one of his pupils, and sat among them, listening
to every word.

15

Internal medicine, pediatrics, psychiatry, ear-nose-and-throat, surgery, toxicology, geriatrics, rejuvenation—in eight months I mastered all eight branches of medical science.

౧౬

క ఇరుమూఁడు రుచుల దోషపు
విరసత మానన్ జ్వరాది వృష్యాంతం బై
పరఁగు చికిత్సయుఁ గని శాం
బరిఁ బాసి తపస్వితోడ మదమున నంటిన్.

౧౭

శా తండ్రీ నాకు ననుగ్రహింపఁగదె వై
ద్యం బంచుఁ బ్రార్థించినన్
గండ్రల్‌గా నటు లాడి ధిక్కృతులఁ బో
కాల్మంటి వోహో మదిం
దీండ్రల్‌గల్గినవారి కేకరణినే
నిన్ విద్య రా కుండునే
గుండ్రా డాఁచినఁ బెండ్లి యేమిటికిఁ జి
క్కుం గష్టముష్టింపచా.

౧౮

మ అనినం గన్నులు జేవుఱింప నధరం
బల్లాడ వేల్లత్పునఃః
పునరుద్యద్భ్రుకుటీ భుజంగ యుగళీ
ఫూత్కార ఘోరానిలం
బన నూర్పుల్‌నిగుడన్ లలాటఫలకం
బందంద ఘర్మాంబువుల్
చినుకం గంతుదిదృక్షు రూక్షనయన
క్ష్వేళాకరాళధ్వనిన్.

16

When I knew how to treat a humoral imbalance
and impairment in any of the six tastes
leading from fever to impotence, I was ready.
I took off my disguise and, filled with pride,
stood before my teacher.

17

'Father, I begged you to teach me medicine, but you
kicked me out and yelled at me. If someone is itching to
    learn,
won't they get knowledge somehow or other? You stupid
    beggar—
can you stop a wedding just by hiding the grinding stone?'[3]

18

His eyes turned red, his lips quivered, and a blast of hot
    venom
issued from his nostrils while his eyebrows rose and fell
    like snakes
spreading their hoods. His forehead poured sweat.
Roaring like Shiva when he turned his fiery eye on Desire,

౧౯

వ జటిలుండు గిటకిటం బండ్లు గొఱికి హుమ్మని కటమ్ము
లదుర ముకు(బుటమ్ములు నటింప(గటకటా
కుటిలాత్మా యటమటమ్మున విద్య గొనుటయుంగాక
గుటగుటలు గురువుతోనా యని కటకటం బడి
కకపాలలోని బూది కేలం గొని యాసురి యగు మాయ
మాయెడం బ్రయోగించి వంచించి యపహసించితివి
గావున నసురవై పిశితంబును వసయును నస్మగ్రసంబు
నశనంబులుగా మెసవి వసుధ వసియింపు మని
బసుమంబు సల్ల గుండె జల్లుమని కల్లువడి మునితల్లజు
పదపల్లవంబులం ద్రెళ్ళి యిట్లంటి.

౨౦

శా నా యజ్ఞానము సై(చి సంయమివరే
ణ్యా కావవే రాక్షసుం
డై యే నెట్లు భజించువా(డ దురితం
బయ్యో నృమాంసంబు కూ
డై యే నెట్లు భరించువా(డ నుదరం
బార్ద్రాంతరంగుండ వై
యొయయ్యా దయసేయవే యవధి యే
నోపంగదే హింసకున్.

19

that man with matted hair gnashed his teeth and said, 'Hum!', his temples throbbing, nostrils quivering. 'You crook,' he said, 'you stole knowledge from me, and you're even proud of it!' He took ashes from the bag under his arm and cursed me: 'You tricked me with inhuman deceit and made a fool of me. You'll become a demon and live on earth, feasting on meat and blood and fat.' Then he sprinkled the ashes on me. My heart sank. Petrified, I fell at his feet and said:

20

'Forgive my ignorance. You're a great sage. Save me.
How can I live the sinful life of a demon?
How can I fill my belly with human flesh?[4]
Let your heart grow soft with compassion.
Tell me when this curse will end. I can't stand violence.'

21

చ అనిన౯ బ్రసన్నుఁడై ముని క
రాజ్ఞులన్ నను నెత్తి వత్స మ
త్సునిశితశాపశూలహతి
స్రుక్కితిగా యి౯క౯ గొన్నినాళ్ళపై౯
దనయను మ్రింగ౯ బోయి యొక
ధన్యుని దివ్యశరార్చి౯ బ్రేలి వే
కనియెదు భద్ర మన్న౯ దుర
గంబుపయిం బడి ప్రొద్దు గ్రుంక౯గన్.

22

క సన్నపుఁదలయేరున మయి
యన్నుకొనుచు నాము దిన్న యట్లి రా౯గా
ఖిన్నుఁడ నై పురి కే౯గితి౯
దిన్నఁదనం బుడిగి కొన్ని దివియలు వెలు౯గన్.

23

క అంప౯ దగువారి౯ గసరుచు
నంపి నగరు సొచ్చి వెలఁదు లారతు లీ౯గా
నిం పఱ౯ గశాభిహతులం
జంపించితి వారి నన్నిశామధ్యమునన్.

21

The sage turned kind, lifted me up with his hands.
'Son,' he said, 'you've been badly hurt by my words sharp
as spears. Within a few days, you'll try to eat your
daughter.
A great man will burn you with his arrow. Then you'll find
peace.'
I staggered onto my horse as darkness came on.

22

My head started to ache a little, and I was losing control
of my body, as if I'd eaten poison grass.[5] Very depressed,
I went home, a few lamps burning around me.
I was no longer myself.

23

Instead of dismissing the servants,
I yelled at them; and when I entered
the inner palace and women came to welcome me
with lamps, I had them whipped to death
that very night.

౨౪

సీ అభ్రమండలి మోచునందాఁక నూరక
పెరిఁగినట్లౌ మేను నరవరేణ్య
యవధి భూధరసానువందాఁక నూరక
పఱచినట్లౌ మేను పార్థివేంద్ర
యబ్జభూభువనంబు నందాఁక నూరక
యెగసినట్లౌ మేను జగదధీశ
యహిలోకతలమంటునందాఁక నూరక
పడినయట్లౌ మేను ప్రభువతంస

తే యఖిలజగములు మ్రింగునం తాఁకలియును
నబ్ధు లేడును జెడఁ గ్రోలునంత తృషయు
నచలచాలనచణ మైన యదటుఁ గలిగె
నసురభావంబు ననుఁ జెందు నవసరమున.

౨౫

క రక్కసుఁడ నై నెపం బిడి
యొక్కొక యపరాధమునకు నొక్కొక్కఁడు గా
బొక్కఁగ లోకము పురపురఁ
బొక్కఁగఁ బాడయ్యె నంతిపురముం బురమున్.

24

I felt, oh king, like my body was growing taller,
just like that, until it reached the sky.
And it was spreading, just like that,
as far as the mountains at the edge of the earth.
Soon it was jumping all the way up to Brahma's world
and slipping down as far as the world of the snakes.
I was so hungry I wanted to swallow all three worlds
and so thirsty I wanted to drink up the seven oceans.
I had a sudden urge to move mountains.
That's how it felt, king, when this demonic mind
came over me.

25

Now that I was a demon, on one pretext or another
I started accusing everyone, one by one, of whatever
came to mind—and then I would gobble them up.
My palace and the city were both soon ruined.

౨౬

తే ఊరు పా డ్రైనఁ గెళవుల యూళ్ళ కుఱికి
మెసవ దొరఁకొంటిఁ బ్రజ మారి మసఁగినట్లు
తీఱెఁ గతిపయదినముల దేశమెల్ల
మల్లె వట్టిన చేని క్రమంబు గాఁగ.

౨౭

వ ఇవ్విధంబున విధివిధానంబున యాతుధానుండనై
ధారాధరోత్సేధంబును నతినిశితరోమ
సంబాధంబును ధూమసమధామంబును
ధృతాంత్రదామంబును జలితకపాలకుండలంబును
జ్వలితసితదంష్ట్రామండలంబును
నాగాయుతత్రాణంబును మస్తకోత్తుంగఘోణంబునునై
యనవరత హింసానురూపంబగు రూపంబుఁదాల్చి
శకటాంగభంగికమ్ములై యింగలమ్ము లొలుకు
నపాంగమ్ములం బిశంగమ్ము లగుచుఁ
బశ్యజ్జనాసుమోచనమ్ము లగు లోచనమ్ములు వెలుంగ
బభ్రుకేశమ్ములు దూల సకలభూతభయంకర
మ్మగు పటిమ నిచటి యుటజమ్ముల కుఱికి జటి
యనక వటు వనక యతి యనక వ్రతి యనక
గృహి యనక సతి యనక శిశు వనక భక్షించి
భక్షించి కుక్షింభరిత్వంబునం బ్రవర్తిల్లితి నది
యట్లుండె వినుము. తారలకు వర్షధారలకు
నిసుమునకుఁ గసవునకు లెక్క గలిగినం గలుగుఁ
గాని మదీయజఠరానలజీర్ణ జంతుసంతానంబునకు
లెక్కయిడ న క్కమలగర్భుండును సమర్థుండుగాఁ

26

Once the city was ruined, I moved on to neighboring
places.
There too, I devoured everything alive, like the goddess of
pox.
Within a few days the whole country was finished,
like a blighted crop.

27

That's how I became a man-eating demon, by an act of fate. I was tall as a cloud, my body thick with prickly hair and dark as smoke, garlanded with intestines, with skulls hanging from my ears and blazing white fangs and a huge nose on my face. I had the strength of ten thousand elephants. Violence was written all over me. My eyes, huge and round like chariot wheels and yellow, shot flames. People gave up their lives the moment they looked at me. Flinging my yellow hair around me, with terrifying fury I jumped onto the thatched huts of sages and ate whoever was there, whether it was a yogi or a student or an ascetic or a family man or a woman or a baby. I ate them just to fill my belly. That's how it was. Listen. You might be able to count the stars or raindrops or grains of sand or blades of grass, but not even Brahma the creator could count the number of living beings that were burnt in the fire of my hunger. My in-laws could see that a demonic nature had taken me over and, afraid it would get worse, took away my wives under the pretext of a festival visit and kept them safely with them. I was looking everywhere for food,

డిట్టి కృత్రిమదనుజభావావిష్టుండ నగు నా
దౌష్ట్యంబు సవసవగాఁ దెలిసి ముదురకయ మున్న
మత్కళత్రంబులం బుట్టినింటివా రుత్సవావలోకన
వ్యాజంబున ననిపించుకొని చని నిజగృహంబుల నునిచి
రక్షించుకొని యుండి రిపు డే నశనంబు గానక కానక కన్న
యిక్కన్నియం గైలాసకాననంబునం గుసుమంబులు
గోయుదానిం గని కనికరం బుడిగి కడుపుఁ జిచ్చునకు
మ్రింగం దఱుముకొనివచ్చి యిచ్చోట భవదీయ
దర్శనంబున వృజినరుజ వలన విముక్తుండనై
నిజప్రకృతిం బొంది కృతార్థుండ నైతి.

౨౮

క ఈ యుపకారమునకుఁ బ్రతి
సేయఁగ శక్యంబె జంభజిన్నిభ శఫరా
త్యాయతలోచన యైన మ
దీయాత్మజ నీకు నిత్తు దేవీమణిఁగన్.

౨౯

క ఆయుర్వేదముఁ గైకొని
యీ యింతిం బెండ్లియాడు మెలమి రమానా
రాయణపరిణయగేయ వి
గాయన గంధర్వ మైన కవ్వపుఁగొండన్.

and I came upon my dear daughter—born to me after a long time—collecting flowers in the forest on Mount Kailasa. I felt no compassion, wanted only to satisfy the flame in my belly. But when I saw you, I was released from the burden of my sins and got my old self back. Now I'm happy.

28

How could I ever repay your good deed?
Let me give you, who are equal to Indra,
my daughter in marriage. She has eyes wide
as fish. Make her your queen.

29

Accept my knowledge of medicine along with my
daughter.
Marry her on Mount Mandara, which once served
as the churning rod, where gandharvas sang when Vishnu
married Lakshmi.

30

లయగ్రాహి.

అన్నగముపై జరఠ పన్నగపతిస్ఫటల
ననెన్నెగసి కోటతుదలన్నెగడుకొమ్మల్
మిన్నగల రాయ రుచిఁ జెన్నగు విమానముల
పన్నుగడ పన్నుగఁ బ్రభిన్న గజఘోట
చ్ఛన్న గహనాపణములన్నిగనిగద్యుతి ర
విన్నగుమణిప్రకర మున్న గరిమం బే
రెన్నఁగల యంగడుల వన్నె గని సంపదల
మన్నగరి యొప్పు బలభిన్నగరి తేవన్.

31

తే అని నిజోదంత మావంత యైన దాఁప
కంతయును జెప్ప నద్భుతం బంతరంగ
మంతయును నిండ హర్షించె నా స్వరోచి
యంత రవి యేఁగెఁ బశ్చిమాశాంతమునకు.

30

My city is there, radiant as Indra's.
The ramparts of my fort thrust into heaven
like the spreading hoods of the Ancient Snake,
and there are multistoried buildings that scrape the sky,
and in the markets, crowded with horses and elephants,
shops display precious gems that overshadow the sun,
as everyone knows."

31

Thus he told his whole story, holding nothing back.
Svarochi was amazed, his heart flooded with joy.
Then it was evening. The sun moved to the west.

32

మ విసిసిల్లం బ్రజ చక్రపాలనము గా
వించెం గరవ్యాప్తితం
గకుబంతంబుల నాక్రమించెఁ బొసఁగం
గా నేర్చె వర్ణాళిఁ గాం
తికిఁ బాపెం బెఱరాజకోటిఁ దుది శాం
తిం బొందె దైవంబు సేఁ
తకుఁ దాపం బిఁక నేలనంగ నినుఁడ
స్తప్రాప్తుఁ డయ్యెం గడున్.

33

తే అసురవరుఁడైన యిందీవరాక్షు మేన
నంటుకొన్న స్వరోచిబాణాగ్ని వోలె
నంతఁ గనుపట్టె శుకతుండ కాంతిఁ దెగడి
సాంధ్యరాగంబు పశ్చిమాచలమునందు.

34

క తలచూపె నప్పు డఖిలా
శల దట్టపు టిరులు చిలువ జవరాలు నభ
స్స్థల మండపకోపరిసీ
మల నిడిన సితాండపటలి మాడ్కిం జుక్కల్.

32

It had started its day by ruling the world, to everyone's
delight,
and by reuniting the *cakravāka* birds.[6]
Its rays filled all space with a regal power.
Colors shone, and people lived, all of them true
to their nature.[7]
The moon lost its brilliance, a weakened rival.
Now, in the end, the sun accepted the law of time
and turned cool as it set, like an aged king.[8]

33

Like the arrow of fire shot by Svarochi
that engulfed the demon in Indivaraksha,
a fiery red enfolded Western Mountain,
brighter than a parrot's beak.

34

Like the white eggs of a huge black boa
scattered everywhere, stars appeared
in the canopy of the nighttime sky.

౩౫

ఆ సాంధ్యనటన చండ చండీశ పదహతిఁ
దరణిచక్ర మొరగి శరధిఁ గ్రుంగ
దోరగల్లువడియె భూరథేతర భాగ
చక్రమనఁగ నపుడు శశియుఁ దోఁచె.

౩౬

క తమ మను కాలాహి ప్రపం
చము నెరగొని యోషధీశ సద్యఃకృత దం
డమున మగుడంగఁ గ్రక్కెడు
క్రమమున నొయ్యోయ్య విచ్చి కడలకుఁ దొలఁగెన్.

౩౭

వ అనంతరంబ క్రమక్రమంబున.

35

As if under the pounding of Shiva's feet when he danced
his fierce dance at dusk, the chariot that was earth
fell on its side, one wheel, the sun, submerged
in the ocean while the other—the moon—
came out on top. That's what moonrise looked like.

36

Darkness slowly receded to the edges of the sky
like a black snake that has swallowed the world
and then is forced to cough it up by the master
of herbs—the moon.

37

Then, gradually,

36

సీ కలయ వెల్లువగట్టి జలజల బ్రవహించు
శశికాంతవాంత నిర్ఝరముజలము
మలయానిలముచే దుమారంబు రేగు సౌ
గంధికంబు రజంబు కఱకుదుమ్మో
నిండార విరిసిన బొండుమల్లెల నుండి
వడియు మరందంబు గుడరసంబు
తొలకి మింటికి బొంగు దుగ్ధపాథోరాశి
కరడులమీది మీగడల మెఱుగు

తే తనకు రసవర్గములుగా సుధాకరుండు
సారెసారెకు గరములు సాచి చాచి
యచ్చ తెలుపుగ నపుడు బ్రహ్మాండ మండ
పంబు వెన్నెల సన్నసున్నంబు సేసె.

37

వ ఆ సమయంబునం బరిశ్రాంతుం డగునమ్మహీకాంతుం
డొక్క శశికాంతశిలామండపంబున దట్టంబుగా బఱచిన
చిగురుపఱపుల గంధర్వరాజునుం దానును సుఖాసీనుం
డై యిష్టకథాగోష్ఠి నా రాత్రి గడపె నంత.

38

the moon extended his long hands to whitewash the whole
world.
He took water pouring from melting moonstones
and mixed it with fragrant red dust stirred up
by the southern wind, added jaggery that was the nectar
from thick-blooming jasmine as well as heavy cream
from the ocean of milk rising in waves
into the sky. Combining these choice ingredients, he laid
a layer of white plaster on every surface.

39

The king, exhausted, sat comfortably with the gandharva king on thick mattresses of leaf buds spread on slabs of moonstone. They spent the night talking and swapping stories. Now

౪౦

సీ తనుఁ బాసి శశి దవ్వు చనిన నెవ్వగఁ బోలెఁ
దొలిదిక్కు జవరాలు వెలుకఁ బాఱెఁ
బ్రథమాద్రిసభయందుఁ బఱిచిన కెంబట్టు
జముకాణ మనఁగ రాగము జనించె
ధవుఁ గూర్మి కొసరుచున్నవి వోలె ముఖరాళి
వనరుహాస్యములఁ బద్మినులు తెఱచె
భానూష్మభీతి మున్పడిన చుక్కలభంగి
దొరలె వేకువగాలిఁ దరుల మంచు

తే కాలగుణయుక్తి మింటి చక్కటికి నెగయ
వాసవునిపట్టి పొడువుగా వైచి యాడు
గచ్చు చమరిన దారు చక్రంపు బిళ్ళ
వోలె నొయ్యనఁ బ్రాచి లేఁ బ్రొద్దు పొడిచె.

౪౧

క ఈ గతి నత్తఱిఁ దెలతెల
వేగిన గంధర్వపతికి వేగుట విని తా
రాగమున కేఁగి కాంచిరి
రాగమ్మునఁ గొలిచి మను పురాతన ఖచరుల్.

40

the lady of the east* turned pale in grief when her lover,
the moon, left her and went away.
The eastern sky turned red: was it a silk carpet spread in
the assembly hall on Sunrise Mountain?
Lotuses opened with buzzing bees. Were they begging to
be loved by their husband, the sun?
Dewdrops fell like stars from trees shaken by the morning
breeze.
Were they afraid of the sun's heat soon to come?
The sun rose like a red toy made of wood, bound by
the string that is Time, that Indra's boy kicked
into the sky.[9]

41

Morning came. News spread that the king of gandharvas was freed from his curse. All his old servants rushed to see him on Silver Mountain.

---

* The direction personified as a woman.

౪౨

ఉ కాంచినఁ బొంగి వా రొసఁగు
కానుక లర్థిఁ బరిగ్రహించి మ
న్నించి పురప్రయాణ రతి
నిక్క నరేంద్రుఁడు మున్నుగాఁ దటి
చ్చంచలవాహమై మణుల
చాయల దిక్కు లలంకరించు హో
న్నించు రథంబు చాఁగు బళి
యంచు నకీబులు మ్రోయ నెక్కినన్.

౪౩

క నందనయు నుచితరత్న
స్యందనమునఁ జనియె నర్థి జనకునిబడి న
య్యిందీవరాక్షుఁ డీ గతి
మందరమున కెగయ గగన మార్గమునందున్.

42

He saw them and was overjoyed. He took the gifts
they had brought. Now he was keen to go home.
Inviting Svarochi to enter first, he mounted his chariot,
drawn by horses faster than lightning, brilliantly studded
with precious stones and golden trim. Attendants cried
before them: "*Cāgu baḷi*! Hurray!"

43

His daughter followed in her own jeweled chariot.
All of them were soon airborne on their way to Mandara
Mountain.
En route through the sky,

౪౪

సీ మండిగాలిడి దంత శుండాగ్ర హతిఁ జించి
జలధరాంభముఁ గరుల్ చల్లులాడ
నహిమాంశు హయ హేష లాలించి చెవి వంచి
కెరలి వాజులు బయల్ గొరిజఁ ద్రవ్వ
ధ్వజవాతహతి నాఱు వైద్యుతాగ్నులఁ జూఁడి
పగలు దివియలవారు పంజు లెత్తఁ
బెటులు చప్పుడు లాత్మభీరు స్వయంగ్రాహ
పరిరంభ సుఖము ఖేచరుల కొసఁగఁ

తే జామరప్రభ గగనగంగామరాళ
చకచకభ్రమ మొదవింప శంకరాద్రి
కాననముమోచి మందరాగంబుదాఁకఁ
బౌఁజువెట్టిరి తన్మూల బలము దొరలు.

౪౫

క కుంజర శతాంగ హయ భట
రంజితమై పై రజఃపరంపర లలమన్
మంజుల కాంతిఁ గసీసపు
మాంజిష్ఠముఁ బోలె గగనమండప మమరెన్.

44

elephants bent their legs and raised their trunks,
tearing open a hole in the rain clouds and reveling in the
downpour.
Hearing the neighing of the sun steeds, horses grew
restless
and pawed empty space with their hooves.
When the wind from waving flags put out their torches,
torchbearers lit them again from the lightning in the sky.
Fiery weapons were exploding, and terrified women
rushing
into their lovers' arms made them happy beyond thought.
Bright yak-tail fans were golden geese swimming in the
river
of the sky as the generals drove the army forward
from the forests of Mount Kailasa
all the way to Mount Mandara.

45

The sky became a dark tent painted with elephants,
chariots, horses, and soldiers, while the dust they
churned up colored its top yellow and red.[10]

౪౬

తే సారిది నీ రీతి దివిఁ దోడు సూపినట్టి
దొరలు గొలువంగ ఖచరేంద్రుఁ డరిగి యరిగి
మింట గ్రహరాజు తనసగమింట వెలుఁగు
మంథగిరిఁ గాంచి పలికె నమ్మనుజపతికి.

౪౭

సీ జరఠ కచ్ఛపరాజు చరమాంగ గృహమేధి
భోగివేష్టన రేఖఁ బొలుచు జాణ
కులములోఁ దరితీపు గలిగి మించినమేటి
మైనాకు నొరసిన మాసటీఁడు
తొలువేలుపుల వేలుపులపనుల్‌గొనుఱేఁడు
కడలిరాయల లోఁతు గన్నగబ్బి
సురరాజునకుఁ బాండుకరిఁ జేర్చు మరకాఁడు
కల్పకంబుల పంట కమ్మతీఁడు

తే గంటె మథిత సుధాధౌత కటక జాత
చంపకవన ప్రకంపనాకంప విసర
దఖర ముఖరవ మధుకర ముఖర శిఖర
నందరస మందిరం బగు మందరంబు.

46

The gandharva king, served by his military aides
in proper order, traveled far until he caught sight
of Mandara Mountain, its lower half lit by the sun.[11]
He said to the human king:

47

"Look at this Mount Mandara.
He's the one who lives on the back of the ancient
tortoise.[12]
The Snake[13] left traces of his coils on his handsome body.
He's the one in his family who knows the sweetness of
churning.
He is the wrestler who fought with Mainaka under the
ocean.[14]
He did the bidding of both gods and antigods.
He plumbed the depths of the ocean—
that's how he retrieved the white elephant and gave it to
Indra.
Like a farmer, he harvested the fruits of the wishing trees.
On his slopes, washed by the elixir of life, the wind shakes
the champak bushes and bees hover nearby singing
gentle music.

౪౮

శా వైకుంఠాంగద హేమ మాతత వల
ద్వాతాశనాకృష్ట రే
ఖాకారంబులఁ జుట్టు నంటి మొలనూ
లై మేటియొడ్డాణమై
శ్రీకారప్రభఁ గంఠియై శిఖరిరా
ట్సింహోల్లసత్పట్టమై
యీ కొండం గనుఁ గొంటె మాయ దిపుడున్
హేరాళపుం గాంతులన్.

౪౯

తే వేదవేదాంతముల వేధ వెదకి కనని
పద్మలోచను శ్రీపాద పంకరుహము
లబ్జరేఖాంకితము లవే యచలవంశ
వల్లభుని మేఖలాసీమ నెల్ల మెఱయు.

48

Can you see that radiant gold left behind by Vishnu's
bracelets?
It's still gleaming on the lines left on his craggy body
by the great snake that look like a loin string
down below and then a belt and then a necklace,
curved like the letter *Śrī*,[15]
and that finally coiled into a crown for the king
of all mountains.
They haven't faded after all this time.

49

See those footprints? Vishnu left them,
marked by conch and lotus,
all over this mountain. Not even the Creator
could find them
in the Vedas.

౫౦

ఉ నాలుకబంతి వ్రేలఁబడి
నంజునఁ దోఁగి తమాలపల్లవ
శ్రీల హసింప నుబ్బి కనుఁ
గ్రేవల జేవుఱు పుక్కిలింపఁగా
వాలిక మేనిపీఁ చెగయ
వాడిన మాల్యమువోలె నాదిమ
వ్యాళము దీనిపగ్గ మయి
నట్టి యవస్థఁ దలంతు నెప్పుడున్.

౫౧

చ బిలముఖ పంక్తినీ ధరణి
భృత్పతి నారిధి నిర్భరభ్రమిన్
దలముగ మున్నుద్రావిన సు
ధారసధారగుణంబునం జుమీ
పలితవికార దూర నిర
పాయసుఖస్థితిఁ గాంచె నాఁగఁ గో
మల విచలచ్ఛిరోరుహ త
మాలవినీలిమరేఖ యొప్పెడిన్.

50

I feel sad for the First Snake. At the end of the churning,
he looked like a used garland—his thousand tongues
hanging loose, soaked with poison, blacker than *tamāla*
leaves,
his eyes bulging and red, his old skin peeling off like fiber
after all that chafing. That image keeps coming to my
mind.

51

This mountain drank up the elixir with its cavelike mouths
while churning the ocean. That's why,
despite its vast age, its hair is still black, with no trace of
grey:
just look at the dark *tamāla* trees on its crest.[16]

౫౨

చ జడధి మథింపఁ జిక్కి సుధ
సౌరభ మానుటఁ జావు దక్కి ఱా
పడఁకులనుండి దుగ్ధభవ
పాండిమ బొందుల నందమొంద నిం
దడవి మెకాలతోఁ గదుపు
లై చరియించును మేఁతకై బయల్
వెడలి ధూలీకుళీరశకు
లీమకరీముఖ వారిజంతువుల్.

౫౩

మ అనుచుం జందనపంక పంకిల తలం
బై కేతురుద్ధాతపా
ధ్వనిరుష్ణం బయి మంచకోపరికుటీ
వాటీ నటన్నార్తకీ
జన మై యౌవత సర్వతఃకలితవీ
క్షాతోరణస్రజ్మిబం
ధన మై యొప్పుపురంబు సొచ్చి భవన
ద్వారప్రభూణంబునన్.

౫౪

క మంతుల బాంధవభటసా
మంతుల నాశ్రితుల నిలిపి మహికాంతు నిశా
కాంతమణి కాంతికందళ
కాంతం బగు నొక్క దొరనగర విడియించెన్.

52

Turtles, crabs, fish, and crocodiles escaped death
when the ocean was churned, since they too had tasted
the flavor of immortal nectar. Their bodies creamy
white from milk, they emerge from crevices in the rock
and set off in herds, unafraid, to hunt for food
with wild animals who live on land."

53

They entered the town, its soil sprinkled with sandal
water,
roads shaded by flags from the hot sun, girls dancing
on high stages set up in front of the houses. Everywhere
young women
cast their glances, like garlands, upon the king.
As he entered the gateway to his palace,

54

he ordered his advisers, relatives, generals,
subordinate kings, and suppliants to stand at a distance
and showed Svarochi to his quarters in a palace
glittering with moonstones.

౫౫

వ విడియించి యనంతరంబ యంతఃపుర కాంతాకరాంత
తంతన్యమాన మణిభాజన నీరాజన మంగళంబు
లంగీకరించి ప్రియాంగనల సంభావించి మగుడ నాస్థాన
మండపంబున కేతెంచి మతంగ మంకి మంకణ
మందపాల మరీచి మాండవ్య మార్కండేయాది
మహామునుల రావించి లగ్నంబు నిశ్చయించి గగనచర
జంఘాల కరప్రేషితలేఖతరులేఖాముఖంబులఁ
జిత్రరథ చిత్రాయుధ చిత్ర సేనాదులగు గంధర్వులను
వరాహకర్ణ గజకర్ణ సుకేతు మాణిభద్ర ప్రముఖ యక్షులను
రేవంతప్రముఖ గుహ్యకులను మందారముఖ్య
విద్యాధరులను బిలిపించి వినయపూర్వకంబుగా
విత్తాధిపతికి విజ్ఞాపనపత్రిక లిఖియించి నిజప్రధానులం
బంచి నలకూబరు రావించె నంత.

౫౬

క పసుపుల నలుఁగిడి రైదువ
బిసరుహలోచనలు పెండ్లి పెద్దల యాజ్ఞన్
వసుధాధ్యక్ష ముభుక్షున
కసితాలకభరకుఁ బేరఁటాం డ్రొగిఁ బాడన్.

55

Then the gandharva king was welcomed with the waving of lamps, row after row, held on gem-studded plates by his palace women. He embraced his beloved wives, then moved on to his court. He met with all the sages—Matanga, Manki, Mankana, Mandapala, Marici, Mandavya, and Markandeya, among others—and according to their advice fixed the auspicious moment for the wedding. With flying messengers he sent invitations written on leaves of the wishing trees to Chitraratha, Chitrayudha, Chitrasena, and other gandharvas, to yakshas such as Boar Ear, Elephant Ear, Suketu, and Manibhadra, to Revanta the guhyaka, and to vidyadharas such as Mandara. He also sent by way of his chief minister a personal letter, humbly couched, to Kubera, Master of Money, asking him to send his son, Nalakubara.

56

The elders in charge of the wedding gave the order,
and beautiful women with wide eyes rubbed and bathed
the king of kings, Svarochi, and the black-haired princess
with a paste of turmeric and lentils to the music
of festive songs sung for the occasion.

౫౭

ఉ మజ్జన మాడె రాజు కృశ
మధ్యము లింపున వంప గుంపులై
గొజ్జెఁగనీటి వెల్లువలు
గోవ జవాజుల నిగ్గుఁ జూపఁ జం
చజ్జరతాహికంచుకము
చాయ మడుంగుల నొత్తెఁ జెమ్మనీ
రుజ్జగిలన్ వహించె మెయి
నూఁదినఁ బాఱు దుకూలచేలముల్.

౫౮

చ గరువున కొత్తఁ జెంగలువ
కచ్చు ఘటించినమౌళిఁ జుట్టిఁ జెం
దిరిక చెఱంగునం బసిఁడి
తీఁగెలు నించిన జిల్గుపాగ బం
భరసభ వాసనాపవన
పారణఁ దేల నలందెఁ గస్తురిన్
మరకతమౌక్తికాదిమణి
మండనమండితుఁ డయ్యె నయ్యెడన్.

57

Svarochi bathed as teams of young women with tiny waists
poured rose water in thick streams and applied fragrance
of civet
from Goa. Then they dried him with a robe thin
as a snake's shed skin, and he put on clothes
so fine they would fly away
if you breathed on them.

58

Around his head he tied a turban made of fine red cloth
embroidered with gold and folded like the petals
of the red water lily, opening to one side. The musk
he wore on his body soaked the breeze that made swarms
of bees very happy. He was shining with emeralds
and diamonds.

౫౯

మ కదిసెన్ లగ్నమటంచు మంత్రులు దొరల్
గంధర్వరాజాజ్ఞ ను
న్మదవేదండ ఘటాభటాశ్వరథ సే
నా జైత్రవాదిత్ర సం
పద మీఱం జనుదెంచి కాంచిముదమొ
ప్పం జేసి రారూఢగాఁ
గదళీకాంచనకక్ష్యలన్ మెఱయు లే
ఖస్వామి చౌదంతిపైన్.

౬౦

ఉ అత్తఱిఁ బట్టణంబు వికచాంబురుహాక్షులు కౌతుకంబునం
జిత్తము లుల్లసిల్లఁ గయి
సేసి గృహాంగణసౌధమాలికల్
హత్తి నరేంద్రవీథిఁ జతు
రంగబలంబులుఁ గొల్వఁగా మరు
న్మత్తగజంబుపైఁ జను కు
మారశిరోమణిఁ జూచి రుబ్బునన్.

59

Ministers and attending kings arrived with royal
elephants,
infantry, cavalry, chariots, and big drums. At the
gandharva king's
command, they seated the groom on Indra's four-tusked
elephant
with golden flags flying, for the moment was drawing near.

60

Just then, the beautiful women of that town
opened their eyes wide in eagerness. Excited,
they adorned themselves and pushed their way
to the front yards and balconies of their houses
where they could catch a glimpse of the young king
riding an elephant down the royal street, the four divisions
of the army around him.[17]

౬౧

ఉ అంచెలు గట్టి కాలి తొడు
సై చననీవు గదమ్మ ప్రోదిరా
యంచ లివేటి సంగడము
లయ్యెను దయ్యమ యేటివేడ్క నా
కంచుఁ బదంబునన్ మొరయు
నందియ యూడఁగఁ దన్నిపోయి వీ
క్షించె లతాంగి యోర్తు ముర
జిన్నిభు సాగరమేఖలావిభున్.

౬౨

చ వలపులపల్లవుం డొకఁడు
వట్టిచలంబున నేఁప దీనయై
యలుకలు తీర్చితీర్చి యొక
యచ్చర వచ్చి నృపాలు నన్నగ
ర్వెలువడి చూచెఁ గాముకుఁడు
వెంటనె రా నపుడాత్తఘుర్మయై
వెలవెలఁబాఱెఁ దన్ముఖము
వెల్వెలఁబాఱె విటాననాబ్జమున్.

61

"These pet geese are annoying. They come in rows
and stick to my feet. They won't let me go.
What a nuisance!
I want to see the king of this earth." With this thought
in her mind, one woman kicked off her ringing anklet
to stop them from coming at her
and ran to see him, handsome as Krishna.[18]

62

One apsaras, pestered by her lover, was at pains
to convince him that she wasn't interested
in any other man. Then she came out of her bedroom
to see the king. Her lover followed
after her and found her sweating
with desire. Seeing him seeing her,
she turned pale, and so did he.

౬౩

చ చిలుకలకొల్కి కల్కి యొక
చేడియ నాటకసాల మేడపై
నిలువున నాడుచుండి ధర
ణీపతిఁ జూడఁ దలంచి యంచునన్
నిలిచి రహిం గనుంగొనుచు
నెయ్యమునం దనువల్లి యుబ్బి కం
చెల తెగిపడ్డఁ గేతనము
చీరచెఱంగున మూసెఁ జన్నులన్.

౬౪

ఉ కీరమనోజ్ఞవాణి యొక
కిన్నరి కిన్నెర మీటి మీటి యొ
య్యారపులీల నేఁగి వసు
ధాధిపుఁ గన్గొనె జిల్గుపయ్యెదన్
హారముఁ జక్కఁ బెట్టెడు కు
చాహితహస్తము పైఁడిగోళ్ళు హిం
సారతి సేయు దర్పకుని
సంపెఁగముల్కులుఁబోలె మించఁగన్.

63

The corners of her eyes red as a parrot's beak, a woman
was dancing on the terrace of her palace. Wanting
to see the king, she went to the edge and looked down,
exploding with desire. Her blouse split open. Quickly
she grabbed a flag flying nearby and hid her breasts.

64

A *kinnari** with a voice sweet as a parrot's
was playing the vina. She put it down and rushed
to see the king as she was adjusting the sash on her breasts
with her hands, and the golden finger guards were like
yellow champak arrows the love god was shooting
straight at her.

---

* Heavenly musician.

౬౫

చ పరవశదైన్య మాడుకొను
ప్రౌఢలఁ గానదు ఘర్మవారిచేఁ
గరఁగి స్రవించుచిత్రకము
గాన దనాదృతవీటిపాటలా
ధరమున సున్న మంటిన వి
ధంబును గానదు నవ్వుటాల కా
భరణము గొన్నఁ గాన దొక
బాల నృపాలునిఁ జూచి నివ్వెఱన్.

౬౬

చ అలికులవేణి యొక్కతె ర
తాంతమునం దనయంగవల్లికం
బులకలు చొక్కు లేఁజెమరుఁ
బుట్టఁగ నేఁగి నరేంద్రుఁ జూడ నా
పులకలు చొక్కు లేఁజెమరుఁ
బోవక యట్టుల యుండె నట్టి దౌఁ
జెలువగువానిఁ గన్గొనిన
చెల్వకుఁ జూపుల కావె కూటముల్.

65

A young girl paid no heed to the older women
who were showing their helpless love, and she didn't see
the dot painted on her forehead melting in sweat,
and she didn't see the white lime sticking
to her careless lips, red from chewing betel,
and she didn't notice that someone had taken
her jewel, just to tease her. She was lost
in looking at the king.

66

One dark-haired beauty had just finished making love,
her body thrilling with joy, full of goose-bumps
and drops of sweat. She rushed to see the king:
that same shiver of joy, those goose-bumps,
those drops of sweat all over again.
For a beautiful young woman, just looking
at a handsome man is making love.

౬౭

చ అలరులబంతి జృంభికకు
నడ్డము సేయుచుఁ గర్ణపాళిపై
కలకలఁ ద్రోయుచుం దరఁగ
లొ ప్రమదాశ్రులు గోట మీటుచుం
జెలి భుజపీఠి నొత్తగిలి
చిల్కను దువ్వుచు వాలుఁగన్నుఁ గ్రే
వల కుదధార చేర నొక
వారవిలాసిని చూచె రాసుతున్.

౬౮

చ జిలుఁగులఁ బెట్టుచుం దొడలఁ
జెంద్రికపావడ యంట మైతడిం
బెళపెళ లేనిచీరఁ గటి
బింకపుఁజన్నులఁ జేర్చికొంచు వే
జలకము లాడియాడి యొక
చాన కరస్థితకేశ యై నృపు
న్వేలువడి చూచె లోఁబడితి
నీ కని బాసకు నిల్చెనో యనన్.

67

Yawning, a courtesan covered her mouth
with a bouquet of flowers and gathered
her loose hair behind her ears. She stood there, flicking
tears of joy from her eyes with her fingernails.
Leaning on her girlfriend, patting her pet parrot,
she stared at the king as tears kept falling
from the corners of her eyes.

68

A young woman had just finished her bath. She rushed
to see the king, her red petticoat still soaked and sticking
to her thighs, and she was covering her wet breasts
with a crisp, dry sari that was turning soft
as she held her dripping hair in her hand.
She stood there as if she'd taken a vow:
"I'm your woman."[19]

౬౯

మ ఒకనేత్రాంబుజ మొక్కగల్ల మొకచ
న్నొయ్యారపున్‌లీల వీ
థికిఁ దోఁపన్ దలుపోరఁగా నొక పురం
ధ్రీరత్న మీక్షించె రా
జకిశోరంబుఁ దదీయలై వెలయుభా
షాలక్ష్ములం జూచి త్ర్యం
బకభాగంబు మొఱంగి మైత్రికి శివా
భాగంబ యేతెంచె నాన్.

౭౦

మ కలయం గూర్మిఁ జెమర్చునంగముల ల
గ్నంబైన సన్నంపుమం
జుల కౌశేయమునందు మించు కమల
స్తోమంబుచేఁ జూచె నొ
క్కలతాతన్వి చెలంగి పొంగు మదికాం
క్షల్‌దీఱ మే నెల్లఁ గ
న్నులు గావించి కుమారుజవ్వనము చె
న్నుం జూచుచందంబునన్.

69

A housewife opened the door a crack, revealing
one beautiful eye, one cheek, one breast
as she looked at the young king. It was as if the left half
of Shiva had duped the right half
and slipped away to join Language and Wealth
when she saw they were with him.[20]

70

A passionate young woman was sweating all over
as she stared at the king to her heart's content,
taking in his beauty, and her sari,
printed with lotus flowers, stuck to her body,
as if she were all eyes.

౭౧

వ ఇత్తెఱంగునం గరంగు నంతరంగంబులు గల
కురంగాక్షుల యపాంగంబులం దుఱంగలించు
సితేతర తరళతర దృగ్రేచుల నభంగశృంగారరసవీచుల
చాలునం బోలెఁ బొదువంబడి యాలంబిత చీనాంబర
ప్రాలంబమాలికాచిత్రమ్ములగు నాతపత్త్రమ్ములు
మెఱయఁ బత్త్రమ్ముల డిగ్గి దుర్గాధిపతు లేమేమ యని
త్రోపు త్రోపాడుచు వీచు వీచోపు లచ్ఛమ్ము లగు కౌముదీ
గుచ్ఛమ్ముల సంతరింప నంతిక వైజయంతికలం
గ్రాలువలువలం బొలయు చిఱుగరువలిం దూలు
నీలాలకల యలక లుభయపార్శ్వసముత్తుంగ
మత్తమాతంగమదసౌరభ సంగిభృంగ సంఘంబుల
నెలయింప నింపారుకలపంబు లబ్బాటునం బేటులెత్తి
యొండొరుల యొత్తిడిం బొడిపొడియై యెగయు
విస్మయరపరాగపూగంబు చదల నెల్లెడ నుల్లెడ గట్టిన
ట్టమర దట్టదట్టమ్ముగ సాగు నాగరుల వాగారవమ్ములు
నిగుడ నెడవడక పొగడు పొగడికల కలకలమ్ములును
బుంఖానుపుంఖ శంఖభేరీపటహకాహళవేణువీణాది
వాదనధ్వానంబును గలమధురకిన్నరీ నిక్వాణంబుల
రాణం ద్రాణఁ జెఱుచు విన్నాణంపుఁ గొల్పు
పెలుంగులును వేల్పుగాణలు పాడు లక్ష్మీనారాయణుల
కల్యాణంపుఁబాటలం దీటుకొను తిన్నని రవంబులుం
గలసి బలసికొను కోలాహలమ్ము లిమ్ముగ సందడుల నెడ
గలుగం జడియు వేత్రహస్తుల ప్రశస్తతర సాహోనినాదంబు
సంబంధించి పెంపొలయ నత్యంతకాంతంబయి
నిరంతరగతిం గ్రంతనడవ నడదివియలై
మకుటారవిందరాగంబులు వెలుంగ నలుగడల
సామంతసందోహంబు క్రందుకొన మందమంద
గమనంబునం జను బృందారకవేదండంబు
పై నుద్దండ తనుచ్ఛాయాకలాపంబు జంబేటి

71

He was thus engulfed by continuous waves of love flowing from the glowing corners of these women's dark eyes, soft as the eyes of a doe, as their innermost hearts were melting for him. Parasols of Chinese silk with strings of pictures hanging from them were towering over him. Commanders of fortresses climbed down from their vehicles and pushed one another as they competed for the honor of fanning him with yak-tail fans, white as moonlight, while the breeze from the billowing flags nearby shook the black curls of ravishing women as if the bees hovering around the temples of proud elephants had changed places and come forward.[21] The sandalwood paste that people had smeared on their bodies dried and flaked and, since everyone was crushed together, these flakes were ground into dust that rose up like pollen into the sky, as if making a vast canopy.

The unending chatter of the town people mixed with the continuous praises sung by bards and the blaring of conches and beating of drums, big and small, and the notes of trumpets and flutes and vinas and voices singing more sweetly than any lute along with songs sung by apsarases celebrating the wedding of Lakshmi and Narayana, and through the vast cacophony one could hear the guards with batons in their hands crying out "Sāho" in order to make room for people to move as the members of the groom's family were walking in procession to offer gifts to the bride. Subordinate kings were marching on all sides as the rubies in their crowns lit their way. A golden light, like the magical river that turns dust to

జంబాల కదంబకంబు డంబు విడంబింపఁ
దిన్నని రవంబునం గలసి బలసిన కోలాహలంబు
హంసాది విహంగమ హృదయంగమ రావంబును
బెడంగువడ నడచు క్రంత నత్యంత దర్శనీయంబులై
మెఱయు మంగళద్రవ్యంబుల నెడనెడఁ దీండ్రించు
పుండ్రేక్షుదండంబుల కడలఁ గడలుకొను పసరుటాకుల
డాలు శైవాలంబు నందంద క్రందుగా మండు
చేదివియలు చెందొవలునుం గాఁ బార్శ్వద్వయ
సముత్తుంగమణిసౌధవీథికారోదోంతరాళంబున
గంధగజఘటాఘనాఘన కాంతిక కాళి మాగధీ
ప్రవాహంబునం గూలంకషంబగు నృపతిపథ
యమునాహ్రదంబు గగన గంగావగాహనాభ్యాసంబున
నిండుకొనిపోవునదియునుం బోలెఁ దనరఁ
దన సముద్దామతేజో భరంబునం జడిసిన
మేరుగిరిమోరులుం బోలెఁ దీరుగల భుజంబులం
దాఱుమాఱుగా నిడిన తారతారంపుఁ బంచసరంబులు
దోరంతరహారంబులుఁ గేయూరహీరంబులుఁ గరకంకణ
కురువిందకందళంబులుఁ గటికనకమేఖలాఘటితం
బగు చేరుకరాచురీమరకతంపుఁ బిడిమెఱుంగులుం
దఱిసి వెన్నెల క్రొన్నురువుల బోరన న్నగు నరపడుగు
జిలుఁగుకంచుకంబున మించి వెలుపలం దోఁప
మించు గవిసిన రోహణమహీధరంబునుం బోలె
రాజభవనాంగణంబు చేరవచ్చె నంత నక్కడ.

gold,* radiated from the body of the king, seated on the white elephant of the gods that was slowly, very slowly, moving along. The vast din of the crowd mingled with a murmur that was like the cackling of geese, and amid the parade of auspicious gifts you could see, here and there, bunches of sugarcane with green foliage on top, like algae floating on water, and lamps people held in their hands were like red water lilies in the deep dark flood of people, dark as clouds, heavy as elephants crowding the space between heaven and earth on that street lined on both sides with high buildings adorned with sapphires. In short, the royal street was like the black Yamuna River in spate, rushing to meet the Ganga.

The prince was all aglow, his shoulders so high that they terrified Mount Meru, with five-stringed necklaces falling from them unevenly onto his chest along with other, straighter strings, and he had diamonds on his armlets and *kuruvinda* rubies on his bracelets and a *karācurī* dagger with an emerald handle stuck into the golden belt around his waist, and all these brilliant colors shone right through the fine white robe he was wearing that put to shame the creamy white of the moon. Like Mount Rohana clothed in fog, he arrived at the king's palace.

---

* The Jambunadi.

౭౨

క కాంతా కదంబకిసలయ
కాంత కరావర్జ్యమాన కనకఘటీని
ర్వాంత సుగంధి జలంబుల
నింతి జలకమాడి జిలుఁగు లిడి తడి యొత్తెన్.

౭౩

చ తళుకు దుకూలశాటిఁ గటిఁ
దాల్చి పటీర మలంది హారకుం
డల మణిపారిహార్యరశ
నా కటకాంగుళిముద్రికాది భూ
షలు తొడి పారిజాతవిక
సత్ప్రసవావళిఁ బూని యొయ్య న
వ్వెలఁది వివాహవేది కలి
వేణులు దేఁ జనుదెంచె సిగ్గునన్.

౭౪

తే ఇట గృహద్వారసీమకు నేఁగుదెంచు
నా కుమారున కిందీవరాక్షుఁ డెదురు
సని మరుత్కరి డిగ్గి వందన మొనర్చు
నతని దీవించి హితమంత్రియుతము గాఁగ.

72

Meanwhile, the bride bathed in perfumed water
poured from golden pots that beautiful young women
held in their delicate hands above her head.
Then she dried herself with a fine, smooth cloth.

73

She put on a white silk sari, rubbed sandal paste
on her skin, and adorned herself with a pearl necklace,
earrings, gem-studded bangles, a belt of sixteen bands,
rings, and *pārijāta* flowers in full bloom
for her hair. Thus she came to the wedding dais
with her friends leading the way.

74

Indivaraksha came out to the front of his palace
to welcome the prince, who climbed down
from the white elephant and bowed. His father-in-law
blessed him and, with his ministers and friends,
led him in

౭౫

వ భూసురాశీర్వాదనాదంబులు రోదసి నిండ నభ్యంతర
గృహంబునకుం దోడ్కొని పోవునప్పు డప్పుడమిఱే
డెడనెడం బుణ్యాంగన లొసంగు నీరాజనోపచారమ్ము
లాదరించుచుఁ గక్ష్యాంతర ద్వారదేశంబుల
మంగళార్థంబుగా నిడిన పూర్ణకలశముకురాది
పదార్థంబులఁ గనుంగొనుచుఁ దోరణస్తంభాయమాన
రంభాతరుకిసలయోత్తాల తాళవృంతానిలంబులఁ
గుంతలంబులు చలియింప మంథరగతిఁ
గింపురుషవృషభుం డగు గంధర్వరాజప్రధానుం
డొసంగు కైదండ గొని యల్లనల్లన నడచి
పురోహితబ్రాహ్మణబంధుపురంధ్రీసందోహనీరంధ్రం
బయి వైవాహిక క్రియారంభసంభార సంభ్రమద్రంభాది
మరుద్రంభోరువుల కలికి ననుసోగపలుకుల
కలకలంబునం గొలగొల మను కౌతుకాగారంబు సొత్తెంచి.

౭౬

చ ప్రభలు నభోవిటంకమున
భానుమరీచులఁ బ్రోదిసేయఁగౌ
స్తుభనిభ నూత్నరత్నపరి
శోభిత మై గరుడాశ్మవేది రు
గ్విభవము పొల్పగుం జవిక
విద్రుమపాద సువర్ణపీఠిపైఁ
బ్రభుత దలిర్ప మామ పను
పన్ వసియించె నుదంచితస్థితిన్.

75

as Vedic chants filled the sky. The prince received the lights waved in offering by lucky women and looked happily at the water pots brimming over and the mirrors placed as a blessing in the gateways leading inward. The breeze coming from the wide, tender leaves of banana plants set in place as pillars to prop up an arch made of garlands played with the curls on his forehead. Walking with dignity, he took the hand of the chief minister to the gandharva king—a member of a godly clan*—and entered the wedding pavilion, which was packed with priests, Brahmans, relatives, and auspicious women and humming with the sweet drawn-out words of girls from heaven, like Rambha, who were getting more and more excited by all the wedding paraphernalia.

76

Lights were dancing in the sky, enhancing
the brilliance of the sun, and the dais made of emeralds
was studded with new gems equal to the *kaustubha*
that Vishnu wears, and there was a seat for the groom
fashioned from coral and gold. At a sign from his father-
in-law,
he took his seat, like a king.

---

* Kimpurusha.

౭౭

క విధియుతముగ ఖచరుఁడవ
న్యధినాథున కొసఁగెఁ బసిఁడిహరివాణమునన్
మధురమఖభుగ్గవీ దధి
మధురస సంపర్క మయిన మధుపర్కంబున్.

౭౮

తే అంచితాకృతి సాక్షాత్కరించినట్టి
రమకుఁ బ్రతివచ్చు సురమనోరమ మనోర
మ యనుదాని ననుంగుజామాతఁ గైట
భారి సరిఁగాగ నర్చించి దారవోసె.

౭౯

క తదనంతరంబ హర్షము
పొదలు మదిన్ మెట్టుఁ బ్రాల పుట్టికలయెడం
గదియం బట్టిన పెందెరఁ
గదియించిరి బంధుజనులు కన్యావరులన్.

77

The king of the sky gave that king over all the earth
the *madhuparka* mix of honey and curds
from the milk of the Wishing Cow
in a vessel of gold, as the rite prescribes.[22]

78

Then he worshiped his beloved son-in-law
as Lord Vishnu[23] and poured water into his hands
as he gave him the gift of his daughter,
Manorama, the very image of the goddess Rama*
who brings joy to the hearts of the gods.

79

Next to baskets of "foot rice"[24] the relatives
draped a curtain between bride and groom
with a particular joy.

---

* Ramā, that is, Lakshmi.

౮౦

ఉ అప్పుడు తూర్యముల్మొరయ
నమ్మిథునమ్ము విలోకనస్పృహం
దెప్పలఁదేల వంపఁబడు
తెల్లని చీరతెరం గ్రమంబునం
గొప్పు మొగంబు నఱ్ఱుఁ జనుఁ
గొండలుఁ దోఁప లతాంగిపోలెఁ జె
ల్వొప్పతిలన్ సుధారసప
యోనిధి పెండెరఁ బుట్టు నిందిరన్.

౮౧

చ కటకరవంబు బోరుకలఁ
గన్ రమణుల్తెరచీర వంచినం
దటుకున రాజుమో మెదుటఁ
దారసమైన లతాంగి నేత్రముల్
చటులత లజ్జఁ దల్లడిలె
జాలరి చేవలఁ బాసి ధాత్రిపై
నటు నిటు మిట్టిమిట్టి పడు
నంబుచరంబులఁ బోలె నత్తఱిన్.

80

Bride and groom could hardly wait to see each other
as, with a flourish of trumpets, the curtain
was slowly, very slowly, lowered. Now she appeared—
first her hair, then her face, her neck, and her full
breasts, like Lakshmi emerging, exquisite,
on a wave in the ocean of milk.

81

When the women lowered the curtain with a jingling
of bangles, the groom's face appeared right before
his bride's eyes, which quivered in shyness
like fish leaping from water.

౮౨

మ అవనీశత్రిదశేంద్రు చూపుబరి క
న్యాగండపాళిద్వయీ
నవలావణ్యారసంబుఁ గొల్లగొని యం
తం జెంత ఫాలంపురా
జు విలోకించి చలించి కై కొనిన యా
సొమ్మెల్ల ఘర్మాంబుకై
తవ మొప్పన్ వెస డించి తూఁఁ గబరీ
తాపించ కుంజాతమున్.

౮౩

ఆ రాజుచూడ్కి కపుడు రాజీవముఖిచూడ్కి
లెదురుకొనియె లజ్జఁ గొదికి కొదికి
జడిసి జడిసి జహ్ను సంభవాంభోవేణి
కెదురు లెక్కు మీల కొదమ లనఁగ.

౮౪

మ తనుమధ్యత్రివళుల్‌నటింప నిలమీఁ
దన్ మట్టియల్‌మోవఁగాఁ
గనుపాపల్‌పయిఁఁ జెప్పలం గదియ ను
త్కంఠాగ్రయై నిక్కి నా
థునిమౌళిం దలఁ బ్రాలు వోసె నవలా
దోర్మూలకూలంకష
స్తనవిస్ఫూర్తికి సందిదండల ధళల్
సాహోనినాదం బిడన్.

82

Like a thief, the bridegroom stole
the beauty of her cheeks with his eyes. Then he turned
his gaze to her forehead that was like the moon.
But the moon is a king, so, afraid of being punished,
the groom gave back what had been taken, and that
became gleaming drops of sweat on her face,
while his glance hid in the forest
of her dark hair.

83

The bride's eyes encountered the gaze
of the prince and shyly withdrew, then looked
again, like fish struggling to swim upstream.

84

The three folds on her thin belly were quivering and her
toe-rings
dug into the ground and the pupils of her eyes reached for
her eyelids and she stretched her neck and her breasts
rubbed against her raised arms and her golden armlets
cheered her on as she poured the wedding rice
over the groom's head.

౮౫

చ ముడివడు కంకణప్రభల
ముత్తెపుసేసలు దోయిలించి యె
త్తెడుతఱి బాహుమూలకుచ
దీప్తులపైఁ బతిదృష్టి పర్వినం
బొడమిన లజ్జఁ బాణియుగ
మున్ వెస వంచియ మౌళిమీఁదికై
పొడువునఁ జల్లె లేనగవు
పొల్తుక ఱెప్పల నప్పళించుచున్.

౮౬

క సకలక్ష్మాపతి యిడఁ గొ
మ్మకచంబులనుండి రాలె మౌక్తికములు సా
త్త్విక జనిత గండ ఘర్మాం
బుకదంబాసార గరిమఁ బునరుక్తములై.

౮౭

క పతి సతిపై నిడు ముక్తా
వితతి పడం దొడఁగె వడి భవిష్యత్పురుషా
యిత నిర్దయరతిరభస
చ్యుత సితకబరీప్రసూన సూచక మగుచున్.

85

While she was lifting her arms to pour the pearls of rice,
their white mixing with golden light from her bracelets,
the prince fixed his eyes on her radiant breasts
that had come into view. She sensed this and, overcome
by shyness, lowered her arms and tossed the rice
on his head from a slight distance, hiding her smile
with her eyelids.

86

Now the prince of all the earth poured rice on *her* head,
and the grains rolled down from her hair
while beads of sweat poured from her cheeks
to reveal her desire,[25] pearls
matching pearls.

87

The white pearls he was pouring
fell rapidly from her hair as if to show
how in the not-so-distant future
flowers would fall from her hair
as she lay on top of him, fiercely making love.

౮౮

శా కట్టెన్ మంగళసూత్రమున్ శరధి శం
ఖశ్రీలకున్ బొమ్మలం
గట్టం జాలెడు కంఠపీఠి నిఖిల
క్ష్మాభర్త శోణద్యుతుల్
దట్టంబై నఖకోరకోత్కరము త
ద్ద్రోవేయ హైమస్ఫుర
త్పట్టస్థాపిత పద్మరాగముల పం
తంబుల్‌విడంబింపఁగాన్.

౮౯

క అట్టియెడఁ బెండ్లిపనులన్
దిట్ట లగు పురంధ్రు లచట నిలిపిరి వహ్నిం
బెట్టిరి మణిపీఠి సురీ
పట్టముపైఁ బఱచి రందుఁ బతియును సతియున్.

౯౦

క ఆశుద్విజహుత హరితశ
మీ శాఖాశకల నినద మేదుర విశదా
భీశుజ్వాలాజాల హు
తాశక్రోడమున వేల్చి రాహుతు లెలమిన్.

88

Then he tied the wedding string around her neck,[26]
which surpassed any conch from the sea
in its beauty, and as he did so he bent his bright
red fingernails that couldn't quite compete
with the rubies glittering
on her golden necklace.[27]

89

Women skilled in the details of the ritual
brought fire and prepared a seat studded with jewels,
covered with silk cloth from Surat, for the bride
and groom.

90

The young couple made offerings to the fire
that was quickly ignited by Brahmans with twigs
of the green *śamī* tree
sizzling with bright flames.

౯౧

తే తోయజామోద లాజలు దోయిలించి
ప్రమదమున వేల్వ నొకకొన్ని చెమటనంట
వ్రేళ్ళు గనుపట్టెఁ గెంజాయ వీతిహోత్రి
నాలుకలు సాటిరాకున్న నవ్వెననఁగ.

౯౨

తే స్తనగుళుచ్ఛ వధూ దేహదాడిమీ ల
తామతల్లికపై హోమ ధూమ మడరె
భర్త కభిమత రతిమహా ఫలవిపాక
మగుటఁ గోరి ఘటించుదోహద మనంగ.

౯౩

మ జగతీనాథవతంస మానతశిర
స్సమ్మేళనన్ నెయ్యపుం
జగడంబుల్ప్రియమొప్ప మాన్పెడుతఱిం
జంచత్కిరీటాగ్ర ర
త్నగణస్పర్శసహంబు గావలసియో
నాఁ గోర్కి దైవాఱ న
మ్మగువం బాదతలంబు వట్టి సనెకల్
మట్టించె మోదంబునన్.

91

The bride, fragrant as the lotus, picked up a handful
of puffed rice and happily offered it to the fire.
A few grains stuck to her bright red fingers, damp
with sweat, and it seemed that these fingers
were laughing and showing white teeth,
mocking the fire whose flames
paled in contrast.

92

Smoke, they say, makes the pomegranate tree burst
into fruit. Smoke now swirled around the bride's body
with its flowering breasts to yield fruit
in the form of passion that would soon
please her husband.

93

As if to get her used to the feel of the jewels in his crown
touching her feet when he would bow to her to win her
over
when she'd be upset with him someday,
he took her foot in his hands and placed it
with care and joy on the grinding stone.[28]

౯౪

క కడునవ్వించుచుఁ జెఱఁగులు
ముడివెట్టం బేరఁటాండ్రు ముదిత కనుబొమల్
ముడివెట్టి నాలిసిగ్గున
ముడివెట్టెన్ నారి చెఱకు మోసున మరుఁడున్.

౯౫

సీ పరిణమించిరి ధరామరపురంధ్రీహస్త
ఘటిత చేలాంచల గ్రంథికలనఁ
బరిపూర్ణనిష్ఠఁ గొల్చిరి ప్రదక్షిణపూర్వ
వినతి నాలుకలార్చు వేఁడివేల్పు
వీక్షించి రుడువీథి నక్షీణ సుస్థితి
స్థాయిఁ దోషిత రమాధవుని ధ్రువునిఁ
బరిణయప్రాప్త సప్తర్షి ప్రియాప్రేక్ష్య
సాక్షాదరుంధతీ సతి కెరఁగిరి

తే సకల సంయమిగణ నమస్కరణ కృత్య
మాచరించి తదీయ హస్తాభిమంత్రి
తాక్షతలు మౌళిఁ దాల్చి రత్యాదరమున
దంపతులు బంధుకోటి కుత్సవ మెలర్ప.

94

Gleefully, the women tied together the edges of the
clothes
the bride and groom were wearing. She knitted her
eyebrows
in a pretence of shyness as the love god tied the string
to his sugarcane bow.

95

The young couple were happy when the Brahman women
tied their clothes together.
They circled the fire god and worshiped his flames
with pure attention.
They looked at Dhruva, the stable star in the sky*
who had pleased Rama's husband, Vishnu.
They bowed to Arundhati, most worthy
of honor among the wives of the Seven Sages
who had come to the wedding.
Then bride and groom gratefully received on their heads
grains of rice blessed by ascetics,
while all the relatives were overjoyed.

---

* The Pole Star.

౯౬

ఉ కూరిమి మంత్రితోడ నల
కూబరుఁ డేకత మాడి పెద్దబం
గారపుఁ గోరఁ గల్పవని
కాజనికాంతములైన చీరలున్
హార విభూషణావళియు
నమ్మిథునంబునకుం బ్రియంబుతో
నారదమౌనిచేత నద
నం జదివించెఁ గుబేరుపేరుగాన్.

౯౭

క కలిమి మెఱయంగ మఱీయుం
గల బాంధవులొసఁగి రపుడు కాంచనమణిభూ
షలుఁ జీరలు నరపతికిం
బొలఁతికి నుడుగరలు ముదము పొదలఁగ నంతన్.

96

Nalakubara consulted his favorite adviser
and then asked Narada to announce, at the right moment,
in the name of Kubera,* the gifts
presented to the couple on a golden plate—
saris born fresh from the Wishing Tree and many fine
necklaces and jewels.

97

After that, other relatives came forward
to give their gifts—precious clothes and
many ornaments of gold.

---

* Kubera is the gods' banker and father of Nalakubara.

౯౮

సీ పొగడపూవంటి కంపుల మదాంబువులును
మధువర్ణ దంతశంబములు మెఱయ
భీకర స్వర చారు బృంహితంబులు ఘనాం
గారకగ్రహ కాంతి కన్నులమర
నిలఁ జుట్టువడు తొండముల మించు పూర్వాంగ
మెత్తరంబై పిఱుం దత్తమిల్లఁ
గటము లుత్కటములై నిటలముల్బటువులై
సిబ్బెంపు మొగముల నుబ్బుమీఱ

తే స్వర్ణ కక్ష్యాంకుశప్రాస శరధి శార్ఙ్గ
ఖేట కుథ ఘంటికాద్యలంకృతులఁ జెలువ
మెసఁగు గంభీరవేది భద్రేభశతము
నల్లునకు నిచ్చె గంధర్వ వల్లభుండు.

౯౯

శా ఊర్వీజానికి మామ యిచ్చె శిఖిపిం
ఛోద్భాసివర్ణంబుచే
నర్వాచీనఘనాళి రోహితసహ
స్రాకీర్ణగా మింటఁ బూ
షార్వస్తోమముఁ జిత్రయానముల నూ
టాడించు గాంధర్వగం
ధర్వవ్యూహము దీప్తిచండమణికాం
డస్వర్ణసన్నాహమున్.

98

The gandharva king gave his son-in-law
a hundred regal elephants redolent
of *pŏgaḍa* flowers, their tusks hard as diamond
and colored like honey, their eyes red
like the planet Mars, their trumpeting
frightening yet pleasing to hear, their trunks so long
they folded inward so as not to touch the ground,
the front of their bodies raised high and the back
sloping low, with wide temples and round foreheads
and rose-colored spots on their faces, and hanging
from the golden belts around their waists there were
goads, spears, quivers of arrows, bows, shields,
with lovely blankets round their spine.

99

The father-in-law gave to his son-in-law many fine
gandharva horses
in all the colors of the rainbow that runs straight
through monsoon clouds or the colors in a peacock's tail,
more versatile in their movements than the horses
that carry the sun, girded with saddles of gold
that were studded with precious gems.

౧౦౦

క తళతళని తరణి మెఱుఁగులఁ
దలతల మను మణుల మెఱసి తలఁచినచోటన్
నిలుచు విమానము ఖేచర
కులతిలకుఁడు కూర్మి పెండ్లికొడుకున కొసఁగెన్.

౧౦౧

వ మఱియు రజత మహారజత శయ్యాసనభాజన
డోలాకలాచికాఘటకటాహవీటికాపేటికాది
గృహోపకరణంబులును, మరకత కురువింద
పురుషరత్న పురందరమణి మౌక్తికాది మహారత్న ఘటిత
కటకతులాకోటికంఠికాంగదైకావళీ కాంచికోర్మికాదికలాప
కలాపంబులును, విచిత్ర నేత్ర పేశల కౌశేయ చీనాంశుక
ధట్టంబులం బెట్టినట్టి పెట్టియలును, అమూల్యాగరు
మృగమద సంకుమద కుంకుమ పటీర కర్పూర
హిమాంబుపూరంబులు దట్టుపునుంగునగలుసత్తును
మంచిగందవొడి చాఁ దుదయ భాస్కరంబు లోనుగాఁగల
పరిమళద్రవ్యసంభారపరంపరలును, జవ్వనంపుఁ గ్రొవ్వున
నివ్వటిల్లి మవ్వంపువాతెఱలు విచ్చ నవ్వు నునుసోగ
వెన్నెలలం గలసి పిసాళించు చంచల దృగంచల ప్రభలం
బచారించి, మెఱుంగుఁ జన్నులఁ గన్నెతమ్మిమొగ్గల వన్నె
నటమటించి, పెన్నెఱుల మెఱుంగుఁదుమ్మెదవన్నెఁ
దటమటించి, నెన్నడుముల విన్నువెన్నుదన్ని,
బటువుమిగిలి విటనికాయంబు రాయిడింబడి
పుటపుటనైన కూలంకషచాటువులమాటకారితనంబు
మెఱసి, నాగరికపుఁ బనుల గరగరికల
గళరవచ్ఛలాలాపాచరణంబుల రవణంబుల

100

And one more gift: a chariot that could fly through the sky and stop wherever its rider desired, and that was covered in gems so bright they could order the sun's rays to move out of their way.

101

And still more: household goods like beds and cushions and plates and swings and spittoons and water pots and boxes for betel leaves, all made of silver and gold; bracelets, anklets, neck-rings, armlets, single-string necklaces of pearls, belts, and rings, all inset with emeralds, rubies, diamonds, sapphires, and pearls (to name but a few); boxes packed with colorful saris and Chinese silks; first-class perfumes made from priceless aloe, musk, civet in two varieties, saffron, sandal, camphor, cool rose water, essence of aloe, finely ground sandal powder, black *cādu* for the forehead dot, and the rare Sunrise Scent. And there were also a thousand maidservants in the full flush of youth, bedecked with jewels: when they opened their lips, their smiles mixed with the moonbeams shining from their darting eyes; their breasts were smoother than fresh lotus buds, their black hair darker than bees, their waists leaner than empty space but still strong, their words honed by flirting and punning with men who chased after them. They were capable of uttering the sweet sounds of love, and with double meanings, as they moved gracefully from task to cultivated task. Needless to

మిసమిసలఁ బస గలిగి మేలిమైన కులుకుల
రసికజనంబుల మనంబుల మరులుకొలుపం జాలి
సురుచిరాభరణ భూషితంబగు పరిచారికాసహస్రంబును
గూఁతునకు నరణంబుగా నిచ్చి మఱియును.

౧౦౨

సీ అవనతాంగుష్ఠాగ్ర హర్యనిర్యద్రత్న
ఖని ఘనాంతరిత శృంగాటకములు
మద ముదావహదివ్య మైరేయ ధారేయ
గోత్రభిద్వీటపి నిష్కుటయుతములు
మహిళాకదంబ డింభగ్రాహ్య గృహచర
న్మృగనాభి సౌరభ్య నిర్భరములు
ప్రఖరాఖు నఖర ధారావిదీర్ణోద్గీర్ణ
సౌవర్ణమృత్కీర్ణ జాంగలములు

తే కోక కలహంస ముఖరితాబ్జాకరములు
సిద్ధచారణగంధర్వ సేవితములు
మందరద్రోణిఁ గొన్నిగ్రామములు గూర్మి
తనయ పసుపున కొసఁగె గంధర్వవిభుఁడు.

say, they ran circles around even the most expert lovers. All these were given as bride gifts to the bride.

102

If you merely scratch the earth at the crossroads with your
big toe,
precious stones emerge from the mines underneath.
In the gardens there are wishing trees that yield wine
to make you happy.
Here even women and children collect musk from the
musk deer
roaming outside the fragrant houses.
There's so much gold in the soil just beyond the villages
that even rodents scratching with their sharp nails
find it everywhere.
Lotus ponds echo with the sounds of geese and
cakravākas.
Perfect beings and musicians and messengers from the
skies
come to visit the valley of Mount Mandara, where
the gandharva king gifted his daughter a few villages—
toward the cost of turmeric.

౧౦౩

తే పౌరయాత్రిక సుర సిద్ధ చార ణాహి
యక్ష గంధర్వ సాధ్య విద్యాధరులను
నిజపురంబుల కనిచె నిందీవరాక్షుఁ
డుడుగర లొసంగి విభవంబు గడలుకొనఁగ.

౧౦౪

వ అనిన విని జైమినిమునీంద్రుండు మీఁదటి వృత్తాంతం
బానతీయవలయు నని యడుగుట యును.

౧౦౫

మ అతులక్షాంతిగభీర భీరహితచి
త్తాంభోజ భోజక్షమా
పతివిద్యాపరిపాక పాకరిపుశం
భద్భోగ భోగాశిప
త్రితరస్ఫూర్త్యనుభావ భావభరిత
శ్రీకాంత కాంతారపా
తితకాళింగకులేశ లేశతరవృ
త్తిక్షీణవైరివ్రజా.

103

King Indivaraksha sent off all who had come for the wedding
and were now ready to go home—gods, siddhas, cāraṇas, snakes, yakshas, gandharvas, sādhyas, and vidyādharas—and loaded them down with gifts, to his greater glory.

104

Thus the birds left off speaking, and Jaimini had to ask them to tell him the rest of the story.

105

Listen, great king: Your tolerance is unfathomable.
Your mind knows no fear. You are a mature scholar,
like King Bhoja. You enjoy life, like Indra. You're swift
as the great eagle, and full of force. Lord Vishnu
is always in your thoughts. You drove the Kalinga king
into the jungle. Your enemies stand no chance.

౧౦౬

క నాగాంబాసుత జితకద
నాగత మదనాగ సంగమానూప గృహా
భోగా భోగపురందర
భోగీంద్రశయాన పురుష పూజాప్రవణా.

౧౦౭

మాలిని.

సరభస జయధాటీ చండవేదండకోటీ
కరవమధు హిమానీ కంపితాశావధూటీ
పరమహిత హసంతీభావభాగ్భారితేజః
పరుష దహనకీలా ప్రస్ఫురచ్చక్రవాళా.

106

Son of Nagamba! Elephants you conquered
in battle crowd your stables, soaked with must.
Living in luxury like Indra, you most enjoy
*worshiping the god who sleeps on the great snake.**

107

The elephants you captured on the battlefield
are spraying such heavy mist from their trunks
that space itself would be shivering
but for the flames of your valor that warms
the whole world, like a burning brazier, all the way
up to the towering mountains at the edge of the earth.

---

* Vishnu.

గద్యము.

ఇది శ్రీమదాంధ్ర కవితాపితామహ సర్వతోముఖాంక
పంకజాక్ష పాదాంబుజాధీన మానసేందిందిర
నందవరపుర వంశోత్తంస శరకోపతాపస ప్రసాదాసాదిత
చతుర్విధ కవితామతల్లి కాల్లసాని చొక్కయామాత్యపుత్ర
పెద్దనార్య ప్రణీతంబైన స్వారోచిషమనుసంభవం బను
మహాప్రబంధంబునందుఁ బంచమాశ్వాసము.

The great poem called "The Birth of Svarochisha Manu" was written by Allasani Cokkayamatya's son Peddanarya, known to all as the "Creator God of Telugu Poetry," who comes from a family of Nandavara Brahmans, whose mind hovers like a bee around the lotuslike feet of lotus-eyed Vishnu, and who was blessed by his guru Shathakopa with the ability to compose all four kinds of fine poetry. Chapter 5 ends here.

షష్ఠాశ్వాసము

౧

క శ్రీకృష్ణరాయ మనుజేం
ద్రా కాంతాపంచబాణ నరసింహ ధరి
త్రీకాంతగర్భవార్ధి
రాకాహిమధామ కర్పరదళవిరామా.

౨

వ అవధరింపుము శకుంతంబు లబ్బాదరాయణాంతేవాసి
కిట్లనియె నంత నొక్కనాఁడు.

Chapter 6

1

King Krishnaraya! You're like the love god
to women, the brightest light in the dynasty
of King Narasimha, and death
to your enemies.

2

Listen to how the birds went on speaking to Jaimini,
Vyasa's student.

3

సీ పాండురప్రభఁ గ్రిందువడిన చీఁకటివోలె
జిగి నొప్పు నీలంపు జగతి మెఱసి
యౌన్నత్యమున మ్రింగినట్టి నింగులు గ్రక్కు
కరణి ధూపము గవాక్షముల వెడల
ధారుణీసతి సుగంధద్రవ్యములు దాఁచు
నరలపేటికవోలెఁ బరిమళముల
నెలవు లై చెలువారు నిలువుల విలసిల్లి
కొణిగఁ బారావత కులము వదరఁ

తే బసిఁడినీట లిఖించిన ప్రతిమ లమర
నీఁగ వాలిన నందంద యెలుఁగు లొసఁగు
నట్టి సకినలమంచము లాదిగాఁగ
మెఱయు పరికరముల నొప్పు మేడమీఁద.

4

క రమణునికడ కనుప మనో
రమకున్ మజ్జనము దీర్చి రవరవ కచపిం
ఛమునకుఁ గాలాగురుధూ
పము వెట్టి జవాది నంటు వాపి నిపుణతన్.

3

At that time, in the upper level of the palace,
where the floor studded with blue sapphires
looked like darkness beaten down by white light,
and incense poured from the windows as if the tall
building
had swallowed up the sky and was now spitting it out,
and each level was filled with fragrance as if the whole
palace
were a box with many drawers where the earth goddess
kept her perfumes, and pigeons were cooing in the eaves,
and there were dolls painted with liquid gold and toy birds
on the beds that squeaked if even a fly happened to light
on them,
and other such devices,

4

Manorama's friends prepared her to go to her husband.
First they bathed her and dried her hair, thick as a
peacock's tail,
with incense of black aloe, then they straightened it out
with civet.

౫

సీ చెంగల్వపూదండ సేర్చి పెందుఱుముపై
ఘనసారమున సూసకము ఘటించి
పన్నీటితోఁ గదంబము చేసి మృగనాభిఁ
బూసి కుంకుమ సేసబొట్టు తీర్చి
విశదముక్తాదామ రశనఁ జందురకావి
వలిపపు వలువపై నలవరించి
యఱుత వెన్నెలగాయు హార మొక్కటి పెట్టి
మణుల సొమ్ములు మేన మట్టుపఱిచి

తే కన్నుఁగవ గెల్చి డాకాలఁ గట్టి ననఁగ
ఘల్లుఘల్లునఁ బెండెంబు గండుమీలు
గదల నల్లన నడపించి పొదివి తెచ్చె
నెచ్చెలులపిండు యువతి నా నృపతికడకు.

౬

క తెచ్చుటయుఁ గేళిభవనముఁ
జొచ్చెనొ చొరదో యనంగ సుదతుల నీడం
జొచ్చి పయిఁ గొప్పు దోఁపఁగ
నచ్చేడియ తలుపుదండ నల్లన నిలిచెన్.

౭

క తదనంతరంబ బోటులు
చదురుల నగవులను బ్రొద్దు జరిగినఁ గేళీ
సదనము నొక్కొక పని నెప
మొదవఁగ వెడలుటయుఁ జిత్త మువ్విళ్ళూరన్.

5

They tied bright red flowers in her hair and fixed
with fresh camphor her forehead ornament
running through the part. They mixed musk with rose
water
and sprayed it over her body, and now they added a
forehead dot
made from vermilion and rice and fastened a belt of pearls
around her fine red skirt and another string of pearls
bright as moonlight
around her neck. They decorated her with still more gems,
and then they brought her, walking slowly,
while the images of fish on her left anklet were jingling
as if proud to have conquered all other women's eyes.[1]

6

When they arrived, she stood in the shadow
of her friends at the doorway, as if she had entered
and yet not entered, only the top of her head
showing inside.

7

For a while her friends teased her and made jokes.
Then they left, each making one excuse
or another. As her mind[2] was stirred
in anticipation,

ఆ

సీ దట్టంబు నీ కట్టినట్టి చెంగావికి
బాగు గా దని కేలఁ బయఁట నిమిరె
గోరంటొ గోళ్ళనిక్కువపుఁగెంపో యని
చెయి పట్టి నయమున సెజ్జ సేర్చె
నగరుధూపముచేత నయ్యో తనూవల్లి
సెక సోఁకెనని యెదఁ జెయ్యివెట్టె
మృగనాభికా మకరికలఁ గప్రము మించె
నని మూరుకొనుచుఁ జుంబన మొనర్చె

తే హారమణు లిటు సూపు నా యఱుత నున్న
హారమణులకుఁ గాంతి నీ డౌనొ కావొ
యనుచు నక్కునఁ గదియించు నా నెపమునఁ
గంపమును బొందు సతిమేను గౌఁగిలించె.

౯

వ అట్లు కవియం దమకించి త్రస్తరులఁ గుస్తరింప నింపు
గలిగియు మునుమున్న మనంబునం బొడమి యుండు
నడలప్పుడు తలంపునం బాఱిన సమర్థుండగు నతనిచే
నది తీర్పించుకొనం గలయదియై నవోఢ గావున మాటలం
దేటపడం జెప్ప శంకించి స్త్రీ స్వభావంబునం దొరఁగు
కన్నీరు కంకణక్రేంకృతులు మీఱ గోరఁబాఱ మీటుచు
నూరకయున్నం గనుంగొని యవనిపతి పుంగవుం
డంతరంగంబునం జెంగలించు కౌతుకాంకురంబు
కరఁగుపడ వెఱఁగుపడి యుద్వేగ సమన్వితుండై
సంభ్రమించుచుఁ జెక్కుటద్దంబులు నొక్కి కురులు చక్కం
ద్రోయుచుం 'దోయజాక్షి యక్షయానందసంధాయకం
బగు నిట్టి క్రీడాసమయంబున వగపునకుం గారణంబేమి

8

Svarochi stroked the top of her sash and said:
"This doesn't go well with your red skirt."
He took her hand and said, "Is this from *goraṇṭa* leaf or
the real color of your fingernails?"[3] He pulled her
toward the bed. "Your delicate skin
is parched by aloe smoke," he said,
laying his hand on her heart. "And these little
crocodiles painted on your face—there's too much
camphor in them." As if trying to smell them,
he kissed her. "Let me have a look at your necklace.
Is it as white as the one I'm wearing?" As she trembled,
he brought her close.

9

He was eager to bring her still closer. She was pleased by his loving, teasing words, but she also was mindful of her earlier sadness. She wanted her husband to clear it away, and she believed he could do it. But being a shy new bride, she hesitated to speak openly to him; so, like a woman, she started to cry, flicking away her tears with her fingernails while her bangles jingled. She sat there, saying nothing. He looked at her, and the joy that was surging in his heart melted away. He felt both alarmed and surprised. He held her cheeks, brushing away her loose curls, and asked her, "Why are you sad at a moment when we should be playing, happy and wild? Have I done anything wrong? Did anybody else do anything

నా యెడం గల్ల యేమేనియుం బాటిల్లదుగదా యెవ్వరే
మప్రియంబు గావించి రెఱింగింపు వారిన్దండించెద
నేమి సాధింపవలయుఁ జెప్పు మది వేధ చేసున్న
సాధించెద మదీయంబులగు నర్థజీవితంబులు
భవదధీనంబు లుమ్మలిక యింత యేటి' కనుటయు
నబ్బోటి గ్రేఁటుచు నిట్లనియె.

౧౦

ఉ అక్కట నా యెడన్ మిగుల
నక్కఱ గల్గి చరించు నెచ్చెలుల్
చిక్కి మునీంద్ర శాపహతిఁ
జెందిన దుర్దమరోగబాధలం
బొక్కుచు నున్నవారు వన
భూములఁ దద్దశ మాన్పవేని నా
కెక్కడి సౌఖ్య మన్నఁ దర
శేక్షణఁ జూచి స్వరోచి యిట్లనున్.

౧౧

క పరితాప మింక నేటికి
హరిణాక్షి మదీయ సంచితాయుర్వేద
స్ఫురణమునఁ బరిహరించెద
నరు దనఁగ భవత్సఖీజనామయభరమున్.

to hurt you? Tell me, and I'll punish them. Tell me if there's something you want. I'll get it for you, even if it's in the hands of God himself. My life, everything I have—they're yours. Why are you crying?" She cleared her throat and said:

10

"My best friends, who dearly care for me,
are suffering an incurable disease
because a sage cursed them. They're still
in the wilderness with no one
to help them. If you can't cure them,
how can I be happy?" Svarochi looked at her and said:

11

"There's no need to worry, my girl with lovely eyes.
I know the cure. I'm trained
in medicine. I'll heal your friends.
You'll be surprised.

౧౨

క నా వెనుక రమ్ము నీ సఖు
లే వనమున నున్నవార లిపుడ చికిత్సం
గావింతు ననుచు రయమున
నా వనితఁయు దాను నచటి కరిగి యొకయెడన్.

౧౩

ఉ ఆ రజనీశబింబ రుచి
రాస్యలఁ గాంచి తదామయవ్యథా
భారము మాన్పఁగాఁ దమి నృ
పాలుఁడు తత్కలధౌతగోత్రకాం
తారపదంబునం దుపచి
తం బగు మందును దత్క్రియోచితా
హారము నెమ్మి నిచ్చుచు న
నామయధన్యలఁ జేసె వన్నెగాన్.

౧౪

శా ఆ దివ్యౌషధరాజిచేఁ దమమహా
వ్యాధివ్యథల్‌దీఱినన్
మోదంబంది లతాంగు లంబుజకులం
బున్ నవ్వుకందోయితో
సౌదామిన్యభిరామ దేహరుచితో
సంపూర్ణచంద్రానన
శ్రీదర్పోన్నతితోఁ జెలంగి సురనా
రీసూనుఁ గీర్తించుచున్.

12

Show me where they are.
I'll start the cure right now."
He and his bride hurried off
to the wilderness, where

13

he saw the young beauties and quickly,
eager to heal them, looked for the herbs
that grow on that Silver Mountain.
He gave them food to go with that medicine
and cared for them, gradually freeing them
from their sickness.

14

When the powerful herbs had vanquished
the agony of illness, the young girls brightened up,
their eyes shining like a whole pond
of lotus flowers, their skin luminous as lightning,
their faces proud as the moon. They sang his praises
in voices flooded with joy.

౧౫

క మా కుపకార మొనర్చితి
నీకుం బ్రతిసేయ నెట్లు నేరుతు మైనన్
లోకోత్తర మా వలనను
జేకొనుకార్యములుఁ గలవు చెప్పెద మెలమిన్.

౧౬

క మును మాదగు వృత్తాంతము
వినిపింపఁగ వలయు నీకు విశ్రుతముగ భూ
వినుత విను మనుచు నం దొక
వనజేక్షణ పలికె మధుర వాగ్జితశుకియై.

౧౭

తే అనఘ మందార విద్యాధరాత్మభవను
నను విభావసి యండ్రు గంధర్వవరులు
తెలిసియుండుదు నిమ్మహీతలమునందుఁ
బరఁగు మృగపక్షిజాతుల భాషలెల్ల.

౧౮

క అమ్మేటివిద్య నాచే
నిమ్ముగ నంతయు నెఱింగి నృప నన్ను వివా
హమ్ముగు మనవుడు రెండవ
కొమ్మ మదిం బ్రేమ గడలుకొన నిట్లనియెన్.

15

"You have saved us. How can we repay
our debt? But still, there may be things
we can do for you, you marvelous young man.
We'll explain.

16

First we should tell you who we are.
Listen." Now one girl began speaking,
her voice sweeter than any parrot's.

17

"I'm the daughter of the vidyadhara called
Mandara. The gandharvas call me Vibhavasi.
I happen to know the languages of all beasts
and birds on this earth.

18

I'll teach you all those languages.
Marry me, my prince." Now the second girl
took over, her heart in flood
with love.

౧౯

ఆ పారుఁ డనఁగఁ బరఁగు బ్రహ్మర్షి మా తండ్రి
యతఁడు విద్య లెల్ల నభ్యసించి
తపము నిచ్చఁ జేయఁ దలపోసి కీరభ్యం
గాలిరమ్యమైన యాశ్రమమున.

౨౦

మ ఫలమూలచ్ఛదనాంబు భుక్తిఁ బవనా
భ్యాసక్రియాయుక్తి ని
ర్దళితాంతర్గత శాత్రవప్రకర జా
గ్రద్గర్వసర్వస్వుఁడై
చలికిన్ వానకు నెండకున్ మన మను
త్సాహంబు గానీక కం
దళితానందమునన్ ముకుందచరణ
ధ్యానావధానంబునన్.

౨౧

క అంగుష్ఠము నిల మోపి ప
తంగునిపైఁ జూపు సాఁచి ధగధగ లర్చి
స్తుంగత నింగులు నాకెడు
నింగలములు నాల్గుదెసల నిడుకొని కడఁకన్.

19

"My father is a supreme sage named Para.
He's studied everything that is there
to learn. He decided to take on
a burning penance in a hermitage
humming with parrots and bees.

20

He lived on fruit, roots, leaves, and water.
He controlled his breath. He conquered
all the enemies he felt inside, including pride.
He never wavered, even in the cold,
or rain, or burning heat. He kept his mind
focused, with ever-increasing joy,
on Vishnu's feet.

21

He stood on his big toe and kept his eyes
fixed on the sun, with fires blazing
on all four sides, their flames reaching
up to the sky.

౨౨

క సుర గరుడ యక్ష రాక్షస
నర కిన్నర సిద్ధ సాధ్య నాగోత్కర మి
ట్లరు దనఁగఁ దపమొనర్చెం
బురుహూతుఁడు దాననాత్మఁ బొడమిన భీతిన్.

౨౩

క తనయొద్దఁ బుంజికస్థల
యను నచ్చర లేమ యున్న నమ్మునికడకుం
జనుమని యనిపినఁ బతి శా
సనమున వని కేఁగుదెంచె సంభ్రమలీలన్.

౨౪

చ చిలుకలు ముద్దుఁబల్కులకుఁ
జేరఁగ రా నెఱివేణికాంతికిన్
మలయుచుఁ బై పయిన్ మధుప
మాలిక వాయక సంచరింపఁగా
నలస విలాసయానమున
నమ్మునిపాలికి వచ్చె వేల్పుఁదొ
య్యలి ననుసానఁ బట్టిన య
నంగుని మోహనబాణమో యనన్.

౨౫

వ ఆ సమయంబున.

22

Everyone—gods, antigods, *garuḍas, yakshas,*
kinnaras, siddhas, sādhyas, nāgas, and humans—
said his penance was simply impossible.
Indra began to worry.

23

He ordered a fine apsaras girl named
Punjikasthala to go to that sage. So off she went,
in a flurry.

24

Parrots followed her when they heard her voice.
Bees, drawn by her dark hair, hovered around her
like a garland. Walking with ravishing languor,
she arrived like an arrow from the love god,
specially sharpened for this mission.

25

Then

౨౬

చ అనువగు సుళ్ళ నొప్పు మల
యానిలవాహము నెక్కి తేంట్ల న
ల్లిన నిడువాగెఁ బూని లవ
లీ నవవల్లిక లెమ్మొసొమ్ములై
పనుపడఁ జెట్లు వట్టి మను
ప్రాఁతదళమ్ములతోడఁ దోలె నా
మనిదొర మంచురాజు మడి
మంచగఁ గోయిలగంట మ్రోయఁగన్.

౨౭

సీ సొన దేఱి పొటమరించి నెఱెవాసినయట్టి
యాకురాలుపు గండ్లయందుఁ దొఱఁగి
యతిబాలకీరచ్ఛదాంకురాకృతిఁ బొల్చి
కరవీర కోరక గతిఁ గ్రమమున
నరుణంపు మొగ్గలై యరవిచ్చి పికిలియాఁ
కలదండలట్లు గుంపు లయి పిదప
రేఖ లేర్పడఁగ వర్ధిలి వెడల్పయి రెమ్మ
పసరువాఱుచు నిక్కఁ బసరు కప్పు

తే పూఁటపూఁటకు నెక్కఁ గప్పునకుఁ దగిన
మెఱుఁగు నానాఁటికిని మీఁద గిఱిగొనంగ
సోగయై యాకు వాలంగ జొంప మగుచుఁ
జిగురు దళుకొత్తెఁ దరులతా శ్రేణులందు.

26

Spring arrived like a king, riding
the south wind like a horse with auspicious
slight ringlets. In his hand he held long reins
woven from bees, and he wore ornaments
of blossoming vines. He drove off his enemy,
winter, together with the old leaves lingering
on the trees as cuckoos sounded
the clarion call of victory.

27

Wherever a dry leaf falls, in the little hollow
it leaves behind, a drop of sap appears,
hardens, and then falls off. Then,
a tiny bud emerges, light green like a baby
parrot's wing. Slowly it opens just a little,
reddish like the buds of the *karavīra* tree.
Soon there are many of them, like garlands
woven from the red down of the bulbul,
and as they grow and widen, veins develop,
and the stems turn green and stand up.
Gradually the shades of green thicken
and a sheen appears, brighter day by day,
until there are leaves hanging down—
a whole crowd, beautiful to the eyes.
It happened then, on every tree and vine.

౨౮

క హిందోళంబున బాడిరి
బృందారకసతులు విరహి బృందార్తిగ ద్రేగ
చెం దేటులు వాసంతిక
విందున బికశిశువు దాది వెడలం దోలెన్.

౨౯

సీ చలిగాలి బొండుమల్లెల పరాగము రేచి
నిబిడంబు సేసె వెన్నెలరసంబు
వెన్నెలరస ముబ్బి వెడలించె దీర్ఘికా
మంద సౌగంధిక మధునదంబు
మధునదం బెగబోసె మాకందమాలికా
క్రీడానుషంగి భృంగీరవంబు
భృంగీరవం బహంకృతి దీగె సాగించె
బ్రోషితభర్తృకా రోదనముల

తే విపినవీథుల వీతెంచె గుపిత మదన
సమదభుజనత సుమధనుష్టాంకృతములు
సరస మధుపాన నిధువనోత్సవవిలీన
యువతి యువకోటి కోరికల్ చివురు లొత్త.

28

The godly women were singing Hindola raga,
an agony for separated lovers. Bees drank
their fill of honey from the *vāsantika* vines.
Crow mothers drove the baby cuckoos
from the nest.[4]

29

White-jasmine pollen carried by a cool wind
thickened the moonlight,
and the moonlight, in turn, released
rivers of honey from red lotuses
blooming in the pools, and the rivers
of honey heightened the music of bees
playing on the mango trees, and the heedless
bee music doubled the wailing of women
whose husbands were far away. All over
the forest you could hear the fierce twanging
of the love god's bow fanning the flames at wild parties
of young men and women, drinking and making love.[5]

30

క అత్తఱి మురిపపునడఁ జెలి
కత్తియగమి గొలువ మృదుల కలభాషలఁ ద
ళ్కొత్తెడు వెడనగవులతోఁ
జిత్తభవుం డార్వ ననలు చిదుము నెపమునన్.

31

చ అలకని జీబులోఁ గుసుమ
మద్దినపావడ దోఁపఁ గొప్పు చెం
గలువలవల్పుఁ జన్నుఁగవ
కస్తురితావియుఁ ద్రస్తరింప నం
దెలరొద మీఱఁ బెన్నిధిగ
తిన్ వ్రతికిం బొడకట్టె వేల్పుఁదొ
య్యలి చిఱుసానఁ బట్టిన య
నంగుని మోహనబాణమో యనన్.

32

తే అత్తెఱంగున నదిరిపా టారజంపు
వన్నెఁ బొడకట్టి తాఁ బాడు సన్నరవళి
పాట లళిఝుంకృతిశ్రుతిఁ బాదుకొనఁగఁ
జూడకయ చూచు చూపుతో సుడియుటయును.

30

At that time Punjikasthala came with a group
of her friends, all of them sweet-spoken,
smiling seductively, alluring as they moved,
on the pretext of picking flowers—and the love god
was ready and waiting.

31

She was wearing a red skirt that showed through
her transparent sash, and red lotuses
in her hair and the musk on her breasts were
casting fragrance, and her anklets were jingling.
The sage saw her—like a gift of the gods.
She was an arrow sharpened on a whetstone
by the love god.

32

He saw her in all her beauty.
The gentle song she was singing melted into
the humming of the bees as she looked
without quite looking at the sage.

33

చ తలకొని దాని తమ్ములపుఁ
దావియు మోవియుఁ గౌను మేను న
గ్గలపుమెఱుంగు లీను తెలి
గన్నులుఁ జన్నులు భృంగమాలిక
న్నెలిచిన యారుతీరుఁ దగు
నెన్నడలుం దొడలున్ వివేకముం
గలఁపఁగఁ గాంచి పంచశర
కాండ విఖండిత ధైర్యసారుఁడై.

34

క మేను గరుపాఱఁ దమి న
మ్మౌని జపముఁ దపముఁ దన్ను మఱచి యనంగ
గ్లానిఁ బడి కదిసి వడఁకుచు
హీనస్వర మెసఁగఁ బ్రోవవే నన్ననుచున్.

35

తే చెయ్యి పట్టినమాత్రాన శిరసు వంచి
యవశచందానఁ బైవ్రాలు నవ్వధూటిఁ
బర్ణశాలాంతరముఁ జేర్చి బ్రాహ్మణుండు
కెరలు కోర్కులఁ గందర్పకేళిఁ దేలె.

33

The fragrance wafting from her mouth,
the shape of her lips, her waist, her whole body,
the light flashing from her eyes, her breasts,
the line of hair down below, darker
than any bees, her way of moving, her thighs—
all these shook his composure. Desire
breached his defenses.

34

His body bristled. He forgot
his penance, his prayers,
and himself. Tortured
by love, and trembling, in a faint voice
he begged her: 'Help me.'

35

The moment he took her hand in his,
she bent her head and fell into his arms,
giving herself to him. The Brahman
took her into his hut of leaves and made love
to her in rising waves of desire.

3౬

క తప మంతయుఁ బొలివోవఁగ
నపు డన్నియు నుజ్జగించి యయ్యంగనతోఁ
దపసి మనోజక్రీడా
విపులైశ్వర్యంబు లనుభవించుచు నుండెన్.

3౭

క ఈ రీతిఁ గొంతకాలం
బారామ మహా మహీధరారణ్యములం
దా రామ వలలఁ దగిలి వి
హారము సలుపంగ గర్భమై తఱి యగుడున్.

3౮

క అంత ననుఁగాంచి యది విపి
నాంతరమునఁ బాఱివైచి యరిగెఁ గృపార్ద్ర
స్వాంతుఁ డగు సంయమీంద్రుఁడుఁ
జింతింపకపోయె నేమి చెప్పుదు నధిపా.

36

His penance was left in ruins. He gave
everything up and lived only for the luxury
of loving that woman.

37

Caught in the snare of love, he played with her
in groves and hills and forests. After some time
she became pregnant. When it was time for her delivery—

38

she gave birth to me, cast me
into the depths of the forest, and went away.
As for him—though he was a kind man at heart—
he didn't give me a thought. What more can
I say, my king?

౩౯

వ అట్లు వైచి చనుటయు నాఁకటం గటకటం
బడుచుండి తీండ్రించు శశిమండలంబున వెడలు
శిశిరకిరణప్రణాళికామిళదమృతరసగ్రాసంబునం జేసి
కొన్ని పూఁటలం బుటపుటనైన నన్నుం గనుంగొని
మునీంద్రుండు ప్రియం బంది నిజాశ్రమంబునకుం గొని
చని శశికళాసంవర్ధిత నగుటంజేసి నాకుం గళావతి యను
నామం బిడి పెనుచుండ నేనును జనక సేవాపరతం
బ్రవర్తిల్లు చుండునంత.౨

౪౦

క ఎవ్వారు చూచినఁ జూపుల
చివ్వకుఁ బద నడఁగి నడచు సిగ్గున నొఱపై
రవ్వకు మొదలగు పాపపు
జవ్వన మెదిరించె జిగి యెసఁగ నా మేనన్.

౪౧

శా ఆ వేళం బొడగాంచి ఖేచరుఁ డొకం
డాసక్తి దేవాపి సం
జ్ఞావంతుండు సబాంధవుం డగుచు ని
శ్శంకన్ ననున్ వేఁడువాఁ
డై వాచంయముఁ డగ్ని కార్యనిరతుం
డై యున్నచోఁ బర్ణశా
లావాసంబున కేఁగుదెంచి నిజభా
వాకాంక్ష సూచించినన్.

39

After they had left, I lay there crying. I survived by swallowing cool, life-giving moonbeams. After a few days, I grew healthy. My father found me and felt a twinge, and took me to his hermitage. He called me Kalavati, Moon Girl, because I was nurtured on moonbeams. He raised me, and I grew up, devoted to my father.[6]

40

I grew into a woman. When men would look at me,
I'd feel shy and try to cover my body—and that only
made me more attractive. I hated being beautiful,
but it was all over me.

41

Then a gandharva named Devapi saw me
and wanted me. Together with his relatives
he went to my father's hut when he was busy
at his fire rituals and boldly expressed his wish.

౪౨

సీ శిఖిపించదళపరిష్కృతములై సేమంతి
విరుల తీరగు శిరో వేష్టనములు
నెఱగంటిచూడ్కిఁ దాయెతుల బాహులు వంచి
నారాజు లల్లార్చు నారజములుఁ
గాదంబరీ గంధగర్భంబులై వల్చు
ఘనసారమిళదాస్య గంధములును
దరహాసములఁ దోఁచు తాంబూల సేవాంధ
కారితాధర రద క్షతుల యొఱపుఁ

తే జిటులుగందంపుఁ బూఁతలు జిహ్వికలకు
ననుపు నెఱివాది బంటు పంతపుఁ బదరులు
ఘన మగు జుగుప్స వెనుప నజ్ఞనముఁ జూచి
ఋషి మనంబునఁ గడు నసహ్యించుకొనుచు.

౪౩

శా ఆహా ధన్యుఁడ నైతి మద్విమలవం
శాచార విద్యా తప
శ్శ్రీహోమాదులు నేఁడుగా తుది ఫలిం
చెన్ నాగవాసంబు మ
ద్దేహక్షోణికి బిడ్డ వేఁడుటకు నే
తేఁ గాంచుటన్ బ్రాహ్మ్యా మిం
కోహో చాలుఁ బొకాలిపోయెదరొ పో
రో నోటి క్రొవ్వేటికిన్.

42

They were all wearing headdresses like chrysanthemums
and lined with peacock feathers, and when they moved
their arms flashing with amulets, the swords
tied to their waists reflected the redness
of their drunken eyes. From their mouths came
a strong smell of liquor mixed with camphor, and the bite
marks on their lower lips that were hidden by constant
chewing of betel showed through whenever they laughed.
There were streaks of dry sandal paste all over their
bodies,
and proud boasts of valor came flowing from their
tongues.
All this produced in my father a deep disgust. The sage
simply hated them.

43

'Finally, I got lucky. Today my family's pure tradition
of learning, prayer, and fire rituals has borne fruit.
I see a family of whores has come to my house
to ask for my daughter's hand. Enough of being
a Brahman. Get out of here! Stop blabbering.

౪౪

క మీ తరమువార లేతఱి
నేతరితనమునఁ దపస్వి గృహకన్యకలన్
వీతభయవృత్తి వేఁడిరొ
కో తముఁ దర్కింప కౌర క్రొవ్వు లటంచున్.

౪౫

క వసుధేశ ముక్కు డుస్సిన
పసరము క్రియఁ గెరలి తిట్టెఁ బక్కున ఋషి వా
రుసురు మని వెడలిపోయిరి
ముసలి గదా పుట్టినిల్లు ముఖ్యోష్ణతకున్.

౪౬

వ అట్టి యెడం దన మనోరథంబు విఫలం బగుటకుఁ
గ్రోధాంధుండై నన్నభిలషించు గంధర్వుం డిట్లనియె.

44

Has anyone in your family, in any generation,
ever had the guts to ask
for a Brahman girl? You're swollen
with pride.'

45

Then, oh my king, the sage, angry as a bull
when the halter through its nose is let loose,
cursed them again and again. They left,
deeply humiliated. That's how old men are.
Only their tongues have any strength.

46

His desire blocked in this way, the gandharva who wanted
me went blind with anger and said:

౪౭

శా నీ వైశిష్ట్యము తిట్టులన్ మెఱయునే
నీకంటె నేఁ దక్కువే
యీవే కన్యక నీవు గాక మఱి మ
ద్వ్యాత్తాన్వయాచారముల్
నీవా పేర్కొనుపాటివాఁడ విలఁ గా
నీ నిల్తుగా కేమి పో
పో విప్రాధమ నిన్నుఁ బోల నిఁక న
ల్పుల్‌లేరు దంభవ్రతా.

౪౮

తే అనుచుఁ బగచాటి పోయి నాఁడర్ధరాత్ర
సమయమున శస్త్రనిహతి మజ్జనకుఁ జంపె
నట్ల యగుఁ గాక పుడమిఁ గామాంధచిత్తుఁ
డెవ్వరి వధింపఁ డెటు సేయఁ డేమి గాఁడు.

౪౯

తే అపుడు మెడఁగోయ ముని రోఁజు టాలకించి
మేలుకొని దివ్వె యిడి సంభ్రమించి యేడ్చు
నన్నుఁ బొదివిరి పొరుగిండ్ల నున్న తపసు
లా దురాచారుఁడును బాఱె నటకు మునుప.

47

'The language you've used shows your status.
Am I inferior to you in any way? You don't want
to give me your daughter. Fine. But why insult
my family and our ways? I'll see the end of you.
Go to hell, you stupid Brahman. There's nothing worse
than a phony sage.'

48

He made no secret of his hatred, and that very night
he killed my father with a knife. That's how it is.
A man blinded by lust will do anything, will kill
anyone, will stoop to any level.

49

I heard my father gasping for breath; his neck
was cut. I lit a lamp. I was shaken. I began to cry. Sages
who were nearby embraced me and comforted me.
The killer ran away.

౫౦

వ అంతం దెలతెల వేగుటయుఁ బ్రభాతసమయంబున.

౫౧

క ధారాళక్షతజోక్షిత
ఘోర జరాధవళితోరుకూర్చముగఁ గరా
చూరిని మెడ దెగియుట జా
గారంబునఁ బడిన మూఁడుగాళ్ళ ముసలికిన్.

౫౨

ఆ అగ్ని యిచ్చి యకట యాబాల్యముగ నన్నుఁ
బెనిచెఁ దల్లి వైచి చనిన పిదపఁ
దానె తల్లిమాఱునై నెమ్మి నట్టి మ
జ్జనకుఁ డీల్గె నేటి మనికి యనుచు.

౫౩

క వందురి పగలన్ దేహము
పొం దెడలఁగఁ జూచు నన్నుఁ బొడగని దివిఁ దా
నెందుల కేఁగుచునో గిరి
నందన దిగి వచ్చి కరుణ నా కిట్లనియెన్.

50–51

Blood surging from his neck and soaking his white beard,
that old man fell dead right there, in the forest hut.
When morning came,

52

I cremated him and mourned him:
'After my real mother deserted me
when I was a baby, he took care of me
like a loving mother. That father of mine is dead.
Why should I go on living?'

53

In my grief, I was about to kill myself.
Just then Parvati, who was going somewhere
in the sky, saw me and came down. She spoke
to me in kindness.

౫౪

మ అతిసౌందర్యనిశాంత మీతను వల
భ్యం బిట్లు శోకాతురా
న్విత వై దీనిఁ దొఱంగఁగాఁ దగునె త
న్వీ చాలు నీసాహసం
బతిలోకుండు స్వరోచి నీకుఁ బతి యౌ
నారాజుఁ జేపట్టి య
ప్రతిమశ్రీవిభవంబుఁ గాంచెదవు నా
పల్కొండుగా నేర్చునే.

౫౫

క వినుమదియుఁ గాక పద్మిని
యనఁ బరఁగిన విద్య నేఁ బ్రియంబున నిత్తుం
గొను నీవు తత్ప్రసాదం
బున నీకు నభీష్టసౌఖ్యములు సిద్ధించున్.

౫౬

వ అని రహస్యంబుగా నవ్విద్య నాకు నుపదేశించి
ముక్కంటివాల్గంటి మింటిచొప్పునం జనియె నేనును
దద్వచనామృతాస్వాదనంబ యూఁతగాఁ బ్రాణంబులు
వట్టుకొని యున్నదాన నా స్వరోచి నీవ కాఁ దలంచెద
వంచనాలాపంబు లుడిగి య ప్పద్మినీ విద్యారత్నంబుతోఁ
గూడ నన్నుఁ బరిగ్రహింపు మనిన నంగీకరించి య
మ్మహీవిభుండు.

54

'You have a body of extreme beauty
like no one else. Do you want to throw it away
in your sorrow? Stop this desperate act.
Handsome Svarochi, a man out of this world,
will be your husband. In his company
you'll find unparalleled happiness.
My word never fails.

55

One thing more. I'll teach you a mantra
called Padmini—and with that
you'll get any pleasure you may want.'

56

Shiva's wife secretly instructed me in that mantra and flew
away. I kept myself alive by remembering her sweet words.
You must be that Svarochi. Let's not waste time talking. Take
me along with my Padmini."

౫౭

క ఏకాగ్రత నవ్విద్యలు
గైకొని పుణ్యాహపూర్వకంబుగ గుణర
త్నాకరుఁ డయ్యిద్దఱి న
స్తోకోన్నతిఁ బెండ్లియయ్యె సుముహూర్తమునన్.

౫౮

ఉ ఆ సమయంబునన్ మొరసె
నభ్రపథంబున దేవదుందుభుల్
సేసలు చల్లి రచ్చరలు
సిద్ధనికాయము చేరి సన్నుతుల్
సేసెఁ బ్రసూనవృష్టి గురి
సెన్ జనరంజనకారివాసనో
ల్లాసములై చెలంగె శుభ
లక్షణ దక్షిణగంధవాహముల్.

౫౯

క ఈ విధమున నుద్వాహం
బై వేలుపువెలఁదిపట్టి యంచితమతి న
ప్పావుంబోఁడులు మూవుర
తో వివిధ విహారసంగతులఁ దత్పరుఁడై.

57

The king agreed. He focused his mind and learned
what the girls had to teach him. Then, at a good
moment, he married them both to the sound
of chants declaring a good day.

58

Gods celebrated in the sky, beating drums.
Their women sprinkled rice for good luck.
Siddhas sang choruses of praise. Flowers
rained down. A fragrant breeze blew
from the south, bringing joy.

59

Varuthini's son, married to all three women,
spent his time playing inventive games.

౬౦

సీ గంగాతరంగిణీ రంగత్తరంగ శీ
కర శీత సైకతోత్కరములందు
మందార మాకంద మకరంద తుందిలేం
దిందిరానందకృన్నందనములఁ
గాంత నిశాకాంతకాంతవితర్దికా
క్రాంత భూభృద్బృంద కందరముల
మస్సృణ బిసాహార మాంసల హంసికా
సంసదాసార కాసార తటుల఼

తే దమక తమక ప్రియుం డని తమక మెస఼గ఼
బడ఼తు లుప్పొంగ఼ గ్రీడించె఼ బద్మినీ ప్ర
భావ ఘటితాన్నపానభూషావిశేష
మాల్యవస్త్రానులేపసామగ్రి఼ జెంది.

౬౧

మ అరవిందాక్షులు఼ దాను నిట్లభిమత
వ్యాపారముల్‌సల్పుచున్
ధరణీశుం డొకచోట఼ గాంచె లఘు శీ
తస్వచ్ఛ వాఃపూరమున్
వర కీరవ్రజ చంచుపాటిత తట
వ్యాకీర్ణ మందార కే
సర మాకంద వినిస్సరత్ఫల రసా
సారంబు఼ గాసారమున్.

60

On beaches cooled by spray from the waves
of the Ganges and in pleasure groves where nectar
of mango and *mandāra* drove the bees mad with delight
and on moonstone beds in mountain caves and on the
shores
of lakes thick with geese grown fat on lotus stems
he made love to them, and each of the women was sure
that he loved her most. The Padmini provided everything
they needed—food, drink, garlands, clothes, jewels,
and perfumes.

61

While he and his beautiful wives were enjoying
themselves,
the king noticed a pool of cool, limpid water with
mandāra, kesara, and mango trees on its banks. Parrots
were pecking at the fruits, and sap was flowing
into the water and making it sweet.[7]

౬౨

క కని తత్తటస్థలంబున
ననుమతి విహరించె సవిధ హరిహయవర నం
దన నందన హరిచందన
వన పవనార్భక వినోద వశగతుఁ డగుచున్.

౬౩

ఉ అందొక యంచలేమ గహ
నానిల సంచలదూర్మి మాలికా
మంద విహార సౌఖ్యమున
మత్తిలి దవ్వుల నున్న చక్రవా
కిం దగఁ జేరఁ బిల్చి పరి
కించితె యెంతతపం బొనర్చి రీ
యిందునిభాస్యలుం బతియు
నేకమతిం గవగూడి యుండఁగాన్.

౬౪

క మెలఁతకుఁ బతిపై నెనసు
మెలఁతుకపైఁ బతికి నైన మేలగు బెందుం
గలయది మెలఁతకుఁ బతికిన్
వలపు సమం బగుట జన్మవాసన చెలియా.

62

He went on playing there as he pleased, losing himself
in the sweet breeze blowing through the sandalwood
trees nearby, in a garden that was like an offshoot
of Indra's garden in the sky.

63

A goose in that lake, a little drunk from happiness
as she rode the waves touched by the breeze
from the garden, hailed a ruddy goose
in the distance and said to her: "Can you see?
How lucky are these beautiful women
and their husband! They're of one mind.

64

Normally you see that a woman likes her husband
more than he likes her, or the man loves his wife
more than she loves him. If man and wife love
each other equally, it's a matter of luck
from a former life.

౬౫

ఉ కావున వీరియందు నధి
కం బగు కూరిమి గల్గియుండు నీ
భూవలయాధినాథునకుఁ
బొల్పుగ నీవిభునందు నగ్గలం
బీ వనజాయతాక్షులకు
నిచ్చఁ బ్రియం బది గానఁ బూవునుం
దావియుఁ బోలెఁ జాలఁ బ్రమ
దం బొనరించిరి నాకు నెచ్చెలీ.

౬౬

వ అని పలుకు నమ్మరాళలోలనయన పలుకు లాలంబుచేసి
చక్రవాకి యిట్లనియె.

౬౭

చ ముదమున నిమ్మహీశుఁ డొక
ముద్దియ చూడఁగ నొక్కకాంతతో
సదమదమై కడంగి రతి
సల్పుట తెల్లమిగా నెఱింగియున్
మది వివరించి రోయ కభి
మానము దక్కిన వీరి కూరుముల్
వదలక పెద్ద సేసెదవు
వందిగతిం దగ వీ విచారముల్.

65

This king loves his wives intensely, and they,
in turn, love him just as much. They're united
like a flower with its fragrance, and this
makes me happy, my friend."

66

The ruddy goose dismissed her words and said:

67

"You've seen with your own eyes how this king
makes love to one woman while the others
are watching. Aren't you disgusted?
You call that love? And then you praise them
like a court poet. It's not right.

౬౮

చ పలువురయందు నొక్కనికి
బ్రాఁతియు నొక్కనియందుఁ జూడ న
గ్గల మగు ప్రేమ పల్వారకుఁ
గల్గుట యద్భుత మట్లుగాన యి
వ్వేలఁదులయందుఁ గూర్మి పస
వీనికి నేమియు లేదు వీనియం
దలవడఁ గల్గదీ జలరు
హాక్షులకుం బ్రియ మెవ్విధంబునన్.

౬౯

క మనుజేశుఁడు కొలిచిన పరి
జనములతో నిష్టగోష్ఠి సలిపెడిచో నె
ట్లనురాగ మట్ల కూరిమి
వనితలు పెక్కండ్రయం దవశ్యము పతికిన్.

౭౦

క ఈ నెలఁత లీమహీశు న
హీనగతిం దగిలిరేని నితఁ డొక లేమం
దా నెలమిఁ గూడునెడ నే
మానిని ప్రాణేశుమీఁది మమత మెలంగున్.

68

It's impossible for one man to love many women
or for many women to love one man. There's no
real love here. He does not love them, and there's no way
they could love him.

69

Kings always play games
with their servant girls, and you can be sure
that's the kind of love they show
their many wives.

70

Let's say these women are deeply in love
with this king. But how could any woman
keep that feeling alive if she knew
that her man was making love to another?

22

క కావున దాసీనికరము
కైవసమై సంచరించు క్రమమున విద్యా
ప్రావీణ్యావైభవోన్నతి
చే వచ్చిన వారి వీరఁ జెప్పకు మింకన్.

23

ఆ తగులు నెవ్వఁడొక్క తరుణికి నొకనికి
మెలఁత వలచు నదియ మే లనంగ
వచ్చుఁ గాని పెక్కు వనితలపైఁ గూర్మి
గలుగు ననుట బొంకు గాదె తరుణీ.

23

చ పలుకులు వేయు నేమిటికి
భాగ్య సమన్విత నేన మద్విభుం
డిలఁ గలధన్యుఁడంచు నెలుఁ
గెత్తి వరూథినిపట్టి ముందటం
బలుకు రథాంగమానవతి
పల్కు లతం డిల జంతుమండలీ
విలస దశేషభాషలఁ బ్ర
వీణుఁడు గాన యెఱింగి సిగ్గునన్.

71

These women were drawn to him
by his skills, his wealth, and his power.
They obey his commands
like servant girls. Don't say more about them.

72

If a man is attached to one woman,
and a woman loves one man,
that, one can say, is a good thing.
But a man loving more than one woman
is a lie.

73

Why so many words? I'm the luckiest woman
in the world. And my husband is the luckiest man."
That's what the ruddy goose said in a loud voice
while Varuthini's son was listening. He happened
to know the languages of all birds and beasts,
so he understood and was ashamed.

౭౪

క తలవాంచి యుస్సురని మదిఁ
దలపోయుచు మానరాని తమకంబున నా
నెలఁతలతో నూఁజేఁడులు
విలసితగతి సౌఖ్య మనుభవించుచు నెలమిన్.

౭౫

శా కాంచెన్ భూవిభుఁ డొక్కనాఁడు కనకా
ఖర్వప్రభామంజులా
స్యాంచన్ మేచకరత్నవిభ్రమ సనా
థానూన దృగ్రోచులన్
మించుం బ్రాయపు లేటిపిండు తనుఁ గూ
ర్మిం జుట్టిరాఁ దద్వనో
దంచద్భూమిఁ జరించు నొక్కహరిణో
త్తంసంబు నింపారఁగాన్.

౭౬

క కని సతులకుఁ జూపెడు తఱి
ఘనముగఁ దమచెవుల వాలుఁ గన్నులు సోలన్
మొనసెలవి యెత్తి ప్రియునా
ననమున్ మూర్కొనుచు నల్లు నాకెడువేళన్.

74

He bent his head low, sighing,
thinking about things. But since he couldn't
give up his desire for those women, he went on
making love to them for a hundred years more.

75

Then one day he saw a stag surrounded by deer,
their faces shining like gold and their eyes
dark as blue sapphire. They were moving
through that wilderness.

76

The eyes of the does reached all the way
to their ears. They were sniffing
the stag's face, lifting the edges of their lips
and licking his neck. Svarochi wanted to show them
to his wives.

౭౭

శా హుంకారం బొనరించి వే తలఁగుఁ డో
హో నేను స్వారోచినే
పంకేజాక్షులతోడ నెల్లపుడు ద
ర్పస్ఫూర్తిఁ గ్రీడింప ల
జ్జాంకూరం బడఁగించినారు తలపో
యన్ నాకు రోఁతయ్యె మీ
రింకం బోయి వరింపుఁ డొక్కరుని భో
గేచ్ఛన్ నివారించితిన్.

౭౮

చ బరువన కింతులం దనకుఁ
బల్వార గూర్చుట భోగవాంఛఁ గా
కరయఁగ నొండు గాదు ధన
మన్నధ్రువంబుగ నంగనాజనో
త్కరసముపార్జితం బటులు
గావున వీనికి లే దిహంబునుం
బరమును నన్ను నట్ల పఱు
పం బనిలే దిది చెప్ప నేటికిన్.

౭౯

క వీని విధంబున వనితా
ధీనుఁడ నై పెంపు దక్కి తిరుగుచు నుండం
గా నే వెఱ్ఱినె తమకము
మాని చనుం డన్న నవియు మసలక చనియెన్.

77

Suddenly the stag grunted and said to the does:
"Get away from me! Do you think I'm Svarochi,[8] who
makes love
to women all the time, proud of his vigor? It seems
you've given up all shame. I've lost my taste for this.
Go find some other stag. I've put an end
to my desire.

78

This man has easily gathered women around him.
It's nothing but an excess of lust. As for his wealth,
he got it from the women. So he has no honor in this world
nor a place in the next. Don't let me become
like him.

79

I'm no fool, to live like him, enslaved
to women, without pride. Just go away."
And they left.

౮౦

క ఈ కరణి దూఱనాడిన
యా కృష్ణమృగంబు పల్కు లట మున్నుగ న
క్కొకసతి యన్న మాటలు
నేకంబై తన మనంబు నెరియం జేయన్.

౮౧

ఉ ఆరయ నిట్టిరోఁతలకు
నాలయముల్‌జలజాక్షు లేటికిన్
వీరలతోడిసంగ మిఁక
వీడెద నంచుఁ దలంచి తోన దు
ర్వారములైన కోరికల
వంక వివేకము చొప్పు దక్కి యిం
పారఁగ నాఱునూఱు సుర
హాయనముల్‌చరియించెఁ గ్రమ్మఱన్.

80

The stag spoke in these harsh tones, condemning him,
and his words fused with those spoken before
by the ruddy goose, burning the king's mind.

81

He thought: "Why should I spend my time
with these disgusting women? I'll give up
all contact with them." But no sooner
did he think the thought than lust overtook him
again, and he spent six hundred more years of the gods
with them, with no second thoughts.

౮౨

వ తదనంతరంబ క్రమక్రమంబున మనోరమయందు
విజయుండును విభావసియందు మేరునందనుండును
కళావతియందు విభావసుండును ననునందనులం
గాంచి పద్మినీ విద్యాప్రభావంబునం బాకశాసన
దిశాముఖంబున విజయునకు విజయాఖ్యపురంబును
గిన్నరేశ్వరహరిదంతంబున మేరునందననకు గంధవతి
యను పుటభేదనంబును దక్షిణంబున విభావసునకు
ధారాహ్వాయోదార మహానగరంబునుం గల్పించి యనల్ప
విభవంబున నక్కుమారుల నప్పట్టణంబులకుఁ
బట్టంబుగట్టి కృతార్థుండై యొక్కనాఁడు.

౮౩

ఉ శాసితశత్రుఁ డాన్నృపతి
చంద్రుఁడు తూణధరుండు సజ్య బా
ణాసన పాణిపంకజుఁడు
నై మృగసంఘములెల్లఁ బెల్లు సం
త్రాసము నొందఁ గ్రూరత న
రణ్యమునన్ మృగయా కుతూహలో
లాసమునం జరించెఁ జల
లక్ష్యవిభేద విధావధానుఁడై.

82

In the course of time, Manorama gave birth to a son named Vijaya; Vibhavasi gave birth to a son called Merunandana; and Kalavati gave birth to a son called Vibhavasa. With the power of that Padmini charm, he created in the east a city called Vijayapuri for Vijaya, and in the north a city called Gandhavati for Merunandana, and in the south a great city called Dhara for Vibhavasa. He enthroned each of them in his respective city with great glory. Now he felt fulfilled. Then one day

83

the king, scourge of his enemies, went hunting
with his bow in hand and a quiver of arrows
on his back. He took a cruel pleasure in what he was doing,
terrifying all living creatures, shooting at anything
that moved.

౮౪

వ ఆ సమయంబున.

౮౫

క కుటిల కృశ సాంధ్యరజనీ
విట కోరక కోమలచ్ఛవిస్ఫుటదంష్ట్రో
ద్భట పోత్ర ఖనిత్రాగ్ర
స్ఫుటితవనీధాత్రి నొక్క పోత్రిం గనియెన్.

౮౬

సీ జంభారిభిదుర సంరంభంబు వీక్షించి
జరుగు నంజన మహాశైల మనఁగ
ఝంఝూప్రభంజనాస్ఫాలనంబున కుల్కి
యరుగు సంవర్త కాలాభ్ర మనఁగఁ
గఠిన కంఠేకాలకంఠమూలము వాసి
వెస వచ్చు నుజ్జ్వలక్ష్వేళ మనఁగఁ
గలుషధూర్వాహఖలోత్కరముపైఁ బఱతెంచు
దండధరక్రూరదండ మనఁగ

తే ఘుర్ఘురారావ సంఘాత ఘూర్ణమాన
సప్త పాథోధిపాథఃప్రచండ నక్ర
తిమి తిమింగిల మగుచు నభ్రమును మహియుఁ
గ్రమ్ముకొని వచ్చు నొక యేకలమ్ముఁ గనియె.

84–85

Then he saw a boar with tusks shining gently
like the crescent moon at twilight. It was cracking open
the ground with its fierce snout, tough as an iron bar.[9]

86

It was Black Mountain fleeing the fury
of Indra's diamond weapon,
the dark Doomsday Clouds
lashed by fierce winds,
deadly poison slipped away from its safe place
at the base of Shiva's tough, black throat,
the punishing club of death coming at those
who bear a burden of sin.
He saw it rushing, filling all space of earth and sky,
churning up crocodiles and whales and other fish
in all seven seas.

౮౭

మ కని మౌర్వీనినదంబు సేయుచు భుజం
గక్రూర నారాచముం
దన దోర్దండకృతాంతదండనిభ కో
దండంబునం గూర్చి బో
రన నేయం దమకించుచుండ నొక సా
రంగాంగనారత్న మ
జ్జననాథాగ్రణిఁ జేరి పంచజన భా
షాప్రౌఢిమై నిట్లనున్.

౮౮

క నృప యీ క్రోడము నీకే
యపకారము సేసె దీని కలుగఁగ నేలా
కృప మదిఁ జొనుపక నాపై
నిపు డీ శర మేసి నిగ్రహించుట యొప్పున్.

౮౯

క అని పలుక నతఁడు నీ వీ
తనువుపయిన్ రోయ నేల తద్దయు గృశమై
యునికియుఁ గాదు గదా చెపు
మనవుడు నా హరిణి పల్కె నవనీపతికిన్.

87

Twanging his bowstring, he fixed an arrow,
cruel as a serpent, on the bow that was like
death's very weapon and was about to release it
when a beautiful deer approached and spoke to him
in elegant human words.

88

"What harm has this boar done you,
my king? Why are you angry at him?
Shoot me instead. Don't feel
it's unkind. Go on, kill me now."

89

He said: "Why are you tired of living?
It's not because you're starving.
Tell me." The doe replied:

౯౦

ఆ అన్యసతులయందు నాసక్తుఁ డగువానిఁ
దమక మొదవి కూఁడ దలఁచుకంటె
మరణ మైన మేలు మది వితర్కింపంగ
ననుచుఁ బలుకుటయును నవనివిభుఁడు.

౯౧

క తావకహృదయం బెవ్వని
పై వదలక నిలిచె నీదు భావము దెలియం
గా వలయుఁ జెప్పు మన్నథ
రావల్లభుతోడ హరిణి క్రమ్మఱ ననియెన్.

౯౨

చ చెదరక నామనంబు నృప
శేఖర నీ యెడ నిల్చి మన్మథ
ప్రదర పరంపరానిహతి
పాల్పడి వ్రేఁగెడు నట్లుగాన నా
యద టడఁగింపు మన్న హరి
ణాంగన వీవు నరుండ నే ముదం
బొదవఁగ నీకు నాకు మిథు
నోచితకృత్యము లెట్లు చేకుఱున్.

90

"Death is better than loving a man
who is attached to other women.
That's why I want to die."

91

"Who are you in love with? Tell me
about it, I want to know."

92

"It's you I'm in love with, great king.
My body is burning from the arrows
of desire. Take me in my passion."
He said: "You're a doe, and I'm
a man. How are we supposed to make love?"

౯౩

క నావుడు నను నాలింగన
మీ వనురాగమునఁ జేయు మింతియ చాలున్
భూవర యన్నఁ గృపార్ద్రుఁడు
గావున నా నృపతి హరిణిఁ గౌఁగిటఁ జేర్చెన్.

౯౪

సీ వల్లీమతల్లి లావణ్య సర్వస్వంబు
విమలాంగ రేఖ నావిర్భవింప
మంజుల మంజరీ మహిత సౌభాగ్యంబు
పరివృత్త కుచవృత్తిఁ బరిణమింపఁ
బల్లవచ్ఛద చారుభావానుభావంబు
మృదుహస్తలీల మూర్తీభవింపఁ
రమణీయ ముకుళ విభ్రమ భాగధేయంబు
కరరుహ స్ఫూర్తి సాక్షాత్కరింపఁ

తే జేసి మృగియై వహించు నక్షిద్వయంబు
భాసురంబుగఁ దన యంకపాళిలోన
మించు క్రొమ్మించు నుపమించు మెలఁత యగుచు
నిలుచు నవ్వనదేవత నృపతి సూచి.

93

"Just embrace me. That will be enough."
So the king, out of compassion,
took the doe in his arms.

94

The tender beauty of vines turned into
the curves of a woman's body.
Brilliant clusters of flowers
became her two full, rounded breasts.
New leaves in their loveliness
took the form of delicate hands.
The redness of buds entered into
her fingernails. Only the soft eyes of the doe
remained as they were on her face as,
in his embrace, the goddess of the forest
became a woman, a flash of lightning
come to earth.

౯౫

క పూనిన విస్మయ రసమున
మానిని మృగివై చరించి మఱి యంగనవై
కానంబడితివి చిత్రం
బే నెన్నఁడు నెఱుఁగఁ జెప్పవే తెలియంగన్.

౯౬

సీ నావుడు నమరకాంతాతనూభవుఁ జూచి
యివ్వన దేవత నే నరేంద్ర
సకల భూభువనరక్షాదక్షు మనువర్యు
నీ యందుఁ బడయు నెన్నిక సమస్త
దివిజులు నన్నుఁ బ్రార్థించిన వచ్చితి
ననురాగవతి నైన నను వరించి
పడయుము నాయం దపత్యంబు దీన నీ
కగుఁ బుణ్యలోక సంప్రాప్తి యనిన

తే నట్ల కా కని యయ్యంబుజాయతాక్షి
నేకచిత్తంబుతోడ నంగీకరించె
బాల యిట్లు సుఖాంబుధిఁ దేలుచుండి
యంత గర్భిణియై శుభంబగు దినమున.

95

Mesmerized, he said to her:
"Up to now you were a doe.
Now I see you as a woman.
It's very strange. I've never known
anything like this. Tell your story."

96

She looked at Varuthini's son and said,
"My king, I'm the goddess of this forest.
All the gods begged me to have a child
by you, a Manu who would protect
the whole world. That's why I came here.
I love you. Marry me. Have a son
with me. You'll attain the supreme world."
He said: "Yes." He accepted her with
one thought in his mind. She was floating
on a wave of happiness. She became pregnant.
On a good day,

౯౭

శా కాంచెం బుత్తు విశాల నేత్రుఁ బృథువ
క్షఃపీఠ విభ్రాజితుం
బంచాస్యోద్భట శౌర్యధుర్య ఘనశుం
భద్బాహుఁ దేజోనిధిం
బంచాస్త్రప్రతిమాను మానఘను సా
మ్రాజ్యైకహేతుప్రభూ
తాంచల్లక్షణలక్షితున్ సుగుణర
త్నానీక రత్నాకరున్.

౯౮

క వేడుక నయ్యవసరమున
నాడిరి సురసతులు కిన్నరాంగన లర్థిం
బాడిరి గంధర్వులు గొని
యాడిరి సురతూర్యనినద మగ్గల మయ్యెన్.

౯౯

తే అట్లు జనియించి స్వారోచిషాఖ్య నతఁడు
శాంతి దాంతి దయా సత్య శౌచ నిరతుఁ
డై యకామతఁ జిరతపం బాచరించె
నచ్యుతునిఁగూర్చి యంతఁ గృపార్ద్రుఁ డగుచు.

97

she gave birth to a son. He had wide eyes,
a broad chest, the courage of a lion, strong
and capable shoulders, an inner glow.
He was like the love god himself. He had dignity
and all the signs that would make him
a great king. He was good in every way.

98

The gods' women in the sky
danced, the *kinnara* women sang,
gandharvas praised him, and heaven
was filled with the sound of trumpets.

99

The boy was called Svarochisha.
He was naturally calm, controlled,
kind, pure, and truthful. For a long time
he meditated on Vishnu with no desire
in his mind. The god, moved by compassion,

౧౦౦

సీ నీలమేఘము డాలు డీలుసేయఁగఁ జాలు
మెఱుఁగుఁ జామనచాయ మేనితోడ
నరవిందములకచ్చు లడఁగించు జిగిహెచ్చు
నాయతం బగు కన్నుదోయితోడఁ
బులుఁగురాయని చట్టుపల వన్నెనొరవెట్టు
హొంబట్టు జిలుఁగు గెంపెంబుతోడ
నుదయార్కబింబంబు నొఱపు విడంబంబుఁ
దొరలంగ నాడు కౌస్తుభముతోడ

తే జయజయధ్వని మౌళి నంజలులు సేర్చు
శర్వ శతధృతి శతమన్యు శమనశరధి
పాలకైలబిలాది దేవాళితోడ
నెదుటఁ బ్రత్యక్షమయ్యె లక్ష్మీశ్వరుండు.

౧౦౧

క ఈ తెఱఁగునఁ దోఁచిన హరి
కాతఁడు సాష్టాంగ మెరఁగి యంగము పులకా
న్వీతంబుగ హర్షాశ్రువు
లేతేరఁగఁ జూచి భక్తి నిట్లని పొగడెన్.

100

appeared before him:
his body a luminous black, blacker
than the darkest clouds, his wide eyes
gleaming like a lotus flower, his shoulders
covered with a red silk shawl brighter
than the wings of his eagle, on his breast
the *kaustubha* gem that outshines the rising sun.
Shiva, Brahma, Indra, Yama, Varuna, Kubera,
and other gods were singing his praises,
their hands cupped over their heads.

101

Svarochisha bowed to Lakshmi's lord
as goose-bumps broke out on his body
and tears of joy welled up in his eyes.
He sang:

౧౦౨

కవిరాజవిరాజితము.

జయజయ దానవదారణకారణ
శార్ఙ్గరథాంగగదాసిధరా
జయజయ చంద్రదినేంద్రశతాయుత
సాంద్రశరీర మహాఁ ప్రసరా
జయజయ తామరసోదరసోదర
చారుపదోజ్ఝిత గాంగఝరా
జయజయ కేశవ కేశినిషూదన
శౌరి హరీ దురితాపహరా.

౧౦౩

సీ అవ్యయానంత విశ్వాత్మక విశ్వేశ
బ్రహ్మవు నీవ కపర్ది వీవ
యింద్రుండ వీవ వహ్నివి యనిలుఁడ వీవ
వరుణుండ వీవ భాస్కరుఁడ వీవ
యముఁడ వీవ వసూత్కరము నీవ రుద్రులు
నీవ యాదిత్యులు నీవ విశ్వ
లీవ మరుత్తులు నీవ మంత్రములు నోం
కృతి వషట్కృతి శ్రుతి స్మృతులు నీవ

తే వేద్య మీవ యీవచ్చిన విబుధగణము
సర్వమును నీవ యెట్లన్న సర్వగతుఁడ
వగుట మఱి నీవు గానివాఁడనఁగ నెవ్వఁ
డరయఁగను శేషభూతసమస్త శేషి.

102

"You smash demons with your bow, Lord,
and with your discus, mace, and sword.
Your body is brighter than moons and suns,
millions by millions. The Ganges flows
from your feet that are redder
than the petals of a lotus inside.
Keshava, killer of Keshi,*
Shauri, Hari—take away our faults.

103

You're endless, deathless, the life of the universe,
lord of everything, creator, destroyer,
king of all gods, fire, wind, water, sun,
god of justice, the eight Vasus put together
with all eleven Rudras and twelve suns
and ten All-Gods and forty-nine Maruts,
the chants, the syllable Om, the sound
in the offering, knowledge revealed and remembered,
the only one to be known. You're all the gods
who came with you. You're in everything,
and no one is not you. You are the overflow,
and we're what's left over.

---

* A horse demon who tried to kill the infant Krishna.

౧౦౪

మ పరతత్త్వం బగు నీకు మోడ్పుఁగరముల్
పద్మాక్ష కీర్తించెదం
బురుషార్థస్థితి నొప్పు నిన్నుఁ గరుణాం
భోధిన్ భవార్తున్ జడున్
శరణార్థిన్ ననుఁ గావఁగాఁ దగుఁ బ్రధా
నవ్యక్త కాలాత్మ యీ
శ్వర భూతంబుల కీవె కర్తవును బ్రో
వన్ భర్తవున్ హర్తవున్.

౧౦౫

చ విలయ తమిస్రవేళ నతి
వేల మహాంబుధి నూర్ధ్వలోక వా
సులు నతులై కనుంగొనెడు
చూడ్కుల కౌర్వహుతాశనక్రియా
కలితగతిన్ వెలుంగు ఘన
కాయవిజృంభణఁ జోఁదమీన వై
కలయఁగఁ గ్రాలు నీ వెడఁద
కన్నులు ప్రోచు మమున్ మురాంతకా.

104

I bow to you. You are the truth.
I praise you. You are the goal
of all life, a flood of compassion.
I'm sick with the agony of existence.
I can't change. I need you. Save me.
You're the only one who is there.
You are time. You make and keep
and destroy all that is.

105

At the end of time, when everything was dark
and the ocean had swallowed everything,
your wide eyes burned like the fire under the sea*
as you became a huge shark, and all the gods
saw you glowing and bowed to you from the skies.
Killer of Mura: may those eyes look after me!

---

* *Aurva*, the fire burning as a mare's head under the ocean.

౧౦౬

చ చటుల కృపీట సంస్థిత ర
సాస్థలి వ్రీలక యుండ గార యి
చ్చుటకునుబోలె శంఖమణి
శుక్తికదంబము నుగ్గుగా విశం
కట చరమాంగ మంథగిరి
ఘట్టనఁజేసి ఘరట్టమై కృపా
పటిమ జగంబుఁ బ్రోచు నల
ప్రాక్కమఠంబు నినున్ భజించెదన్.

౧౦౭

చ ఉరుతరవిగ్రహస్ఫురణ
నుబ్బిన నీ రుపరిచ్ఛిదాముఖాం
తరమునఁ దోరమై యెగయు
ధార నజాండము గాజుకుప్పెతో
సరి యనఁగాఁ దలాతల ర
సాతలసీమలు సించి ధాత్రి ను
ద్ధరణ మొనర్చినట్టి నిను
నాదివరాహము నాశ్రయించెదన్.

106

When the earth was soaking in water for ages,
you made yourself into a tortoise and on your back
you took the grinding of Mount Mandara that crushed
conches and shells and precious stones into a paste
that you could smear as mortar to keep the earth
from crumbling.

107

With your huge body in the form of a boar, you plunged
into the ocean, and water surged up, flowing from
your jaws so that the universe looked like
a glass water jug tipped on its side while you
smashed through the layers of the netherworld
and lifted up the earth. I give myself
to you.

౧౦౮

మ కరుణించున్ మము నట్టి నీదు భుజయు
గ్మం బెద్ది పూనెన్ నభో
తరసీమం దితిజాంత్రసక్త నఖ సం
తానంబుతో నో నృకే
సరి రాత్రించరభీతికై త్రిభువనా
స్థానీయవీథిన్ వికా
స్వర శోణస్రగలంకృతక్రకచ భా
స్వత్తోరణస్తంభతన్.

౧౦౯

చ దనుజకులేంద్ర దత్త కర
తామరసస్థిత దానధారచే
ననిమిష దైన్య దుఃఖిత మ
హాముని మండల దృశ్య కశ్యపాం
గన నయనాంబువుల్గడిగి
కంజభవాండము మోవ లీల మై
బెనిచిన దంభవామను ను
పేంద్రుని నిన్ను సమాశ్రయించెదన్.

108

Man-Lion: your arms, with the guts of the demon* stuck
to your claws, look like pillars adorned with red flowers
and shining with sharp saws standing in the assembly hall
in heaven—to scare off demons. May those arms
protect me.

109

You rose up to the Seven Sages† in the sky
and washed away the tears of Kashyapa's wife,‡ who was
there,
grieving at the gods' pain, with the water
poured into your hand by Bali, the demon king.
Pseudo-Dwarf[10] that you were, you grew so tall
that your body rubbed against the edges
of the universe. You're the one
to help me.

---

* Hiranyakashipu.
† The constellation Ursa Major.
‡ Aditi, mother of the gods.

౧౧౦

చ తనదగు సంతతిం గనలి
తానె వధించిన పాపముల్‌చెడన్
మునిఁగెడు నాగుణోగ్రకిణ
ముల్‌మొనయంగ శమంతపంచక
మ్మునఁ బితృతర్పణచ్ఛలన
మున్కలువెట్టు భవద్భుజాయుగం
బున కిదె వందనంబు భృగు
పుంగవరూప విహంగవాహనా.

౧౧౧

మ పవిధారా పతనంబు గైకొనని య
ప్పాలస్త్యు మై సప్తధా
తువులం దూఱు పరిశ్రమంబునకు ను
ద్యోగించె నా సప్తసా
ల విభేదం బొనరించి నిల్వక సలీ
లం జన్న యుష్మన్మరు
జ్జవనాస్త్రం బొసఁగున్ సిరుల్‌రఘుకుల
స్వామీ రమావల్లభా.

110

Assuming the form of a son of Bhrigu,
you, a warrior yourself, killed all other warriors,
who were *your* sons. To cleanse yourself of that sin,
you bathed in the pools of blood at Samantapanchaka,
as if making an offering to the dead. I worship your arms,
scarred by the bowstring.[11]

111

You shot your arrow, faster than the wind,
through seven *sal* trees and beyond,[12] as if
to show how you could pierce the seven elements[13]
that made up Ravana's body, which had resisted
even Indra's diamond weapon. King
of the Raghu family, husband of Lakshmi:
may your arrow give me all goodness.

౧౧౨

క పెరుఁగు ప్రలంబుని వీఁపునఁ
గరిపై హరివోలె విశదకాంతి నిలిచి త
త్కరణం బారాటముగాఁ
బరిమార్చిన నీదు బలిమిఁ బ్రణుతింతు హరీ.

౧౧౩

తే కొలుతుఁ దాదృగ్భవద్బాహు కులిశయష్టి
నెద్ది గిరివోలెఁ గడుపులో వృద్ధిఁబొందఁ
బగిలి రాకాసిదేహంబు మొగపు ముత్య
మయ్యె ముంగాముఁరారి రంగై ముఁరారి.

౧౧౪

క కృతయుగ మేతేర నలం
కృతికై కాశ్మీరపంక మిడి యలుకు క్రియన్
క్షితి యెల్ల మ్లేచ్ఛరక్త
ప్లుతముగఁ గావించు రౌతుఁ బొగడెద నిన్నున్.

112

As Balarama, you jumped on the giant Pralamba's
back, like a white lion on an elephant, and killed him.
I praise your power.

113

When you were Krishna,[14] you stuck your fist
through the demon Keshi's[15] mouth all the way
to his stomach. It grew into a mountain
inside him and broke him, shrinking his body
to the size of a pearl on your bracelet,[16]
Killer of Mura.

114

As a new Age of Beginnings arises, as if
preparing the ground by smearing it
with saffron paste, you will soak
the earth with the blood
of barbarians. I will praise you,
hero on horseback."[17]

౧౧౫

వ అని ప్రస్తుతించినం బ్రసన్నుండయి పాంచజన్యధరుండు
వాత్సల్యంబున వత్సా వరంబు వేఁడు మనుటయుం
బ్రసాదం బని స్వారోచిషుం డిట్లనియె.

౧౧౬

క దేవ భవద్దాస్యసుఖం
బే వేఁడెద దయకుఁ దగుదునే సాలోక్యం
బీవే యితరము లొల్లన్
నావుడు నాతనికిఁ బద్మనాభుం డనియెన్.

౧౧౭

క సాలోక్యముఁ దుది నిచ్చెద
నేలు మిల ద్వితీయ మనువ వీవై నయధ
ర్మాలోలబుద్ధిఁ దిరముగ
వేలుపులకుఁ దపసులకును విధికిఁ బ్రియముగాన్.

115

Praised in this way, God, who bears the conch, was pleased
and said: "My son,
ask whatever you want." Svarochisha said: "I am grateful.

116

I want to serve you. If you are pleased,
let me live in the same world
with you. I want nothing else."
Lord Vishnu Padmanabha said:

117

"I'll let you come into my world
in good time. Meanwhile, rule the earth
as the second king of men, with an unshaken
mind rooted in what is right and what is wise.
Make gods, sages, and the creator happy."

౧౧౮

చ అని మహిమన్ మనుత్వమున
కాతనిఁ బట్టము గట్టి పద్మలో
చనుఁడు విరించి శర్వముఖ
సర్వసుపర్వులతో నదృశ్యుఁడై
చనియె నిజాలయంబునకు
శాస్త్రవినిశ్చయయుక్తి దండపా
లనముల నవ్విభుండుఁ బ్రజ
లం బ్రజలట్లరసెం గృపామతిన్.

౧౧౯

సీ వానలు సరవితో వర్షించె సస్యముల్
వేళ్ళఁ గొల్చుగ విఱ్ఱవీఁగి పండె
నారోగ్యపుత్త్రపౌత్రైశ్వర్యవంతులై
బ్రదికిరి నూఱేండ్లుఁ బంచజనులు
పూవుఁబోఁడులు పతిదేవతలై రగ్గి
భయ తస్కరవ్యాధి భయము లడఁగె
ఫల పయఃకుసుమాది బహు పదార్థంబులు
రసగంధ సామగ్రి నెసక మెసఁగె

తే నీత్యుపద్రవ మృత్యురాహిత్యయుక్తి
ధరఁ బ్రజావృద్ధి తామర తంపమయ్యె
న్యాయపథమున స్వారోచిషాఖ్యమనువు
శ్రీలఁ బెంపొంది పాలించు కాలమునను.

118

Thus he crowned Svarochisha the king of men
and went home along with Brahma, Shiva,
and all the other gods. Svarochisha ruled
the people as if they were his children—
using his staff according to the rules of the books,
and with compassion.

119

Rains fell regularly. Crops grew in abundance
and yielded grain, even at the root.
Human beings lived a full life of one hundred years
in health and wealth, with children and grandchildren.
Women treated their husbands as if they were gods. The
threat
of fire, thieves, and disease disappeared. There was plenty
of fruit, milk, and flowers; mercury and sulfur too.
Free from unexpected calamities and untimely death,
people multiplied like the lotus—when Manu Svarochisha
ruled the world.

౧౨౦

క కోరిక నీ స్వారోచిషు
చారిత్రము వినిన వ్రాయఁ జదివిన ధనధా
న్యారోగ్యపుత్త్రవంతులు
నై రూఢిగఁ గంద్రు పిదప నమరత్వంబున్.

౧౨౧

తే అని మృకండు తనూభవుఁ డనుఁగు శిష్యుఁ
డైన క్రోష్టికి వినిపించినట్టి యీ క
థా సుధాధార నించిరి దయ దలిర్ప
జైమినిశ్రుతిపుటముల శకునివరులు.

౧౨౨

శా వ్యాయామస్థిరసంధిబంధ కటకా
ధ్యక్షానుగక్షోణి భృ
త్కాయగ్రావభిదావిధాభిదురదోఃఖడ్గాగ్ర యుగ్రాచల
జ్యాయఃకీర్తిభరప్రపంచ వరపం
చారామ రామామణీ
గేయామేయజయాంక పంకజదృగం
గీకార ధీరాకృతీ.

120

Anyone who listens intently to this story
of Svarochisha, or who copies or reads it, will live
in health and riches with children and grandchildren,
and in the end will surely reach the gods.

121

That's how the birds related the story to Jaimini,
as Markandeya had told it to Kroshti,
in a beautiful flow of words.

122

You have a body firm from constant exercise. Your sword
broke the bodies of the kings who follow the Gajapati lord
of Kataka, just as Indra's diamond weapon shattered
mountains.
Your fame brightens the world more than the dazzling light
of Shiva's mountain. Women in the Five Garden Temples[18]
sing of your conquests. In fact, women with lotus eyes
always fall for your beauty.

౧౨3

క కాంతా లతాంతశర యే
కాంతిక భక్తిప్రతోషితాంభోధిసుతా
కాంతా ప్రతాప రవిశశి
కాంతాయిత విమతనృపతి కాంతాహృదయా.

౧౨4

